# కథాంజలి

(చతుర్థ భాగం)



Offerings

IV

ఆంగ్లమూలం :


గట్టు నారాయణ

తెలుగు అనువాదం :

'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు

# కథాంజలి

(చతుర్థ భాగం)



**Offerings**

**IV**

ఆంగ్లమూలం :

**గట్టు నారాయణ**

తెలుగు అనువాదం :

**'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు**

ప్రకాశకులు :

**శ్రీ సీతారామ సేవాసదన్**

మంథని - 505 184, కరీంనగర్ జిల్లా (తెలంగాణ)

ఫోన్ : 08729-258439

# కథాంజలి

**(చతుర్థ సంపుటం)**


ఆంగ్లమూలం :
**OFFERINGS**

రచన :
**శ్రీ గట్టు నారాయణ గురూజీ**

ఆంధ్రానువాదం :
**'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు**

ప్రథమ ముద్రణ : జనవరి, 2007

వెల : అమూల్యం

ప్రతులు : 1000

Printed by Courtesy from :
**EXCEL CROPCARE LIMITED**
MUMBAI
**PUNJAB CHEMICAL & CROP PROTECTION LIMITED**
MUMBAI

గ్రాఫిక్స్ :
**బి. వెంకటరమణ**

ముద్రణ :
**సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**
4-6-143, తిలక్‌రోడ్, కరీంనగర్. (ఆం.ప్ర.)
సెల్ : 98663 95537.

ప్రకాశకులు :
**శ్రీ సీతారామసేవాసదన్**
మంథని - 505 184, కరీంనగర్ జిల్లా (ఆం.ప్ర.)
ఫోన్ : 08729-258439.

# కథాంజలి కథాక్రమం

ప్రకాశకీయం - సువర్ణ లక్ష్మణ్ రావు i

మానవతను మేలుకొలిపే మహామనీషి మధురకథలు - డా॥ రావూరి భరద్వాజ iii

ప్రేమాంజలి - నారాయణ iv

స్నేహాంజలి - డా॥ వి.వి.యల్. నరసింహారావు viii

76. స్వల్పంలో సమస్తం సూర్యుడు, చిఱుదీపం 1

77. సంప్రదాయము, సరిక్రొత్త కల్పన-గొట్టెలకాపరి, కంప్యూటర్ పరిశోధకుడు 4

78. గుడ్డలకొట్టు యజమాని, గుడ్డలు కొనవచ్చిన మార్వాడి 10
బేరమాడటంలో ఇద్దరూ ప్రవీణులే.

79. సిద్ధాంతము, ఆచరణ-ప్రొఫెసరు, బోట్చీప్ 14

80. 'గ్రుడ్డు-కోడిపిల్ల-ఏదిముందు?' అక్బర్-బీర్బల్ సమాలోచన 24

81. బీజము, వృక్షము-కృష్ణదేవరాయలు, తెనాలిరామకృష్ణుడు 50

82. అహితులు, విహితులు-పిల్లి, ఎలుక, ముంగిస, గుడ్లగూబ 74

83. అపరిపూర్ణసత్యం, అఖండసత్యం- ఆరుగురు అంధులు 96

84. మాంత్రికులు, మామిడిచెట్టు-బాబా, బాబు, బేబీ 106

85. చావబోయేముందు కోరిక - దొంగ, రాజు 119

86. జయాపజయాలు-మతగురువు, ప్రార్థన 131

87. అడిగి తీసుకో-అదే గురుప్రబోధం 133

88. పరులను గౌరవించు అదే మహమ్మద్, మోసెస్ ప్రబోధం 135

89. ప్రశ్నోత్తరాలు- నరుడు, నారాయణుడు 139

90. సత్కర్మ ఫలాలు యాత్రికుడు, వృక్షం 141

91. ప్రాధాన్య వివక్ష, పరమానందం- 143
స్వామి సత్యానంద, శాన్ ఫ్రాన్సిస్కో యువకుడు

92. యువలోక నిర్వహణ-స్వామి సత్యానందుడు, శాన్‌ఫ్రాన్సిస్కో పితరులు 150

| | | |
|---|---|---|
| 92. | యువలోక నిర్వహణ–స్వామి సత్యానందుడు, శాన్‌ఫ్రాన్సిస్కో పితరులు | 150 |
| 93. | గండాన్ని దాటిన జరిత, కుమారులు | 156 |
| 94. | సమైక్య స్నేహబంధురమైన జీవిత భాగస్వామ్యం–ద్రౌపది, సత్యభామ | 166 |
| 95. | రుక్మిణీ సత్యభామల విశ్వాసాంగీకారాలు పోరగండి. కెంట ఎండి | 176 |
| 96. | సరైన జవాబులు–యక్షుడు, యుధిష్ఠిరుడు | 186 |
| 97. | 'మృత్యువు ఎప్పుడైనా, ఎక్కడైనా చావుదెబ్బ కొట్టవచ్చు' శ్రీనగర యోగి | 201 |
| 98. | మోక్షాన్వేషణ–స్వామిజీ, శరణ్ కుమార్ | 207 |
| 99. | భక్తుడు, భగవంతుడు, భక్తి విశ్వాస శక్తి | 217 |
| 100. | ద్వంద్వము నుంచి మహోన్నతస్థితి–ధమ్మపద కథ | 223 |
| 101. | జీవిత రుచి–గురువుల సందేశాలు | 239 |

# ప్రకాశకీయం

## సువర్ణ లక్ష్మణ్‌రావు

అధ్యక్షులు, శ్రీ సీతారామ సేవాసదన్

ఆనాటి నన్నయ్యవలెనే ఈనాటి మన అన్నయ్య 'సాహిత్యబ్రహ్మ' శ్రీ వి.వి.యల్. నరసింహారావుగారు అనువదించిన కథాంజలి 4వ సంపుటి చదువుతూ ముందుకు నడుస్తూంటే "ఉజ్జ్వలమతులైన పండితుల సన్నిధి నించుకబోధశాలినై తెలియనివాడనై" అన్న పద్యం జ్ఞాపకం వస్తూన్నది. శ్రీ గట్టు నారాయణగారి శ్రీ ఆంగ్ల కథాంజలి 4ను మన బహుముఖ ప్రజ్ఞాశాలులు తేనెలూరు తెలుగు భాషలో అందే ద్రాక్షలుగా నందించినారు.

ఇందులోని కథలన్నియు సామాన్యంగా కనిపించి అనన్య సామాన్యంగా అనిపిస్తూ అనువాదమైనప్పటికి ప్రతి కథ స్వతంత్రమై స్వయం సమన్వయమై గోదావరి, గంగా, యమునా నదీ ప్రవాహాలై నడచినవి. కథలన్నియు కంచి, కన్యాకుమారి, ఢిల్లీ, కరినగరిలా కదిలి మధురానుభూతులు కల్గించి మేధయందు సదా మెదులుచూ ఉంటాయి.

మన 'సాహిత్యబ్రహ్మ'గారు వ్రాసిన కథలలో "గండాన్ని దాటిన జరిత కుమారులు"లో మాతృవేదన ఎలా ఉంటుందో తండ్రి మందపాలుడు కూడా తనయుల రక్షణకై ఏం చేశాడో చక్కగా వివరించారు.

చావబోయే ముందు కోరిక, దొంగ రాజు, జయాపజయాలు, మతగురువు ప్రార్థన, ప్రశ్నోత్తరాలు-నరుడు నారాయణుడు, రుక్మిణీ – సత్యభామల విశ్వాంసాగీకారాలు, మరియు యక్షుని ప్రశ్నలు ధర్మరాజు జవాబులు. – కథలను చదివి సారాంశమును గ్రహించిన అవి మన నిత్యజీవితమందు ఆచరణ యోగ్యములయి ఉన్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ధారావాహికం. తినబోతూ రుచి అడగడం ఎందుకూ? ప్రజాహితమునకై వ్రాసిన ఈ కథాంజలి 4ను ముద్రించు భాగ్యము కల్గినందుకు మహాదానందము. రండి, అందరము ఈ అమూల్య కథలను చదివి తీయని కమ్మని కొబ్బరి పంచదార ప్రసాదము గురూజీ నారాయణామృతమును తేనె కలిపి తెలుగులో అందించిన నరసింహుని ద్వారా ఆరగించుదాము.

కథలా! ఇవి నీతి కనిపించు కరదీపికలా? అనిపిస్తున్నాయి. ఇలాంటి కథాంజలిని మాకు ప్రచురణకై అందించిన నన్నయ ఐన అన్నయ్యకు అంజలులు అర్పిస్తూ కథాంజలి ప్రచురణ భాగ్యాన్ని కల్పించినందులకు సదాకృతజ్ఞులము. మా శ్రీ సీతారామ సేవాసదనము సదా మీకు మీ రచనారత్నాలకు స్వాగతం పలుకుతూంటాయి.

**- సువర్ణ లక్ష్మణ్ రావు**

# మానవతను మేలుకొలిపే మహామనీషి మధుర కథలు

**డా॥ రావూరి భరద్వాజ,** D.Litt
'కాంతాలయం' - 159/2RT, విజయనగర్ కాలనీ,
హైదరాబాద్ - 500 057.

ఒకప్పుడు 'అన్నింటిని గురించి – అన్నీ తెలుసు' ననిపించేది. కొంతకాలం తరువాత 'కొన్నింటిని గురించి – అన్నీ తెలుసు' ననిపించేది. ఇంకొంతకాలం తరువాత 'కొన్ని కొన్నింటిని గురించి – కొన్ని తెలుసు' ననిపించేది. ఇప్పుడేమో 'వేటిని గురించీ పూర్తిగా తెలీదు్మ తెలిసినదానికన్నా తెలుసుకొనవలసినవి చాలా ఉన్నా' యనిపిస్తున్నది. ఇక ముందుముందు 'దేనిని గురించీ ఎప్పటికీ పూర్తిగా తెలీదు్మ తెలుసుకొంటూ తెలుసుకొంటూ పోయినకొద్దీ – తెలుసుకొనవలసినవి అపారంగా అనంతంగా ఉంటా' యనిపిస్తుందేమో! తెలీదు.

'తెలుసు' అన్న ఈ మూడక్షరాల గురించి – ఆలోచించగా, ఆలోచించగా, ఆలోచించగా 'తెలీదు' అన్న మూడక్షరాల జవాబు చివరకు మిగులుతుంది. అందుకేనేమో –

'అసత్తు నుండి సత్తులోకి, తమస్సు నుండి మహస్సులోకి, మృతం నుండి అమృతత్వంలోకి నన్ను నడిపించు' అని మన ప్రాచీనులు వేడుకొన్నారు. అంటే 'ఇది సత్తు' అని కొందరికి అనిపించిందే మరికొందరికి 'అసత్తు'గా ఎందుకనిపించింది? 'ఇది తమస్సు' అని కొందరు నిర్ధారించిన దానిలోనే ఇంకొందరికి 'మహస్సు' ఎలా కనిపించింది? 'ఇది మృతం' అని అధిక సంఖ్యాకులు నిర్ధారించినదానిలోనే కొద్దిమంది 'అమృతత్వము'ను ఎలా దర్శించగలిగారు?

తెలుసుకొంటూ తెలుసుకొంటూ పోతున్నకొద్దీ – తెలిసింది చాలా అల్పమనీ, తెలుసుకోవలసింది అనల్పమనీ తెలుస్తుంది. అలా తెలియటానికి శ్రీ గట్టు నారాయణ గురూజీ గారి గ్రంథాలు బాగా తోడుపడతాయి. అంశం ముఖ్యమే. ఆ అంశంలో చూడగలిగింది ఇంకా ముఖ్యం. తాము చూచినదాన్ని చూచినంత స్పష్టంగా, సుందరంగా,

సున్నితంగా, సుతారంగా, లలిత లలితంగా చెప్పగలగటం ఇంకా ముఖ్యం. అలా చెప్పడానికి భాష తోడుపడుతుంది. ఎన్నుకొన్న ప్రక్రియ కూడా తోడుపడుతుంది.

ఎందుకనోగాని నాకు మొదటి నుంచీ "కథ" అంటే ఇష్టం. ఎంతక్లిష్టమైన విషయాన్నయినా కథారూపంలో సరళంగా సుందరంగా చెప్పవచ్చుననటానికి – ఒక టాల్స్టాయ్, ఒక రవీంద్రనాథ్ఠాకూర్, ఒక రమణమహర్షి రచనలను ఉదాహరించవచ్చు ననుకొంటున్నాను.

శ్రీ గట్టు నారాయణ గురూజీ గారి ఈ పుస్తకంలోని కథలు నాకు ఆ మహానుభావుల రచనలను గుర్తుచేశాయి.

"సూర్యకాంతి, దీపకాంతి, జీవితకాంతి, పరమదివ్యజ్యోతి – అన్నీ సమానమే! వెలుగు వెలుగే!" అంటాడు శ్రీ వేంకటేశ్వర భగవానుడు (76వ, కథ).

"సంప్రదాయము, సరిక్రొత్త కల్పన గొట్టెలకాపరి, కంప్యూటర్ పరిశోధకుడు" అన్న మరో కథ హృదయాన్ని సంచలింపజేస్తుంది (77వ, కథ). – "వివేకానికి విశిష్ట నవకల్పన తోడైతే అదే విజ్ఞానవికాసం" అన్న చివరి వాక్యంలో అంతగొప్ప కథ నిక్షిప్తమయి ఉన్నదన్న విషయం ముందుగా తెలియదు.

"సిద్ధాంతం జ్ఞానాన్ని కలిగిస్తుంది. ఆచరణ జీవితాన్ని పొడిగిస్తుంది. ఉత్తమ సాంకేతిక ప్రక్రియ ఆచరణాత్మక పద్ధతే. బాధ్యతే భగవంతుడు. విశ్వాసమే భగవత్సన్నిధికి చేరుకొనే త్రాడు" అవునో కాదో తెలుసుకోవాలంటే "సిద్ధాంతము, ఆచరణ – ప్రొఫెసర్, బోట్చీఫ్" – అన్నకథ (79వ, కథ) చూడండి. 'ఏది ముందు? గుడ్డు ముందా? పిల్ల ముందా?' (80వ, కథ) నా చిన్నతనంలో కూడా ఈ కథ విన్నాను. ఏది ముందో నాకు తెలీదు. నా కీ కథ చెప్పినవారికీ తెలియదు.

కాని – శ్రీ నారాయణ గురూజీ 'అక్బర్ బీర్బల్ సమాలోచన' కథ ద్వారా జవాబును అందించారు. "సత్యమనేది తర్కానికి అందని ఒక ఇంద్రజాలం. ఏకంలో ద్వయం ద్వయంలో ఏకన్మ్మ సర్వం ఏకంలో సర్వంలో ఏకం" అని.

ఇల్లాగా ఆలోచింపజేసే మరోకథ "బీజము, వృక్షము – కృష్ణదేవరాయలు, తెనాలిరామకృష్ణుడు (81) అన్నది. 'చెట్టు ముందా? విత్తు ముందా?' అన్న ఓ ప్రశ్న

చుట్టూ తిరిగే ఈ కథ చాలా చాలా సత్యాలను మనముందుకు తీసుకువస్తుంది గొప్పతనం ఇస్తే పుచ్చుకొనేదికాదు?్మ గొప్పతనం పరుల కిచ్చి వారితో తాను పంచుకొనేది మాత్రమే! భగవంతుడు జీవుల్లో ఉన్నాడ్ష్మ జీవులు భగవంతునిలో ఉన్నారు. అణువులో విశ్వమ్మ విశ్వం అణుమయం" – అవునుగదూ!

"అహితులు, విహితులు–పిల్లి, ఎలుక, ముంగిస, గుడ్లగూబ" అన్న కథ (82).

"అపరిపూర్ణసత్యం, అఖండసత్యం – ఆరుగురు అంధులు" అన్న కథ (83).

"మాంత్రికులు, మామిడిచెట్టు బాబా, బాబు, బేబీ" అన్న కథ (84) ఇంకా ఇంకా చాలా కథలు మనలను తట్టి లేపుతాయి.

ఈ మేలుకొలుపులు శ్రావ్యంగా ఉంటాయి. 'ఎంత శ్రావ్యంగా?' అన్నది చదివి చూస్తే గాని తెలీదు.

తాము చెప్పదలచుకొన్నదేదో నారాయణగురూజీకి తెలుసు. తమకు తెలిసినదాన్ని అవతలి వారికి కూడా తెలిసేలాగా చెప్పడమెలాగో కూడా వారికి తెలుసు. అలా తెలుసుగనకనే శ్రీ గురూజీ కథా ప్రక్రియను ఎన్నుకొన్నారు. ఇంకేప్రక్రియలోనైనా ఇమడని అంశాలు ఉండవచ్చునుగానీ 'కథ'లో ఇమడని అంశాలు ఉండవని వారికి తెలుసు. అందుకు దృష్టాంతం వారు ఈ కథాప్రక్రియ నెన్నుకోవడమే.

శ్రీ గురూజీ ఈ కథల నన్నింటినీ ఆంగ్లంలో రచించారు.

ఆంధ్రీకరించిన వారు – 'సాహిత్యబ్రహ్మ' డాక్టర్ వి.వి.యల్. నరసింహారావు గారు. సాహిత్య రంగంలోని వివిధ ప్రక్రియలతో అతి సన్నిహితసంబంధాలున్న సరస్వతీ పుత్రులు శ్రీ నరసింహారావుగారు. ఆంధ్రాంగ్ల సంస్కృత పండితుల్ష్మ ఆంధ్రాంగ్ల రచయితలు. గతంలోనూ సంస్కృతాంగ్లములనుండి అనేకం అనువదించారు. గురూజీ ఆంగ్లరచనలను మరికొన్నిటిని కూడా అనువదించారు.

– 'ఇవి అనువాదాలు' అని తెలుసుకోవటం కష్టం. అంతేకాదు; కొంత సుగంధాన్ని, మరికొంత సౌందర్యాన్ని కూడా వాటికి చేర్చారు. మహామనీషతో వాటిని మధుర కథలుగా మలచారు.

పారదర్శకమైన ఓ పరిమళ ప్రవాహంలో మనల్ని మనం చూచుకొంటు న్నప్పుడు

ఎలా ఉంటుందో తెలుసుకోవటానికి ఈ 'కథాంజలి' తోడుపడుతుంది. మానవతను మేలుకొలిపే మహామనీషుల కథామాధుర్యం ఎలా ఉంటుందో తెలుసుకోవటానికి ఈ కథాంజలి తోడుపడుతుంది.

ఇంత మంచి పుస్తకాన్ని ఈ తరం పాఠకుల కందించిన శ్రీ నారాయణ గురూజీ గారికి, డాక్టర్ వి.వి.యల్. నరసింహారావు గారికి, ప్రచురణకర్తలకు వందనాలు.

హైదరాబాద్ - 500057.
ఫోన్: 040-23348631

**- రావూరి భరద్వాజ**
28-10-2006

# ప్రేమాంజలి

ఈ కథాంజలి (చతుర్థ సంపుటము) Offerings-IV కు ఒక అద్భుత ఆనందదాయక ఆంధ్రీకరణము దీనిలో వున్న కథలు "స్వల్పంలో సమస్తం" నుండి "జీవిత రుచి" వరకు అన్ని మానవత్వము నుండి దివ్యత్వానికి సమన్వయమ్ము త్యాగము, ప్రేమ, సేవ ద్వారా తీసుకొని వెళ్లే పరమ దివ్య సందేశములు. ఇవి ఆంగ్లంలో రాసినపుడు కలిగిన ఆనందానుభూతిని ఆత్మ సంతృప్తిని తెలుగువారికి ఎలా అందించాలనే ఆలోచనకు "సాహిత్యబ్రహ్మ" సంస్కృతాంధ్రాంగ్ల సాహిత్య శిల్పి, బహుగ్రంథ రచనా ధురంధరులు అక్షరరమ్యతావిదులు, నానారుచిరార్థ సూక్తి నిధిత్వయుతులు, ప్రసన్న కథా కలితార్థయుక్తి సహితులు, సాహిత్యసేవా చైతన్య మార్గములో మా సహచరులు అయిన శ్రీ వి.వి.యల్. నరసింహారావు గారు సమాధానమైనారు.

ఆంగ్లంలో రాసిన కథలు నరసింహారావు గారి తెలుగులో చదువుతుంటే చెప్పరాని కమ్మదనము, పూర్ణసంతోషము అనుభూతి అయినవి.

ఈ తెలుగు కథాంజలికి కథానికా రచనలో భీష్మాచార్యులు, కథా సాహిత్య పరులందరికీ గౌరవనీయులు అయిన శ్రీ రావూరి భరద్వాజ గారు వ్రాసిన శ్రీముఖములో ఆయన విచక్షణా కౌశలాన్ని, "కథపై ఆయనకున్న ప్రేమను మొత్తము కథాసంపుటము యొక్క సారమును మూడున్నర పేజీలలో తెలుపగలిగే నైపుణ్యాన్ని గ్రహించవచ్చును. చిన్ననాడు ఆయన కథలు ఆస్వాదించి ఆనందించిన తరువాత ఇప్పుడు ఆయన ఈ కథల గురించి వ్రాసినది చదివితే అమృతానందము అయింది.

ఆ ఇద్దరు మహాత్ములకు మహానుభావులకు ఇవే ప్రేమాంజలులతో కూడిన కృతజ్ఞతాపూర్వక ధన్యవాదములు.

నమస్తే

**- నారాయణ**
26-11-2006

# స్నేహాంజలి

ఇది శ్రీ గట్టు నారాయణగారు ఆంగ్లంలో రచించిన 'Offerings' అనే కథల సంపుటులు నాల్గింటిలో చివరి సంపుటి. తొలి మూడు సంపుటులను శ్రీ గజానన్ తామన్ గారు 'కథాంజలి' అనే పేరుతో తెనిగించారు. అవి శ్రీ సీతారామ సేవాసదన్ వారే క్రమంగా ప్రచురించారు. 'Offerings' అనే శీర్షికతో వ్రాయబడిన కథలకు 'కథాంజలి' అనే శీర్షిక ఎంతో సముచితంగా ఉన్నది. 26 కథలుగల ఈ నాల్గవ సంపుటికి కూడా 'కథాంజలి' అనే పేరే పెట్టటం జరిగింది.

గట్టు నారాయణగారి రచనలను గుఱించి, వ్యక్తిత్వం గుఱించి ఆలోచించటం మొదలు పెడితే దాదాపు అదొక విశ్వరూపసందర్శనంగా పర్యవసిస్తుంది.

ఆధునిక సాంకేతిక విద్యారంగంలో 'Electrical and Electronics Engineering' లో పట్టభద్రుడు. 'Management Studies' లో స్నాతకోత్తర పట్టభద్రుడు. ఉద్యోగరంగంలో చూస్తే అనేక వ్యాపారసంస్థలకు అధ్యక్షుడుగా, సంచాలకుడుగా, నిర్వహణదక్షుడుగా జగత్ప్రసిద్ధి నార్జించినారు. వృత్తి ఈవిధంగా సాగిపోతుంటే ప్రవృత్తి వల్ల శ్రీ నారాయణగారు భారతీయ సంస్కృతి నాపో 2 శనం పట్టి తన ప్రవృత్తి విశేషంవల్ల వృత్తి సంక్షేమానికి ఎంతగానో తోడ్పడినారు. భారతీయ సంస్కృతికి మూలకందాలైన వేదవేదాంగాలు, ఇతిహాసపురాణాలు నిశిత దృష్టితో పరామర్శించి వాటిని వృత్తిమార్గంలో ఉద్యోగరంగంలో ఉపయోగపడేటట్లుగా అనేక గ్రంథాలను రచించారు. ప్రపంచంలోని అనేక మతాలమూలసూత్రాలను అధ్యయనం చేసి వాటిని భారతీయ సంస్కృతికి సమన్వయిస్తూ విశ్వజనీనమైన సమైక్య సిద్ధాంతాలను ప్రతిపాదించే మనస్తత్త్వం శ్రీ నారాయణ గురూజీది. వీరు రచించిన అనేక గ్రంథాలలో ఈ తత్త్వం స్పష్టంగా గోచరిస్తుంది. ఇది ఒక విధంగా విశ్వశ్రేయాన్ని కోరే సాహిత్య దృష్టి.

నారాయణగురూజీ రచనల్లో కేవల పాండిత్యమే కాక సృజనాత్మకమైన ప్రతిభా విశేషం కూడా పఠితృలోకాన్ని సమాకర్షిస్తుంది. 'Offerings' సంపుటాలలో వీరు సృష్టించిన 101 కథలు ఇందుకు ప్రబల నిదర్శనాలే. ఇవి ఉపదేశాత్మకమైన ఉదాత్తకథలు. సంస్కృతాంధ్ర పండితులైన ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారి వంటి వారికే ఈ కథలు పరమ 'పరితోషం' కూర్చాయి. శ్రీ గజానన్ తామన్ గారి ఆంధ్రానువాదం కూడా పరితోషహేతువే.

ఈ నాల్గవ సంపుటి కూడా సర్వశ్రీ సురేష్ పండిట్, ఎల్. రాజగోపాలన్, ముద్దు రామకృష్ణ, ఎస్.ఎన్. పాఠక్ వంటి ప్రజ్ఞాశాలులు అభినందన లందుకొన్నది. ఈ ఆంగ్ల సంపుటిని శ్రీ గట్టు నారాయణగురూజీ శ్రీ కె.కె. ఝుంఝున్వాలాగారికి అంకితం చేశారు. వీరు బాధ్యత తెలిసిన ఉదాత్తనాయకుడు. ఈ నాల్గవ సంపుటి ముద్రణకు అందం తెచ్చిన ఆత్మీయుడు.

శ్రీ నారాయణగురూజీ కథలు స్వల్పంలో సమస్తం చూపగల శిల్పనైపుణ్యం కలవి. ఆచరణాత్మక సిద్ధాంతాలు ఐతిహాసిక కథల ద్వారా అనుభూతం చేస్తూ జీవితపు రుచిని ఆత్మజిహ్వకు అందించే అద్భుతమైన ప్రయత్నం ఈ కథల్లో గోచరిస్తుంది.

ఈ కథాంజలి మానవతను మేలుకొలిపే మధుర మనీషా గానామృతంతో నిండి ఉందని – సుప్రసిద్ధ కథానవలల రచయిత డా॥ రావూరి భరద్వాజ గారు భావించారు. వెలుతురు చినుకుల వెల్లువలు పొంగించే సముజ్జ్వల సమీక్షా సందేశం అందించిన డా॥ భరద్వాజ గారికి మా కృతజ్ఞతాంజలి.

శ్రీ సీతారామ సేవాసదన్ నిర్వాహకులు డా? సువర్ణ లక్ష్మణరావు గారు ప్రభృతులు అవశ్యం అభినందనీయులు.

శ్రీ నారాయణగురూజీ కథారచనకు ప్రేరణగా నిలిచిన వారి శ్రీమతి సుజనాదేవిగారు, ప్రోత్సాహకులైన వారి చిరంజీవులు ప్రదీప్, శైలజ, సుప్రియలు కూడా అభినందనీయులే.

శ్రీ నారాయణగారి రచనలన్నిటికివలెనే ఈ కథాసంపుటి కూడా సహృదయామోదం సాధిస్తుందనే ఆశిస్తున్నాను.

**వి.వి.యల్. నరసింహారావు**
5-8-2006

# 76. స్వల్పంలో సమస్తం - సూర్యుడు, చిఱుదీపం

సూర్యుడు అస్తమించబోతున్నాడు. అంధకారం అన్నిదిక్కులనుంచి ప్రపంచాన్ని చుట్టుముట్టబోతున్నది.

అస్తమించే సూర్యుడు అన్నాడు "నేనిప్పుడు అస్తమిస్తున్నాను. నా బాధ్యత ఎవరు తీసుకొంటారు?" జవాబు చెప్పేందుకు ఎవ్వరూ సాహసించలేదు. సూర్యభగవానుని పాత్ర ఎవరు నిర్వహించగలరు? సూర్యుడు విశ్వచక్షువ్ను దివ్యప్రకాశమ్ము సర్వశక్తికి కారణభూతుడు. సృష్టికి మూలం, గమ్యం. అఖిలజీవుల ఆద్యంతాలకు మూలం ఆదిత్యుడేకదా! అందువల్లనే ఆయనకు జవాబు చెప్పేందుకు ఎవ్వరు సాహసించలేదు. మహాదివ్యుడైన మార్తాండుని పాత్ర ఎవరు పోషించగలరు?


అప్పుడొక గుడిసెలో వెలుగుతున్న చిన్న తైలదీపం ధైర్యం తెచ్చుకొని చెప్పింది సూర్యుడితో – "నాచేతనైంది నే చేస్తా"నని. చీకటిని పోకార్చటానికి ఒక దీపం చాలు.

సూర్యుడు దీపంవంక ఆశ్చర్యంతో సాదరంగా చూస్తూ చిరునవ్వుతో అన్నాడు "ఓసి చిన్నదానా! నీ ధైర్య విశ్వాసాలను మేము అభినందిస్తున్నాం." కాని సూర్యుడు తనలో అనుకొన్నాడు "ఇంత చిన్న వెలుగు అంతటా ఎట్లా నిండగలదు?"

కథ అంతతో ముగియలేదు.

ఆ చిన్న తైలదీపం హారతి పళ్ళెంలోను ఉంది. శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామికి హారతిగా ఉంది. వేంకటేశ్వరస్వామి విశ్వవిభుడు. ఒకసారి గాలితెర వీచింది. దీపపు వెలుగు రెపరెపలాడి ఆరిపోయేటట్లుగా ఉంది. స్వామి అన్నాడు – "దీపం ఆరిపోతున్నది; దీనిబాధ్యత ఎవరు తీసుకొంటారు?" – ఎవ్వరూ జవాబివ్వలేదు. సూర్యుడు భూవలయంలో ఉన్నాడు. ఆయన స్వామితో అన్నాడు –"నేనేమైనా ఉపకరిస్తానా?" అని. స్వామి అన్నాడు "ఉపకరించకపోవటమేమిటి?" సేవాసదనము సదా మీకు మీ రచనారత్నాలకు స్వాగతం పలుకుతూంటాయి.

సూర్యుడు స్వామి సన్నిధిలో తానొక విశ్వదీపంగా సమర్పించుకొన్నాడు. బయట నుంచి గాలితెరకూడా ఆగిపోయింది. దీపకళ ప్రాణం చేదుకొని దివ్యంగా ప్రకాశించింది.


నేను అస్తమిస్తున్నాను. నా బాధ్యత ఎవరు తీసుకొంటారు?
నా చేతనైంది నే చేస్తా చీకటిని పోదోలటానికి ఒక దివ్వె చాలు

దీపకళిక సూర్యుడితో అన్నది "నా బాధ్యతను నిర్వహించినందుకు నమస్సులు." సూర్యుడు ప్రేమతో అన్నాడు "ఇది కేవలం పరస్పర సాహాయ్య లక్షణం! నాపని నీవుచేశావు. నీది నేనుచేశాను." అప్పుడు శ్రీ వేంకటేశ్వర భగవానుడు అందుకొని అన్నాడు "సూర్యకాంతి, దీపకాంతి, జీవితకాంతి, పరమ దివ్యకాంతి – అన్నీ సమానమే. వెలుగు వెలుగే."

అప్పుడు సూర్యుడు సంభావించాడు. "సామాన్యులు అసామాన్యమైనవి చేయగలర్నూ అసామాన్యులు సామాన్యమైనవి చేయటంకూడా తప్పక నేర్చుకోవాలి." దీపమూ అనుకొన్నది. "సూర్యభగవానుని స్థానంలో నేను నా సేవలందించగలిగాన్నూ సూర్యభగవానుడు నా స్థానంలో కూడా తాను సమర్పణభావంతో నిలిచాడు."

ఔను. సేవాసమర్పణల స్థాయిలో పెద్ద పిన్న అనే తేడాలేదు.

పిన్నలు పెద్దలంత గొప్పవారు కాగలరు.

పెద్దలు పిన్నలంత వినీతులు కాగలరు.

***సేవా సమర్పణల విషయంలో సర్వులు మూలసాధనాలు కాగలరు.***

# 77. సంప్రదాయము, సరిక్రొత్త కల్పన - గొఱ్ఱెలకాపరి, కంప్యూటర్ పరిశోధకుడు

ఒక గొఱ్ఱెలకాపరి దూరంగా ఉన్న పచ్చిక బయలులో తన గొఱ్ఱెలమందను కాచుకుంటూ ఉన్నాడు. హఠాత్తుగా అక్కడికి ఒక సరిక్రొత్త BMW కారు దుమ్ము మబ్బులు రేపుకుంటూ వచ్చింది. కారు డ్రైవరు అతినాగరిక యువకుడు, బ్రోనీసూట్, గక్కీషూస్, రేబ్యాన్ సన్గ్లాసెస్, BSL టైతో ఉన్నాడు. కారు కిటికీలో నుంచి బైటకు వంగిచూస్తూ గొఱ్ఱెలకాపరితో అన్నాడు "నీ మందలో ఎన్ని గొఱ్ఱెలున్నాయో నిక్కచ్చిగా నేను చెపితే – ఒక గొఱ్ఱెను నాకిస్తావా?"

గొఱ్ఱెలకాపరి అతనివంక చూచాడు. అతనొక "యుప్పీ" అని నిర్ణయించుకొన్నాడు. శాంతంగా పచ్చికమేస్తున్న తన మందవంక చూచి 'యుప్పీ'తో "తప్పక ఇస్తా"నన్నాడు. యుప్పీ తనకారు అక్కడే ఆపి గొఱ్ఱెల సంఖ్య కనుక్కోవడానికి కంప్యూటర్ మిషన్ తెరిచాడు. 'IBM-Thinkpad' కు తన 'సెల్ఫోన్' కలిపాడు. ఇంటర్నెట్ మీద NASA పేజి చూచాడు. GPS శాటిలైట్ నావిగేషన్ సిస్టమ్'లో 'మాట్లాడాడు. గొఱ్ఱెలున్న పచ్చికబయలంతా ఆ ఆ 'సిస్టమ్' లో చూచాడు. సావధానంగా అప్పుడొక Database తెరిచాడు. క్లిష్టసూత్రాలతో ఉన్న 'ఎక్సెల్' విశాలపత్రాన్ని చూచాడు. మొబైల్ ఫోన్ ద్వారా 'ఇ–మెయిల్' పంపాడు. కొద్దినిముషాల్లోనే జవాబొచ్చింది. తన లఘుముద్రణ యంత్రం ద్వారా 130 పేజీల రిపోర్ట్ ముద్రించాడు. అప్పుడు గొఱ్ఱెలకాపరి వంక చూచి చెప్పాడు. "నీ మందలో నిక్కచ్చిగా 1586 గొఱ్ఱెలున్నాయి.

"నిక్కచ్చిగా అంత్మ్షే కరెక్ట్. "గొఱ్ఱెల్లోనుంచి ఒక గొఱ్ఱెను తీసుకో" అన్నాడు గొఱ్ఱెలకాపరి. యుప్పీ యువకుడు మందలోనించి నుంచి ఒకదాన్ని తీసుకొని, కాళ్ళు కట్టేసి కార్లో పడేశాడు. కాపరి యుప్పీతో అప్పుడన్నాడు. "నీవృత్తి ఏమిటో నేను ఖచ్చితంగా చెప్పగలిగితే – నా జంతువును నాకు తిరిగి ఇచ్చేస్తావా?"

"అట్లాగే; ఎందుకివ్వను?" అన్నాడు యుప్పీ యువకుడు.

"ఖచ్చితంగా నీవొక సమాలోచనోద్యోగివి – మీ ఇంగ్లీషులో చెపితే "కన్స అనవచ్చు".

"కరెక్ట్; ఔను, నీవిది ఎట్లా ఊహించగలిగావ్?" అని అడిగాడు యుప్పీ.

"ఊహించాల్సిన అవసరంలేద్సుమ్మ నిన్నెవరు పిలవకపోయినా నువ్విక్కడకు వచ్చావ్. నేనడగని ప్రశ్నకు జవాబుచెప్పి దాన్ని సొమ్ము చేసుకోవాలనుకొన్నావు. నీ వృత్తి రహస్యం ముందు తెలియకపోయినా నీ వృత్తి నేను చెప్పగలిగాను. నా జంతువును నాకిచ్చేయ్; అదే జంతువంటే నువు తీసుకొన్న కుక్క" అన్నాడు. గొట్టెలకాపరి.

*ఇంతవరకు ఈ కథ 'ఇంటర్నెట్ 'లో కదులుతున్నది. శ్రీ కె.కె. ఝుంఝున్వాలాగారు, శ్రీ నారాయణగురూజీకి ఇ-మెయిల్ చేశారు. తక్కిన భాగం క్రొత్తగా చేర్చింది. దీన్ని గురూజీ ఝుంఝున్వాలా గారికి ఇ-మెయిల్ చేశారు.

కథ ఇంకా ముగియలేదు.

యుప్పీయువకుడు చిరునవ్వు నవ్వి అన్నాడు. "అట్లాగే నీ జంతువుని నువ్వు తీసుకోవచ్చు. అయినా, సానుభూతితో నీతో మరికొన్ని విషయాలు మాట్లాడాలి.

ఆ మాట అంటూనే యువకుడు తన IMB-Thinkpad తెరచి, దానిని తన 'సెల్ఫోన్' తో కలిపాడు. 'డేటా' పొడిగించి గొర్రెల వివరాలు మరికొన్ని తెలుసుకోవటం మొదలుపెట్టాడు. ప్రోగ్రామ్, సీరియల్డేబిల్స్, మేట్రిక్స్ వివరాలు చూపటం మొదలుపెట్టాయి. "సమ్మరీఫ్రేమ్"లో వివరాలు కనపడగానే అక్కడ ఆగి - వాటిని గొర్రెలకాపరితో చెప్పటం మొదలుపెట్టాడు. "నీకున్న 1586 గొర్రెల్లో 302 గొర్రెలు 2 సంబబల వయస్సుకంటే చిన్నవి. 590 గొర్రెలు రెండు మూడు సంవత్సరాల మధ్యవి. 510 గొర్రెలు మూడునాలుగేళ్ల మధ్యవి. 184 గొర్రెలు నాలుగైదేళ్ల మధ్యవి. ఐదేళ్లకంటే పెద్దగొర్రె ఒక్కటీ లేదు. నాలుగైదేళ్ళ మధ్య వయస్సులో ఉన్న గొర్రెల్ని నువ్వు మాంసం కొట్లకి అమ్ముతున్నావు. 5 సం॥ 7 నెలలు నిండనిదే ఏగొర్రెనీ మాంసం కొట్లకు అమ్మగూడదు. ఈవయస్సు దృష్టిలో ఉంచుకొంటేనే గొర్రెల ఉన్ని, పాలు, మాంసం వ్యాపారం సరిగ్గా వుంటుంది.

మరొక విషయం నీ గొర్రెల్లో 105 గొర్రెలు ప్రమాదకరమైన PPR అంటువ్యాధితో బాధపడుతున్నాయి. ఈ వ్యాధి తగ్గేందుకు వాటికి విధిగా టీకాలు వేయించాలి.

అంతేకాదు; కాళ్లకు, నోటికి, నీలపురంగు నాలుకకు సంబంధించిన గొర్రె వ్యాధులు స్పష్టంగా మీ గొర్రెల్లో కనిపిస్తున్నాయి.


ఖచ్చితంగా నీవు
సమాలోచనోద్యోగివి
నిజమే;
అది మీరెట్లా
ఊహించగలిగారు?
MP RKS 22760

అంతకంటే చిన్నివయసులో ఉన్న 53 గొర్రెలకు 'E.T.' అనే వ్యాధి సోకి వున్నది. వాటికి వెంటనే వైద్యం చేయించాలి.

243 గొర్రెలు చూడితో ఉన్నాయి. వీటిలో 190 ఒక్కొక్కపిల్లనే కంటాయి. ఒక 53 మాత్రం కవలపిల్లల్ని కంటాయి. కవలపిల్లల్ని వైద్యంతో కూడా కనేటట్లు చేసే మందులుకూడా ఉన్నాయి. ఆ మందుపేరు "XTV-300". ఈ బిళ్లలు ఆడ ఈ మగ గొర్రెలకు 6 నెలల కొకసారి చొప్పున ఇవ్వాలి. అయితే ఈ గొర్రెల వయస్సు 2 2011 4 సం? మధ్య ఉండాలి. ఈ నియమాలు పాటిస్తే నూటికి 90 గొర్రెలకు కవలబిడ్డలు తప్పక కలుగుతాయి.

నీ గొర్రెల మందలో 100కి 78 పాళ్లే ఉన్ని లభించేవీలున్నది. వీటి ఉన్నిలో అంటువ్యాధి కలిగించే పురుగుల్ని నిర్మూలించే వైద్యం చేయించి మూడునెలల కొకసారి 'Albendazol' ఉపయోగించాలి. గొర్రెలు పాలు బాగా ఇవ్వాలంటే – రసాయన పదార్థం కలవని 'Grow Milk', 'Jalog' మందు వాడవచ్చు. ఈ మందు మన దేశంలోనే గుజరాతులో దొరుకుతుంది. Internet ద్వారా ఆర్డర్చేసి తెప్పించుకోవచ్చు.

నీ దగ్గరున్న గొర్రెలు 'Merino' జాతివి. ఇవి మాంసానికీ, ఉన్నికీ బాగా ఉపకరించేవే. కాని ఎక్కువకాలం బతకవు. వీటికి వ్యాధినిరోధకశక్తి కూడా లేదు. ఈ గొర్రెల్ని హిమాలయ ప్రాంతపు కాశ్మీర్ జాతి గొర్రెల్తో అంటుగడితే (Cross Breed) ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది.

ఇప్పుడు నేను నిర్దేశించిన పద్ధతిలో నీవు జాగ్రత్త తీసుకొంటే నీ గొర్రెలు 2 సం॥ 3 నెలల్లో ఇప్పుడున్న సంఖ్యకు రెట్టింపు అవుతాయి. అటువంటి జాగ్రత్త తీసుకోకుండా ఇప్పుడున్నట్లే ఉంటే 2 సం॥ 3 నెలల్లో 1586 గొర్రెలు 1132 సంఖ్యకు దిగజారిపోతాయి.

ఔను! నా వృత్తిగూర్చి నీవు చెప్పావే – అది కరక్టే. నేను consultant గానే పనిచేస్తున్నాను. కాని నీవనుకొన్నట్లు నేను యాజమాన్యంలో, వ్యాపారంలో Consultantగా మాత్రమే యథావిధిగా పనిచేయటంలేదు. ఆరోగ్యవిషయంలో, జీవశాస్త్రవిషయాల్లో – NASA కు సంబంధించిన కృత్రిమ నేరపరిశోధనలో ప్రాయికంగా కృతనిశ్చయంతోనూ Consultantగా పనిచేయటం కద్దు. మా తండ్రిగారికి ముఖ్యంగా స్ఫటికములు, గాజుసామానుకు సంబంధించిన ఫ్యాక్టరీ ఒకటి ఉన్నది. ఈ సామాన్లు కొనేవారికి అవి

మరింత బాగా కనిపించేటట్లు ప్రదర్శించాలంటే ఏంచేయాలో నేను ఆయనకు సాంకేతికమైన సలహాలు ఇస్తుంటాను.

దేశంలో పర్యటిస్తూ వ్యాపారాల్లో ఉన్న వస్తువులు మరింత బాగా కనిపించాలంటే ఏంచెయ్యాలో, సూచించటం నా ప్రత్యేకమైన అభిరుచ్చి సరదా. నేను నీ గొర్రెల విషయంలో చెప్పినవాటిలో ఒకటిమాత్రం కరెక్టు. అదే గొర్రెలసంఖ్య. అదే ముఖ్యమైంది. దానికి అనుసరించే మార్గాలు వేర్వేరుగా ఉండవచ్చు. ఫలితంమాత్రం నిక్కచ్చిగా ఉండాలి. నీ గొర్రెల సంఖ్య నీకు తెలిసి ఉండవచ్చు. నీవు అలవాటుగా ఒక్కొక్క గొర్రెనీ లెక్కపెట్టి మొత్తం గొర్రెల సంఖ్య చెపుతుంటావు. అట్లా ఒక్కొక్కటీ లెక్కపెట్టే పనిలేకుండా మొత్తం గొర్రెలసంఖ్య కంప్యూటర్ యంత్రం ద్వారా ఎట్లా చెప్పవచ్చో నీకు తెలియజేశాను.

అన్నట్లు, నీవు కూడా "లేజర్ డిజిటల్ స్కానర్ ఉపయోగించి గొర్రెల్ని లెక్కబెట్టుకోవచ్చు. ఈ 'స్కానర్' ఒక్కొక్కగొర్రె కన్నుల్ని ముద్రించి చూపుతుంది. కంటిముద్రలు, వేలుముద్రలవంటివే. ఒక్కొక్క గొర్రెకు ఒక్కొక్క విధంగా ఉంటాయి. ఒక్కొక్కదానికి ఒక్కొక్క విలక్షణ నేత్రముద్ర. క్రొత్తగొర్రె ఏదైనా ప్రవేశిస్తే దాన్ని ఇట్టే గుర్తించవచ్చు. నీకు నా ప్రత్యేక బహుమతిగా 'ఒక లేజర్ డిజిటల్ స్కానర్' పంపుతాను. ఇదుగో ఇక్కడ నా 'కార్డు' ఉన్నది. నాకు వ్రాయి. ఇదుగో, ఇక్కడ కుక్క ఉన్నది. ఈ కుక్కను నేను గొర్రె అనుకొని భ్రమపడ్డాననుకున్నావు నీవు. ఈ కుక్కను చూడగానే – ఇదంటే నాకు ఎంతో ముచ్చటేసింది. ఆప్యాయతకలిగింది. అందుకే తీసుకొన్నాను. ఇక సెలవు."

యుప్పీయువకుడు ఆ కుక్కను బైటకు దించి, కారు తలుపు బిగించి, బయలుదేరాడు.

"ఆగునాయనా! ఆగు!" గొర్రెలకాపరి ఆప్యాయంగా అరిచాడు. "ప్రియమైన ఓ నా తండ్రీ! నిన్ను చూస్తుంటే ఆశ్చర్యంగా అద్భుతంగా ఉన్నది. యువతరం తన నూతన మార్గాలను అనుసరిస్తున్నది. ఎంతో ప్రయోజనకరమైన సమాచారాన్ని అందించిన నీకు నా నమస్కారాలు. నీ సలహా అంతా నేను ఆచరణలో పెడతాను. తీసుకో ఈ శునకాన్ని తిరిగి తీసుకో. నా ప్రేమకు గుర్తుగా ఇక్కడ రెండు గొర్రెపిల్ల లున్నాయి. ఇవీ నీకే."

యువకు డన్నాడు 'థ్యాంక్స్' చెపుతూ "శునకాన్ని స్వీకరిస్తాను. గొర్రె పిల్లల్ని 2 సం॥ 3 నెలల తరువాత స్వీకరిస్తాను. అదీ అప్పటికి నీ గొర్రెల సంఖ్య రెండింతలయితే; సరేనా?"

గొర్రెలకాపరి యువకుడి కారు తలుపుతెరచి, ఆ మేధావిని ఆప్యాయంగా ముద్దుపెట్టుకొన్నాడు.

***పాత బంగారానికి కొత్త రక్తం పట్టిందికదూ! విలువ పెరిగింది.***
***వివేకానికి విశిష్ట నవకల్పన తోడైతే అదే విజ్ఞాన వికాసం.***

# 78. గుడ్డలకొట్టు యజమాని, గుడ్డలు కొనవచ్చిన మార్వాడి - బేరమాడటంలో ఇద్దరూ ప్రవీణులే.

అది 1955 సం॥లో ఒక శుభోదయం. ఒక మార్వాడి దుస్తులు కొనుక్కునేందుకు బట్టలకొట్టులో ప్రవేశించాడు. కొట్టు యజమాని ఇజ్రాయిల్ దేశస్థుడైన యూదు (Jew). మార్వాడి షాపులోపల అంతా చూచి, చివరకు పొడుగు చేతులున్న ఒక తెల్లని కాటన్ షర్టువంక తన వేలు చూపాడు. అప్పుడు కొట్టు యజమాని 'యూదు'కు, మార్వాడికి క్రిందివిధంగా సంభాషణ సాగింది.

యూదు (Jew) : అది మీకు కావాలా?

మార్వాడి : దాని ధర ఎంత?

యూదు : పదహారు రూపాయలు

మార్వాడి : చాలా ఎక్కువ; దాని ధర అంత ఉండదు

యూదు : అది చాలా మంచిషర్టు; తీసుకో; అది వేసుకొంటే నీవు చురుగ్గా కనిపిస్తావు

మార్వాడి : చురుగ్గా కనపడట మేమిటి? ఇప్పుడు నేను చురుగ్గా లేనా? మొద్దు ననుకొంటున్నావా?

యూదు : కాదు, కాద్సుమ్మ ఇంతకంటే బాగా కనిపిస్తావని నా భావం

మార్వాడి : షర్టు బాగానే ఉంది. కాని ధర చాలా ఎక్కువ

యూదు : నువ్వు నిజంగా తీసుకొందా మనుకొంటున్నావా? ఊరికే బేరమాడదా మనుకొంటున్నావా?

మార్వాడి : కాదు; ధర అంత ఎక్కువ కాకపోతే, తీసుకొంటాను మీరెంత ఇస్తారు?

యూదు : మీరెంత ఇస్తారు ?

మార్వాడి : ఎనిదిమి రూపాయలకు వస్తుందా?

యూదు : పరిహాసాస్పదంగా ఉంది. ఇంత అద్భుతమైన షర్టుకు ఆరేటు చాలాచాలా తక్కువ

మార్వాడి : అంటే ఎనిమిది రూపాయలకు ఇవ్వనని చెప్పటమేకదా!

యూదు : మీరసలు 'సీరియస్'గా అడుగుతున్నారా?

మార్వాడి : చాలా సీరియస్

యూదు : నన్ను చూడనీయండి. షర్టు తీసుకోండి

మార్వాడి : నేనట్లా అనుకొన్నాను. దాని విలువ ఎనిమిది రూపాయలకంటే తక్కువే ఉంటుంది; కాబట్టే మీరు 8 రూపాయలకు వెంటనే ఒప్పుకున్నారు.

యూదు : జోక్ చెయ్యొద్దు; ఎనిమిది రూపాయలు బైటకు తియ్

మార్వాడి : లేదు; నేను ఎనిమిది రూపాయలివ్వలేను. అది నాలుగు రూపాయల కిస్తారా?

యూదు : అసలు నీదగ్గర డబ్బులేద్మ్మ నాకు తెలుస్మ్మ రా, నాలుగు రూపాయలకే తీసుకో

మార్వాడి : నాలుగు కాదు; నేను రెండు రూపాయలకంటే ఎక్కువ ఇవ్వను

యూదు : టైమంతా పాడుచేస్తున్నావు. రెండు రూపాయలన్నా ఉన్నయ్యేమో చూడనీ. ఇదుగో షర్టు

మార్వాడి : నాదగ్గర ఒక్కరూపాయి మాత్రమే ఉంది.

యూదు : వట్టి అబద్ధాలకోరు. ఒక్కరూపాయా? అయితే ఫ్రీగా తీసుకో

మార్వాడి : ఫ్రీగా అయితే రెండివ్వవచ్చుగదా!

యూదు దిగ్భ్రాంతి చెందాడు.

కథ ఇంకా ముగియలేదు.

షాప్ యజమాని 'యూదు' రెండు షర్టులు బయటకుతీసి, వాటిని అందంగా మడిచి, ఒక సంచిలోపెట్టి మార్వాడీకి రెండుచేతులలో అంజలిబద్ధుడై సమర్పించాడు. చిరునవ్వు చిందిస్తూ ఇట్లా అన్నాడు. "బేరమాడటంలో మీరు చాలా నేర్పరులు. నేను వదిలేస్తున్నాను. మీపట్ల నాకుగల ప్రేమకు గుర్తుగా ఈరెండు షర్టుల్ని మీకు వదిలేస్తున్నాను.

మార్వాడి ఇప్పుడు రెండింతలుగా దిగ్భ్రాంతిచెందాడు. మెల్లగా తేరుకొని వాటిని అంగీకరిస్తూ, విపులమందహాసం చేస్తూ హృదయపూర్వకంగా అన్నాడు "విజయం మీద్మే అందుకొనే వాడి ఊహకు అందకుండా ఎవరైతే దానం చేస్తారో, వారిదే విజయమ్మ్మ మీరు విజేతలు."

'యూదు' అన్నాడు "ఈ షర్టుల్లో మీరు చాలా చురుగ్గా కనిపిస్తారు."

మార్వాడి అన్నాడు థ్యాంక్స్ చెపుతూ "ఇదుగో, ఇక్కడ పదిహేడు రూపాయలున్నాయి."


గొప్పగా ఉంది! నీవు సజ్జనుడవు.
సజ్జనుడైన ప్రతివ్యక్తికీ సత్సంకల్పమనేది సొంత సామాగ్రి కంటే ముఖ్యమైంది అదే నీ వ్యక్తిత్వం

"ఎందుకు పదిహేడు?" హాయిగా అన్నాడు యూదు.

మార్వాడి మహానందంతో అన్నాడు "రెండు షర్టులకు పదహారు రూపాయలు ఇది నా తొలి సమర్పణ. ఒక వ్యవహారంలో మార్వాడీలు ఒకసారి ఏదైనా సమర్పించాలని అనుకుంటే ఇక వెనకకు పోవటమంటూ ఉండదు. చూడండి 16పైన ఒకరూపాయి ఉన్నదే–అది మీ సత్సంకల్పానికి నా స్పందన గుర్తుగా నా అధిక ప్రేమచిహ్నామన్నమాట.

యూదు అన్నాడు ఉబ్బితబ్బిబ్బైతూ "బ్రహ్మాండమ్మ మీరు పరమసజ్జనులు."

మార్వాడి అన్నాడు. "ప్రతి సజ్జనుడికీ చక్కని వస్తువులకంటే సత్సంకల్పం ముఖ్యం."

"అది చాలామంచి"దన్నాడు యూదు.

"అదే నీ లక్షణం" అన్నాడు మార్వాడి.

ఇద్దరూ ఒకర్నొకరు కౌగిలించుకొన్నారు.

మార్వాడి – యూదు ఇద్దరు ఒక అంగీకారానికి వచ్చినపుడు అది పరమానందం. ఆనందం అంతటా అభివ్యాప్తమైంది.

***సమర్పణ స్వీకారాలు***

***చిరుజగడాలు, బేరాలకంటే ఎక్కువ శ్రేష్ఠమైనవి.***

***సజ్జనుడైనవాడికి సత్సంకల్పమనేది సామాగ్రికంటె ఎక్కువ ముఖ్యమైంది.***

# 79. సిద్ధాంతము, ఆచరణ-ప్రొఫెసరు, బోట్‌ఛీఫ్

అందమైన ఆ మోటారుబోట్ సుందరంగా సాగిపోతున్నది. బంగాళాఖాతం ఆ సమయంలో నిశ్శబ్దంగా ప్రశాంతంగా ఉన్నది. నాలుగు గంటల క్రిందటే బోటు కోల్కటా రేవు నుంచి బయలుదేరి గోవాకు వెళుతున్నది. ఆకాశం స్పష్టంగా ఉంది. సూర్యుడు ప్రకాశిస్తున్నాడు. ప్రొఫెసర్ డా? సుధీర్చక్రవర్తికి ఆ వాతావరణం ఆనందకరంగా ఉంది. ఆ బోటు పైభాగంలోని కొద్ది స్థలంలో సుఖంగా ఒక కుర్చీలో కూర్చున్నాడు. ఆ సమయంలో బోటు ఛీఫ్ – కెప్టెన్ ఉన్నికృష్ణన్నాయర్ ఆ ప్రక్కగా వెళ్ళాడు. నాయర్ పెడసరపు పల్లెటూరు బాపతు మనిషి. 'సముద్రగుప్త' అనే పేరుగల ఆ బోటు ఇంజన్ చాలా బాగా పనిచేస్తుంది. ఎక్కువ వ్యయం గాకుండా పొదుపుగా తయారుచేసిన పడవ అది. దానికి 'ఛీఫ్' ఆ నాయర్.

కెప్టెన్ నాయర్, ఆ పడవలో ఉన్న నలుగురు మళయాళీ నావికులు అదేపనిగా మళయాళంలోనే మాట్లాడుకుంటున్నారు. మరి ప్రొఫెసర్ చక్రవర్తి శ్రావ్యమైన బెంగాలీ భాషలో మాట్లాడటానికి అలవాటుపడినవాడు. మళయాళంలో వాళ్లంతసేపు అంతవేగంగా మాట్లాడటం ప్రొఫెసర్కు ఆశ్చర్యం కలిగించింది. 'వాళ్లు మాట్లాడేది అర్థవంతంగా ఉన్నదా?' అని కూడా ప్రొఫెసర్కు అనుమానం కలిగించింది. కొంచెంసేపైన తరువాత అతనికి అనేకమైన సంస్కృతశబ్దాలు అర్థంకాని అస్వరసమైన గొట్టుపదాలతో కలిసిపోయి వినిపించాయి. నిజానికి ప్రొఫెసర్ చక్రవర్తి లోతుగా గాఢంగా ఆలోచించగలవాడే. సమయసందర్భాలు అన్నింటినీ వివరంగా క్షుణ్ణంగా చూడగలవాడే. విమర్శించి తెలుసుకోవాలనే బుద్ధికుశలత కలవాడే. నీతి, నీతిసూత్రాలు, విలువలు, ఆధారంచేసుకొని అనేక యాజమాన్య, నాయకత్వ, ఆధ్యాత్మిక విషయాలమీద గ్రంథరచన చేసినవాడు. Inspiration Publishing House వారు ఆత్మజ్ఞాన వివేకానికి సంబంధించిన ఒక మహాగ్రంథం వ్రాసేపని ఆయనకు అప్పగించారు. అంతశ్చేతన్యానికి అనుసంధిస్తూ సముద్రజలాన్ని పీల్చేనాళం వంటిది ఈ గ్రంథంలోని విషయం.

గంభీరస్వభావుడైన ఈ ఆచార్యుడు రానున్న ఒక నెలలో గోవాలో ఉండి ఈ గ్రంథరచన ముగించాలని ప్రణాళిక వేసుకొన్నాడు. అయితే దానికి ముందు మహాసాగరం అగాధ లక్షణాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవాలని ఆశించాడు. అందుకే ఆయన

గోవా ప్రయాణం, కేరళ సముద్రతీరంలో అతని ఏకాంతమైన ప్రశాంతవాసం – ఇదంతా ఇన్స్పిరేషన్ పబ్లిషింగ్ హౌస్ వారే తమ బడ్జెట్ భరిస్తున్నారు. ఆవిధంగా 'సముద్రగుప్త' అనే బోట్ కాంట్రాక్ట్కు తీసుకొని సముద్రసంచారి అయిన కెప్టెన్ నాయర్ను కూడా ఈ ప్రాజెక్ట్ కుదుర్చుకొన్నారు. నాయర్ కొంచెం పెడసరపుఘటమైనా సముద్రపు లోతుపాతులు బాగా తెలిసినవాడు. పండితుడైన ప్రొఫెసర్ను గూర్చి జాగ్రత్త తీసుకోగలవాడు కూడా!

సమయసందర్భాలు తెలిసిన సముద్రసంచారి అయిన నాయర్ తన నావికులు నలుగురితోను, మరోయిద్దరు వంటవాళ్ళతోను కలిసి హాయిగా తనబాధ్యతను నిర్వహించటానికి పూనుకొన్నాడు. సముద్రానుభవం కల నాయర్ పరిమితంగా మాట్లాడాడు. ప్రొఫెసర్ మహాధారాళంగా మాట్లాడాడు. అతని జ్ఞానాన్వేషణకు అవధులు లేవు. శాస్త్రాధ్యయనాల్లో అతని కెంతో ఆసక్తి. డా? చక్రవర్తి సముద్రగుప్త నౌకను క్షుణ్ణంగా అవగాహనచేసుకున్నాడు. దాన్ని గూర్చి ఎన్నో ప్రశ్నలు వేశాడు. కెప్టెన్ నాయర్ ఆ ప్రశ్నలన్నిటికీ జవాబు చెప్పి, చర్చిస్తూ మాట్లాడటానికి డా? చక్రవర్తి దగ్గర తన డిప్యూటి అయిన దామోదరన్ పిళ్ళేను నియోగించాడు. డాక్టరు, దామోదరన్ ఒకరికొకరు మంచి స్నేహితులైనారు.

రెండవనాడుదయం ప్రొఫెసర్ – నాయర్ దగ్గరకు వచ్చి "కెప్టెన్! నీకు సాగరశాస్త్రం – అదే Oceanography – తెలుసా?" అని అడిగాడు. కెప్టెన్ చిరునవ్వు నవ్వి "లేద్సుమ్మ తెలియదు సర్!" అన్నాడు. ప్రొఫెసర్కు ఆశ్చర్యం కలిగింది. "ఏమిటీ నీకు సాగరశాస్త్రం తెలియదా? నీ ఉద్యోగంలో నీవు నిత్యం సాగరవ్యవహారాలు చూస్తుంటావు. సముద్రం దాటుతుంటావు. సముద్రశాస్త్రం నీకు తెలియదా? గ్రహనక్షత్రాలు, ఉల్కాపాతాలు కూడా తెలిసి ఉండాలి, సముద్రశాస్త్రము సముద్రము, సాగరప్రవాహములు, సముద్రపు ఆటుపోట్లు, గ్రహనక్షత్రాలు, ఉల్కాపాతాలు, అలలు, సముద్ర తీర రూపములు, సాగర జీవులు వారి జీవన విధానములు, సముద్రములోని అద్భుతమైన దుష్కరమైన విషయములు మరి ఎన్నో రహస్యముల జ్ఞాన విజ్ఞాన సంపుటి. దానిలో ప్రతి ఒక్క విషయము ముఖ్యమేకదా!" కెప్టెన్ చిరునవ్వు నవ్వి పొరపాటు ఒప్పుకొనేవాడిలాగా అన్నాడు "లేదుసర్! నేను సాగరశాస్త్రము నేర్చుకోలేదు." ప్రొఫెసర్ పెదవి విరిచి ఇలా అన్నాడు "కెప్టెన్ నాయర్! నీ జీవితంలో ఒక పాలు వృథా అయిపోయింది!" కెప్టెన్ భుజాలు వాల్చి మెల్లగా వెళ్లిపోయాడు. సాయంత్రము, ప్రొఫెసరు డెక్పైన బెంచిపై

కూర్చునపుడు కెప్టెన్ అటునుంచి వెళుతూవుంటే ప్రొఫెసర్ పిలిచాడు “కెప్టెన్!”. కెప్టెన్ దగ్గరికి రాగానే ప్రొఫెసర్ ఆకాశాంవైపు వేలుచూపి “గుడ్మాన్! నీకు అదే Meteorology అనే వాతావరణశాస్త్రం తెలుసా?” అని అడిగాడు. కెప్టెన్ చల్లగా అన్నాడు “లేదు సారు! నేను వాతావరణశాస్త్రం కూడా చదువలేదు.” వాతావరణం, గాలిమబ్బులు, వానలు, తుఫానులు, వరదలు, సముద్రపు ఆటుపోటుల, శీతోష్ణాది ప్రమాదాలు Meteorology తెలిస్తేనే మనకు తెలుస్తాయి. నీవు దీన్ని విధిగా తెలుసుకోవాలి.” కెప్టెన్ తన పెదాలు సగం మూసుకొని "Sorry Sir" అని చెప్పి వెళ్ళిపోయాడు. పెద్దగా అరుస్తూ ప్రొఫెసర్ “నీ జీవితం సగం వృథా” అన్నాడు. కెప్టెన్ వెనుదిరిగిచూచి చిరునవ్వు నవ్వాడు.

మూడవనాటి ఉదయం వాతావరణం మారింది. ఈదురుగాలులు తెలిసుండాలి – వీస్తున్నాయి. జడివాన కురుస్తున్నది. బోటు ఊగిపోతున్నది. ప్రొఫెసర్కు ఒడ్డుకుపోవటం క్షేమ మనిపించింది. కెప్టెన్కోసం వెదికాడు. అతను విశ్రాంతిగా ఒకమూల కుర్చీలో కూర్చొని సముద్రంవంక, వర్షంవంక చూస్తున్నాడు. ఏదో ఆలోచిస్తున్నాడు. ప్రొఫెసర్ అతని ఆలోచనకు అడ్డుపడి “కెప్టెన్, నీకు కనీసం భూగర్భశాస్త్రమైనా తెలుసా?” అని అడిగాడు. కెప్టెన్ తన గాఢాలోచన నుంచి బయడపడి “కొంచెం కూడా తెలియదు సార్, ఈపాటికి మీకు స్పష్టంగా నేను చదువురాని మొద్దు”నని అన్నాడు. ప్రొఫెసర్ నోరు పూర్తిగా మూగపోయింది. ఇప్పుడు అతనికి భయం పట్టుకొన్నది. “ఏమీ తెలియని ఈ సముద్రజీవి చేతుల్లో ఉన్నాను నేను” సముద్రానికి సంబంధించిన ఏ ముఖ్యవిషయం ఇతనికి తెలియదు. ప్రొఫెసర్ కెప్టెన్ అన్నాడు. “కెప్టెన్! నీ జీవితంలో సగం వృథా అయిపోయింది. “కెప్టెన్ అన్నాడు “సర్ తమరు అట్లా అంటే దాన్ని నేను అంగీకరిస్తాను. కాని ఇప్పుడు నేను చేయగలిగిందేమీ లేదు.” “అతను తన టీవంక సముద్రంవంక చూచుకొన్నాడు. ప్రొఫెసర్ చెప్పాడు “భూగర్భశాస్త్రం చాలా కీలకమైంది. అది నేలతో, నేల కదలికలతో, భూకంపాలతో, గనులతో, ఖనిజ లోహాలతో, భూనిర్మాణంతో, ఉపరితలంతో, పై భాగంతో ప్రధానభాగంతో సంబంధించింధ్మి ఏమైతేనేం? నీకు ఈ భూగర్భశాస్త్రం కూడా తెలియదు. నీగురించి ఆలోచిస్తుంటే దిగ్భ్రాంతిగా దిగులుగా కూడా ఉంది. ఆత్మీయుడవైన నీ జీవితం ముప్పాతిక భాగం వ్యర్థమైపోయిందే” అనిపిస్తున్నది. ఈ చివరిమాటే ప్రొఫెసర్ మరొకసారి అన్నాడు. కెప్టెన్ పెదాలు మూసుకొని నిశ్శబ్దంగా ఉన్నాడు.

సాయంకాలానికి దట్టమైన మబ్బులు సముద్రాన్ని కప్పివేశాయి. కుంభవర్షం కురుస్తున్నది. గాలులు తీవ్రమైనాయి. బలంగా వీస్తున్నాయి. తెరపిలేకుండా మెరుపులు మెరుస్తున్నాయి.

ప్రొఫెసర్ తన పక్కమీద తానున్నాడు. చాలాబడలికగా ఉన్నాడు. కడుపులో నొప్పికూడా మొదలైంది. అప్పుడే రెండుసార్లు డోక్కున్నాడు. కెప్టెన్ తలుపుతట్టి తలుపులు తెరిచాడు "సర్, బైటకు రండి" అని హడావిడిగా అన్నాడు. ప్రొఫెసర్ నిక్కర్ వేసుకొని, టీషర్టుతో ఉన్నాడు. ఉన్నాడు. ఆయన చేతిలో "సముద్రప్రశాంతత" (Tranquility of Sea) అనే పుస్తకం ఉన్నది. డా॥ చక్రవర్తి బైటకు వచ్చాడు. నాయర్ చిన్న గొంతుతో అడిగాడు. "సర్, తమకు ఈతశాస్త్రం వచ్చునా?" ప్రొఫెసర్ అడిగాడు "ఏమిటది? ఆపేరు కూడా నేను వినలేదే!" నాయర్ ఈదుతున్నట్లుగా చేతులు ఆడిస్తూ – "అదే, ఈతలో నేర్పు – నీళ్లలో ఈదటం" అన్నాడు. ప్రొఫెసర్ "లేదు, లేదు, లేదు ఈత నేనెప్పుడూ నేర్చుకోలేదు" అన్నాడు కెప్టెన్ ముఖం విచారంగా పెట్టి అన్నాడు "సర్, మీ జీవితసాంతం వృథాకాబోతున్నది. బోటు మునిగిపోతున్నది. మా మనుషులందరూ వెళ్ళిపోయారు. నేనూ వెళుతున్నాను." ప్రొఫెసర్కు మూర్ఛవచ్చినంతపనైంది. కెప్టెన్ దూరంగా వెళ్ళిపోయాడు.

అయితే కథ ఇంతతో అయిపోలేదు.

ఓడగదినుండి కెప్టెన్ బయటికిపోయి కనిపించకపోయే సమయంలో, చాలా తెలివైన డాక్టరు చక్రవర్తి తేరుకున్నాడు. "ఎంత అవివేకంగా ఉన్నది? సముద్రశాస్త్రం, వాతావరణశాస్త్రం, భూగర్భశాస్త్రం – ఇవన్నీ నాకు తెలుసు. కాని 'ఈత' అనే విద్య నాకు తెలియకపోయె. ఇదిప్పుడు ఎంతో కీలకమైన విద్య అయింది నా ప్రాణానికి. ఈ కెప్టెన్ ఘనుడే ఈ విద్యలో నేర్పరి" అనుకొన్నాడు.

"శాస్త్రాలు – విద్యలు అన్నీ ఆచరణాత్మకంగా ఉన్నప్పుడే ఉపయోగకరంగా ఉంటాయి. ప్రస్తుతం నా విషయంలో ఈత చేతగాని నాకు అన్నిశాస్త్రాలు నిరర్థకమే" అనుకొన్నాడు ప్రొఫెసర్. వాన దిమ్మరించి కురుస్తున్నది. వానవల్ల, నల్లమబ్బులవల్ల అంతా అంధకారంగా ఉన్నది. ప్రొఫెసర్ పరుగెత్తుకొంటూపోయి కెప్టెన్ వెనక నిలిచి అతన్ని గట్టిగా తనకు రక్షణగా పట్టుకొని అన్నాడు "నువ్వు నాకు ఇప్పుడు ఈత నేర్పటానికి సిద్ధంగా ఉంటే, నేను నేర్చుకోవటానికి సిద్ధంగా ఉన్నాను".

కెప్టెన్ ఒక్కసారి పళ్ళికిలించి “భేష్! అట్లా అయితే నీ జీవితం పూర్తిగా వృథాకాదు” అంటూ ఒక ప్లాస్టిక్ రింగ్ – నీళ్ళలో మునగకుండా పైకితేలేది తెచ్చి దాన్ని ప్రొఫెసర్ నడుముచుట్టూ బిగించాడు. దానికి ఒక పొడుగైన తాడుకూడా కట్టి, దాన్ని తన నడుముకు కట్టుకున్నాడు. బోటు విపరీతంగా ఊగిపోతున్నది.

ఉల్ నాయర్ పెద్దగా అరిచి చెప్పాడు. “నే నిప్పుడు పెద్ద సాహసం చెయ్యబోతున్నాను చూడు. నీ నడుముకు కట్టిన తాడు ఈ చివర నా నడుముకు కట్టుకున్నాను. ఇది 20 అడుగుల పొడుగున్నది. నువ్వు నా దగ్గరగా రావటం జరిగితే – నన్ను పట్టుకోవద్దు – పట్టుకున్నావంటే ఇద్దరం మునుగుతాం. నువ్వూరికే నీళ్లమీద తేలిపోతూ ఉండు్మ నేను ఈదుకుపోతుంటాను. అయితే నువ్వు నీకాళ్లూ చేతులూ ఒక క్రమంలో కదిలిస్తూ ఉండాలి. ఒలింపిక్ క్రీడల్లో ఈతపోటీలు చూచి ఉంటావు. అవి జ్ఞాపకం చేసుకో....” "Yes, అట్లాగే” అన్నాడు ప్రొఫెసర్. నాయర్ మళ్లీ చెప్పాడు “ఊరికే నీ కాళ్లూ చేతులూ కదిలిస్తూ ఉండు. నడుముకు కట్టుకొన్న లైఫ్బెల్ట్ నీగురించిన జాగ్రత్త తీసుకొంటుంది. నేను సరైన మార్గంలో నిన్ను లాక్కుపోతుంటాను. నీళ్లలోపల నీ నోరు తెఱచి ఉంచవద్దు. శ్వాసకూడా బిగపట్టి ఉంచుకో. “ప్రాణాయామం” తెలుసుగ్మా అది గుర్తుకుతెచ్చుకో.”

బోటు ఊగిపోయింది. ‘‘దూకు’’ అన్నాడు కెప్టెన్. ప్రొఫెసర్ దూకటానికి సంశయించాడు. “నేనిప్పుడు మునుగుతున్న బోటుకు, ప్రమాదకరమైన సముద్రానికి మధ్య వున్నాను, ఏం చెయ్యాలి?” ప్రొఫెసర్ అంతరంగపు లోతుల్లోనుంచి మరొక గొంతు వినిపించింది. దాన్ని ఆత్మప్రబోధమని అనవచ్చు. “ఆపు, తర్కం ఆపు. బాధ్యత అర్థంచేసుకో. ఈ నాయర్ బాధ్యతవహించాడ్మ్మ చూడు, నీనడుంతాడు తననడుముకు బిగించుకొన్నాడు, చరమత్యాగానికి సిద్ధపడి ఉన్నాడు. నీకు రక్షణ తానిచ్చాడు. అతన్ని నమ్ము. నమ్మకమే భగవంతుడు.” నాయర్ గొంతు వినిపించింది మళ్లీ “దూకు”. ప్రొఫెసరు డాక్టరు, రచయిత, భావుకుడు, అద్వైత, సుధీరుడు అయిన చక్రవర్తి సముద్రంలోకి దూకాడు.

చల్లని సముద్రం అతన్ని గట్టిగాపట్టి లోపలికి లాక్కున్నది. అతను అగాథంలోకి వెళ్ళాడు. చుట్టూ – అతనిచుట్టూ సముద్రజలమ్మ్మ అతడు ఉప్పునీళ్ల రుచిచూచాడు. అప్పుడు అతనికి గురువైన నాయర్ మాటలు గుర్తుకువచ్చాయి. “నోరుమూసుకో, ఊపిరిబిగబట్టు’’. సజ్జనుడైన ప్రొఫెసర్ పెదాలు గట్టిగా మూసుకొని, ఊపిరి

బిగబట్టుకొన్నాడు. తన చేతులు కాళ్లు నిగుడించి ఉంచాడు. బలమైన సముద్రంలో అతడు కొట్టుకుపోయాడు. సముద్రపు ఉపరితలానికి వచ్చాడు. పెదాలువిప్పి ఒక్కసారిగా గాలి పీల్చుకొన్నాడు. బలమైన అల ఒకటి అతన్ని గట్టిగా తాకింది. అతన్ని క్రిందికి లాగినట్లైంది. తెలివిగా శ్వాస బిగబట్టుకొన్నాడు. దిక్కూదరీ లేనట్లుగా సముద్రంలో ఊగిపోతున్నాడు. అతనికి నాయర్ గుర్తుకువచ్చాడు. నడుముకు కట్టుకొన్న తాడేది? "లైఫ్బెల్ట్" అనుకొన్నామే! అది ఏం చేస్తున్నట్లు?" అతను మళ్లీ సముద్రంపైకి తేలాడు. అప్పుడు అతను తన చేతులు, కాళ్లు పైకీ క్రిందికీ ఆడించాడు. ఏదో తనను పైకిలాగినట్లైంది. తాడు ముందుకు వెనక్కు లాగుతున్నట్లనిపించింది. బెల్ట్ అతన్ని పైకెత్తింది. అతను స్థిరంగా నీటిపై ఉండగలిగాడు. తాడు అతన్ని పైకి లాగుతున్నది. బెల్ట్ గట్టిగా పట్టుకొన్నది. ప్రొఫెసర్గారు ఒక్కసారి గాలి లోపలికి పీల్చుకొన్నారు. శ్వాస సక్రమంగా ఆడుతున్నది. ఒక్కసారిగా గాఢ శ్వాసము తీసుకొన్నాడు. ఒక 20 అడుగుల దూరం నుంచి టార్చిలైట్ వెలుతురు ప్రసరించింది. లౌడ్ స్పీకర్నుండి ఏదో వినిపించింది. ఏమని? "ప్రొఫెసర్ సాబ్ ఆందోళనపడవద్దు నేను కదలివస్తున్నాను. నీవూ కదలివస్తావు. చేతుల్తో నీళ్ళు దూరంగా చిమ్ము. కళ్లు మూసి తెరుస్తూ ఉండు." తాడు బిగుసుకుంది. లైఫ్బెల్ట్ రక్షణకవచంలా ఉంది. ప్రొఫెసర్ నీళ్ళను చేతులు కాళ్లతో సక్రమంగా చిమ్మటం మొదలుపెట్టాడు. శాస్త్రీయమైన ఈత పద్ధతి అతనికి తెలియకుండానే అలవడినట్లైంది.

ప్రొఫెసర్, నాయర్ దాదాపు ఒక అరగంట యథావిధిగా ఈదారు. ప్రొఫెసర్ నీటిని చిమ్మేతీరు, తాడు లాక్కొనే పద్ధతి సక్రమమైన విధంగా సాగింది. ఒక్కొక్కసారి ప్రొఫెసర్ నీళ్లపై కదలిపోయే పద్ధతి స్వయంగానే ముందుకుసాగింది. లౌడ్ స్పీకర్ "గుడ్, గుడ్" అంటూ తనను అభినందిస్తున్నట్లు వినిపించింది. ప్రొఫెసర్ "Thank God" అనుకొంటూ "Thank you Nair" అన్నాడు. సరిగా ఆక్షణంలో ప్రొఫెసర్కు ఆత్మజ్ఞానం కలిగినట్లైంది. అది ఒక మెరుపుమెరసినట్లు అనిపించింది. "భగవంతు డెక్కడోలేడు. బాధ్యతను గుర్తించటమే భగవద్దర్శనం. బాధ్యతే భగవంతుడు." పెద్దగా అరిచాడు ప్రొఫెసర్. లౌడ్స్పీకర్లో "థ్యాంక్ యు సర్!" అంటూ ఒక నవ్వు వినిపించింది.

వాన వెనుకాడింది. మబ్బులు పలుచబడ్డాయి. సముద్రం నిశ్చలమైంది. డాక్టర్ సుధీర్ చక్రవర్తి – కెప్టెన్ ఉన్నికృష్ణనాయర్ను అద్భుతంగా ఈదుకుంటూ రావటం చూచాడు. అతడు తనవెంట రావటం చూడగలిగాడు. అప్పుడు ప్రొఫెసర్ శక్తి




ఉత్తమ సాంకేతిక ప్రక్రియ ఆచరణాత్మక పద్ధతే.

బాధ్యతే భగవంతుడు.

విశ్వాసమే భగవత్సన్నిధికి చేదుకొనే త్రాడు.

పెరగసాగింది. ఆత్మావేశం కలిగింది. ఈతలో తన చేతులు, కాళ్లు సక్రమంగా కదలసాగాయి. ఒకమాటలో చెప్పాలంటే - ప్రొఫెసర్ వేగం ఉన్నికృష్ణన్ వేగంతో సమానమైంది. ఒక 15 నిమిషాల్లో ప్రొఫెసర్ యథావిధిగా ఈదుతున్నాడు" ఎంత ఆశ్చర్యం! సశాస్త్రీయమైన ఈత ఒక్క గంటలో అలవడింది. తన నడుము తాడు గట్టిగా ఎవరో గట్టిగా లాగుతున్నట్లనిపించింది. ఎవరు లాగుతారు? అది నాయర్ పిలుపన్నమాట. ప్రొఫెసర్ తాడు తన కుడిచేత్తో పట్టుకొని ఒక్కసారిగా ఆ నాయర్ జవాబు చెప్పాడు. "డాక్టర్! ఆ తాడు మనం పరస్పరం పలకరించుకొనే సాధనం. జీవిత సంబంధాన్ని పెంపొందించే సాంకేతిక సూత్రమది. ప్రొఫెసర్కు గుర్తుంది "వెనుకటి కాలపు టెలిగ్రఫీ మోర్సేకోడ్✶ –ఇది నాయర్కు కూడా తెలిసి ఉంటుంది. అతడు సముద్రసంచారికదా! తప్పక తెలిసి ఉండాలి."

ఈత సాగుతూనే ఉంది. చక్రవర్తి లయాన్వితంగా లాగుతున్నాడు.

A) "_____, . . . . . . . , . ____. , __, , , , __ __. __, _ _ _, . . . . ____"
THANK YOU
Taps వెనక్కు వచ్చాయి.

B) _ _ _, _. _, , , , _ _ _, _._
(O.K, O.K)
తాడు వదులైంది.

ఇప్పుడు ప్రొఫెసర్ తనంతతానే ఈదగలుగుతున్నాడు. చక్కగా ముందుకు పోతున్నాడు. లైఫె బెల్ట్ పరమసహాయకారిణిగా ఉంది. ఈదుకుపోతున్నాడు. నాయర్ వేచి ఉన్నాడు.

సుధీర్ - కృష్ణన్కు దగ్గరగా వచ్చాడు. "థ్యాంక్సు, థ్యాంక్సు సర్" అన్నాడు. కృష్ణన్ అన్నాడు "గ్రేట్ డాక్టర్! నీకు 'ఈత' బాగా సశాస్త్రీయంగా వచ్చేసింది. ఇద్దరూ బాగా ఈదుతున్నారు. "అదంతా గురుకృప" అన్నాడు శిష్యుడైన సుధీర్. "అదంతా భగవత్కృప" అన్నాడు గురువైన కృష్ణన్.

"బాధ్యతే భగవంతుడు" అన్నాడు శిష్యుడు. "విశ్వాసమే భగవానుడు" అన్నాడు గురువు. మేఘాలు తొలగిపోయాయి. సూర్యుడు ప్రకాశించాడు. వారికి ముందు ఒకబోటు ఉంది. అదే "సముద్రగుప్త" నావ్మ స్పష్టంగా కనిపిస్తున్నది.

---

✶'మోర్కోడ్' అనేది టెలిగ్రఫీ భాష. అందులో అచ్చులు (..) చుక్కలతో - చిన్ని అడ్డగీతలతో గుర్తించబడతాయి. టెలిగ్రాఫ్ యంత్రంతో వీటి సాధనంతో సూత్రాన్ని లాగవచ్చు.

వాళ్ళిద్దరు 'సముద్రగుప్త' వైపుగా ఈదారు. సుధీర్–ఉన్నికృష్ణన్కు సన్నిహితంగా వచ్చాడు. ఇద్దరు కలిసి ఈదారు. ప్రొఫెసర్ ఆలోచనలో పడ్డాడు. ఉన్నికృష్ణనే ముందుగా బోటుదగ్గరకు వచ్చాడు. తాటినిచ్చెన మీదగా పైకి ఎక్కి బోటుమీద నిలబడ్డాడు. సుధీర్ను పైకి లాక్కొన్నాడు. ఇరువురు పైన నిలబడి ఒకరినొకరు కౌగిలించుకొన్నారు. సుధీర్ కళ్ళవెంట అశ్రువులు రాలుతున్నాయి. ఆ అశ్రుబిందువులు అతని ఆననంమీదగా జారి అంబుధిలో కలసిపోతున్నాయి.

సుధీర్ ఉన్నికృష్ణన్ వంక చూచాడు "బోటు మునగలేదు" అన్నాడు. గురువు "ఔన్మ్మ మునగలేద్మ్మ అది మునగద్మ్మ దాని నిర్మాణమే అంత. బోటుమాత్రమే కాదు మా సిబ్బంది కూడా అంతే. అంతా క్షేమమే." అనుభవజ్ఞానం కలిగింది. "అంటే.... ఈ విశాలసాగరంలో ఇదొక నాటకమన్నమాట.'

గురువు చిరునవ్వు నవ్వి అన్నాడు "నీవు ఈదగలవ్మ్మ నీకు ఆ శక్తి ఉన్నది. అది వేరు, నీవు వేరు కాదు. ఇద్దరు ఒక్కటే. "తత్త్వమ్ అస్మి తత్త్వమస్మి అది నీవు." అనుభవజ్ఞాని అన్నాడు "నాకు శక్తి ఉన్నద్మి నేనున్నాన్మ్మ నేనున్నాను."

"అది నేను (అహమ్ బ్రహ్మో స్మి). జీవిత సముద్రాన్ని దాటగలను. బాధ్యతే నావ, భగవానుడు. విశ్వాసమే సూత్రం" అన్నాడు ఉత్తమ శిష్యుడు.

అభినవ గురువు అన్నాడు "గురూజి! నీ శుశ్రూషాకాలంలో ఏమి నేర్చుకొన్నావు?." ఉత్తమగురువు "జీవితశాస్త్రాల్ని సాధికారికంగా అవగాహన చేసుకొన్నాను."

ఉత్తమ శిష్యుడన్నాడు "తమరు నా ఆత్మజ్ఞానానికి ద్వారాలు తెరిచారు. నూతన గ్రంథాన్ని పూర్తిచేయటానికి సిద్ధంగా ఉన్నాన్మ్మ నమస్కారాలు, అనేక నమస్కారాలు."

గురువు లిద్దరు ఆప్యాయంగా నవ్వుకొంటూ పరస్పరం సన్నిహితంగా వచ్చారు. అంతా సక్రమంగా ఉన్నది.

***సిద్ధాంతం జ్ఞానాన్ని కలిగిస్తుంది.***
***ఆచరణ జీవితాన్ని పొడిగిస్తుంది.***
***ఉత్తమ సాంకేతిక ప్రక్రియ ఆచరణాత్మక పద్ధతే.***
***బాధ్యతే భగవంతుడు.***
***విశ్వాసమే భగవత్సన్నిధికి చేదుకొనే త్రాడు.***

# 80. 'గ్రుడ్డు - కోడిపల్ల - ఏదిముందు ?" అక్బర్ - బీర్‌బల్ సమాలోచన

(గమనిక: ఇది కథ్మ చరిత్ర దృష్టితో కాలపరిగణనాదులు భావించక పాఠక సహృదయులు కథాకథన దృష్టితో, సందేశాత్మక దృష్టితో చూడవలసిందిగా ప్రార్థన.)

భారత చక్రవర్తిగా ప్రసిద్ధుడైన అక్బర్ గొప్ప వీరుడు మాత్రమేకాక, ఆలోచనాపరుడు, పాలనాదక్షుడు సంస్కర్త, పథనిర్దేశకుడ్మ అంతేకాదు ధ్యానకుశలుడు, తాత్త్వికుడు కూడా. మరి రాజా బీర్బల్? మేధావి. అనేక సమస్యలకు, సంప్రశ్నలకు పరిష్కారపూర్వకంగా జవాబు చెప్పగలడు. ఆనందంతో నవ్వించగల సృజనాత్మకశక్తి, సృజనాత్మక హాస్యవల్లరులు పూయించగల శక్తి బీర్బల్ సొంతం. రాజావిక్రమ్ సేన్ రాజాబీర్బల్కు సన్నిహిత మిత్రుడు. విక్రమ్ సేన్ గొప్పసేనాని, వీరుడు. అక్బరుతో పలుసార్లు యుద్ధానికి వెళ్ళాడు.

బీర్బల్–అక్బరచక్రవర్తికి బాసటగా నిలిచి బుద్ధిసంబంధమైన, బంధు సంబంధమైన వికృతపరిస్థితులలో చక్రవర్తిని కాపాడాడు. ప్రభువులకు ప్రభువైన మహాప్రభువు హోదాను నిలబెట్టాడు. ఇక రాజావిక్రమ్సేన్ అక్బరు ప్రాణాలను కాపాడేందుకు తన ప్రాణాలు త్యాగం చేసేందుకు సిద్ధపడిన సందర్భం కూడా ఉన్నది. అదేదంటే దక్షిణప్రాంతపు సుల్తానుల్లో అక్బరుకు వచ్చిన ఒక యుద్ధం. బీర్బల్, విక్రమ్–ఇద్దరు అక్బరుకు చాలా ఆత్మీయులనటంలో ఆశ్చర్యంలేదు.

అక్బరు ఇష్టపడే ఇంకొక హితవర్గం కూడా ఉన్నది. బహదుర్రహీమ్ అహమ్మద్ రాజారతన్సింగ్, అమీర్ ఖాన్ సేనానితో కూడిన ఈ వర్గం శక్తిమంతమైన సేనాని వర్గమేకాక మంత్రాలోచన సమర్థమైన వర్గంకూడా. రాజామాన్సింగ్ తరువాత చెప్పదగిన మహాసేనాని అమీర్ ఖాన్. రహీమ్, అమీర్, రతన్ అనే ఈ ముగ్గురు బీర్బల్ను విక్రమ్ను తమకు పోటీదార్లుగా భావిస్తూ వారిపట్ల స్పర్ధకూడా కలిగినట్లుండేవారు. రహీమ్, రతన్, అమీర్ తమకుతామొక ఆలోచనాకేంద్రంగా ఉంటూ ఉదాత్తభావుకులుగా వర్తించేవారు.

ఒకరోజు సాయంకాలం అక్బరుతో ఈ ముగ్గురు వనవిహారం చేస్తున్నారు. అమూల్యమైన శాశ్వత ప్రశ్నలకు జవాబు లన్వేషిస్తూ చర్చించుకొంటున్నారు. ఆ ప్రశ్నలేమిటంటే – విశ్వసృష్టికి మూల మేమిటి? భగవత్స్వరూప మేమిటి? వివిధ మతాల సారాంశ మేమిటి? జీవితానికి మూల మేమిటి?

అమీర్ ఖాన్ చెప్పాడు "షాహెన్షా! స్పష్టమైన జవాబుల్లేని ప్రశ్నలు కొన్ని ఉన్నాయి. అందుకే వాటిని శాశ్వత ప్రశ్నలని అంటారు."

రతన్ అందుకొన్నాడు "ఔను, జహాపనా! ఉదాహరణకు- తీర్-ఎ-నూర్, చేతక్ అనే అశ్వాలున్నాయి. ఈ రెండింటిలో ఏది రెండోదానికంటే గొప్పదని చెప్పగలము? ఇది జవాబులేని ప్రశ్న" అన్నాడు.

అక్బరుకు కొంచెం చిరాకు పుట్టింది. తీర్-ఎ-నూర్ అనే అశ్వం అక్బరుకు అత్యంత ప్రియమైన అద్భుతవాహనం. చేతక్ అనేది అక్బరు చక్రవర్తికి బద్ధవిరోధి అయిన రాణాప్రతాప చక్రవర్తి అధిరోహించే సుప్రసిద్ధ మహాశ్వం.

రహీమ్ ఆ పరిస్థితి గుర్తించాడు. అభిప్రాయభేదం రాకుండా చూడాలను కొన్నాడు. అందుకే అన్నాడు రతన్తో - "రతన్! అట్లాకాదు. అది నిజానికి అంతక్లిష్టమైన ప్రశ్నకాదు. 'తీర్-ఎ-నూర్' నిశ్చయంగా గొప్పగుఱ్ఱం. భారతదేశంలో అనేక ప్రదేశాల్లో అవిరళంగా జరిగిన యుద్ధాల్లో పాల్గొన్న గుఱ్ఱం అది. చేతక్ అట్లాకాద్సుమ్మ రాజస్థాన్ లోని పరిమిత ప్రదేశాల్లో మాత్రమే జరిగిన కొన్ని యుద్ధాల్లో మాత్రమే పాల్గొన్న గుఱ్ఱం అది." రతన్ ఈమాటకు జవాబు చెప్పే ప్రయత్నం చేస్తుండగా అమీర్ ఖానే అతనికి సంజ్ఞచేసి వారించాడు. రహీమ్ వాదం అక్బరుకు సంతోషం కలిగింది. చేతక్ కంటే తీర్-ఎ-నూర్ సమర్థమైనదని చెప్పాడుకదా!

రహీమ్ విషయాన్ని శాశ్వత ప్రశ్నలవైపు మళ్ళించాడు "ఆలంపనా! ఒక ప్రశ్న ఉన్నది దానికి జవాబు ఇంతవరకు ఎవరికీ దొరకలేదు" అన్నాడు. "ఏమిటది?" అక్బరు అడిగాడు. రహీమ్ చెప్పాడు "కోడిపిల్లా? లేక గ్రుడ్డా? ఈ రెండిటిలో ఏదిముందు పుట్టింది? అనేదే ప్రశ్న." అక్బరు ఈ అంశాన్ని పలువురు తాత్త్వికులతోను, భక్తులతోను చర్చించాడు లోగడ; కాని జవాబు లేదు. రతన్, అమీర్ - రహీమ్తో ఏకీభవించారు.

సరిగా అప్పుడే బీర్బల్, విక్రమ్సేన్ తోటలోకి ప్రవేశించారు. చక్రవర్తికి అభివాదం చేశారు. అక్బరుకు సంతోషం కలిగి అన్నాడు "బీర్బల్, విక్రమ్ మీకు స్వాగతం. మంచి సమయానికి వచ్చారు. మన రహీమ్ ఒక గంభీరమైన అగాథ ప్రశ్నకు జవాబు కోరుతున్నాడు." బీర్బల్, విక్రమ్ ఇద్దరూ రహీమ్, రతన్, అమీర్ లకు అభివాదం చేశారు. విక్రమ్సేన్ అన్నాడు "ఔను, మన బహదూర్ సాబ్ ఎప్పుడు ఆలోచనాత్మకంగా




సత్యం తర్కానికి అందనిస్థాయిలో ఉంటుంది
ఏకంలో ద్వయం, ద్వయంలో ఏకం
ఏకంలో సర్వం, సర్వంలో ఏకం.

ఆసక్తికరమైన చర్చలు సాగిస్తూ ఉంటారు. మీకు గుర్తుందికదా మనం యమునానది ఒడ్డున సాగించిన చర్చ! ఉత్తమాశ్వం ఏది అనే ఆసక్తికరమైన చర్చ." విక్రమ్సేన్ ప్రస్తావించిన ఈ అంశం రహీము, అమర్కు చిర్రెత్తించింది. కాని అనుకూల వాతావరణంకోసం ప్రశాంతత నభినయించారు.

రతన్ అన్నాడు – "విక్రమా! మన మిప్పుడు చర్చిస్తున్నది గుఱ్ఱాలకు సంబంధించిన కేవల భౌతికవిషయాలు కావు. రహీమ్ చెపుతున్నది అగాథ గంభీరమైన మూలసూత్రం.

"ఔను, అది అటువంటిదే" అన్నాడు అక్బర్. విక్రమ్ అందుకొన్నాడు "మన బీర్బల్ దగ్గర – భౌతికమైన ఆవేశాత్మకమైన, మేధాసంబంధమైన, తాత్త్వికమైన ప్రశ్నలకు జవాబు లున్నాయి. ఈ విషయాల్లో అతడు ప్రవీణుడు.'

అక్బరుకు వ్యతిరేకంగా బీర్బలు పడదోయటానికి రహీమ్కు ఒక అవకాశం వచ్చిం దిప్పుడు. అందుకే అనబోయాడు రహీమ్. "ఈ విషయాల్లో అక్బరు చక్రవర్తే అందరికంటే ప్రవీణుడు." రాబోయే ఇబ్బందిని బీర్బల్ పసిగట్టాడు. రహీమ్ నోరు విప్పటానికి ముందే అన్నాడు బీర్బల్ – "విక్రమ్! వరప్రసాది మన అక్బర్ చక్రవర్తి. జహాపనా, షాహెన్షా, నూర్–ఎ–హిందూస్థాన్, జలాలుద్దీన్ మహమ్మద్ అక్బర్ చక్రవర్తికంటె ప్రవీణుడెవ్వడూ లేడు. ఆలంపనా ఆక్బర్ యొక్క ఉదాత్తభావన దిన్–ఎ –ఇలాహి. నేనీవేళ ఈ స్థితిలో ఉన్నానంటే ఇది కృపామయుడైన చక్రవర్తి దయ."

విక్రమ్ తన ఆనందాన్ని అభివ్యక్తం చేస్తూ కరతాళ ధ్వని చేశాడు. రహీమ్, రతన్, అమీర్ లకు బీర్బల్ ఏకీభవించటం తప్ప మరొకదారి లేకపోయింది. బీర్బల్ విక్రమ్ను బిగించిపట్టటానికి అమీర్ ఖాన్ తనకు వచ్చిన అవకాశం పోగొట్టుకో దలచలేదు. విక్రమ్ సేన్తో అన్నాడు అమీరాఖాన్ – "రాజాజీ! తమ రేమంటున్నారు?

ఆత్మీయుడైన బీర్బల్ దగ్గర అన్ని ప్రశ్నలకీ జవాబులున్నాయా?" "ఔను" అన్నాడు రుసరుసలాడే విక్రమ్. రహీమ్ అక్బర్ చక్రవర్తికి ప్రణామంచేస్తూ అడిగాడు. "షాహెన్షా–ఎ–హింద్! రాజాబీర్బల్కు నేను దివ్యమైన ఒక ప్రశ్న వేద్దునా?" అక్బర్కు సరదాపుట్టింది. "అట్లాగే, వేసెయ్" అన్నాడు. రహీమ్ అహమద్ – రాజాబీర్బల్ను అడిగాడు "బీర్బల్జీ! గ్రుడ్డా? లేక కోడిపిల్లా? ఏది ముందు?" బీర్బల్ నిశ్శబ్దంగా ఉన్నాడు. కళ్లు మూసుకొన్నాడు. విక్రమ్సేన్లో ఉత్కంఠ పెరిగింది. రహీమ్, రతన్, అమీర్ల కు లోలోపల

సంతోషంగా ఉన్నది. కారణం? సాధారణంగా బీర్బల్ వెంటనే జవాబు చెప్పేవాడు ఇప్పుడు నిశ్శబ్దంగా ఉన్నాడు. బీర్బల్కు మంచి పరీక్షవచ్చిందని రహీమ్ నిశ్చయించుకొన్నాడు. బీర్బల్ ఏ జవాబిచ్చినా అది తప్పేనని నిరూపించవచ్చు. రహీమ్ ఆలోచించాడు – "కోడిపిల్లే ముందుపుట్టిందని చెప్పాడనుకో, అయితే అది ఎక్కడినుంచి పుట్టిందనే ప్రశ్నవస్తుంది. గ్రుడ్డు లేకుండా పిల్ల పుట్టదుకదా! ఒకవేళ గ్రుడ్డే ముందు పుట్టిందని బీర్బల్ చెప్పాడనుకో, గ్రుడ్డు ఎక్కడినుంచీ పుట్టిందనే ప్రశ్న పుడుతుంది. కోడిలేని గ్రుడ్డులేదు, గ్రుడ్డులేని కోడిలేదు. బీర్బల్ నిశ్శబ్దంగా ఉన్నాడంటే ఆశ్చర్యమేముంది?"

అక్బరు చక్రవర్తి గొప్ప భావుకుడు, ఆలోచనాపరుడు. విక్రమ్, బీర్బల్ క్లిష్టదశలో ఉన్నారనుకొన్నాడు. ముందుకుసాగలే రనుకొన్నాడు. విక్రమ్ పరిస్థితి కూడా అట్లాగే ఉన్నది అయితే అతనికి బీర్బల్ పట్ల గొప్ప విశ్వాసమున్నది. స్తంభించిపోయిందనుకొన్న చోట కూడా చైతన్యంతో ముందుకు సాగగల శక్తి అతనికున్నది. ఇంకా ముకుళితనేత్రుడే అయ్యున్న బీర్బలు అనుకూలంగా విక్రమ్ ప్రార్థనా ప్రకంపనలు సాగించాడు.

బీర్బల్ కళ్లు తెరిచాడు. చిరునవ్వు నవ్వి అతడు సగౌరవంగా అక్బర్ వంక చూచాడు. విక్రమ్సేన్ వంక కూడా చూచాడు అనునయంగా, విశ్వసనీయంగా. అయితే రహీమ్, రతన్, అమీర్ల వంక చూచినప్పుడు మాత్రం బీర్బల్ చూపు జగడానికి పిలిచినట్లు అవిశ్వసనీయంగా ఉంది కాని ప్రశాంతత తెచ్చిపెట్టుకొని నమ్మకంగా పలికాడు "రహీమాబ్! శుక్రియ! ఉదారుడైన మన అక్బరచక్రవర్తికి అంత క్లిష్టమైన గంభీర ప్రశ్న వేశావు. ఆత్మీయుడు, ప్రేమపాత్రుడు అయిన మన రాజావిక్రమసేనుకు అభినందన పురస్సరంగా, గుర్తుగా – రాజాధిరాజైన మన అక్బరుచక్రవర్తికి గౌరవ సూచకంగా ఈ ప్రశ్నకు జవాబు చెప్పవలసిన బాధ్యత ఖచ్చితంగా నాది."

అక్బరు పరమసంతోషంతో చిరునవ్వు నవ్వాడు. విక్రమ్సేన్ ముఖం వికసించింది. రహీమ్, రతన్, అమీర్ ఆతురత చూపారు. బీర్బల్ సంభాషణ సాగించాడు "రహీంజీ! శాశ్వతమైన ఈ ప్రశ్నకు పరిపూర్ణమైన తుదిజవాబు చిన్నెలు నాదగ్గర ఉన్నాయనే అనుకొంటున్నాను. ఇది కంటికి కనిపించే గుర్తుమాత్రమే. ఈగుర్తే పరివ్యాప్తమై నిండారి కనిపిస్తుంది – విత్తే చెట్టైనట్లు. నిప్పురవ్వ అగ్నిజ్వాల అయినట్లు. పరిష్కారాన్ని ప్రసాదించే భావం కావాలంటే దాన్ని ప్రోదిచేసి వికసింపజేసే ప్రక్రియ తెలుసుకోవాలి.'

బీర్బల్ మనసులో ఏముందో ఎవరికీ తెలియదు. రాజాబీర్బల్ మళ్ళీ అందుకొన్నాడు – "బహదూర్! దానికి ప్రగాఢమైన భావన కావాలి. ఆ భావనకు నాలుగు నెలలు ధ్యానంతో పదును పెట్టాలి. వచ్చే వర్షాకాలపు చాతుర్మాస్యం సరైన కాలం. ప్రశాంతప్రదేశమైన అహమద్పూర్ దీనికి ఎంతో తగిన తావు. నేను, నాకుటుంబం అక్కడ ఉండేందుకు నీవు ఏర్పాట్లు చెయ్యగలిగితే – ఆశ్చర్యకరమైన నీ గంభీరప్రశ్నకు మనం సమాధానం సాధించుకోగలం." బీర్బల్ చెప్పిన ఈ మాటలు విని రహీమ్ ఉత్కంఠతో గుటక వేశాడు. "రాజాబీర్బల్ పర్యటన చిన్నదికాదు. పెద్దదే. అహమ్మద్పూర్లో నాలుగు నెలల నివాసమంటే – ఖర్చు బాగానే అంటుకుంటుంది.' అతను ఆలోచన చేశాడు.

నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ అక్బర్ అన్నాడు "బీర్బల్ ఎందుకు? నీవు వస్తే అహమ్మద్ చాలా సంతోషిస్తాడు. ఆ ప్రదేశం చాలా మంచిప్రదేశం" – వెంటనే రహీమ్ అందుకొని. "నాలుగు నెలలు రాజాబీర్బల్తో కలిసి ఉండడమంటే గొప్ప ఆనందం. అది సదవకాశం. రాజాజీకి స్వాగతం" అన్నాడు.

బీర్బల్ "థ్యాంక్స్, చాలా థ్యాంక్స్" అన్నాడు. విక్రమ్సేన్ "నాపర్యటన కార్యక్రమంతో నేనూ బీర్బల్తో కలిసి వెళుతాను. భగవద్గీతపై నా వ్యాఖ్యానాన్ని ముగించాలి అన్నాడు. రహీమ్కు చిరాకువేసింది. పిలవకుండా వచ్చే ఈ యిద్దరు అతిథుల్ని తనపై బలవంతంగా రుద్దుతున్నందుకు. అక్కడ తనది పరిమితసౌకర్యాల్తో ఉన్న చిన్న రాజ్యం కదా!

నాలుగు నెలల చివర అహమ్మద్పూర్ ఖర్చు తడిసిమోపె డౌతుంది. రహీమ్ రతనవంక చూచాడు. వాళ్ళిద్దరు అసహాయంగా చూచారు. అక్బర్ అన్నాడు – "బీర్బల్! చాలా బాగుంది నీ ఆలోచన్మ మేమూ రెణ్ణాల్ల తరువాత వచ్చి అహమ్మద్పూర్లో మిమ్మల్ని చూస్తాం. మన మహాప్రశ్నకు మధ్యస్థమైన జవాబేమైనా లభిస్తుందేమో చూడాలి."

రహీముకు పిచ్చెత్తినట్లైంది. రతన్, అమీర్ క్రుంగిపోయారు. వాళ్ల ఉత్సాహాలు నాభికి దిగువనుండే మూలాధార చక్రాల (లతీఫా–ఎ–ఆదమ్) క్రిందికి జారిపోయాయి. చక్రవర్తి రాక పెద్దఖర్చు. పెనుభూతంలా కనిపించింది. రహీమ్ అహమ్మద్ దృష్టిలో తాను, తన అహమ్మదాపూర్ రాజ్యం చిన్నాభిన్నామైనట్లు కనిపించింది. నిశ్శబ్దంగా ఉన్నాడు.

విక్రమ్‌సేన్ అన్నాడు "బహదూర్ జీ! ఏదైనా సమస్యగా ఉందా? ఏదైనా అసౌకర్యంగా ఉంటే మా భీమాల్ ఎస్టేట్ ఏర్పాట్లు చేస్తాను. వర్షాకాలంలో మా ఎస్టేట్ ఎంతో సరదాగా ఆశ్చర్యం కలిగిస్తుంది."

రహీమ్, రతన్, అమీర్ దిగ్భ్రాంతి చెందారు. అక్బర్ విక్రమ్సేన్ దగ్గరకు అతిథిగా వెళితే విక్రమ్ బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేస్తాడు. విక్రమ్, బీర్బల్ చక్రవర్తికి శాశ్వతంగా సన్నిహితులౌతారు. ఈ అవకాశాన్ని రహీమ్ జారవిడుచుకోదలచలేదు.

అతడన్నాడు "వీల్లేదు, వీల్లేదు, నాలుగు నెలలు రాజాబీర్బల్ను మాతో ఉంచుకోవాలి, అది మాకే గొప్పగౌరవం. నీవు కూడా కలిసి మాతో ఉండటమంటే అది మాకు ప్రత్యేకగౌరవం. ఆ సమయంలో హిందుస్థాన్ ప్రభువును ఆహ్వానించుకోవటం గొప్ప గౌరవంకదా!" అతనికి అత్యంత సన్నిహితమిత్రులైన రతన్ అమీర్లను ఆహ్వానించటం తప్ప గత్యంతరం లేదు. బీర్బల్ విక్రమ్ చేసే కొంటె పన్నాగాలను తిప్పికొట్టటానికి వీళ్ళిద్దరూ విధిగా ఉండాలి. అతడన్నాడు – "ఆత్మీయులైన రతన్! అమీర్! మీరుకూడా నాకు సాహాయ్యంగా ఉంటారుగదా!" అమీర్ అన్నాడు "రత నీకు, బీర్బలు విక్రమ్కు తోడుగా ఉంటాడు. నేను చక్రవర్తికి తోడుగా ఉంటాను."

రతన్ "ప్రస్తుతపరిస్థితిలో ఇది మంచి ఆలోచనే" అని అనుకొన్నాడు. నాలుగు నెలలు బీర్బల్ దుష్ప్రభావం నుంచి అక్బర్ విముక్తుడౌతాడు. అమీర్ తక్కిన కథ నడుపుతాడు అది అందరికీ అంగీకారమైంది. చక్రవర్తి దగ్గర అందరు సెలవు తీసుకొన్నారు.

రహీమ్, రతన్, అమీర్ ముగ్గురు రతన్ ఇంటికి వెళ్ళారు. ఎవరెవరికి ఏ స్థాయిలో ఏర్పాట్లు చేయాలో తెలుసుకొనేందుకు వెళ్ళారు. బీర్బల్ ఇంటిదాకా బీర్బల్ విక్రమ్ కలిసి ప్రయాణం చేశారు. అక్కడ విక్రమ్, బీర్బల్ను గాఢంగా హత్తుకొని, శుభాకాంక్షలు చెప్పి అతనినుండి సెలవు తీసుకొన్నాడు.

అక్బర్ అహమ్మద్పూర్ వెళ్ళే త్రోవలో తాను చూడవలసిన తన ఏలుబడిలోని రాజ్యాలను గూర్చి ఆలోచించాడు. తాను అక్కడికి రావటం ద్వారా తన ప్రభావం వాటిమీద తిరిగి సుస్థిరం చేయటంగూర్చి ఆలోచించాడు. అక్కడి రాజులు, సేనానులు, సాధారణ ప్రజలు తనకు అందజేసే విలువైన కానుకలను గూర్చి కూడా ఆలోచించాడు.

అహమ్మదాపూర్ చాలా అందమైన ప్రదేశం. దగ్గరలో ఒక కాననర్ష్మ బహదూర్ రహీమ్ అహమద్ కోట అద్భుతమైన కోట. లోపల బయట చుట్టూ ఎన్నో సరస్సులు, ఉద్యానవనాలు.

బీర్బల్ తన 256 మందితో కూడిన యాత్రికబృందంతోను విక్రమ్ తన 410 మంది యాత్రిక బృందంతోను వచ్చి కోటలో విడిదిచేశారు. అహమ్మద్ మహల్లో సగం భాగం వాళ్లే ఆక్రమించుకొన్నారు. బీర్బల్ ఈశాన్యభాగం ఆక్రమించుకొన్నాడు. అక్కడైతే ప్రభాతవేళ సూర్యోదయం, సప్తర్షిమండలాన్ని ధ్రువనక్షత్రాన్ని రాత్రివేళ చూచేందుకు వీలుగా ఉంటుంది. బీర్బల్ ప్రగాఢ ధ్యానంలోకి వెళ్ళాడు. ఒంటిపూట భోజనం, మత్తుకలిగించే పదార్థాలేవీ తాకటం మానేశాడు. పెద్ద ఉల్లి, చిన్న ఉల్లి కూడా విసర్జించాడు. బ్రహ్మచర్యం అభ్యసించాడు. ప్రపంచమతాలన్నిటికి సంబంధించిన గ్రంథాలను అధ్యయనం చేయటం, వాటికి 'నోట్సు' వ్రాసుకోవటం మొదలుపెట్టాడు. ప్రపంచమతాలంటే– వేదాలు ఉపనిషత్తులు, జెండ్ అవెస్టా, బౌద్ధం, క్రైస్తవం, ఇస్లాం, సూఫిజం, టావో, జెన్, శుద్ధాద్వైతతత్త్వం, ద్వైతం, విశిష్టాద్వైతం, అద్వైతం మొదలైనవన్నమాట. అతడు అభ్యసనపద్ధతిలో ఉన్న ఋషి, సంయమి, ఫకీర్, యోగి. భగవద్గీతమీద తన వ్యాఖ్య – 'విక్రమార' అనే పేరుతో వ్రాయటం మొదలుపెట్టాడు.

అహమ్మద్‌పూర్‌లో సాగుతున్న వీరి తపస్సు వార్త ఆ ప్రాంతమంతా బాగా ప్రాకిపోయింది. సాయంకాలమయ్యేసరికి గురూజీ బీర్బల్ మహారాజ్ని, విక్రమ్పండిట్ను దర్శించుకొనేందుకు జనం వస్తున్నారు. గురూజీ, పండిటీ అనేవి వారి రెండవపేర్లుగా ప్రసిద్ధి చెందాయి. బీర్బల్, విక్రమ్ సాయంకాలం కలుసుకుంటారు. బీర్బల్ – వివిధ మతాలపైన ఉదయం, సాయంకాలం ప్రసంగిచంటం మొదలు పెట్టాడు.

బీర్బల్, విక్రమ్ ల విచిత్రప్రవర్తన రహీమ్ అహమద్, రతన్సింగులకు అయోమయంగా ఉంది. పూర్తిగా విసిగిపోయారు. ఖర్చు రోజుకు వెయ్యి అష్రఫ్లకు పెరిగిపోయింది. వారు బాగా బలహీనపడిపోతున్నారు. రెండు నెలలు ఒక పుస్తకంలోని రెండుపుటల్లా గడచిపోయాయి. అక్బర్ ఢిల్లీ నుంచి బయలుదేరి 15 రోజుల్లో అహమద్పూర్ చేరుకొన్నాడు. ఆయనకు పెద్ద స్వాగతోత్సవం జరిగింది. అహమద్పూర్ జనసమ్మర్దంతో కాళీ లేకుండా పోయింది.

రహీమ్ తాను చేయగలిగినంతా చేశాడు. జరిగిన ఏర్పాట్లన్నీ అక్బరును ముగ్ధుణ్ణి చేశాయి. రహీమ్, రతన్, అమీర్ మానసికంగా తేరుకొని, పరిస్థితిని సద్వినియోగం చేసుకోవాలని అనుకొన్నారు. రహీమ్కు చాలా అందమైన ఇద్దరు కూతుళ్ళు. ఆ యిద్దరిలో ఒకమ్మాయిని సలీమ్ యువరాజుకిచ్చి పెళ్ళిచేద్దామనుకొన్నాడు. అంటే అతని యువరాణుల్లో తన కూతురూ ఒక యువరాణి అవుతుందన్నమాట. ఆరోజుల్లో యువరాజులకు, రాజులకు చాలామంది కాని రహీమ్కు ఒక పెద్ద చీకాకు వచ్చిపడ్డది. భార్య లుండేవారు. అదేమంటే – తన రహస్యవార్తాహరుల ద్వారా ఒక సమాచారం అందింది. పెద్దకూతురు మోహరున్నీసా రాజాబీర్బల్ కుమారుడైన తేజ్బల్ యువరాజును ప్రేమించటం మొదలుపెట్టిందనే వార్త. ఇది క్రొత్తగా వచ్చిపడిన చిక్కు.

అక్బర్ – రహీమ్ ఆక్రమించిన భవనభాగంలో తాను ప్రవేశించాడు. రహీమ్ మంత్రి బంగళాలోకి మారాడు. బీర్బల్ ఇక్కడకు వచ్చి ఇవ్వాళ్లికి 2 నెలల 25 రోజులు. బీర్బల్ ఉంటున్న పోర్షన్కు దగ్గర్లో ఉన్న కోర్టు గార్డెన్లో సాయంకాలం అందరూ ఆసీనులైనారు. బీర్బల్ విక్రమ్ ఆకారాలు ప్రకాశమానంగా ఉండటం అక్బర్ మనస్సులో మంచి ముద్రవేసింది.

అక్బర్ బీర్బల్ను అడిగాడు. “రాజా గారూ! మన చిరంతన ప్రశ్నకు జవాబేమైనా కనుక్కొన్నారా? గ్రుడ్డా? కోడిపిల్లా? ఏదిముందు?” బీర్బల్ జవాబివ్వటానికి ముందు కొన్ని క్షణాలు ఆగాడు. “జహాపనా! నన్ను చూచేందుకు తమరు ఇంతదూరం వచ్చారు. నేను అదృష్టశాలిన్మి రహీమ్జీకి రతనీ జీకి నేను కృతజ్ఞుణ్ణి – పరమగంభీరమైన ప్రశ్న అడిగినందుకు. ఆ ప్రశ్నవల్లనే – నేను అనేక మతాల అంతరంగాల్లోకి ప్రవేశించ గలుగుతున్నాను.’

అతడు కొంచెంసేపాగి మళ్ళీ చెప్పాడు. “గ్రుడ్డా? పిల్లా? ఏది ముందు?” గాఢంగా ఆలోచించిన తరువాత ఇప్పుడు చెప్పగలుగుతున్న దేమిటంటే గ్రుడ్డూ ముందుకాదు. కోడిపిల్లా ముందుకాదు. ఈ నాలుగు నెలల తరువాత సంపూర్ణ సమాధానం స్పష్టపడుతుంది. ఫతేపూర్ సిక్రీలోని దివాన్–ఎ–ఆమ్లో దాన్ని మీకు కూడా సంతోషంగా చెప్పగలను.

అక్బరు గాఢాలోచనలో పడ్డాడు. కొన్ని నిమిషాలాగి “ఆశ్చర్యం! బీర్బల్ అసామాన్యుడు” అని అన్నాడు. అక్బరు ఇందులోని వాస్తవాన్ని గుర్తించాడు. బీర్బల్

ప్రస్తుత సమాధానం వాదాలు, చర్చలు, అభిప్రాయభేదాలు రాకుండా ఉండేటట్లు వున్నది. విక్రమ్ హాయిగా ఉన్నాడు. రహీమ్, రతన్, అమీర్లకు సగం బోధపడింది. అట్లాగే తల ఊపారు.

అక్బర్ అన్నాడు "అచ్ఛా! మనం రేపు వెళుతున్నాం. బీర్బల్, ఫతేపూర్ సిక్రీలో నిన్ను చూచి నీ జవాబు వినేందుకు ఎదురుచూస్తుంటాము. చివరి జవాబు ఇచ్చేందుకు 'అల్లా' నిన్ను సిద్ధం చేయుగాక! ఖుదా హాఫీజ్." బీర్బల్ "నమస్తే" అన్నాడు.

సాయంకాలం చక్రవర్తి గౌరవార్థం రహీం ఒక పెద్ద విందు ఏర్పాటుచేశాడు. అందరూ సంతోషంగా ఉన్నారు. బాల్య, యౌవన, కౌమార, వార్ధకాల్లో ఉన్న అందరూ పాల్గొన్నారు. ఒక సంగీత కార్యక్రమం జరిగింది. మహారాణి జోధబాయి కృష్ణ భజన గానం చేసింది.

అప్పుడు గాఢ భక్తిభావంతో కూడిన గజళ్లగానం, ఆ తరువాత కవాలీ కార్యక్రమం సాగింది. రహీమీ పుత్రిక అద్భుతంగా ఉన్నది. యువకులు చాలా ప్రేమగీతాలు ఆలపించారు. బీర్బల్ కొడుకు తేజ్బల్, విక్రమ్సేన్ కొడుకు విజయ్ సేన్ గుండెకరిగే ప్రేమగీతాలు పాడారు. ఇద్దరూ అందమైనవాళ్లే. అందరూ తమదృష్టి వారిమీదనే నిలిపి విన్నారు. వయసులో ఉన్న అమ్మాయిల కళ్లు నవాబుల, రాజాల పుత్రికల కళ్లు జిగేలుమంటున్నాయి. బీర్బల్, విక్రమ్లు మాత్రం ఈ ఉత్సవానికి హాజరుకాలేదు. వాళ్లు తమ తపస్సులో నిమగ్నమై ఉన్నారు.

రహీమ్, రతన్, అమీర్లు చక్రవర్తి ఒక విచిత్ర మనఃస్థితిలో ఉండటం చూచారు. ఆ ముగ్గురూ ఒక వ్యూహం పన్నారు. అక్బరుకు దగ్గరగా జరిగారు. అమీర్ అక్బర్కు మరీ దగ్గరగా వచ్చాడు. "ఒక ముఖ్యమైన విషయం గూర్చి చర్చ జరిపేందుకు తమతో రావలసింది"గా అక్బర్ను అభ్యర్థించాడు. అక్బర్ . అంగీకరించి, రాణిజోధ్బాయితో తనను మన్నించవలసిందిగా కోరి ఉత్సవ మందిరానికి వెనుకనున్న అందమైన ఆంతరంగిక మందిరానికి వెళ్ళాడు. వారు కూర్చున్న తరువాత రతన్ అన్నాడు "షాహెన్షా! షాన్-ఎ-హిందూస్థాన్! మా ప్రియతమ చక్రవర్తీ! దయతో తమరిక్కడకు విచ్చేసినందుకు రహీమ్ తమకు ఎంతో ఋణపడి కృతజ్ఞుడై యున్నాడు. ఇతడు తమ దయను మరొక విషయంలో కూడా ప్రసరింపజేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాడు. అదేమంటే - ఈయన కుమార్తె మెహరున్నీసాను - మహాసౌందర్యవతియైన మెహరున్నీసాను - షాన్-ఎ-హింద్ యువరాజు-నూరుద్దీన్ మహమ్మద్ సలీమ్కు అర్ధాంగిగా అంగీకరించటం."

అక్బర్ చిఱునవ్వు నవ్వాడు.

అతడు తన కన్నుల్లో దయార్ధ్రమైన వెలుగురేక విరియగా అన్నాడు “రహీమ్! ఆశ్చర్యం! అద్భుతం! అద్భుతం!! అనేక కృతజ్ఞతాభివందనాలు! నీ యిద్దరు కుమార్తెలు – మెహరున్నీసా, జేబున్నీసా కేవల అందమైనవారు మాత్రమేకాదు్మ బుద్ధిశాలినులు, విద్యావతులు కూడా. అటువంటి బిడ్డలున్నందుకు నీవు అదృష్టవంతుడవు. రహీమ్, రతన్, అమీర్ ఆనందపడ్డారు. హిందుస్థాన్ చక్రవర్తికి రహీమ్ ఈవిధంగా సన్నిహిత సంబంధికుడు అవుతున్నాడని రహీమ్, రతన్ భావించారు. ఇది రహీమ్కు, తమకు కూడా గొప్పగౌరవంగా భావించారు.

అక్బర్ అన్నాడు. “మెహర్ను సలీమ్కు ఇవ్వాలనుకోవటం సంతోషం. కాని, రహీమ్! నీ మహాభవనంలో ఏం జరుగుతున్నదో నీకు తెలుసా? మెహర్, జేబ్లు తేజ్, విజయ్లతో గాఢప్రేమలో మునిగి ఉన్నారని మాకు రహస్యసమాచారం అందింది. ప్రేమకథ చాలా ముందుకు నడిచింది! నీకు తెలుసా?” రహీమ్కు ఇది దిగ్భ్రాంతి కలిగించింది. మెహరున్నీసా తేజబల్ ఒకరినొకరు ఇష్టడటం రహీము సూచనగా తెలుసు కాని జేబ్ గూర్చి లీలగా కూడా తెలియదు. అక్బరు మళ్లీ పొడిగించాడు సంభాషణ. “రహీమ్! తేజ్ విజయ్ లు ఉజ్జ్వల భవిష్యత్తున్న సమర్థ యువనాయకులు. వీరిద్దరు సలీమ్కు చాలా సన్నిహితులు.” అక్బర్ మళ్లీ చిఱునవ్వు నవ్వాడు. “రహీమ్! నీ రాజ్యం బాగా సుభిక్షంగా ఉన్నదా? ప్రజలు సుఖంగా ఉన్నారా? ఉద్యోగులు నిజాయితీగా ఉంటున్నారా? పేదలను గూర్చి నీవు శ్రద్ధ తీసుకొంటున్నావా? స్త్రీలకు గౌరవ మర్యాదలు జరుగుతున్నవా? పెద్దలను గూర్చి పిన్నలను గూర్చి బాగా జాగ్రత్త తీసుకుంటున్నారా? పట్టుదలతో చురుగ్గా ప్రవర్తించే మీ సైన్యం బీజపూర్ గుల్బర్గా సుల్తానుల మీద దండెత్తటానికి సిద్ధంగా ఉన్నారా?” రహీమ్కు అర్థమైంది – అక్బర్ విషయం మార్చి ప్రశ్నలన్నిటికీ జవాబు చెబుతున్నట్లు రహీమ్కు అర్థమైంది.

అక్బర్ ఉత్సవమందిరానికి వెనుదిరిగి వెళ్ళాడు. రాత్రి బాగా ప్రొద్దుపోయింది. అందరూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. లేతవయసు యువతులు మహారాణి జోధ్బాయ్ ఆశీస్సులు అందుకోవటానికి వెళ్ళారు. మహారాణి మెహరు జేబ్ను ఆశీర్వదించి అన్నది “మెహర్! మాకు మిఠాయి పంచిపెట్టేందుకు మీ అమ్మ అక్తర్బేగం మమ్మల్ని మళ్లీ అందాల అహమద్పూర్కు పిలిపించాలని ఆమెతో చెప్పు.” మెహర్ సిగ్గుతో

కుంచించుకుపోయింది. అక్తర్బగమ్ సమాధానం చెప్పింది. “మహారాణీ! మీ ఆశీస్సులతో అది మాకు మహానందకారణం.”

జోధ్బాయి హాయిగా అన్నది “దానికంటే ముందు మీ అందరూ ఫతేపూర్ రండి.” అందరూ చిఱునవ్వులు చిందించారు. అక్బరు తన పర్యాటక బృందంతో ఫతేపూర్ తిరిగివచ్చాడు. అమీర్ కూడా తిరిగివచ్చాడు. – రతన్ అక్కడే ఉండిపోయాడు. రహీమ్, రతన్, సంభాషించుకొన్నారు.

రహీమ్ పలు సందర్భాల్లో ఆందోళనపడ్డాడు. ఆందోళనతోనే అన్నాడు. “రతన్ జీ! కోడిపిల్ల, గ్రుడ్డును గూర్చి బీర్బల్కు వేసిన ప్రశ్న నా ప్రాణానికి బావిలా చిఱుగుంటలా తయారైంది. అనుదినం బీర్బల్ ఇక్కడే మకాం వేయటంతో నా జేబు కాళీ అవుతున్నది. బీర్బల్ ఇంతకాలం ఉండటం చక్రవర్తి కూడా కొన్నాళ్లుండటం – నా ఖజానాను వట్టిపోయేట్లు చేశాయి. దీనికితోడు తేజ్బల్, విజయసేన్ యువకులు అహమ్మద్పూర్ చుట్టూ అసంభవనాయకుల్లా సంచరించటం! మెహర్ – జేబ్ పరిస్థితి నాకంటే చక్రవర్తికే విపులంగా తెలియటం నాకు అవమానకరంగా ఉన్నది. తేజ్ని విజయ్ని ఏదో ఒక సాకు చెప్పి దూరంగా పంపవలసిందని బేగంజీ నాకు సలహా ఇచ్చింది.”

రతన్ అన్నాడు. “బీజపూర్ మీద దండయాత్రకోసం తేజ్ను విజయ్ను పంపేందుకు వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు వారిని పిలిపించేందుకు సేనానాయకుడైన అమీరన్కు నేను అత్యవసరంగా వర్తమానం పంపుతాను. అది వారికి మేలుచేస్తుంది. వారు రెండు సంవత్సరాలు దూరంగా ఉంటారు.” రహీమ్ “చాలా బాగుంది” అన్నాడు.

మరునాడు ఉదయం బీర్బల్ – రహీము, రతన్ను పిలిచి ఎంతో స్నేహపూర్వకంగా వారితో అన్నాడు “బహదూర్! రాజాజీ! ప్రియమైన విక్రమ్, నేను మీరు చేసిన ఏర్పాట్లకు ఎంతో కృతజ్ఞులముగా ఉన్నాం. ఒక సోదరుని గృహంలో ఉంటున్నట్లుగా ఉందికాని, కేవలం సహవ్రతుడితో కలసి ఉంటున్నట్లుగా అనిపించలేదు.”

రహీమ్ “శుక్రియ” అన్నాడు. బీర్బల్ “రహీంజీ! విజయ్, తేజ్ వాళ్ల కాలాన్ని ఇక్కడ వృథా చేస్తున్నారు. సేనాధిపతి అమీర్ ఖాన్ వీళ్లిద్దర్నీ పిలిచి దక్షిణాది దండయాత్రకు తీవ్రంగా సైనికశిక్షణ తీసుకొనేటట్లు – అమీర్ ఖానీకి నీవు సమాచారం అందించగలవా? అట్లా చేస్తే రాజా విక్రమీ నేను మీకు కృతజ్ఞులము” అన్నాడు. విక్రమ్ “అది

చాలామంచిపని" అన్నాడు. రహీమ్, రతన్ దిగ్భ్రాంతి చెందారు. "ఈ మోసగాళ్లు కూడా మనలాగే ఎట్లా ఆలోచించగలిగారు? వాళ్లు మనల్ని వట్టిపోయేట్లు చేస్తున్నారు." రహీమ్ పైకి "ఔను రాస్తాను. కాని ఈ ప్రియమైన కుమారులు ఇంత త్వరగా వెళిపోతారే?! అని అన్నాడు విక్రమ్. అది తరవాతి సంగతి, ముఖ్యమైన సంగతి ఏమిటంటే వాళ్ళు ముందు యుద్ధవీరులు కావాలి. నగరవీరులు కావటం తరవాతి సంగతి." "కరక్టు; చక్కగా చెప్పావు" అన్నాడు రాజారతన్సింగ్. బహదూర్ "బాగుంది" అన్నాడు.

రతన్ అమీరక్కు ఒక జాబు వ్రాశాడు. రెణ్ణాళ్లు గడిచాయి. గురువారం ఉదయం అక్తర్బేగమ్ రహీమ్ దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చింది. "పిల్లలు కనపడటం లేదమ్మ మెహర్, జేబ్ ఏమైనట్లు?" అన్నది. రహీమ్ రతనన్ను పిలిచి నిశ్శబ్దమైన అన్వేషణ జరిపించాడు. చాలమంది పడుచు పిల్లలు అహమద్ మహద్ మూలమూలలకు వెళ్ళి వెదికారు. మెహర్ను కాని జేబ్ను కాని ఎవ్వరూ కనుక్కోలేక పోయారు. వారు కొన్ని వస్తువుల్ని మాత్రమే తీసుకొనివెళ్లారు. ఆభరణాలు విలువైన వస్తువులు అక్కడే వదిలారు. రతన్ బుర్రలో ఒక ఆలోచన మెరపుమెరసినట్లు తోచింది. "తేజ్బలు, విజయసేన న్ను పిలవండి" అన్నాడు. ఉదయం 10 గం?కు అదీ తేలిపోయింది. వీళ్ళిద్దరు కూడా అక్కడ లేరు. రహీమ్ నిర్జీవుడైనాడు. మానసికంగా విపరీతంగా క్రుంగిపోయాడు. అక్తర్భేగమ్ తెంపులేకుండా ఏడుస్తున్నది.

బహదూర్ రహీం, బేగమ్ అక్తర్మ్మ రాజారతన్ సింగ్, రాణీరూపమ్మతి వీరందరు రాజాబీర్బలు, రాణీపద్మాజీని, రాజావిక్రమ్ సేన్ ను, రాణి సులోచనాదేవిని చూచేందుకు వెళ్ళారు. వారు బీర్బల్ ధ్యానమందిరం బైట పద్మాజీని, విక్రమసేను, సులోచనను కలిశారు. మందిర ద్వారాలు మూసి ఉన్నాయి. వారందరూ మనసు బిగబట్టుకొని ఉన్నారు. రహీమ్ అనుకొన్నాడు "కొంపకాలిపోతుంటే ఈ బీర్బల్ స్తిమితంగా కూర్చుని ఉన్నాడు.'

తలుపులు తెరచుకొన్నాయి.

అందరూ లోపలికి వెళ్ళారు. బీర్బల్ ప్రకాశవంతంగా వెలిగిపోతున్నాడు. రహీము, రతన్ను అతడు ఆహ్వానించాడు. ఆలింగనం చేసుకొన్నాడు. జనానాను పరమగౌరవంగా పలకరించాడు. అతడు సంతోషస్థితిలోనే ఉన్నాడు. బీర్బల్ అన్నాడు "బహదూర్! అంతా స్పష్టంగా ఉందికదా! పరిష్కారం దొరికింది అంతా సవ్యంగానే ఉంది."

అక్తర్ ఆనందంతో అరచింది. "పరిష్కారం దొరికిందా? అద్భుతం! నా కంటి వెలుగులైన మెహర్, జేబ్ కనిపించారా? నన్ను వాళ్లదగ్గరకు తీసుకొనిపోండి!" బీర్బల్ అన్నాడు "మెహర్కు జేబ్కు ఏమైంది? నేను మన చిరంతన ప్రశ్న గ్రుడ్డు, కోడిపిల్లను గూర్చి మాట్లాడుతున్నాను. ఆ చిరంతన ప్రశ్నకు పరిష్కారం లభించింది."

రహీమ్ అన్నాడు. "గుడ్డును గూర్చికాని, కోడిపిల్లను గూర్చికాని ఇప్పుడు నాకేమీ పట్టదు. నా ప్రశ్నను ఉపసంహరించుకొంటున్నాను. ఉన్న ప్రశ్నల్లా మెహరున్నీసా గూర్చి, జేబున్నీసా గూర్చి." బీర్బల్ అడిగాడు "ఏమైంది వాళ్ళకు? మాకు వాళ్ళు ప్రేమాస్పదులు. బాగున్నారా? క్షేమంగా ఉన్నారా? రాణి పద్మాజీ! వాళ్ళు నీతోనే ఉన్నారా? నీకు వాళ్ళు సన్నిహితులుకదా! వాళ్ళెక్కడున్నారు?"

రాణి పద్మాజి "నాకు తెలియదు, నువ్వు నీ సమాధి నుండి మేలుకో. సత్యజగత్తులోకి రా. ఎప్పుడూ ఆలోచనలో మునిగి ఉంటావు" అని అన్నది. రహీమ్ అన్నాడు "తేజ్బల్, విజయసేన్ కూడా కనబడటంలేదు." అందరూ దిగ్భ్రాంతిచెందారు. నిశ్శబ్దత పూర్తిగా ఆవరించింది.

బీర్బల్ చిరునవ్వు నవ్వాడు. "గాభరాపడకండి, వాళ్ళు క్షేమంగానే ఉంటారు. విజయ్ను గూర్చి తేజ్ను గూర్చి నాకు తెలుసు. వాళ్లు బాధ్యత తెలిసినవాళ్లు. తప్పు చెయ్యరు. మెహర్, జేబ్ – ఇద్దరూ వివేకంగల పిల్లల్కు ఆ అమ్మాయిలు రహీమ్జీకి, అక్తర్జీకి మంచిపేరు తెస్తారు. అందరికీ తెలిసేలా ఏదీ ప్రకటించవద్దు. రహీమ్జీ, రతనీ, విక్రమా! మనం ప్రత్యేకంగా కలుసుకుందాం" అన్నాడు.

అప్పు డతడు స్త్రీలనుద్దేశించి ఇట్లా అన్నాడు. "పద్మాజీ! సోదరీమణులారా! మనం జాగ్రత్తగా కృషిచెయ్యాలి. అంతా సాధారణంగానే వ్యవహరించండి. అతిథులందరిని గూర్చి జాగ్రత్త తీసుకోండి. ఒక విషయము. మెహర్, జేబ్ మన బిడ్డలుకూడా. వాళ్ళ రక్షణకోసం, క్షేమంకోసం, గౌరవంకోసం మనం చెయ్యవలసినదంతా చేద్దాం." స్త్రీలకు తిరిగి హామీ ఇచ్చినట్లైంది. వారంతా భవనం తోటలోకి వెనుదిరిగి వెళ్ళారు.

బీర్బల్లోని ఈ ఉత్తమ లక్షణాలు రహీమ్కు ఆశ్చర్యం కలిగించాయి. "రాజాజీ వందనాలు" అన్నాడు. బీర్బల్, విక్రమ్, రహీమ్, రతన్ కలిసికూర్చున్నారు. బీర్బల్ అన్నాడు "మిత్రులారా! అన్ని దిక్కులకూ నమ్మకంగల ప్రతినిధుల్ని పంపండి.

రెండువిధాలుగా జరిగే అవకాశం ఉంది. అబ్బాయిలూ అమ్మాయిలూ వేరువేరు మార్గాలలో వెళ్ళి ఉండవచ్చు. ఇదొకవిధం... ఇంకోవిధం... వారంతా కలిసే ఉండటం. రహీంజీ! నేనొక విషయం చెప్పగలన్నుు వారంతా కలిసే ఉంటే మనం ఆందోళన పడవలసిందేమీ లేదు. తేజ్ నడవడిని గూర్చి నేను నిశ్చయంగా చెప్పగలను. పద్మాజీ అనుమతి లేకుండా అత దేదీ చేయడు. ధర్మం, సత్యం, ఔదార్యం తేజ్లో మూర్తీభవించి ఉన్నాయని పద్మాజి నిశ్చయంగా చెప్పింది.' మాటలు విని విక్రమ్సేన్ "మేవార్ రాజపుత్రులకు అవమానం కలిగించే ఏపనీ విజయ్ చేయడు" అన్నాడు.

బీర్బల్ అన్నాడు "మనం సమిష్టిగా ఉన్నాం. సమస్యలు, పరిష్కారాలు జీవితసత్యాలు ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. ప్రతి పరిష్కారం క్రొత్త సమస్యను సృష్టిస్తుంది. సమస్య లేకుండా పరిష్కారం లేద్నుు పరిష్కారం లేకుండా సమస్యలేదు. సమస్యాపరిష్కారాలు కలిసే ఉంటాయి." రహీమ్కు, రతనక్కు బీర్బల్ పట్ల గౌరవం పెరిగింది. బీర్బల్లో వంచనకంటే ఆత్మజ్ఞానమే విశిష్టంగా కనిపించింది.

రహీమ్ అన్నాడు "నేను జేబ్ను గూర్చి ఆందోళన పడుతున్నాను. ఆమె ఎంతో ఆర్ద్రంగా అమాయికంగా ఉంటుంది. వయసుచేత చిన్నది కూడా." బీర్బల్ రహీమ్ను కౌగిలించుకొన్నాడు "రహీమ్జీ, అంతా సవ్యంగా ఉంటుంది." అన్నాడు. అక్కడున్న అందరూ పరస్పరం పరిష్వంగం చేసుకొన్నారు. ప్రతికక్షుల్లో సమన్వయభావం పొటమరిచింది. ఆపదలో అంగీకారం అంకురించింది. ఔను, కష్టసమయాలు ప్రతికక్షుల్ని ఏకంచేస్తాయి. బీర్బల్ అన్నాడు "నేను చెపుతూనే ఉన్నాను. సమస్యలు, పరిష్కారం కలిసే ఉంటాయని, గ్రుడ్డు కోడిపిల్ల పరిస్థితిలాగా.' విక్రమ్సేన్ వారివంక చూచి "అక్బరు చక్రవర్తిని చూడటానికి, పడుచువాళ్ళని కనుక్కోవటానికి మనం ఫతేపూర్ వెళ్ళవలసిన సమయం కాదా ఇది? పడుచువాళ్లు యమునాతీరంలో ఆగ్రాకు దగ్గరలో ఉండి ఉండవచ్చునని నా భావం.

ఫతేపూర్ సిక్రీ నుంచి వాళ్ళను వెదకటం సులభం కూడా." అన్నాడు.

రతన్ "అబ్బాయిల్ని గూర్చి అమ్మాయిల్ని గూర్చి మనమేమీ చెప్పవద్దు. మనం సిక్రి వస్తున్నట్లు వార్త పంపుదాం. సిక్రి ఎందుకంటే బీర్బల్ గారి "గ్రుడ్డు కోడిపిల్ల" ప్రశ్నకు జవాబు కనుక్కొనేందుక్కుు ఆయనతో మనం కూడా సహకరించేందుకు" అని అన్నాడు. విక్రమ్ "అది చాలా బాగుంది" అన్నాడు.

రాజా విక్రమ్ సంతోషంతో చిరునవ్వు నవ్వాడు. రహీమ్‌కు తిరిగి నమ్మకం కుదిరింది. అతడు బీర్బల్తో కరస్పర్శ చేశాడు. సత్సంకల్పంతో నిజమైన వీడ్కోలు చిన్నెలు కన్పించాయి. అహమద్పూర్లో రాజా బీర్బల్, రాణీపద్మాజి, రాజావిక్రమ్ సేన్, రాణిసులోచన, అక్తర్ బేగమ్ మనసువిప్పి మాట్లాడుకొన్నట్లనిపించింది. రాణు లిద్దరికీ రాణిరూపమతి చాల సన్నిహితంగా వచ్చినట్లైంది.

రాజాబీర్బల్, రాజావిక్రమ్ సేన్ - ఇద్దరూ గౌరవపౌరులుగా అంగీకృతులైనారు. రహీమ్కు రతన్క అమీర్కు అంకితం చేయబడ్డ 'విక్రమారా' నామక గీతావ్యాఖ్య రహీమ్ అహమ్మదే ్ఛత ఆవిష్కరించబడింది. అక్తరీ - విక్రమ్సేన్ విరచితమైన ఆ వ్యాఖ్యను ఉరుదులోకి అనువదిస్తానని ప్రకటనకూడా చేసింది.

మరునాడు ఉదయమే వారందరు ఫతేపూర్ సిక్రీకి తిరుగు ప్రయాణం ప్రారంభించారు.

'దివాన్-ఎ-ఆమ్' మందిరం శ్రోతలతో నిండిపోయింది. అనేక రాజాలు, రాణీలు విశిష్టవ్యక్తులు, సేనానులు, అధికారులు, రాజవంశీకులైన స్త్రీ పురుషులు, సామాన్య ప్రజలు సుఖాసీనులై ఉన్నారు. సింహాసనానికి వామభాగంలో నవరత్నాల ఆసనాలలో బీర్బల్ తప్ప అందరూ కూర్చొని ఉన్నారు. ఆ ఎడమవైపుననే సింహాసనం ప్రక్కనే మహారాజామాన్సింగ్ నిలబడి ఉన్నాడు. సింహాసనానికి కుడివైపున బీర్బల్, విక్రమ్సేన్ సాధారణమైన తెల్లదుస్తుల్లో కూర్చొని ఉన్నారు. బహదూర్ రహీమ్ అహమ్మద్, రాజారతన్సింగ్ - ఇద్దరూ బీర్బల్ విక్రమ్సేన్ల తరువాత కూర్చొని ఉన్నారు. సేనానాయకుడు అమీర్ ఖాన్ - తన అధికారపు యూనిఫారంతో సుప్రసిద్ధ విజయఖడ్గం వ్రేలాడుతుండగా సింహాసనానికి కుడిప్రక్క నిలబడి ఉన్నాడు.

ఎనౌన్సర్ పెద్దగా ప్రకటన చేశాడు "హోషియార్ హోషియార్ షెర్-ఎ-హింద్ జవహర్-ఎ-జహాన్, మహా హిందూస్థాన్ షాహెన్షా, జలాలుద్దీన్ మహమ్మద్ అక్బర్ విచ్చేస్తున్నారు. సలామ్! సలామ్!! సలామ్!!!"

చక్రవర్తి, చక్రవర్తిని ప్రవేశించారు. శోభయమానంగా ఉన్న ఆ యిద్దరు ఇంద్రుడు ఇంద్రాణి వలె ఉన్నారు. అక్బరు పురుషసింహంవలె ప్రాభవంతో నడిచారు. ఆశ్చర్యకరంగా జోధాబాయి ఆడుసింహంవలె నడిచింది. అక్బరు జోధాబాయిల పట్ల గౌరవంతో అందరు నిలబడి దండప్రణామాలు చేశారు. రాజదంపతులు సింహాసనాసీనులైనారు.

మియాన్‌తాన్‌సేన్ నిలువబడి చేయెత్తాడు. అందరు నిశ్శబ్దంగా ఉన్నారు. తాన్సేన్ మాట్లాడటం మొదలుపెట్టాడు. అతడు మాట్లాడగానే సంగీతం ప్రవహించింద్మి ఇంద్రజాలం ప్రభవించింది. తాన్‌సేన్‌ను వినటమంటే దివ్యనాదాన్ని వినటమే. తాన్సేన్ అన్నాడు – "గౌరవార్హులైన మా అక్బరుచవర్తీ! షాహెన్షా ! ప్రియమైన జహాపనా! అల్లా నీపట్ల కరుణామయుడై ఉండుగాక! ప్రియమైన మొఘల్ న్యాయస్థానాధిపతులారా! ఆత్మీయమహాజనులారా! ఈరోజు, చాలా ఆశ్చర్యకరమైనరోజు. అహమ్మద్పూర్ సులతానైన ప్రియమైన బహదూర్ రహీమ్ అహమద్ – ఆత్మీయుడైన రాజాబీర్బల్ను చిరంతనమైన ఒక ప్రశ్న అడిగి ఉన్నాడు. రాజాబీర్బల్ ఇంతవరకు షాహెన్షా సన్నిధిలో సర్వసమస్యలకు ప్రశ్నలకు సరైన పరిష్కార సమాధానాలు కనుగొనగలిగాడు. ఇటీవలి చిరంతన ప్రశ్నకు మాత్రము నాలుగు నెలల వ్యవధికి అనుమతి పొందాడు. చక్రవర్తి ఉదారంగా ఆ కాలాన్ని అనుమతించాడు. రాజాబీర్బల్, రాజావిక్రమ్తో కలిసి అహమద్పూర్లో బహదూర్ రహీమ్ అహమద్కు అతిథులుగా ఈ నాలుగు నెలలు ఉన్నారు. ఇప్పుడు ఆ చిరకాల ప్రశ్నకు సమాధాన రహస్యాన్ని తెలుసుకోబోతున్నారు. ప్రశ్న ఏమిటంటే – 'ఏది ముందు? గ్రుడ్డా, కోడిపిల్లా?

అందరు చప్పట్లు చరిచారు.

అక్బరు చేయెత్తి గంభీరస్వరంతో ఇట్లా అన్నాడు "ప్రియమైన బీర్బల్! నీవు నీ సమాధానంతో సిద్ధంగా ఉన్నందుకు సంతోషం. అది తెలుసుకోవాలని మేము ఆతురతతో ఉన్నాం! జవాబు మాకుకూడా మంచిమనసుతో చెప్పవలసింది.

బీర్బల్ నిలబడి ముకుళితహస్తుడై చెప్పాడు "హరిః ఓమ్! అల్లాహొ అక్బర్! షాహెన్షా హిందూస్థాన్ చక్రవర్తీ! ప్రియమైన అక్బర్ మహనీయా! నమస్కారం! పెద్దలారా! మీకు నమస్కారం. సహవ్రతులైన సమకాలీనులకు మా స్నేహసౌమనస్యాలు. పిన్నలందరికీ మా ప్రేమాదరాలు. గౌరవార్హులైన మన చక్రవర్తికి, అత్యంత ప్రియమైన బహదూర్ రహీంజీకి, రాజారతన్సింగ్జీకి, సమర్థుడైన సేనాపతి అమీర్ ఖానీకి మేము కృతజ్ఞులం. ఈ చిరకాలప్రశ్నకు సమాధానమునకు విచారణ చేయటానికి అహమ్మద్పూర్కు రాకపోకల విషయంలో చేసిన ఏర్పాట్లన్నిటికీ కృతజ్ఞులం. విక్రమ్సేనే నేను రహీంజీకి, అక్తర్బాభీకి – ఏర్పాట్ల విషయంలో వారు తీసుకొన్న శ్రద్ధకు ఎంతో ఋణపడి ఉన్నాము. మేమిద్దరము, రాణిపద్మాజి, రాణిసులోచనాజి అక్కడ మేమున్న రోజులను గూర్చి శాశ్వతంగా

గుర్తుంచుకొంటాం. మా కృతజ్ఞతకు గుర్తుగా ఇప్పుడు మేము రెండు లక్షల ఒక్క అష్రఫ్ లు బహూకరిస్తున్నాం. దీన్ని రహీమ్‌జీకి సమర్పించేందుకు ఆలంపనాను అభ్యర్థిస్తున్నాం. రహీమ్, రతన్, అమీర్ లకు మూర్ఛవచ్చినంత పనైంది. అక్బర్‌కు అయిన ఖర్చుతో సహా మొత్తం 1,92,000 అష్రఫ్లు ఖర్చైందన్న విషయాన్ని తన స్నేహితులకు కూడా తెలియజేశాడు. వారు "మళ్ళీ ఈ బీర్బల్ మనల్ని దెబ్బ కొట్టా" దనుకొన్నారు.

అక్బర్ నిలిచి అన్నాడు "సెబాస్! బీర్బల్! విక్రమ్!" సభ అంతా కరతాళ ధ్వనులు చేసింది. "ఇది హృదయపూర్వకంగా చేస్తున్నదే" నని అనుకొన్నాడు రహీమ్. "బీర్బల్కు నా పరిస్థితి ఖచ్చితంగా తెలుసు" నని కూడా అనుకొన్నాడు. రహీమ్ నిలబడి అక్బర్ చక్రవర్తి దగ్గరకు వెళ్ళి, శిరసువంచి, రెండు చేతుల్తో ధనపేటికను స్వీకరించి, ఆ వెనుకనున్న యూసఫ్ సేనానికి అందజేశాడు. రాజాధిరాజుకు తిరిగి నమస్కరించాడు.

అప్పుడతను బీర్బల్ విక్రమ్ల దగ్గరకు వెళ్లి సగౌరవంగా నమస్కరించి వారిని కౌగిలించుకొన్నాడు. అప్పుడు తాన్సేన్ దగ్గరకువెళ్ళి అతనికేదో చెప్పాడు. తాన్సేన్ చిరునవ్వునవ్వి ఒక ప్రకటన చేశాడు. "ఏ అధికారాలు లేకుండా అణగారి ఉన్నవారికి, వయసుమళ్ళిన పేదలకు సహాయపడేందుకు బహదూరీ లక్ష అష్రఫ్‌లు ఇస్తున్నట్లు నన్ను ప్రకటించగోరినందుకు నేను సంతోషిస్తున్నాను."

అందరు లేచి చప్పట్లు కొట్టారు. అమీర్, రతన్ – రహీమ్‌ను కౌగిలించుకొన్నారు. బీర్బల్, విక్రమ్ సంతోషపడ్డారు. బీర్బల్ నిలబడి, "ఇప్పుడు చక్రవర్తి అనుమతితో మన చిరకాల ప్రశ్నకు జవాబు అన్వేషిద్దాం. ఆత్మీయుడైన మన రహీమ్ వేసిన ప్రశ్న "ఏదిముందు? గ్రుడ్డా? కోడిపిల్లా?" అనేది. మహర్షులు, యోగులు, తపస్వులు, శాస్త్రజ్ఞులు ఈ ప్రశ్నను పరామర్శించారు. సమాధానం మాత్రం లేదు. వీరిలో ఒక్కొక్కరు వివిధ తర్కమార్గాలను అన్వేషించారు. జవాబులేదు. కనుక నేను అంకితభావంతో నిజాయితీతో, ధ్యానమార్గంలో తపస్సుచేశాను. మన అహమ్మద్భాయిని ఇబ్బందిలో పడవేయటానికి కాదు. కొంద రిట్లా అనుకొని ఉండవచ్చు. అంకితభావంతో మాత్రమే నేను అహమ్మద్పూర్ వెళ్ళాను.'

రహీమ్, రతన్, అమర్ లోలోపల సిగ్గుపడ్డారు. వాళ్ళ చెవులు ఎర్రబడ్డాయి. అక్బర్ జోధబాయి, మాన్సింగ్ చిరునవ్వు నవ్వారు. బీర్బల్ మళ్ళీ అందుకొన్నాడు. "అహమ్మద్పూర్లో గడిపిన ఈ నాలులు నెలలు నా జీవితంలో ఎంతో మేలైన సమయం. భగవత్కృపవల్ల

ఎన్నో గుర్తించగలిగాను. ఇట్లా ఆత్మజ్ఞానంతో గుర్తించగలిగిన వాటిలో కాలము, ప్రేమ, సత్యము, బాధ్యత మరింత భౌతికమైన, ఆవేశాత్మకమైన, బుద్ధిసంబంధమైన, ఆధ్యాత్మికస్థాయి అనే వాటి క్రమబద్ధమైన ఉత్కృష్టత ముఖ్యమైనవి. ఇక మన చిరకాల ప్రశ్న అయిన అండకుక్కుటముల గూర్చి చెప్పాలి. ప్రాథమికంగా అండము – అదే గ్రుడ్డు కాని, కుక్కుటం – అదే కోడి గాని – ఏదీ ముందుకాదు. గ్రుడ్డులో కోడిపిల్ల ఉన్నది. కోడి పెట్టలో గ్రుడ్డు ఉన్నది. శక్తిమంతుడైన భగవంతుడు విశ్వమంతటా ఉన్నాడు. విశ్వమంతా భగవంతునిలో ఉన్నది. పురుషుడు స్త్రీలో ఉన్నాడు. స్త్రీ పురుషునిలో ఉన్నది. వస్తువు శూన్యము. శూన్యమే వస్తువులో ఉన్నది. అవకాశంలో మానవుడున్నాడు. మానవహృదయంలో అవకాశం ఉన్నది. సృష్ట్యాదిలో అండబ్రహ్మాండాలు కలిసే ఉన్నాయి. అండం జీవాత్మ. బ్రహ్మాండం విశ్వాత్మ. జీవం చిన్నగ్రుడ్డుగా విశ్వం పెద్దగ్రుడ్డు. చిన్నగ్రుడ్డు చితికి పెద్దగ్రుడ్డుగా మార్పుచెందుతుంది. అండం బ్రహ్మాండంగా పరిణతం కావటమంటే ఇదే. ఏకం నుంచి అనేకానేకమైన విశ్వం రూపొందింది. బ్రహ్మాండమైన విశ్వంలో ఒకటొకటిగా గుర్తింపదగిన అండము లున్నాయి. విశ్వం రూపొందినప్పుడే జీవితమూ రూపొందింది.

జీవియొక్క తొలిబీజంలోనే జీవరూపము, సర్వజీవులు అండము సమిష్టిగా కలిసే ఉన్నాయి. అవే క్రమంగా పరిణతమై, పరిణతమై అండపిండరూపాలతో వివిధ జీవుల అవతరణ జరిగింది. కనుక మన చిరకాల ప్రశ్నకు నా జవాబు – గ్రుడ్డు ముందుకాదు, కోడిపిల్ల ముందుకాదు. గ్రుడ్డు పిల్ల – రెండూ కలిసి ముందుగా ఉన్నాయని తేలింది. అక్షరమూ, అక్షరగతార్థమూ కలిసే ముందున్నట్లు. సమస్య – పరిష్కారం కలిసే ఉన్నట్లు. కాని అవి విడివిడిగా ఉన్నట్లు కనిపిస్తాయి. తర్కసహమైన బుద్ధికి ఒకదానివెంట ఒకటి కలిసే ఉన్నట్లు కనిపిస్తాయి. తర్కబుద్ధిస్థాయిని దాటి, ఆత్మజ్ఞానంతో గూడిన బుద్ధిద్వారా దర్శించే ప్రయత్నం చేస్తే – గ్రుడ్డు కోడిపిల్ల – రెండూ కలిసే ఉన్నట్లు స్పష్టమౌతుంది. రెండు కాకుండా ఒకే ఒకటికావటం. దీన్నే తాత్త్విక పరిభాషలో చెపితే సర్వజీవుల అద్వైత స్థితి అన్నమాట."

బీర్బల్ ప్రవచించిన ఈ వాక్కులు విని సభాసదులు అందరూ ఒక్కసారిగా లేచి, జయజయ ధ్వానాలతో ప్రచండ గర్జనలు చేశారు.

బీర్బల్ అక్బర్ కూడా నమస్కరించాడు. మహోదార్యనికుడైన బీర్బల్‌కు

గౌరవసూచకంగా అందరూ తమ శిరస్సులను వంచి నిలబడ్డారు. అక్బర్ అన్నాడు "అద్భుతం! అద్భుతం! సమస్య, పరిష్కారం ఒకదానితో ఒకటి కలిసే ఉన్నట్లు ప్రశ్న జవాబు కూడా పరస్పరం కలిసే ఉన్నాయి. అంతేకాదు, ప్రశ్నరూపంలో ఉన్న ప్రియమైన రహీంజీ, సమాధానరూపంలో ఉన్న మన ప్రియమైన బీర్బల్ పరస్పరం కలిసే ఉన్నారు. మనందరికీ వారిద్దరూ ఒక్కరే."

అభినందనపూర్వకంగా అందరూ అంగీకరించారు. అక్బర్ మళ్ళీ అందుకొన్నాడు. "వీరిద్దరికీ బిరుదులు ఇవ్వాలి. "దిల్-ఎ-అక్బర్" "జవహర్-ఎ- హింద్" అనేవే ఆ బిరుదులు. ఈ బిరుదులతో వీరిని సత్కరించటం మనందరికీ మహానందం." సభ అంతా అభినందనలతో అంగీకారాలతో గుణగ్రహణ ప్రశంసలతో ప్రతిధ్వనించింది. అక్బరు తన రెండుచేతులు పైకెత్తి ఒక ప్రకటన చేశాడు. "రాజారతన్సింగును, రాజావిక్రమ్ సేన న్ను - మహాసేనాని అమీర్‌ఖాన్‌కు సహాయభూతులుగా సంయుక్త మహాసేనానులుగా నియోగించటం ఆనందంగా ఉంటుంది. మహాసేనాని అమీర్ ఖానుకు "షేర్-ఎ-జహాన్" అనే ప్రత్యేకమైన బిరుదం కూడా ఇస్తున్నాం. దీని అర్థం మీకు తెలుసుగదా! ప్రపంచానికి పెద్దపుల్లి విశ్వవ్యాఘ్రం అని అర్థం."

అందరూ ఆనందంతో ఊగిపోయారు. ఈ నూతన పదవుల్లో మంత్రాలోచనా విశేషాలుకూడా ఉన్నాయి. పరస్పర విరుద్ధమైన రెండు మతాలకు సన్నిహితమైన సమైక్యం సాధ్యమైంది. దీనివల్ల దక్కన్ యుద్ధం అద్భుతమైన విజయాన్ని సాధిస్తుంది.

ప్రజలంతా మహావేశంతో "ఆలంపనా! జిందాబాద్! జిందాబాద్! జై! జైజై!! అక్బర్! జై! జైజై!! హింద్! జైహింద్! జైహింద్!" 'సలామ్ హిందూస్తాన్!' అనే భారతగీతిని అందరూ ముక్తకంఠంతో గానం చేశారు. అక్బరు పరమసంతృప్తితో "తఖియా! ఖుదాహఫీజ్! నమస్తే!!" అని పలికాడు. అందరూ వారివారి సన్నిహితులనుండి సెలవుతీసుకొన్నారు.

కథ ఇంకా ముగియలేదు. అక్బరు నవరత్నాలను వారి మహిళామణులతో రావలసిందిగా ఆహ్వానించాడు. బీర్బల్, విక్రమ్సేన్, రహీమ్, రతన్, అమీర్, రాణిపద్మాజీ, సులోచనాజీ, అక్తరీ, రాణిరూపమతీ, అమీరాఖాన్ బేగమ్, ఫర్జానాజీ - వీరందరినీ అక్బర్, జోధబాయ్, మాన్సింగ్ ఆహ్వానించారు.

అందరూ సన్నిహితంగా ఆసీనులైనారు. షర్బత్తులు, క్షీరపానీయాలు, గులాబీపానీయాలు అందరికీ పంచారు. బహదుర్ రహీమ్, బేగమ్ అక్తర్ తప్ప అందరూ హాయిగా ఉన్నారు. అక్బరు లేచి అన్నాడు మీ అందరికీ అభివందనాలు, శుభాకాంక్షలు. మీ అందరూ భావికాలంలో నవరత్నాభరణాలుగా స్మరణీయులౌతారు. హిందూస్థాన్కు సంబంధించిన ఒక స్వర్ణకాలానికి చరిత్రను సృష్టించుకొంటున్నాం. మీలో ప్రతివ్యక్తి పోటీతో సమిష్టికృషికి తోడ్పడుతున్నాడు. పోటీ తత్త్వం ఎత్తివేశామనుకోండి. సమన్వయం, సమీకరణం, సహకారం, సమగ్రత, సమిష్టి కృషి అద్భుతాలు సృష్టిస్తుంది. బీర్బల్ దర్శించిన చిరంతన సత్యమే ఆ అద్భుతం.

విక్రమ్ రహీం, రతన్, అమీర్ కలిసిచేసిన కృషి ఫలమే ఈ అద్భుతం. పరస్పరం పోటీతో చేసిన కృషి, సమిష్టిగా చేసిన పోటీ – ఫలమే ఈ అద్భుతం. ఈ శుభదినాన – మన ప్రియతమ మాలిక–ఎ–హిందూస్థాన్, మహారాణి జోధాభాయి తమ అభిప్రాయం చెప్పటానికి ఇష్టపడవచ్చు."

జోధాబాయి నిలబడి మందహాసం చేస్తూ చెప్పింది – "చక్రవర్తి ఎంతో ప్రతిభావంతుడైన గొప్పనాయకుడు. అన్ని నిధులు ఆయనవే. వస్తురూపమైన అనేక బహూకృతులను ఇప్పటికే ఆయన మీ అయిదుగురికి ప్రసాదించి ఉన్నాడు. ముఖ్యంగా మా సహోదరులు రాజాబీర్బల్, రాజావిక్రమ్సన్హి, ప్రణయసోదరుడు (బావమరిది) బహదూర్ రహీంజీకి ఆ బహూకృతులందాయి. బేగమ్ అక్తర్ నాకు కూర్చుసోదరి అని అందరికీ తెలుసు. షాహెన్షా అనుమతితో ఇప్పుడు నేను ఆమెకు ప్రత్యేకమైన బహుమతి ఇవ్వాలనుకొంటున్నాను." వెనుకభాగంలో దీపాలు బాగా ప్రకాశవంత మైనాయి. కెప్టెన్ అశోక్, కెప్టెన్ యూసఫ్ ఒక పెద్ద తెర ప్రక్కకు తొలగించారు.

ఎడమప్రక్కగా – పరమసౌందర్యవతులైన మెహరున్నీసా, జేబున్నీసా దివ్యకుసుమాల్లా నిలబడి ఉన్నారు. మాన్సింగ్ చప్పట్లు కొట్టాడు. ప్రిన్స్ తేజ్బల్, ప్రిన్స్ విజయ్ సేన్ కుడిప్రక్క నుంచి ప్రవేశించారు. వారు ఎంతో స్ఫురద్రూపులు. రహీమ్, అక్తర్లకోసం ప్రపంచం గుండ్రంగా తిరిగినట్లు భూమి కంపించినట్లు తోచింది.

అందరూ ఆశ్చర్యంతో స్తబ్ధులైనారు.

బీర్బల్ చిరునవ్వు నవ్వాడు.

మహారాణి అన్నది "మనం అహమ్మదాపూర్‌లో ఉన్నప్పుడు మెహర్, జేబ్ నాకు చాలా సన్నిహితులైనారు. నన్ను "బడీ మా పెద్దమ్మా!)" అని పిలిచారు. వాళ్ల పరిస్థితులను వారు అవగాహన చేసుకొని తేజ్, విజయ్ పట్ల తమకు గల గాఢప్రేమను అభివ్యక్తం చేశారు నేను చక్రవర్తితోను గౌరవార్హుడైన మా పెద్దన్న మహారాజా మాన్సింగ్తోను మాట్లాడాను. ఈ యువతీయువకుల సంబంధం కుటుంబాలకు, రాజ్యాలకు, సామ్రాజ్యానికి, హిందూ ముస్లిమ్ సన్నిహితత్వానికి ఎంతో దోహదం చేస్తుందని మా అన్నగారి అభిప్రాయం. కాని హఠాత్తుగా అందుకోసం మేమీ ప్రయత్నాలు చేయదలచుకోలేదు. అందరి అంగీకారంతోనే పరిష్కారాలు కనుగొంటామని హామీ ఇచ్చాం. ఏమైనా మేము ఫతేపూర్ తిరిగివచ్చిన తరువాత అమ్మాయిలు నమ్మకంగల పనికత్తెల సాయంతో కొమార్తల గురించి జాగ్రత్త తీసుకోవలసిందిగా మహారాజామాన్ సింగ్ అహమ్మద్పూర్లోని సురాజ్కు ఇదివరకే బోధించి ఉన్నాడు. అమ్మాయిలు నాదగ్గరకు వచ్చి నా రక్షణ స్వీకరించారు. తేజ్, విజయ్ విడిగా వచ్చి రాజామాన్ సింగ్ దగ్గర ఉన్నారు. వీళ్ళను మీ ముందుంచేందుకు మేము చాలా ఆనందిస్తున్నాం.'

అందరూ ఆశ్చర్యచకితులైనారు. బీర్బల్ అన్నాడు "మహారాణి! షాహెన్షా! మహారాజా మాన్సింగ్! మా అందరి పక్షాన మీకు మా నమస్కారాలు.

మహారాణి అన్నది "ఇప్పుడు షాహెన్షా, నేను మిమ్మల్ని ఒక్కటి కోరదలచాము." అక్బరు అన్నాడు "బహదూర్ రహీమ్ అహమద్! మీ పుత్రికలు మెహర్, జేబులకు తేజ్ విజయ్ తో కరగ్రహణం చేయించే విషయం మీరు ఆలోచించవలసిందిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం. తేజ్ విజయ్లు నాకు మహారాణికి పుత్రులవంటి వారు.

రహీమ్ అహమద్, బేగం అక్తర్ కళ్లనుంచి బాష్పాలు స్రవిస్తున్నాయి. బేగమ్ అన్నది "మహారాణీ! మీకు మా కృతజ్ఞతను ఎట్లా తెలుపుకోగలం? మా యిద్దరికి తిరిగి ప్రాణాలు పోసినవారు మీరే. ఔను! మేము ఇవ్వటానికి సిద్ధంగానే ఉన్నాం. పద్మభాభీ, సులోచనాభాభీ వాళ్లను స్వీకరించటానికి సిద్ధంగా ఉన్నారేమో అడగాలి."

రాణిపద్మ, రాణిసులోచన – రాజాబీర్బల్, రాజావిక్రమసేన్ల వంక చూచారు. బీర్బల్, విక్రమ్ – రహీం వంక చూచారు. రహీమ్ తన శిరస్సు కొంచెం వంచి హార్దికమైన ఒక అభ్యర్థన చేశాడు. బీర్బల్, విక్రమ్ కూడా తమ శిరస్సులు వంచి కృతజ్ఞతతో పద్మజా

సులోచన గార్లకు తెలిసేటట్లు తలలూపారు. పద్మజాజీ, సులోచనాజీ జోధాబాయి దగ్గరకు వెళ్ళి ప్రణామాలు అర్పించారు. జోధ్బాయి వారిని ఆశీర్వదించింది. బేగమ్ అక్తర్, బేగమ్ ఫర్జానా, రాణీరూప్‌మతి కూడా మహారాణి ఆశీస్సులు అందుకొన్నారు.

రహీమ్, రతన్, అమీర్, బీర్బల్, విక్రమ్ – చక్రవర్తి ఆశీస్సులకోసం, మాన్సింగ్ ఆశీస్సులకోసం వారి దగ్గరకు వెళ్లారు. వారిద్దరు వీర్ని ఆలింగనం చేసుకొన్నారు. రహీమ్, అమ్మాయిల దగ్గరకు వెళ్ళి చిరంతనమైన ఒక ప్రశ్న అడిగాడు. "మీకు ఇష్టమా? కాదా? ఈ ప్రశ్న పెండ్లికి ముందు ప్రతి తండ్రి కూతుర్ని అడిగేదే!" అమ్మాయిలు "హాన్" అన్నారు.

సంబంధ నిశ్చయ పర్వం అప్పటికప్పుడే జరిగింది. అక్బరు చక్రవర్తి, మహారాణి జోధ్బాయి ఇరుపక్షాల తరఫున అమూల్యమైన బహూకృతులు వధూవరులకు సమర్పించారు. తేజ్ విజయ్‌తో అక్బరు అన్నాడు "సేనానులైన అమీర్ ఖాన్, రాజారతన్ సింగుల దగ్గర ఉండటానికి సిద్ధంగా ఉండండి. ఢిల్లీని రక్షించటానికి మీరు నియుక్తులైనారు."

తేజ్, మెహర్లు, విజయ్, జేబ్లు అందరి ఆశీస్సులు తీసుకొని శాశ్వతప్రణయ దృక్కులతో తాము ఒకరినొకరు చూచుకొన్నారు.

రాత్రి విందు ప్రారంభమైంది. తాన్సేన్ గానం ప్రారంభించాడు.

"దిల్సే దిల్ మిలే<br>
బసంత్ ఫూల్ ఖిలే<br>
దునియా జలే నా జలే<br>
దో దిల్ మిల్కే చలే<br>
దిల్సే దిల్ మిలే"

గాఢమైన ఆలోచనా ప్రవాహం సాగింది. తర్కపరిధిదాటి ఇంద్రజాలం సంభవించింది.

కథ ఇంకా పూర్తికాలేదు.

అక్బర్ – బీర్బల్‌ను, రహీమ్‌ను, విక్రమ్‌ను, అమీర్‌ను, రతన్‌ను మందిరంలోని ఒక మూలకు తీసుకొనిపోయి బీర్బల్తో అన్నాడు. "బీర్బల్ మేము పిల్లలకు బహుమానాలు

ఇస్తున్నప్పుడు అందరు దిగ్భ్రాంతిచెందారు. నీవుమాత్రం స్తిమితంగానే ఉన్నావు. నీకు ముందుగానే విషయం తెలుసా ఏమిటి? అబ్బాయిల ద్వారా, అమ్మాయిల ద్వారా, నా ద్వారా, మహారాణి ద్వారా ఈ దిగ్భ్రాంతిని ఇట్టా కలిగించాలని నీవేమైనా ముందుగానే పన్నుగడ పన్నావా?" బీర్బల్ చిరునవ్వు నవ్వాడు "లేదు, ఆలంపనా! మీరు మహారాణిగారు అబ్బాయిలు అమ్మాయిలద్వారా, మా ద్వారా, దీన్ని ఇట్లా చెయ్యాలని పన్నుగడ పన్నారు. తమరు ఫతేపూర్ బయలుదేరబోయే ముందు ఆ సాయంకాలపు ఉత్సవం రోజున నేనిది తెలుసుకొన్నాను. ఆరోజున–మీ ముఖం, మహారాణి ముఖం, మాన్సింగ్జీ ముఖం, మెహర్, జేబ్, తేజ్, విజ్ల ముఖాలు ఈనాడువలెనే ఆనాడు ఇదే కాంతితరంగాధిక్యంతో ప్రకాశించాయి. మీరంతా ఒకే రహస్యాన్ని దాచి ఉంచుతున్నారని స్పష్టమైంది. అమ్మాయిలు అబ్బాయిలు కనిపించకుండా పోయినప్పుడు వాళ్ళు మీతోనే ఉండి ఉంటారని నేను నిశ్చయించుకొన్నాను. విక్రమ్ అందుకే అందరు ఇక్కడికి రావాలని అందరికీ సూచించాడు.

అక్బర్ చిరునవ్వు నవ్వి అన్నాడు "బీర్బల్! ఏది ముందు? ఆత్మజ్ఞానమా, శక్తియా? శివుడా శక్తియా? అల్లాయా జహానా? ఎవరు ముందు?"

బీర్బల్ నవ్వి అన్నాడు. "మీకు తెలుసు జహాపనా! ఆ జంటలో ఏదీ ముందుకాదు్మ ఎవరూ ముందుకాదు. పరమాత్మజ్ఞానంతో ఇద్దరూ సదా కలిసే ఉంటారు. శక్తి శివునిలో ఉంద్మి శివుడు శక్తిలో ఉన్నాడు. ఇరువురూ పరమాత్మజ్ఞానమైన పరబ్రహ్మలోనే ఉన్నారు. అల్లా, జహాన కలిసే ఉంటారు అల్లా జహాన్, జహానల్లాగా రూపొందటానికి పరమమైన జ్ఞానం కోసం వారంతా ఒకటవుతారు.

*సత్య మనేది తర్కానికి అందని ఒక ఇంద్రజాలం.*
*ఏకంలో ద్వయం*
*ద్వయంలో ఏకం*
*సర్వం ఏకంలో*
*సర్వంలో ఏకం.*

# 81. బీజము, వృక్షము - కృష్ణదేవరాయలు, తెనాలి రామకృష్ణుడు

(గమనిక: ఇది కథ; చరిత్ర దృష్టితో కాలపరిగణనాదులు భావించక పాఠక సహృదయులు కథాకథన దృష్టితో, సందేశాత్మక దృష్టితో చూడవలసిందిగా ప్రార్థన.)

రామరాజభూషణుడు ఏడడుగులు నడచి స్వర్గంలో సప్తపది భోగం అనుభవిస్తున్నట్లు కనిపించాడు. మరేంలేదు; అతడు మహాప్రబంధమైన తన వసుచరిత్ర రచనను పూర్తిచేశాడు. రాజాధిరాజైన కృష్ణదేవరాయ చక్రవర్తి అతన్ని అతిమాత్రంగా అభినందించాడు. ఆంధ్రకవిగా అతని కవితలోని కావ్యగుణాలు, కావ్యసౌందర్యం, సృజనాత్మక లక్షణాలు, అభినవ వస్తుసందర్శనం వంటి విశేషాలు అతని కవితలో ఎట్లా ప్రతిఫలిస్తున్నాయో ప్రస్తావిస్తూ రాయలవారు రామరాజకవిని బహిరంగంగా అభినందించారు.

రామరాజు రాజ్యంలోని అమూల్యనిక్షేపమనీ, కవితాసంపద అనీ రాయలు స్పష్టంచేశారు. భూషణకవికి మిత్రులు, సహవ్రతులు అయిన ధూర్జటి, అయ్యలరాజు రామభద్రుడు కూడా రాజసభలో భూషణకవిని మెచ్చుకొన్నారు. మహామంత్రి తిమ్మరుసు, పెద్దవారైన పెద్దన తిమ్మన మహాకవులు కూడా మెచ్చుకొన్నారు. భూషణ కవికి బద్ధవిరోధిగా కనిపించే రామకృష్ణుడు కూడా “భూషణకవి కవిత ద్రాక్షరసం వంటి” దని అభినందించాడు.

చక్రవర్తి భూషణకవికి రాజపల్లి గ్రామాన్ని బహూకరించి దానికి ‘రామరాజపుర’ మని క్రొత్తగా నామకరణం చేశాడు. రామరాజు పేరుప్రతిష్ఠలు రాజ్యం నలుమూలలకు ప్రాకిపోయాయి. ఆ సమయంలో తెనాలిరామకృష్ణుడు ‘పాండురంగ మాహాత్మ్యమనే మహాప్రబంధం రచిస్తున్నాడు. ఆంధ్ర సాహిత్య జగత్తులో అది ఉదాత్తగంభీర ప్రౌఢప్రబంధం కానున్నది.

పాండురంగ మాహాత్మ్య రచన తరువాత తెనాలిరాముడు వేదోపనిషత్తులు, రామాయణ మహాభారతాలు, భగవద్గీత క్షుణ్ణంగా మళ్లీ అధ్యయనం చెయ్యాలని ఆలోచిస్తున్నాడు. ముఖ్యంగా బ్రహ్మసూత్రాలు క్షోదక్షమంగా అధ్యయనం చెయ్యాలని ఆలోచన. ఒక ప్రబంధంకంటే మరొక ప్రబంధం గుణోత్తరంగా ఉండాలని కవులు పరస్పరం పోటీపడి రచనచేయటం ఆ మహాప్రబంధాలను రాయలువారు విని ఆత్మానందం పొందటం జరుగుతున్నది.

రాజసింహుడనే పేరుగల అలివేలపురం ప్రభువొకడున్నాడ్ష్మ్ సామాన్యప్రభువు. రాయల సాహిత్యవైభవం అతనికి గిట్టటంలేదు. చాలా బాధపడిపోతున్నాడు. ఇతడు చాళుక్యరాజవంశం నుండి వచ్చినవాడు. ఇతని తాతముత్తాతలు చాళుక్యరాజ్యంలో ఆదర్శప్రాయులు. కృష్ణదేవరాయల పూర్వరాజులు చాళుక్య సామ్రాజ్యంలో చిన్నసేనానులు, ఇప్పుడు కృష్ణదేవరాయలు చక్రవర్తి. ఆ చక్రవర్తి క్రింద రాజసింహుడు చిన్న సామంతరాజు.

కృష్ణదేవరాయలను జయించాలని రాజసింహుని ఆరాటం, అది అత్యాశ కూడ్ష్మ్ అసంభవమైన పగటికలమాత్రమే. తన పూర్వికులైన రాజులు కృష్ణరాయల పూర్వ రాజులచేత పొందిన పరాభవాలు గుర్తుకు తెచ్చుకొని ఏమైనాసరే, రాయలమీద తలపడి ఆ కసి తీర్చుకోవాలని రాజసింహుని ఉబలాటం. రాజసింహుడి రాజ్యం చిన్నది. సేనాబలమూ తక్కువే. అటువంటి తను కృష్ణదేవరాయల మహాసామ్రాజ్యంతో తలపడటమనేది కానిపని.

రాజసింహుడికి ఒక ప్రధాని ఉన్నాడు. అతని పేరు వెంకటమంత్ష్మ్రి తెలివైనవాడు. బుద్ధిశాలి. ఈ ప్రధానితోపాటు రాజసింహుడివద్ద ఒక పెద్ద తాత్త్విక కవి ఉన్నాడు. అతనిపేరు భాస్కరభట్టు. అతడు వేదోపనిషత్తుల్లోను భగవద్గీతలోను దిట్ట.

ఒకరోజున రాజసింహుడు, వెంకటమంత్రి, భాస్కరభట్టు – ముగ్గురు కూర్చొని చాళుక్య చరిత్ర, విజయనగర చరిత్ర చర్చించుకోవటం మొదలుపెట్టారు. రాజసింహుడు అన్నాడు "ప్రస్తుతం ఈ కృష్ణదేవరాయలు విజయపరంపరలతో ప్రకాశిస్తున్నాడు. మా పూర్వప్రభువులైన రాజరాజనరేంద్రుడు, విష్ణువర్ధనుడు మొదలైన ప్రభువులతో పోలిస్తే ఇత డెందుకు కొరగాడు. ఇతన్ని మన మిప్పుడు ఎట్లా జయించగలం?"

వెంకటమంత్రి అన్నాడు – "ఓ రాజా! నీ మాయా ప్రపంచంలో నుంచి సత్యజగత్తులోకి రా. వివేకంతో ఆలోచించు. గాలిమేడలు కట్టవద్దు. ఏది సాధ్యమో దాన్ని సాధించు. అసంభవమైన వాటిని అప్రశస్తమైనవాటిని చెయ్యటానికి పూనుకోవద్దు. కృష్ణదేవరాయల బలపరాక్రమోపేతమైన సైన్యాన్ని మనం ఎప్పుడూ ఎదిరించలేము. క్షణాల్లో మనం నామరూపాలు లేకుండా పోతాం.

రాజసింహుడికి ఆశాభంగమైంది.

ప్రధాని వెంకటమంత్రి అన్నాడు "ఏమైనా, ఒకమార్గం ఉంది. చక్రవర్తిని మనం

సైనికబలంతో జయించలేకపోవచ్చు. బుద్ధి వినియోగించి మంత్రాలోచనా యుద్ధంలో అతన్ని జయించగలం."

రాజసింహుడు, భాస్కరభట్టు ఇద్దరు ఆసక్తిగా చూచారు. "ఎట్లా?" రాజసింహుడడిగాడు. మంత్రి చెప్పాడు "మనతో ఇక్కడ విద్వాంసుడు వివేకశాలి అయిన భాస్కరభట్టు ఉన్నాడు. ఇతడు వేదోపనిషత్తులు, గీత, ఇతర గ్రంథాలు, సంస్కృతాంధ్ర కవితా లక్షణాలు – అన్నీ బాగా తెలిసినవాడు. కృష్ణదేవరాయల కొలువులో అష్టదిగ్గజ కవులున్నారు. వారు కవిత్వంలో చాలా దిట్టలు. కాని వేదోపనిషద్గీతా తత్త్వాదుల్లో అంత దిట్టలుకారు. వాళ్ళను మనం ఆహ్వానిద్దాం. కవిత్వం, సాహిత్యంతో మొదలు పెట్టి వేదాంతశాస్త్రంలో వాదప్రతివాదాలకు దించుదాం. వాళ్ళను ఆదారిలో ఆంతరంగికమైన అతికష్టమైన ప్రశ్నలతో ఉద్దుగుడుపుదాం. భాస్కరభట్టుగారు వాళ్లను తల ఒగ్గేట్లు చేయగలరు. భాస్కర్గారు వేదాంతభాస్కరుల్నుౢ తర్కమార్తాండులు. వారణాసిలో జరిగిన వేదాంతగోష్ఠిలో ఆయన విజయం సాధించారు. గుర్తుందా?" రాజసింహుడు వెంటనే అందుకొని "అద్భుతం! భాస్కరభట్టుగారూ! తమరంగీకరించినట్లేనా?"

భాసర్ గారు అన్నారు "వేదాంతం – అదే అధ్యాత్మికతత్త్వం–ఒక మహాసముద్రం. గీత అనేది క్లిష్టమైనది. సంక్లిష్టమైనది. ఎంతో బుద్ధిశాలి కూడా త్రోవ తప్పిపోవచ్చు. నడకసాగదు." వెంటనే వెంకటమంత్రి "అది మనకు సమ్మతమే" అన్నాడు. "అయినా తొందరపడవద్దు. కృష్ణదేవరాయల కొలువులో ఉన్న కవులలో ఒక్కొక్కడి విద్యావిశేషాలు వివరంగా తెలుసుకొందాం. ఒక మూణెల్లు పట్టవచ్చు. ఈలోపల భాస్కర్గారూ, మీరూ వేదోపనిషద్గీతాదుల్లో అసాధ్యమైన ప్రశ్నాది ప్రతిపాదనలను గూర్చి గాఢంగా ఆలోచించండి" అన్నాడు వెంకటమంత్రి. భాస్కరభట్టు "అట్లాగే..." అన్నాడు.

రాజసింహుడు భాస్కరభట్టు ఆశీస్సులు స్వీకరించి, వెంకటమంత్రిని ప్రశంసించాడు. వెంకటమంత్రి రాయల అష్టదిగ్గజాల సమాచారం సేకరించటానికి రహస్యచారుల్ని కొందరిని నియోగించాడు. చారుగుప్తుడు, చారుదత్తుడు, చారుసేనుడు, చారుచక్షువు – అనేవారు సార్థకనాములు. దిగ్గజాల ఆనుపానులు, విద్యావిశేషాలు, బలప్రావీణ్యాలు, బలహీనతలు, ఇష్టానిష్టాలు అన్నీ తెలుసుకోవాలి.

అష్టదిగ్గజాలు ప్రసిద్ధులు – పెద్దన, తిమ్మన, ధూర్జటి, పింగళిసూరన,

రామరాజభూషణుడు, మాదయగారి మల్లన, అయ్యలరాజు రామభద్రుడు, తెనాలి రామకృష్ణుడు.

చారులుగా వెళ్ళిన నలుగురు సమాచారమంతా సేకరించుకొని వచ్చారు.

వెంకటమంత్రి రాజసింహునకు, భాస్కరభట్టునకు ఆచరణాత్మకమైన సంక్షిప్త సమాచారం అందజేశాడు. "అందరిలోను పెద్దవాడైన అల్లసాని పెద్దన పరమగౌరవార్హుడు. సంస్కృతాంధ్రములలో ప్రవీణుడు. నంది తిమ్మన ఆనందావహమైన కాల్పనిక మధురకవితానిధి. ధూర్జటి ఉదాత్త గంభీరకవి. పరమ శివభక్తుడు. అద్వైత తత్త్వవిష్కర్త. పింగళి సూరన శబ్దాధికారం గల శ్లేషకవితాధురంధరుడున్నూ అద్భుత నవకథా స్రష్ట. రామరాజభూషణుడు గొప్ప ఊహాశక్తి గల పండితకవి. వేదోపనిషద్గీతాపాండిత్యం కలవాడు. మాదయగారి మల్లన శబ్దప్రయోగ నిపుణుడున్నూ విశ్వవ్యాప్త పదజాల మాంత్రికుడు. అయ్యలరాజు రామభద్రుడు సంస్కృతాంధ్రములలోను వచనరచనలోను మంచి హస్తలాఘవం కలవాడు. తెనాలి రామకృష్ణుడు సర్వశక్తిసమన్వితుడు, హాస్యచతురుడు, సృజనాత్మక శక్తిమంతుడు, సభాసమస్యల పరిష్కర్త కూడాను. చక్రవర్తి కృష్ణదేవరాయలు ఖడ్గచాలనంలోను కవిత చెప్పటంలోను మహానిపుణుడు. రెండింట పదునుతేరి ప్రకాశవంతంగా ఉంటాడు. చక్రవర్తి సాహిత్యసంపద, విద్యావైశిష్ట్యం అంత అద్భుతావహంగా ఉంటాయి.

భాస్కరభట్టు, రాజసింహుడు – ఇద్దరు ఆశ్చర్యచకితులైనారు. భాస్కరభట్టు అన్నాడు "వారు అరిభయంకరులు, అజేయులు. రాజసింహుడు క్రుంగిపోయాడు.

వెంకటమంత్రి అన్నాడు "ఆందోళనపడవద్దు. మన భాస్కరభట్టుగారు వివేకాభరణులు. వేదాంత తత్త్వనిధి. పరమశ్రేష్ఠుడు. చక్రవర్తి కొలువుకు కవిత్వపు బంగారుపూత ఉన్నది. కాని తాత్త్విక స్వర్ణ నిక్షేపం సున్న" ఈ విషయంలో మనమే గెలుస్తాం. కాని నాకు ఆ రామకృష్ణకవిని గూర్చి ఆలోచన ఎక్కువ. అతను నల్లగుర్రం వంటి వాడు, పరిహాసకుశలుడు కూడా. మన భాస్కరభట్టు అతన్నికూడా అధిగమించగలడు. "తమ రట్లా అంటే సరే" అన్నాడు భాస్కరభట్టు. "మీకంత ఆత్మవిశ్వాసముంటే మనమిక పురోగమిద్దాం" అన్నాడు రాజసింహుడు.

కృష్ణదేవరాయ చక్రవర్తి భువన విజయగోష్ఠిలో ఉన్నాడు. కళాసంస్కృతుల విషయంలో




గొప్పతనం ఇస్తే పుచ్చుకొనేది కాదు
అది పరులకిచ్చి, తానూ వారితో పంచుకొనేది

భువన విజయం చేయగలశక్తి ఉన్నది భువనవిజయ సభకు. వివిధ భాషాసౌందర్య చమత్కారాలు చర్చించగల శక్తి భువనవిజయ సభకు ఉన్నది. మహామంత్రి తిమ్మరుసు, మహాసేనాని అప్పరాజు, విశ్వనాథనాయక సేనాని, అష్టదిగ్గజ కవులు అక్కడ ఉన్నారు. ప్రతి వ్యక్తి తన భావాలను తాను చెప్పాడు. మహామంత్రి తిమ్మరుసు మాత్రం నిశ్శబ్దంగా ఉన్నాడు. తెనాలిరాముడు తదేకదృష్టితో అందరు చెప్పేది వింటున్నాడు. ధూర్జటి, రామరాజభూషణుడు, రామభద్రుడు తమ శక్తిసామర్థ్యాలను గూర్చి తామే విశేషంగా చెప్పుకొంటున్నారు.

కెప్టెన్ సోమరాజు లోపలికి వచ్చి “జయ! జయ! విజయనగరసార్వభౌమ! అలివేలపుర ప్రభువు దగ్గర నుండి ఒక వార్తాహరుడు వచ్చి ఉన్నా”దని చెప్పాడు. వెంటనే తిమ్మరుసు జాగరూకుడైనాడు. అప్పటికే ఆయనకు రహస్య సమాచారం అంది ఉన్నది. రాజసింహుడు అసహాయస్థితిలో ఉండి, రుసరుస లాడుతున్నాడని తెలిసింది తిమ్మరుసుకు. కృష్ణదేవరాయలు “ఆ వార్తాహరుణ్ణి జాగ్రత్తగా స్నేహభావంతో లోపలికి తీసుకురా” అన్నాడు.

వార్తాహరుడు లోపలకు వచ్చాడు. శిరసువంచి పరమగౌరవంతో నమస్కరిస్తూ, తాను తెచ్చిన రజతపేటిక ప్రభువు ముందుంచి, వార్తాపత్రం సగౌరవంగా మహామంత్రి ముందు ఉంచాడు! “దండప్రణామం! జయ, జయ, జయ!!!” అంటూ నమస్కరించాడు. “ఆంధ్రసామ్రాజ్య మహాచక్రవర్తీ” అలివేలపురం తమకు విధేయమైన సామంతరాజ్యం మా ప్రభువైన రాజసింహుడు తమకు నమస్కారాలు అందజేశారు. వారు పంపిన వార్త ఇదుగో. నన్ను పాపరాజంటారు, అలివేలపురం నుంచి వచ్చాను” అన్నాడు. మహామంత్రి తిమ్మరుసు అన్నాడు “పాపరాజ నాయకా! నమస్సులు! మా అతిథిగృహానికి వెళ్ళి అక్కడ విశ్రాంతి తీసుకొని భోజనం చేయండి. మేము రేపు ఉదయం 10 గంటలకు నిన్ను చూస్తాం.” పాపరాజు వెనుకకు నడచుకొంటూ బయటకు వెళ్ళాడు. సోమరాజు అతనిని అనుసరించాడు. సభాద్వారం మూతబడింది.

అప్పాజి పాపరాజు తెచ్చిన పత్రం విప్పాడు. “మహోఘనత వహించిన చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయ సార్వభౌమా! జయము జయము జయము. స్వాగతం! మీ రక్షణలో మేము క్షేమంగా ఉన్నాం. మీ పాలన సాక్షాత్తు శ్రీమహావిష్ణు పాలనవలె ఉన్నది. మీ రాజ్యంలో సర్వాంగీణాభ్యుదయం శోభిల్లుతున్నది. తమ వల్ల మా అలివేలపురం కూడా

శోభాయమానంగా ఉన్నది. సర్వదిక్కుల్లో వ్యాపిస్తున్న తమ ప్రోత్సాహంతో విద్యాసాహిత్యాలు శ్రేష్ఠతాశిఖరాలను చేరుకొంటున్నాయి. కొలువులోని అష్టదిగ్గజకవులు పరమశ్రేష్ఠులుగా ఉన్నారు. మాదొక అభ్యర్థన. అదేమంటే మీ అష్టదిగ్గజకవులు మా కొలువునకు విచ్చేసి పాండితీచర్చతో మా కొలువును ఆశీర్వదించే అవకాశం కలిగించాలని ప్రార్థన. అంతేకాదు, మా కొలువులోని తర్కమార్తాండ వేదాంతభాస్కరులును, మా గురుదేవులు శ్రీ భాస్కరభట్టుగారును మీ దిగ్గజ కవులను హాయిగా కలుసుకోవాలని ఆసక్తిపడుతున్నారు. మీ సందేశం కోసం ఎదురుచూస్తుంటాం. ఇట్లు మీ విధేయుడు – రాజసింహ". ఇదీ పత్రంలోని విషయం.

అంతా ఒక నిమిషం నిశ్శబ్దంగా ఉన్నారు. పెద్దనగా రడిగారు ధూర్జటిగార్ని "ఈ "ఈ రాజసింహుడి అభిప్రాయం ఏమైయుంటుంది?" ధూర్జటిగారు చెప్పారు "ప్రస్తుతం ఇది సాధారణ విషయమే, ప్రతివ్యక్తీ మనల్ని చర్చకో వాదానికో ఆహ్వానించాలని ఆసక్తిపడుతూనే ఉంటాడు." తిమ్మన అందుకొన్నాడు సందేశంలో ఏదో ఒక వికృతమైన వింత కనిపిస్తున్నది." సూరన అందుకొని "ఇది మన చక్రవర్తి కొలువులోని జ్ఞానజ్యోతిని పరివ్యాప్తం చేయటానికి ఒక అవకాశమని అనిపిస్తున్న దన్నాడు.

మల్లన అన్నాడు–"భాస్కర భట్టు సామాన్యుడుకాదు. కాశిలో జరిగిన వేదాంత వాదంలో ఆయన విద్వాంసులందరినీ ఓడించాడు. నేనక్కడున్నాను. అతడు సంస్కృతంలో మహాపండితుడు." రామరాజభూషణు డందుకొన్నాడు "మల్లనా! ఆందోళనపడవద్దు. అతడు మన రామభద్రునికిగాని నాకుగాని సరిపోలినవాడు కాదు. ఈ ఆహ్వానాన్ని మనం అంగీకరించితీరవలసిందే." అప్పు డప్పాజి అన్నాడు. "ఇది ఆహ్వానంకాదు. దమ్ముంటే రా అని తొడగొట్టినట్లుంది. విజయనగర చక్రవర్తి వరుసగా విజయం తరువాత విజయం సాధిస్తూ పురోగమిస్తుంటే రాజసింహుడు లోలోపల పగ రగిలించు కొంటున్నాడు.'

రామభద్రుడన్నాడు "రగిలించుకోనీ, రామరాజు, మేము ఎంత పగనైనా ఉపశమింపజేయగలం." "నిజం" అన్నాడు ధూర్జటి. "రాములిద్దరు – అదే రామరాజు, రామభద్రుడు భాస్కరభట్టుతో వాదించి గెలువగల సమర్థులు." అప్పుడు కృష్ణరాయలు అన్నాడు "మూడో రాముడి సంగతేమిటి? అదే రామకృష్ణుడ్ను తెనాలిరాముడు? మరి నీసంగ తేమిటయ్యా తెనాలిరామా? రామద్వయంతో నువ్వూ చేరుతావా? అప్పుడది రామత్రయం అవుతుంది "రామరామరామ!" అనుకోవలసి వస్తుంది."

అదే – బలరామ, పరశురామ, శ్రీరామ! అని అనుకొన్నట్లు అన్నమాట” అన్నాడు పెద్దన. పెద్దన తెనాలిరామునిపట్ల పక్షపాతం చూపుతున్నా డనిపించింది రామరాజుకు. ఎందువల్లనంటే ముగ్గురు రాములలో తెనాలి రాముణ్ణి శ్రీరాముడితో పోల్చాడు కనుక. రామకృష్ణు డన్నాడు. “నేనిక్కడ తీరికలేకుండా ఉన్నాను. నా పాండురంగ మాహాత్మ్యం శుద్ధప్రతి వ్రాయిస్తున్నాకదా! ఉద్దండులైన రామరాజ, రామభద్రు లిద్దర్ని భాస్కరభట్టు దగ్గరకు పంపితేచాలు. ” “ఔను, ఏమీ ఇబ్బందిలేదు” అన్నాడు రామరాజు. రామభద్రుడు తల ఊపాడు.

కృష్ణదేవరాయలు చిరునవ్వు నవ్వి మహామంత్రితో అన్నాడు “అప్పాజీ! చాలా బాగుంది; వారిలో ఆయిద్దర్నీ సిద్ధం కమ్మనండి. వారు మనకు మంచిపేరు తెస్తారని మన విశ్వాసం. తెనాలిరాముడు కూడా వెళ్ళగలిగితే మనమింకా ఎక్కువ సంతోషపడే వాళ్ళం. ఏమైనా, ఇది బాగానే ఉంది. కాని అప్పాజీ! మన కవుల రక్షణకు మన విశ్వనాథనాయక సేనానిని కూడా పంపుదాం” అప్పాజి అన్నాడు. ‘అవును, అద్భుతంగా ఉంది. మంత్రి నందన్నను, రహస్య ప్రతినిధి భీమరాజు సేనానిని కూడా పంపుదాం. ఈ ముగ్గురు పరిపూర్ణత సాధిస్తారు. వారు రాజసింహుని అంతర్బహిర్ రహస్యాలేవైనా ఉంటే ఇట్టే కనిపెట్టగలరు.” చక్రవర్తి “అద్భుతం అప్పాజీ! అద్భుతం” అన్నాడు. అందరు అంగీకరించారు.

తెనాలి రాముడు చిరునవ్వు నవ్వాడు. పెద్దన తిమ్మనలు కూడా మెల్లగా నవ్వారు. కృష్ణదేవరాయలు అన్నాడు “బాగుంది. సుదినం, నమస్సులు.” అందరు సెలవు తీసుకొన్నారు. మహామంత్రి అక్కడే ఆగిపోయాడు. కృష్ణదేవరాయలు “అప్పాజీ! అంతా బాగుంది. విశ్వనాథుని, నందన్నను, భీమరాజును పిలిపించుదాం.” సోమరాజు ఆ ముగ్గురిని లోపలకు తీసుకువచ్చాడు. ముగ్గురు ప్రభువుకు స్వాగతం పలికారు. అప్పాజి, చక్రవర్తి ఆ ముగ్గురికి అన్ని విషయాలు వివరించారు. వారి బాధ్యత రామరాజును రామభద్రుని కాపాడుతూ, రక్షణకల్పిస్తూ ప్రోత్సహిస్తూ ఉండటం. ఇంకా రాజసింహుడు ఏవైనా కుతంత్రాలు పన్నుతుంటే వాటిని కనిపెట్టటం కూడా వారి బాధ్యత.

అప్పాజి అన్నాడు “వెంకటమంత్రి విషయంలో జాగ్రత్త! అతడు చాలా తెలివైనవాడు. రాజసింహుడు క్షేమంగా ఉన్నాడంటే అది వెంకటమంత్రి చలవే’’. అంతా సెలవుతీసుకొన్నారు. ఏర్పాట్లు జరిగాయి. రామరాజభూషణునకు, రామభద్రునకు

అందరు వీడ్కోలు చెప్పారు. ధూర్జటి వారికి శుభాకాంక్షలు తెలిపి, చక్రవర్తితో అన్నాడు "ప్రభూ! వీరిద్దరు తమకు, మా అందరికీ మంచిపేరు తెస్తారు." హాయిగా కృష్ణదేవరాయలు చిరునవ్వునవ్వాడు.

విశ్వనాథుడు, నందన్న, భీమరాజు కవులు కూర్చున్నరథం వెనుక మూడు మంచి చురుకైన గుర్రాల మీద కూర్చొని వెళ్ళారు. వారివెంట యుద్ధానికి తగిన 201 మంది సైనికులు కూడా వెళ్ళారు. అలివేలపుర ద్వారం వద్ద వారికి ఉపమంత్రి – శంకరమంత్రి పలువురు కవులు స్వాగతం పలికారు. అందర్నీ అద్భుతమైన అతిథిగృహంలో విడిదిచేయించారు.

మరునాడు, అందరు సభలో ఆసీనులైనారు. రాజసింహునకు విశ్వనాథుడు రాయలవారి శుభాకాంక్షలు అందజేశాడు. అంతేకాద్సు రాయలవారి రాజముద్రగల ఒక అమూల్య సువర్ణాంగులీయకం కూడా రాజసింహునకు బహూకరించాడు. రామరాజు నిలువబడి అందమైన ఒక సంస్కృత శ్లోకంతో రాజసింహునకు భగవత్కృప అందజేశాడు. రామభద్రుడు కూడా లేచి నిలువబడి సుమధురమైన చక్కని తెలుగుపద్యం ఆలపించాడు.

వెంకటమంత్రి అన్నాడు. "వీరు గౌరవార్హులైన మా భాస్కరభట్టాచార్యుల వారు. వీరు విజయనగరాస్థానాభరణులైన మహాపండితకవులు మాన్యశ్రీ రామరాజ రామభద్రులు. మేము మీ వాదోపన్యాసాలకు ఎదురుచూస్తున్నాం."

విశ్వనాథుడు తన ముగ్గురు సహవ్రతులతో శ్రోతల మధ్య కూర్చున్నాడు. మెల్లమెల్లగా నందన్న, భీమరాజు ఆస్థాన సభ్యులతో, మహాజనంతో కలిసిపోయారు.

చర్చ ప్రారంభమైంది. క్రమంగా వాదోపవాదాలలోకి దిగి ఒక తీవ్రమైన భయంకరవాదమైంది భాషా, వ్యాకరణ, గద్య, పద్య, నాటక పురాణాలు, వేదోపనిషత్తులు క్షుణ్ణంగా చర్చించటం జరిగింది. గ్రహ జ్యోతిష, ఆయుర్వేద శిల్ప శాస్త్రాలు, వ్యవసాయ యుద్ధ శాంతి నీతిశాస్త్రాలు – ఇంకా అనేక విషయాలు చర్చకు వచ్చాయి.

భాస్కరభట్టు, రామరాజ రామభద్రులు అసాధారణమైన విజ్ఞానపులోతుల్లోకి పోయి తమ పాండిత్యాన్ని ప్రదర్శించారు. ఎవరూ ఓడిపోలేద్సు ఎవరూ గెలవలేదు. మూణ్ణాళ్లు గడచిన తరువాత నాలుగవనాడు రామభద్రుని శక్తి కొంచెం సన్నగిల్లింది. సాయంకాలానికి రామరాజు చెమ్మగిల్లాడు. భాస్కరభట్టు ప్రభావం పెరిగి ప్రతికక్షుల్ని ప్రకంపితుల్ని

చేయసాగింది. అతడు భగవద్గీత, శంకరభాష్యం అందుకొన్నాడు. రామభద్రుడు మాట్లాడటం మానివేశాడు. రామరాజు కొనసాగిస్తున్నాడు. భాస్కరభట్టు ప్రశ్నలడగటం మొదలు పెట్టి చాలా క్లిష్ట పరిస్థితుల్ని సృష్టిస్తున్నాడు. "రాజవిద్యా రాజగుహ్యా యోగ"మనే నవమాధ్యాయం దాకా వచ్చాడు. "రాజగుహ్యా విద్యలోని రాజవిద్య ఏమిటి?" అని అడిగాడు తర్కమార్తాండ భాస్కరభట్టు. "ఆత్మను గూర్చి తెలుసుకోవటమే రాజవిద్య" అన్నాడు రామరాజు. "మరి రాజగుహ్యామేమిటి?" అని అడిగాడు భాస్కరభట్టు. "బాధ్యతా కర్తవ్యమే రాజగుహ్యా లక్షణం" అన్నాడు రామరాజు. "చాల బాగుంది" అన్నాడు భాస్కరుడు.

భాస్కరుడు మరింత శక్తి పుంజుకొని పొడిగించాడు. "రామరాజభూషణ్ గారూ! నాలుగో శ్లోకం చూడండి, భగవానుడేమి చెపుతున్నాడు?" "ఈ చేతనా చేతనాత్మక జీవులన్ని నాయందున్నవి కాని నేను వానియందుండేవాణ్ణి కాను." మత్ స్థాని సర్వభూతాని, నచాహంతేష్వవస్థితః అంటున్నాడు అన్నాడు రామరాజభూషణుడు. "బాగుంది, తరువాతి శ్లోకంలో భగవానుడు ఏం చెపుతున్నాడు?" అని అడిగాడు భాస్కరభట్టు. భూషణకవి "జీవులు తనయందు లేవని భగవాను డంటున్నాడు నచ మత్స్థాని భూతాని అంటే అదేకదా!" అన్నాడు. అప్పుడు భాస్కరు డిట్లా అడిగాడు. "ఓహో! తిరిగి భగవానుడు ఆరోశ్లోకంలో ఏం చెపుతున్నాడు?" రామరాజు ఆశ్చర్యపడ్డాడు. అతని ఆశ్చర్యం బయటకు కనిపిస్తూనే ఉంది. "జీవులు తనయందున్నవని భగవానుడు చెపుతున్నాడు - తథా సర్వాణి భూతాని మత్స్థానీ త్యవధారయ" అంటే అంతేకదా! భాస్కరభట్టు నిగ్గదీసి అడిగాడు "రామరాజ! ఏది ఒప్పు? ఏది తప్పు?"

రామరాజుకు తలదిమ్మెక్కి మూర్ఛపడినంత పనైంది.

రామభద్రుడు నిశ్చేష్టుడైనాడు.

ఇద్దరి నాలుకల తడి ఆరిపోయినట్లైంది.

విశ్వనాథనాయకుడు బిగ్గరగా ఇట్లా ప్రకటన చేశాడు. "ఇప్పుడు సాయంకాలం గం॥ 5-30 ని॥లు అయింది; రోజు అయిపోయినట్లే. మనకవులు సాయంకాల ప్రార్థనలు చేసుకోవాలి. ఈవేళ శుక్రవారం. మనం తిరిగి సోమవారం ఉదయం సమావేశమౌదాం."

పదిమంది అంగరక్షకులు విధినిర్వహణకు సిద్ధమైనారు. భాస్కరభట్టు "చాలాబాగుంది; మీకు అవసరమైన సమయం తీసుకోండి" అన్నాడు. రాజసింహ ప్రభువు "అట్లాగే, మనం సోమవారం కలుసుకుందాం" అన్నాడు.

రామరాజు, రామభద్రుడు నిలువబడి హుందాగా నిష్క్రమణద్వారం వైపు నడిచారు. వారు అతిథిగృహం చేరుకొని కుర్చీలలో కూలబడ్డారు విచారంతో. రామభద్రుడు "ఇది అసంభవం" అని అన్నాడు. "ఎంతటి విరుద్ధత!" అన్నాడు ఆశ్చర్యంతో రామరాజు. ఆరోజు రాత్రి 11-00 గం॥ల దాకా వారిద్దరు గీత, వేదాలు, ఉపనిషత్తులు చదివారు. నందన్న, భీమరాజు వారిని ఒత్తిడిచేశారు "భోజనం చేయం"దని. తిరిగి అందరు కూర్చున్నారు.

నందన్న అన్నాడు "రామరాజుగారూ! నా ఉద్దేశం వ్యాసమహర్షి తప్పుచేశాడేమోనని". "అది అసంభవం" అన్నాడు రామరాజు. "అయితే అది వ్రాయసకాని తప్పుకావచ్చు" నన్నాడు భీమరాజు. "కాదు కాదు" అన్నాడు రామభద్రుడు. విశ్వనాథు డందుకొన్నాడు – "భాస్కరభట్టుకు జవాబు తెలుసు" అన్నాడు. రామరాజు "ఔను, ఖచ్చితంగా తెలుసు" అన్నాడు. రామరాజు రామభద్రుడు ఇద్దరు తెల్లవారుజాము 4 గం? దాకా చర్చిస్తూనే ఉన్నారు. విశ్వనాథుడన్నాడు "సమయం చాల తక్కువగా ఉన్నది. సోమవారానికి సమాధానం సిద్ధం కావాలి. కాకపోతే మనచక్రవర్తికి ఒక అవమానం. రామరాజ రామభద్రులు నిశ్శబ్దంగా ఉన్నారు. తిరిగి విశ్వనాథుడన్నాడు "భీమరాజు వెళ్ళి ఇది మన చక్రవర్తికి చెపితే, ఆయన సహాయం అందజేయవచ్చు" రామరాజు అన్నాడు. "ఈ ప్రశ్నకు జవాబు ఎట్లావచ్చిందనేది మహాజనానికి వెల్లడౌతుంది."

రామభద్రుడు "విజయనగరంలో సంస్కృత తాత్త్విక విజ్ఞానకేంద్రమంటూ ఏదీలేదు" అన్నాడు. విశ్వనాథనాయకు డందుకొని "ధూర్జటి సంగతేమిటి?" అన్నాడు. రామభద్రు డడ్డువచ్చి "వద్దు. ఆయనకు చిరాకుపుట్టి, భాస్కరుడితో గొంతుచించుకొని పోట్లాడుతాడ్స్మ ఓడిపోవటం ఖాయం" అన్నాడు. "అయితే ఆ భాస్కరమాంత్రికుణ్ణి బుట్టలో వెయ్యగలిగే దెవరు?" అని అడిగాడు భీమరాజు. రామరాజభూషణుడు చెప్పాడు "మనకున్న మహామంత్రగాడు రామకృష్ణు డొక్కడే. అతడైతే దారి కనుక్కొంటాడు." రామభద్రుడు అనుమానంతో "అతడు వస్తాడంటావా?" అన్నాడు. రామరాజు చెప్పాడు "అతను రాకపోవచ్చ్మ మనం ఇద్దరం అతనితో పోట్లాడి అతన్ని చిన్నబుచ్చాం కదా, చక్రవర్తి, అప్పాజి లేదా పెద్దన చెపితే రావచ్చు." విశ్వనాథనాయకు డన్నాడు "తెనాలివారు నాకు తెలుసు. మీరు ప్రార్థిస్తే అతడు తప్పకవస్తాడు. అతడు చాలాసార్లు అన్నాడు – "అపకారికే ఉపకారం చెయ్యాలని." రామరాజు అనుమానంతో ఆశ్చర్యంతో అన్నాడు – "అతడు

వస్తాడంటావా?". రామకృష్ణుడు రాజ్యగౌరవాన్ని పలుసార్లు నిలబెట్టిన సందర్భాలను రామరాజు గుర్తుకు తెచ్చుకున్నాడు. నిజానికిప్పుడు జరుగుతున్న యుద్ధం కవికీ కవికీ మధ్యజరిగేది కాదు. రామరాజుకు రామకృష్ణుడికీ మధ్య జరిగేదికాదు. ఇది భువన విజయగౌరవ విషయం. రామరాజు తాను, రామభద్రుడు అహం విడిచి రామకృష్ణునితో తమకున్న వైరాన్ని దిగమ్రింగుకోగలిగితే రామకృష్ణుడు తప్పక తాను వారితో తనకున్న వైరాన్ని దిగమ్రింగుకుంటాడు.

రామరాజు గంటం చేతబుచ్చుకొని "ఆత్మీయులైన రామకృష్ణయ్య గారూ! ప్రస్తుతం మేము ఇబ్బందిలో ఉన్నాము. దయతో సాయపడాలి, మీరు సాయపడగలరు. మన భీమరాజు మీకు అంతా వివరిస్తాడు" అని వ్రాశాడు. విశ్వనాథనాయకు దందుకొని "తెనాలి వారికి నమస్కారాలు. మీ రాకకోసం ఎదురుచూస్తాం. ఎవరికీ చెప్పకుండా గోప్యంగా రండి" అని వ్రాశాడు.

భీమరాజు లేఖనందుకొని బైటకు వెళ్లి, తెల్లమచ్చల గోధుమవన్నె గుఱ్ఱాన్ని ఎక్కాడు. "సమీర్! పరు గందుకో!" అన్నాడు.

అందరు అతిథిగృహంలో నిద్రపోయారు. శనివారం పగలు గడిచింది. తెనాలి ఆ రాత్రి గం॥ 8-30 కు అక్కడకు ఒక గుర్రపు బండి వచ్చింది. రామకృష్ణుడు, భీమరాజు లోపలికి వచ్చారు. రామరాజు, రామభద్రుడు లేచి నిలబడ్డారు. ఈ యిద్దరు రాముల్ని బండి దిగివచ్చిన రాముడు కౌగిలించుకొన్నాడు. రామత్రయం సన్నిహితమైంది. తెనాలిరాము డడిగాడు "రామరాజా! ఎందుకు ఆందోళనపడుతున్నావు? నీవు మహాపండితుడవు. భీమరాజు నాకు అంతా చెప్పాడు. ప్రస్తుతం నిద్రపోదాం. నిద్రపోయే ముందు ఈ బియ్యపు చక్కిలాలు, వడియాలు ఆరగించండి. మీ సోదరి మీకోసం ఆప్యాయంగా పంపింది. " "ఇంతకు పరిష్కారమార్గ మేమిటి?" అడిగాడు రామభద్రుడు. "రేపుదయం పరిష్కారమౌతుంది" అన్నాడు తెనాలి రామకృష్ణుడు. అందరూ నిద్రపోయారు.

ఆది ఉదయం. అందరూ తాజాగా ఉన్నారు. దేవుణ్ణి తలచుకొని కలిశారు. రామకృష్ణుడు, రామరాజు, రామభద్రుడు, విశ్వనాథుడు, నందన్న, భీమరాజు సన్నిహితంగా ఉన్నారు. రామరాజు అన్నాడు "రామకృష్ణకవీ, నమస్కారం, నమస్కారాలు. ప్రస్తుతం నీవిక్కడ ఉండి సమస్యాత్మకమైన వాదానికి సముచితమైన సమాధానం నీవే చెప్పాలి."

"అవును, అదే సరైనదారి అనిపిస్తున్నది" అని అన్నాడు రామభద్రుడు. రామరాజు అన్నాడు "నేను రాజసింహ ప్రభువుకు చెపుతాను – ఈ రామకృష్ణుడు మా గురువనీ, ఈయనే సరైన జవాబు చెపుతాడనీ చెపుతాను." తెనాలి రాముడు అడ్డువచ్చి "అబ్బెబ్బే అది సరికాదు రామరాజ! రామభద్ర! నేను మీ గురువును ఎంతమాత్రం కాను. ఆ మాటకు వస్తే నేను మీకు సోదరుణ్ణి; సహవ్రతుణ్ణి. నేను మీకొక మంచి సూచనచేసి ఇప్పుడే ఇక్కడి నుంచి వెళ్ళిపోతాను మీరిద్దరు గొప్పవారు; విజ్ఞులు. వారి ప్రశ్నకు తేలికగా జవాబుచెప్పి, కృతార్థులౌతారు" అన్నాడు.

"నేను ఇక్కడికి వచ్చినట్లు ఎవరికీ తెలియనక్కరలేదు. నేను విజయనగరంలోనే – విజయవర్ధనులై ఇక్కడి నుంచి వచ్చే మీకు స్వాగతం పలకటానికి వేచి ఉంటాను." రామరాజ రామభద్రుల నేత్రాల నుండి అశ్రువులు దొర్లాయి. రామరాజు రామకృష్ణుణ్ణి కౌగిలించుకొని "రామా! కేవల నమస్సులు చాలవు" అన్నాడు. అప్పుడు ముగ్గురు ఏకాంతంగా కలుసుకొన్నారు. రామకృష్ణుడు అనేక సూక్ష్మాలు వెల్లడించాడు. రామరాజు ఆశ్చర్యంగా అన్నాడు "ఇవన్నీ – రామకృష్ణా! ఎప్పుడు చదివావు నువ్వు? ఇంత సమాచారం ఎట్లా తెలుసుకొన్నావు?" రామకృష్ణుడు "రామరాజ! రామభద్ర! ఇదంతా ఆ గురుదేవుని కృప. నేను ఉదయం నుంచి సాయంకాలం దాకా ప్రయాణంచేస్తూ, పల్లెత్తి ఒక్కమాట కూడా మాట్లాడలేదు. నిశ్శబ్దమైన ధ్యానంలో మునిగిపోయాను. ఉపవాసం కూడా చేశాను. నిజానికి చాలాకాలం ముందే గీతాసర్వస్వాన్ని అనువదించుకొంటూ శంకరభాష్యాన్ని తెనిగించుకొన్నాను. కాకపోతే దీనిని ప్రచారం చెయ్యాలనుకోలేదు. నిజానికి మన రాయలవారి సభకు కవిత్వం మీదనే ఆసక్తి. మన ప్రాచీన కవులు కూడా గీతను అవసరమైనంతవరకే సాధారణంగా వినియోగించుకొన్నారు. కాని లోతుల్లోకి పోలేదు.

రామకృష్ణుడు కొన్ని గూఢార్థాలు, అభిప్రాయభేదాలు గీతనుండి ప్రస్తావించి, వేదాలు, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, ధర్మసూత్రాలు గీతతో సమన్వయించి అగాథమైన లోతుల్లోకి పోయి చూపాడు. తరువాత రామకృష్ణుడు సెలవుతీసుకొని విశ్వనాథుణ్ణి, నందన్నను, భీమరాజును పిలిచి వారితో కలిసివెళ్ళాడు. వారంతా ఏకాంత ప్రదేశాన్ని ఒక పాతదేవాలయంలో చూచుకొని అది నగర బాహ్యప్రదేశంలో ఉండటంవల్ల అక్కడ సమావేశమైనారు. అక్కడ అతడు రాజసింహుని రాజ్యవిషయాలను గూర్చి చర్చించాడు. అప్పుడే నందన్నతో "నీవు వెళ్ళి రాజసింహుని ఉపమంత్రి అయిన శంకరమంత్రిని

తీసుకొని రమ్మని చెప్పాడు. శంకరమంత్రి రామకృష్ణునకు చిన్ననాటి స్నేహితుడట. ఇద్దరు ఒకే గుర్వాశ్రమంలో అయిదేళ్ళు కలిసి విద్య నేర్చుకున్నారట. నందన్న వెళ్ళి శంకరమంత్రిని తీసుకువచ్చాడు. రామకృష్ణ శంకరమంత్రులు ఎంతో ఆప్యాయంగా ఒకర్నొకరు కౌగిలించుకొన్నారు. శంకరుడు రాముణ్ణి చూచి చాలా ఆనందం పొందాడు. శంకరుడు రాముడికి చెప్పవలసిం దెంతో ఉన్నది. విశ్వనాథుడు, నందన్న, భీమరాజు విన్నారు. అప్పుడు రాముడు విశ్వనాథునితో మాట్లాడాడు. ఒక పద్ధతి ప్రకారం చేయవలసిన పనిని గూర్చి వారంతా ఏకీభవించారు. రామకృష్ణుడు సెలవు తీసుకొన్నాడు.

ఆదివారం పగలు రాత్రి – రామద్వయం – అదే రామరాజ రామభద్రులు గీతను గూర్చి తత్సంబంధి రచనలనుగూర్చి చాలా అధ్యయన శ్రమ చేశారు. ఆ యిద్దరు ప్రధానమైన దశోపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భగవద్గీత, తత్సంబంధి భాష్యాలు చూచి ముఖ్యాంశాలు వ్రాసుకొన్నారు. పాణిని వ్యాకరణం, యక్షశబ్దార్థ వ్యాఖ్య, వైదిక తర్కం, బౌద్ధ తర్కం కూడా అవగాహన చేసుకొన్నారు. వారు ఆచార్య చతుష్కాన్ని క్షుణ్ణంగా తెలుసుకొని, మహామేధావులైన నాగార్జున శంకరాచార్యులని ఇద్దరినీ అధ్యయనంచేశారు. వేదాలపై సిద్ధాన్నంవలె ఉన్న శాయనభాష్యాన్ని కూడా నిశితంగా చూచి అవగాహన చేసుకొన్నారు.

సోమవారం సముజ్జ్వలదినం.

రాములిద్దరు సూర్యచంద్రులవలె ప్రకాశిస్తున్నారు. అందరు సుఖాసీనులై ఉన్నారు. భాస్కరభట్టు రామరాజువంక చూచాడు.

రామరాజు భాస్కరభట్టుతో అన్నాడు “భట్టుగారూ! మీరు మమ్మల్ని అగాథమైన అద్భుతమైన ప్రశ్నలు అడిగారు. వాటికి మాదగ్గర సమాధానం ఉన్నది.” అందరు ఒక్కసారి కరతాళధ్వనులు చేశారు. రామభద్రు డన్నాడు “మేము మీకు జవాబు చెప్పబోయేముందు మిమ్మల్ని కొంచెం ప్రశ్నించే అవకాశమియ్యండి” భాస్కరభట్టు అందుకు లోపల అంత సుముఖంగా లేకపోయినా “అట్లాగే” అన్నాడు “భగవద్గీత షష్ఠాధ్యాయంలో అర్జునుడు “ఆత్మసంయమం చాలా కష్టమైందనీ, దాన్ని వాయువును నిరోధించినట్లు నిరోధించాలనీ” చెప్పినప్పుడు కృష్ణుడు సమాధానమిస్తూ 2 “ఔను, మనస్సు చంచలమైందే దాన్ని అదుపు చెయ్యటం అసాధ్యమే అని చెపుతూ, అభ్యాసం ద్వారా, వైరాగ్యం ద్వారా

మనస్సును నిగ్రహించవచ్చును' అన్నాడు అయితే ఇక్కడ కృష్ణుడు అర్జునుడు ప్రస్తావించిన వాయునిరోధం గూర్చి ఏమీ ప్రస్తావించడు. ముందు వాయునిరోధం గూర్చి చెప్పి తరువాత మనస్సయమం గూర్చి చెప్పాలి" అన్నాడు రామభద్రుడు.

భాస్కరభట్టు ఏమీ మాట్లాడలేదు. రామరాజు అందుకున్నాడు "భాస్కరభట్టు గారూ! కృష్ణభగవానుడు అష్టాదశాధ్యాయమైన మోక్షసన్యాసయోగంలో "నన్ను శరణుపొందు, నేను నీకు ముక్తి ప్రసాదిస్తాను" అన్నాడు. ఈ మాట అనటానికి ముందు మరొకమాట కూడా అన్నాడు. "సర్వజీవులకు భగవానుడైనవాడు అందరి హృదయాల్లోను ఉన్నాడు" – "మరి భగవంతుడు నీలో ఉన్నప్పుడు నీవు కృష్ణునిగాని మరొక దేవునిగాని ఎందుకు శరణువేడాలి?" రామరాజు వేసిన ఈ ప్రశ్నకు భాస్కరభట్టు ఆశ్చర్యపడ్డాడు.

రామభద్రు డన్నాడు "ఈ రెండు వట్టిమాదిరి ప్రశ్నలు. ఇటువంటివి గీతలోనే కనీసం 91 ప్రశ్నలున్నాయి. ఆపైన ఇంకా ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, బహుశః శతపథబ్రాహ్మణం ఉన్నాయి." భాస్కరభట్టుకు పిచ్చెత్తినట్లైంది. మొగం పాలిపోయింది. వెంకటమంత్రికి విషయం అర్థమైంది. అందుకే అన్నాడు "మనం తిరిగి రేపుదయం సమావేశమౌదాం. "మాకు కావలసిన జవాబు సంగతేమిటి? ఎవరెవరిలో ఉన్నారు? పరమాత్మ జీవాత్ముల్లో ఎవరెవరిలో ఉన్నారు?" అన్నాడు భాస్కరభట్టు. మీ ప్రశ్నలకు జవాబు చెప్పటానికి మేము సిద్ధంగానే ఉన్నాం" అన్నాడు రామరాజభూషణుడు. వెంకటమంత్రి "అదికూడా రేపు చూద్దాం" అన్నాడు.

అదే మర్నాడు అందరూ పునస్సమావేశమైనారు. రామరాజు భాస్కరభట్టుకు సుప్రభాతం చెప్పి నమస్కరించాడు. "మేము మీ ప్రశ్నకు జవాబు చెప్పటానికి సిద్ధమ్మ మరి మీరు మా ప్రశ్నలకు జవాబులతో సిద్ధంగా ఉన్నారా?" అన్నాడు.

---

*1చంచలం హి మనఃకృష్ణ ప్రమాధి బలవద్దృఢమ్*
*తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్* (6–34)

*2అసంశయం మహాబాహో మనోదుర్నిగ్రహం చలమ్*
*అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణచ గృహ్యతే* (6–35)

*3తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత*
*తత్ప్రసాదాత్పరాం శాంతి స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్* (18–62)

*4ఈశ్వర స్సర్వభూతానాం మృద్దేశార్జున తిష్ఠతి*
*భ్రామయ స్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా* (18–61)

*"సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ*
*అహం త్వా సర్వపాపేణ మోక్షయిష్యామి మాశుఖః"* (18– )

భాస్కరభట్టు "మొదటి ప్రశ్నకు జవాబు సిద్ధంగా ఉన్నది. కృష్ణుడు "అభ్యాసం ద్వారా వైరాగ్యం ద్వారా మనస్సును నిగ్రహించవచ్చు నన్నప్పుడు – ప్రాణాయా మాభ్యాసం ద్వారా ఉచ్ఛ్వాసనిశ్వాస వాయువును సంయమం చేసినట్లేనని చెప్పాడు. ఇది ఇంద్రియనిరోధం లాగా మనస్సును నిరోధించవచ్చునని భావం. విరక్తభావం దీనికి సాయపడుతుంది." రామరాజు ఇక్కడ అడ్డుతగిలి "అది సంపూర్ణ సమాధానం కాదు. ముందు వాయువును ఎట్లా నిరోధించాలో చెప్పాలి. ఆ తరువాత మనస్సును ఎట్లా నిరోధించాలో చెప్పాలి" అన్నాడు.

రామరాజు పొడిగించాడు! "కృష్ణుడు గొప్ప ద్రష్ట. ఉత్తేజకారకుడు. వాయువును రంగంలోకి తీసుకొనివచ్చి దానినక్కడ ఎందుకు వదలిపెట్టాడండే అర్జునుడు, గీతాపాఠకుడు తమంతతాము దానిని అన్వేషించి తెలుసుకోవాలని భాస్కర్గారూ! వాయువు తుఫానులా విజృంభించగలదు. శక్తిమంతమైన మనస్సు ఉపద్రవాన్ని సృష్టించగలదు. వాయువును పర్వతం అడ్డుకోగలదు. గాలులన్నీ కొండలవల్ల కుప్పకూలిపోతాయి. అదేవిధంగా మనస్సు కూడా అచలమైన స్థిర బుద్ధివల్ల నిలిచిపోతుంది. స్థిర బుద్ధి అచలస్థితిలో ఉంటుంది. తర్కసాధనవల్ల ఆవేశాల్ని అదుపుచేయవచ్చు."

"మనస్సు, గాలి–రెండూ ప్రమాదకరమైనవి, దూకుడుగలవి, ఆపశక్యంకానివి అనే అర్జునుని మాటలకు జవాబున్నది. దూకుడుతో చలించే గాలి కదలని కొండతో నిలిచిపోయింది. తొందరపాటుతో ఊగిసలాడే మనస్సు స్థిరమైన బుద్ధితో స్వాస్థ్యం పొందుతుంది. ఆవేశాలు తర్కసహమైన ఆలోచనతో స్థిరపడాలి."

వెంకటమంత్రి తనంతతానుగా గొంతెత్తి "అద్భుతం, అద్భుతం" అన్నాడు. ఉపమంత్రి అయిన శంకరమంత్రి వెంకటమంత్రి అభినందనను బలపరిచాడు "ఇది సరైన సమాధానం, మీరేమంటారు భాస్కరభట్టుగారూ!" భట్టు చికాకుపడినట్లు కనిపించాడు. అయినా "నేను అంగీకరిస్తున్నా" నన్నాడు. రాజసింహ ప్రభువుకు "రామరాజ, రామభద్రులకు అభినందనలు" అని అనటం తప్ప మరొకదారి కనిపించలేదు. విశ్వనాథ, నందన్న, భీమరాజుల నేత్రాలు విప్పారి వెలుగులు చిమ్మాయి.

కథ ఇంతతో ముగియలేదు.

రామభద్రు డడిగాడు "రెండో ప్రశ్న సంగతేమిటి? అదే – శరణుపొందటం, తనపైనే

తాను ఆధారపడి ఉండటమ్మా ఈ రెంటిలో దేన్ని అనుసరించాలి?" దానికి భాస్కరభట్టు అన్నాడు "గీత అంతరర్థాల విషయంలో మీరింత క్షుణ్ణంగా ఉన్నారు కనుక, మీరు చెప్పేది వినటానికే మేము సిద్ధంగా ఉన్నాం.'

రామభద్రుడు చిరునవ్వుతో అన్నాడు "రెండూ సరిగానే ఉన్నాయి. మనందరిలోను భగవంతుడున్నాడనేది నిస్సందేహం. అయితే మన మాభగవంతుణ్ణి పూర్తిగా గుర్తించలేకపోతున్నాం. దీన్ని మనం సాధన ద్వారా సాధించగలం. కనుక ఒక వ్యక్తి ప్రప్రథమంగా సాధనచేసి, తనపై తాను ఆధారపడాలి. ఇందులో అతడు కృతార్థుడైతే మంచిదే. ఆత్మాధార పద్ధతి సమగ్రమైంది కాకపోవచ్చు, కారణం వ్యక్తిలో అంతర్నిహితమైయుండే కాలుష్యమే. అటువంటి స్థితిలో వ్యక్తి లొంగుబాటుతో ఆత్మసమర్పణ భావం కలిసి ఉండటమే మేలు. ఇది ఒక వ్యక్తి తన పని తాను చేసుకోవటంవంటిదే. అయితే అసాధ్యమైన కష్టాలు ఎదుర్కోవలసి వస్తే ఆ వ్యక్తి తనకంటే సమర్థుడైనవాని సాహాయ్యం పొందుతాడు. ప్రథమ ప్రయత్నం కోతిచేష్ట, తరువాతి ప్రయత్నం పిల్లిచేష్ట." – అందరూ చప్పట్లుకొట్టారు.

భాస్కరభట్టు అడిగాడు "ఇంతకీ బీజము, వృక్షము అనే ప్రశ్న సంగతి ఏమిటి?" రామరాజు ఒక నిమిషం నిశ్శబ్దంగా ఉండి, నిదానంగా నవ్వాడు. అతడు ఆ సమయమంతా తెనాలి రామకృష్ణుణ్ణి జ్ఞప్తి చేసుకొంటూ అతని బుద్ధి శక్తికి లోలోపలే కృతజ్ఞత చెప్పుకొన్నాడు. రామరాజభూషణుడన్నాడు "ఇది చాలా అద్భుతమైన ప్రశ్న భాస్కరభట్టు గారూ! మేము మా గురుకృపవల్ల అద్భుతమైన జవాబుతో సిద్ధంగా ఉన్నాం."

రామభద్రుడు, విశ్వనాథుడు, నందన్న, భీమరాజు చాలా ఆశ్చర్యపడ్డారు. అయితే రామరాజు రామకృష్ణుణ్ణి తన గురువుగా అంగీకరించినందుకు ఎంతో ఆనందపడ్డాడు. రామరాజు అందుకొన్నాడు "అవును, ఒక సందర్భంలో అతడన్నాడు – 'జీవులు భగవంతునిలో ఉన్నారు; భగవంతుడు జీవుల్లో లేడు; ' కాని మళ్ళీ వెంటనే 'భగవంతుడు జీవుల్లో ఉన్నాడు. జీవులు భగవంతునిలో ఉన్నారు' అని అన్నాడు. రాజసింహరాజుగారూ! పరస్పర వచోవ్యాఘాతం లేదు! బీజం మొలకెత్తినప్పుడు అది అంటుంది 'వృక్షం నాలో ఉంది. వృక్షంలో నేను లేను' అని. అదే బీజం వృక్షానికి వ్రేలాడే పండులో ఉన్నప్పుడు 'నేను వృక్షంలో ఉన్నాను. వృక్షం నాలో లేదు' అంటుంది." రామరాజు ఈ మాటలు పలకగానే సభ్యులతో కూడిన సభ ఒక్కసారి లేచినిలబడి

రామరాజ రామభద్రులకు జయజయ ధ్వానాలు చేసింది. విశ్వనాథుడు అతని సహచరులు అమితానందం పొందారు. రామరాజు అభినందనపూర్వకంగా ఆలింగనం చేసుకొన్నాడు వారిని. భాస్కరభట్టు రాజసింహునితో "ఓహో, రాజా ఈ రామరాజు గొప్ప ఋషి, జ్ఞాని. ఈయనను మనం 'విజ్ఞానమణి' అనే బిరుదంతో సత్కరిద్దాం, అట్లాగే సమర్థుడైన రామభద్రుని 'అలివేలరత్న' అనే బిరుదంతో సత్కరిద్దాం" అన్నాడు. అందరు అంగీకరించారు. బిరుదప్రదానం జరిగింది. గానవాహినితో పాటు నృత్యప్రదర్శన – విందారగింపు, పుష్పవృష్టి – ఆనందకోలాహలం.

అయితే కథ ఇంకా ముగియలేదు.

విజయనగరంలో కృష్ణదేవరాయచక్రవర్తి 'భువనవిజయ' సాహితీసభలో ఆసీనుడై ఉన్నాడు. అప్పాజి, ఇంకా కవులందరు రామరాజ రామభద్రులు తప్ప అక్కడ ఉన్నారు. రాయలవారన్నారు – "అలివేలపుర వార్త ఏమిటి?" అప్పాజి చెప్పాడు "ఇంకా ఏమీ వార్తలేదు." మల్లన అన్నాడు "భాస్కరభట్టు గొప్పవాద కుశలుడ్మ ఆయనను గూర్చే నేను ఆందోళనపడుతున్నాను. అతడు అధ్యాత్మ తత్త్వశాస్త్రాల్లో దిట్ట. మన రాములిద్దరు కవిత్వంలో గొప్పవారేకాని, తత్త్వశాస్త్రంలో కొంత బలహీనులే. మన కవులందరం అంతే. మన దృష్టి అంతా పురాణాలమీద, కథల మీదే. వేదాలమీద, ఉపనిషత్తులమీద, గీతమీద మన దృష్టి కేంద్రీకృతం కాదేమో!"

రామకృష్ణుడు వెంటనే అందుకొని "ఓ సార్వభౌమా! రామరాజ రామభద్రులు సర్వసమర్థులు. మన రాజ్యగౌరవాన్ని కాపాడే అదనపు బాధ్యత కూడా వారిమీద ఉన్నది. వారు పేరు ప్రతిష్ఠలు, సమ్మాన సంపత్సమృద్ధితో తిరిగివస్తారు."

కృష్ణదేవరాయలు తిమ్మరుసు రామరాజ రామభద్రులను రామకృష్ణుడు సమర్థిస్తున్నాడని ఆనందించాడు. సరిగా అదే సమయానికి పాపరాజు సేనాని తలుపు తెరచుకొని వచ్చి అన్నాడు – "విశ్వనాథనాయకుడు, అతని అనుయాయులు, ఇతరులు ఇక్కడకు వచ్చి ఉన్నారు".

అంతా నిలువబడ్డారు. విశ్వనాథాదులందరు లోపలకు వచ్చారు.

విశ్వనాథుడు, రామరాజు, రామభద్రుడు, నందన్న, భీమరాజు – అందరూ సుప్రకాశితులుగా ఉన్నారు. వెంకటమంత్రి, శంకరమంత్రి వారితో కూడా నిలువబడి

సగౌరవంగా చిరునవ్వు చిందిస్తున్నారు. శంకరమంత్రి, రామకృష్ణుడు పరస్పరం చూచుకొన్నారు. రామకృష్ణుడు తాను రహస్యంగా అలివేలపురం వచ్చిన విషయాన్ని రహస్యంగానే ఉంచవలసిందని శంకరమంత్రితో సూచనగా తెలియజేశాడు. రామరాజు, రామభద్రుడు రామకృష్ణునివంక చూచారు. రామకృష్ణుడు మాత్రం వారివంక చూడకుండా చక్రవర్తి వంకకే చూస్తున్నాడు. వెంకటమంత్రి అన్నాడు "జయ! జయ! జయ! కృష్ణదేవరాయ సార్వభౌమా! జయ! మా ప్రభువైన రాజసింహుడు తమకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తాను తమకు పరమవిధేయుడనే అని పునఃస్థిరీకరించాడు."

చక్రవర్తి, మహామంత్రి ఆశ్చర్యపడ్డారు కాని రాజసింహుని అధికవిధేయతకు ఆనందపడ్డారు. వెంకటమంత్రి మళ్ళీ అందుకొని "శ్రీరామరాజభూషణకవిచక్రవర్తి, రామభద్రకవిరాజు వాదప్రతివాదాలన్నిటిలో విజయం సాధించారు. భాస్కరభట్టు గారు – వారిని, మిమ్మల్ని – అటువంటి ఉన్నతస్థాయి విజ్ఞానానికి ప్రత్యేకంగా అభినందించారు. మా ప్రభువు రాజసింహుడు మీకు పరమవిధేయ సామంతుడు గదా! ఆయన రామరాజుగారికి 'విజ్ఞానమణి' అనే బిరుదం, రామభద్రుల వారికి అలివేలరత్న' అనే బిరుదం ఇచ్చి గౌరవించాడు. మీ సుకవిద్వయం "భగవంతుడు ప్రపంచమంతటా వ్యాపించి ఉన్నాడనీ, ప్రపంచమంతా భగవంతుడిలో ఇమిడి ఉన్నదనీ – అదెట్లాగంటే – బీజం వృక్షంలో ఉన్నట్లు, వృక్షం బీజంలో ఉన్నట్లు అని స్పష్టంగా నిరూపించారు." ప్రాజ్ఞులందరూ రామకవి ద్వయానికి కరతాళ ధ్వనులు ప్రతిధ్వనించేటట్లు అభినందనలందజేశారు.

కృష్ణదేవరాయ లన్నాడు "రామరాజుగారూ, రామభద్రయ్యగారూ! హార్ధికాభినందనలు! అనేక అభివందనాలు. మీ రిరువురూ మాకు గర్వకారణం. మీకు నర్సాపురం, రామాపురం మా ప్రేమకు గుర్తుగా బహూకరిస్తున్నాం. అందరూ చప్పట్లు కొట్టారు. పెద్దనకవి రామరాజు రామభద్రులను సమీపించి వారిని కౌగిలించుకొని అన్నాడు "సోదరులారా! అద్భుతం." కృష్ణదేవరాయలు చిరునవ్వు నవ్వారు. ఆయన రామకృష్ణునివంక చూచి "రామకృష్ణయా! మీరేమంటారు?" అన్నాడు.

శ్రీ రామకృష్ణు డన్నాడు "ఓ మహారాజా! రామరాజ రామభద్రులకు మా అందరి వందనాలు. వారు తమ పాండిత్య విశేషాలు మాత్రమేకాక, తమ గొప్ప కొలువుకూటంలోని సాహిత్య విజ్ఞాన వివేకాల ఉదాత్తస్థాయిని నిరూపించారు." రామకృష్ణుడు రామరాజ రామభద్రులు దగ్గరకుపోయి కరస్పర్శచేసి "సోదరులారా! భగవంతుడు

మిమ్మాశీర్వదించుగాక!" అన్నాడు. రామరాజ రామభద్ర విశ్వనాథ, నందన్న, భీమరాజు లందరి నేత్రాల నుండి ఆనందబాష్పాలు అవ్యాహతంగా ప్రవిస్తున్నాయి.

రామకృష్ణుడు మహాత్యాగం చేస్తున్నాడని వారనుకొన్నారు. ఆ త్యాగం ఏమంటే – తనకు బద్ధవిరోధులైన సహవ్రతులకే కీర్తి అంతా దక్కేటట్లుచేసి తాను నిశ్శబ్దంగా ఉండటం. రామరాజన్నాడు "ఓ మహాప్రభూ! అసలు నిజాన్ని తమకు నివేదించనివ్వండి. ఈనాటి ఈ మహాగౌరవానికి మేము తగం. నిజానికి భాస్కరభట్టు వేసిన అగాథమైన అద్భుత ప్రశ్నకు మాదగ్గర జవాబులేదు. విశ్వనాథుడు అది గుర్తించి సమావేశాన్ని రెణ్ణాళ్లు అవతలకు జరిపించాడు. వెంటనే రామకృష్ణుడు అక్కడకు వచ్చేటట్లు చెయ్యటం, మా అభ్యర్థన మేరకే రామకృష్ణుడు రావటం, మనకు విజయానుకూలంగా పరిస్థితిని అతడు వెంటనే మార్పుచెయ్యటం జరిగింది. ఆ గొప్పతనం తనకు చెందటానికి రామకృష్ణుడు ఇష్టపడటంలేదు. ఈ విషయంలో నేను కృతఘ్నుణ్ణికాలేను."

రామరాజు ఇంకా చెప్పాడు "ఈ రామకృష్ణుడు మీ కొలువులోని మహాకవులలో ఒకడు మాత్రమే కాక, గొప్ప అధ్యాత్మగురువు కూడా. బైటకు ప్రదర్శించని గొప్ప సామర్థ్యం కలవాడు." ఆనాడు జరిగిన ఉదంతం అంతా పూసగ్రుచ్చినట్లు చెప్పాడు రామరాజు. కృష్ణదేవరాయ చక్రవర్తి కన్నులు, అప్పాజి కన్నులు, అక్కడున్న అందరి కన్నులు చెమ్మగిల్లాయి. రామరాజు మళ్లీ అందుకొన్నాడు. "రామకృష్ణుడు వయసులో నాకంటే చిన్నవాడే అయినా, నాకు గురుస్థానీయుడైనాడు." రామభద్రుడుకూడా అందుకొని "నాకు కూడా...." అని అన్నాడు. రామకృష్ణుడు "మహాప్రభూ! వారు గోరంతను కొండంతచేస్తున్నారు. నేను అలివేలపురం వెళ్ళి వారితో ఆవిషయంపై ఒక అరగంట మాత్రమే ప్రసంగిచాను. అసలు వారిద్దరూ సహజంగానే పూర్ణజ్ఞానులు. నన్ను కాస్త వత్తాసీగా ఉండమన్నారు. నే నున్నాను. విజయానికి వారే అర్హులు." అందరి కరతాళధ్వనులు ఒక్కసారిగా మ్రోగాయి. రామరాజన్నాడు. "మహాప్రభూ! ఇక్కడ మన కొలువులో ఈ మహానుభావునికి మరొక్కమారు గొప్ప సమ్మానం జరగాలి." రాయలవారు అప్పాజీతోను, పెద్దనతోను సంప్రదించి వెంటనే అన్నాడు "చాలా బాగుంది రామరాజకవీ! రామకృష్ణకవివర్యా! గొప్ప సమ్మానంగా భావించతగిన 'విజయనగర భూషణ' బిరుదం నీకు అందజేస్తున్నాం." రాయలవారు ఒక నిమిషం ఆగి చిరునవ్వునవ్వి తక్కిన రామద్వయం వంకకూడా చూస్తూ "రామరాజమహాకవీ! నీకు కూడ్నా రామభద్రమహాకవీ!

నీకు కూడా ఈ మహాబిరుదాన్ని అందజేస్తున్నాం” అన్నాడు. ఆనందతరంగాలు ఆకాశం దాటాయి. ప్రభువు ఉద్ఘాటించాడు “విజయం ముగ్గుర్ని వరించింది.” సభాసదులందరూ ఆ ముగ్గుర్ని అభినందించారు.

కథ ఇంకా ముగిసిందనటానికి వీలులేదు.

విశ్వనాథుడు ముందుకు వచ్చాడు. “ప్రభూ! మహామంత్రీ! వెంకటమంత్రి బహూకృతిగా పదివేల తులాల బంగారం సమర్పించాడు. ఇది కూడా రామకృష్ణుని వల్లనే జరిగిందనుకోవాలి” అన్నాడు. అందరూ ఆశ్చర్యపడ్డారు. కాని బుద్ధిశాలి అయిన అప్పాజి మాత్రం ఆశ్చర్యపడలేదు. అప్పాజి అన్నాడు ‘‘రామకృష్ణుడు నా రహస్యమంత్రాంగంలో భాగస్వామిగా ఎంతగానో కృషిచేస్తున్నాడు. రాజసింహుని అసంతృప్తి అతనికి తెలుసు.” విశ్వనాథు డందుకొని “మహాప్రభూ! రామకృష్ణుడు రామరాజ రామభద్రులతో తన చర్చను ముగించుకొని మమ్మల్ని నగరం వెలుపలనున్న పురాతన దేవాలయం దగ్గరకు తీసుకొనిపోయి నందన్నతో ఉపమంత్రి అయిన శంకరమంత్రి తనకు బాల్యస్నేహితుడనీ అతన్ని అక్కడకు తీసుకురావాలనీ ప్రత్యేకంగా కోరాడు. ఆ ప్రకారమే శంకరమంత్రి అక్కడకు వచ్చి రామకృష్ణునితో మంతనం జరిపాడు. రాజసింహునకు మన చక్రవర్తిపైన పాతకక్ష పెరిగి ఉన్నదనీ దక్షిణపాండ్య ప్రభువులచేత దాడి చేయించాలనీ రాయబారం సాగిస్తున్నాడనీ తెలిపాడు. పాండ్యరాజు తనను మహాప్రభు స్థానానికి ఎత్తగలడని రాజసింహుని ఆశ. అయితే అటు వెంకటమంత్రికిగాని, ఇటు భాస్కరభట్టుకుగాని ఈ విషయం తెలియదు. శంకరమంత్రి మా రహస్య ప్రతినిధి కనుక అతడు పరిస్థితి మీద ఒక కన్నువేసి ఉంచాడు. రామకృష్ణుని సలహా ననుసరించి అప్పుడు నేను రాజసింహుని రాజభవనానికి వెళ్ళి చుట్టుముట్టాను. రాజసింహుడు భయభ్రాంతుడై లొంగిపోయాడు. సైనికులు, రహస్యచారులు – ఎంతమంది యీ కుట్రలో ఉన్నారో అందరు లొంగిపోయి బంధితులైనారు. రాజసింహుడు లొంగిపోతూ ఇచ్చిన పత్రం ఇదుగో. మన జనార్దన నాయకుని తమ ప్రతినిధిగా అక్కడ ప్రతిష్ఠించివచ్చాను. అలివేలపురంలో అంతా మన అదుపులోనే ఉన్నది. రామకృష్ణులవారికి మా అభివందనాలు” అని చెప్పాడు విశ్వనాథుడు.

రాయలవారు రామకృష్ణుని దగ్గరకువెళ్ళి అతని రెండుచేతులు పట్టుకొని అతన్ని అభినందిస్తూ కౌగిలించుకొన్నారు. అంతేకాదు; రాయలు అప్పాజీతో “అప్పాజీ! పాండ్యుల

విషయంలో తగిన జాగ్రత్త తీసుకొనేందుకు మన విశ్వనాథనాయకుని వెంట నాలుగు సేనా విభాగాలను పంపి, పాండ్యుల వ్యవహారం చూడమనండి.” అప్పుడు చక్రవర్తి రామకృష్ణయ్య గారితో “మహాకవీ! మీకు మేము ఋణపడి ఉన్నాము” అన్నాడు. రామకృష్ణుడు “మహాప్రభూ! కాదు, కాదు, కాద్సు్మ ఇందులో నేనొక్కణ్ణి కాదు, రామరాజుగారు, రామభద్రయ్యగారు, నేను ముగ్గురం కలిసే ఉన్నాం. మమ్మల్ని మీరు రామత్రయం అన్నారు కద!”

రామరాజు రామకృష్ణుడికి దగ్గరగా వచ్చి నిలిచాడు. రామభద్రుడు వారి ప్రక్కన తానూ నిలిచాడు.

రామకృష్ణుడు అన్నాడు “మహాప్రభూ! తమరు మా ముగ్గురిలోనూ ఉన్నారు.” “ఎట్లా?” అని అడిగారు రాజాధిరాజు. రామకృష్ణుడు చెప్పాడు “రామకృష్ణుడిలో కృష్ణుడు ఉన్నాడ్సు్మ రామరాజులో రాజు ఉన్నాడు. మేమిద్దరం కలిస్తే కృష్ణరాజు మాలో ఉన్నట్లే కదా! ఆ కృష్ణరాజే తమర్సు్మ రామభద్రుడు కూడా కలిస్తే అప్పు డతడు కృష్ణరాజభద్రుడౌతాడు. అంటే రక్షకుడైన కృష్ణరాయడు మాలో ఉన్నట్లే కదా! మహాప్రభూ! తమరు మాలో ప్రతిబింబిస్తున్నారు. ” కృష్ణదేవరాయలు ముగ్ధుడై “అద్భుతం, రామకృష్ణకవీ! ఘనత, గణ్యత, అనేవి తానొక్కడే పుచ్చుకొనేవి కావనీ, పరులకిచ్చి వారితో పంచుకొనేవి మాత్రమే అనీ ఆచరణాత్మకంగా చూపావు. మీ అందరూ మాకు గర్వకారణం” అన్నాడు.

స్నేహం, సత్సంకల్పం, సంలీనత – అనేవి సుప్రకాశితమైనాయి. వైరం, స్పర్థ అనేవి పూర్తిగా అదృశ్యమైనాయి. పెద్దనగారు “శుభమ్, శుభమ్” అన్నారు.

***గొప్పతనం ఇస్తే పుచ్చుకొనేది కాదు.***
***గొప్పతనం పరులకిచ్చి వారితో తాను పంచుకొనేది మాత్రమే.***
***భగవంతుడు జీవుల్లో ఉన్నాడు.***
***జీవులు భగవంతునిలో ఉన్నారు. అణువులో విశ్వం.***

# 82. అహితులు, విహితులు - పిల్లి, ఎలుక, ముంగిస, గుడ్లగూబ

కేరళ రాష్ట్రంలో కోచి, మున్నార్ ప్రాంతాల నడుమ వార్షుకారణ్యంలో పెరియార్ నది ఒడ్డున విశాలమైన విచిత్రమైన ఒక పెద్ద మట్టి చెట్టున్నది. అది ఎంతో ఎత్తుగా ఎన్నో కొమ్మలతో వ్యాపించి ఉన్నది. అది రాత్రివేళ – చిలుకలకు, కొంగలకు, కాకులకు ఇంకా ఇంకా వేనవేల పక్షులకు ఆశ్రయమిస్తూ రక్షణగా ఉంటుంది.

నేలలో ఆచెట్టు మొదట గుహలాంటి పెద్దగుంట ఉంది. దానిలోపలికి బయటికి ఎన్నో రంధ్రాలున్నాయి. గుహలాంటి ఆ గుంటలో కొన్ని ఎలుకలున్నాయి. అవి వట్టి ఎలుకలుకావు. వాటిలో అందమైన తెలివైన ఒక నల్లని ఎలుక ఉంది. దానిపేరు రతన్. 'రతన్' అనే పేరుగల ఈ మగఎలుక, దీని భార్య అయిన 'రత్తి' అనే ఆడఎలుక – వాటి నలుగురు బిడ్డలతో చాలా హాయిగా కాపురం చేస్తున్నాయి. బిడ్డల పేర్లు రాటు, రాటి, రాటోల్, రాటేష్.

ఆ పెనుమట్టిచెట్టు కొమ్మలమీద శక్తిమంతమైన బలమైన ఒక పిల్లి ఉండ్మి దానిపేరు మార్జేష్.

చెట్టు పైకొమ్మల మీద గూబన్ అనే గుడ్లగూబ ఉంది. చురుకైన చూపులు గల పెద్దకళ్ళు, పదునైన కొనదేరిన ముక్కు

మార్టేష్ మార్జాలం, గూబన్ గూడ్లగూబ ఇవి రెండు పగటిపూట ఏ కోరికలు లేని మునులవలె ప్రశాంతంగా ఉంటాయి. కాని చీకటిపడగానే క్రూరమైన అడవిమృగాలైపోతాయి. నిద్రపోయే అమాయికమైన పక్షులమీద పడి వాటిని చంపి తింటాయి. జీవశక్తినిచ్చే ఆ పక్షుల రక్తమాంసాలు మెక్కి ఆ మార్జేజ్గూబన్లు ఒళ్ళు బలిసి మత్తెక్కి ఉన్నాయి.

గూబన్‌కు తెలుసు – గుడ్లగూబతో సహా అన్ని పక్షులకు మార్జాలం బద్ధశత్రువని – మార్టేష్ అప్పుడప్పుడు గూబన్మీదికి దూకుతుంటుంది. అయితే గూబన్ చురుగ్గా ఇట్టే తప్పించుకుపోతుండేది. ఎందుకైనా మంచిదని గూబన్ తన ఉనికిని చెట్టు పైభాగాన ఉండే తేలికైన చిరుకొమ్మలకు మార్చుకొన్నది. బరువైన పిల్లి ఆ చిరుకొమ్మల మీదికి రాలేదుకదా అని దాని ధైర్యం.

ఆ విధంగా పోటీలు, అభిప్రాయభేదాలు లేని జీవనవ్యాపారపు సరిహద్దులు నిర్ణయించుకొని అవి తెలివిగా మసలుకొంటున్నాయి. మార్జాలం క్రిందిభాగాలలో ఉండే బరువైన పక్షుల్ని ఆరగించటం, చెట్టు పై భాగాల్లో ఉండే చిన్ని పక్షుల్ని గుడ్లగూబ గుటకాయస్వాహా చెయ్యటం యథావిధిగా జరుగుతున్నది.


చెట్టు మూలంలో ఉన్న లోపలి గుంటలో పదునైన పళ్లుగల మంగేష్ అనే ముంగిస ఉంది. ఈ ముంగిస మామూలుగా నేలమీద సంచరిస్తున్నా అప్పుడప్పుడు చెట్టుపైకి కూడా ప్రాకి, ఉడతల్ని బల్లుల్ని, ప్రాకే జీవుల్ని చంపటానికి ప్రయత్నిస్తుండేది. చెట్టు మధ్యభాగానికి మాత్రం పొయ్యేదికాదు. ఎందువల్లనంటే మార్గాల విభుని కంటబడటం, అతడు తనను బెదిరించటం జరిగాయి.

మూషికవిభుడైన 'రతన్ 'కు తన శత్రువులైన ఈ ముగ్గురిని గుఱించి బాగా తెలుసు – ముగ్గురంటే నేలమీది మంగేష్ ముంగిస్సు, చెట్టు మధ్యనున్న మార్జేష్ మార్జాలమ్ము, చెట్టుపైనున్న గూబన్ గుడ్లగూబ అన్నమాట. ఈ ముగ్గురు తమలోతాము పరస్పర విరోధులైనా రతన్ మూషికానికి మాత్రం సాధారణ శత్రువుల్ము భయంకర తీవ్ర శత్రువులు. ఈ ముగ్గురిలో ఎవరైనా రతన్ ను అవలీలగా, ఉదయపు ఫలహారంగానో, మధ్యాహ్న భోజనంగానో, రాత్రికి విందుగానో ఆరగించగలరు.

రతన్, రత్తి దంపతు లిరువురు ఎంతో జాగ్రత్తగా మసలుకొంటూ తమ పిల్లలకు హెచ్చరిక చేస్తూ వాటిని కాపాడుకొంటున్నారు. రతన్ ఆహారంకోసం బైటకు పోతుంటాడు. అయితే ఆ ప్రదేశాలు తనకు బద్ధశత్రువులైన ముగ్గురు ఉండని ప్రదేశాలే.

వార్షకారణ్యం, బృహద్వటవృక్షపరిసరాలు చీరప్పన్ అనే ఒక నల్లని పెను మీసాల భయంకరాకారుడైన వేటకాడు వేటాడే ప్రదేశం. చీరప్పన్ వెంట నాలుగు బలమైన భీకర శునకాలు కూడా ఉంటాయి. శునక్, షనక్, సైనిక్, సేనక్ అనే పేర్లుగల శునకాలవి. చీరప్పన్ తనవెంట గొడ్డలి, విల్లు, బాణాలు, ఖడ్గం, చాకులు, తాడు, వల, శునకాలను తీసుకొని వచ్చాడంటే చాలు – ఎక్కడి మృగాలు అక్కడే పరుగులు తీసుకుంటూ వెళ్ళి దాగుంటాయి.

ఒక సాయంకాలం చీరప్పన్ మట్టిచెట్టు దగ్గరకు వచ్చి అది అనేక పక్షులకు ఆశ్రయ స్థలమని గుర్తించాడు. అతడు చెట్టెక్కి – చెట్టుబోదె ఎక్కడ నాలుగు శాఖలుగా చీలి


దేవుడా! కాదు పైకి రా
తెంపులేకుండా వేచి ఉండే ఈ ఆట నేనాడలేను
రతన్! క్రూరమైన ఈ పిల్లిని చూడు! దిగి రా
సర్వమూషికాల పక్షాన నీకు వందనాలు! నమో నమః నమో నమః

ఉందో సరిగా అక్కడ పెద్ద వలపన్ని వెళ్ళాడు. అందులో పడిన వేవీ తప్పించుకుపోవటానికి వీలులేదు. పడేవాటికి ఆకర్షణగా అనేకమైన మాంసపు ముక్కలు కూడా వెదజల్లి వెళ్ళాడు. అతనివెంట అతని శునకసైన్యం కూడా వెళ్ళింది. రేపుదయం అతడు వాటితో వస్తాడు కావలసినన్ని పక్షులు, జీవులు ఆ వలలో తప్పకపడతాయని అతని ఆశ.

రాత్రి 11-00 గం॥లు అయింది. బాగా చీకటిగా ఉంది. ముంగిస-మంగేష్ ఆ సాయంకాలమే కడుపునిండా ఆరగించి గుహాలయరంధ్రం వద్ద నిద్రపోతున్నాడు. మార్జాలం మర్జేష్, గుడ్లగూబ గూబన్ తమ రాత్రి విందు ముగించుకొని చెట్టు నడుమ - పైన కమ్మగా కునుకుతీస్తున్నారు.

మూషిక దంపతులు రతన్ రత్తి నిద్రపోవటంలేదు. కారణం వారి పిల్లలు ఆకలితో నకనకలాడుతూ ఉండటమే. ఆరోజు రతన్ ఎక్కువ ఆహారం తెచ్చుకోలేకపోయాడు. కారణం? మార్జాలం ముంగిస ఆ సాయంకాలం అటు ఇటు తెగతిరుగుతున్నారు.

రత్తి రంధ్రంనుండి బైటకువచ్చి పసిపట్టిచూచింది. వలమీద మాంసపు ముక్కలు కనిపించాయి. రత్తి రతన్ తో చెప్పింది. "వేటకాడు విసిరివేసిన మాంసపుముక్కలు వలమీద చాలా ఉన్నాయి. మనపిల్లలు ఆకలితో ఉన్నారు. నువ్వు వెళ్ళి కొన్ని మాంసపుముక్కలు తేవచ్చుగదా!" రతనక్కు ఆ ఆలోచన నచ్చిందిమ్మి చూచాడు పైకి, మార్జేష్ - గూబన్లు నిద్రలో తూగుతున్నారు. మంగేష్ ముంగిస అలికిడి ఏమీ లేదు.

రతన్ పైకి క్రిందికి ముమ్మారు సంచరించాడు. మూడో విడత అతని ప్రయాణవేగం పెరిగింది రత్తి బిడ్డలకు ఆహారం పెట్టడం మొదలుపెట్టింది.

మర్జేష్ మార్జాలుడు చెవికి ఏవోరాకపోకల అలికిడి వినిపించి కళ్లు తెరిచాడు. అతని కంటికి బలమైన మూషికభర్త కనిపించాడు. కళ్లు తెరచి సిద్ధమైనాడు. రతన్ మరొక్కసారి అట్లా వచ్చాడో మార్టేష్ అతనిమీదకు దూకాడన్నమాటే. రతన్ వచ్చి ఒక మాంసపుముక్క వలలోనుంచి పైకెత్తి దాన్ని సంగ్రహించే ప్రయత్నంలో నిమగ్నుడై ఉన్నాడు.

మర్జేష్ - మఱి చెట్టు నాలుగు కొమ్మల కేంద్రం మీదికి మ్యావ్మంటూ పెద్దగా అరస్తూ దూకి రతనై వైపు తన నోరు, కాళ్లు, త్రిప్పి ఉంచాడు. బలమైన మార్టేష్ చెట్టుమీదికి అట్లా దుమికేసరికి ధడేల్మనే పెద్దశబ్దం వచ్చింది. కొమ్మలు ఊగినై. ఆకులు రాలినై. పక్షులు మేల్కొని నిశాకాశానికి ఎగిరిపోయాయి. గుడ్లగూబ - గూబన్ కళ్లు

తెరచి పరధ్యానంగా ఉన్న ఎలుకను దానిపైకి దూకే పిల్లిని చూడటం జరిగింది. ఆకులు నేలమీద రాలటంవల్ల ముంగిస కూడా మేలుకొని రంధ్రం నుండి బైటకువచ్చి చూచింది. చెట్టుమీది ఎలుక, పిల్లి, గుడ్లగూబ కనిపించాయి.

రతన్ చాల చురుకైన ఎలుక. చివరిక్షణంలో – పిల్లి తనమీదికి దూకటంతోనే దాని కాళ్లకు చిక్కకుండా తప్పించుకు పోగలిగింది. పిల్లికి ఎలుక చిక్కకపోగా ఆ పిల్లి వలలో చిక్కుకొన్నది. దాని నాలుగుకాళ్లు చిక్కుకొన్నాయి. వలలో నుంచి బైటపడేందుకు నానా యాతనపడింది. ప్రయోజనం లేకపోగా వల పిల్లికాళ్లకు మరింత బిగుసుకుపోయింది. పిల్లి ఒకటే అరవటం. ఆ అరుపు – పిల్లి మ్యావు మన్నట్లు కాకుండా పులి గాండ్రించినట్లుంది.

ఇప్పుడు రతన్ తన కన్నంలోకి పోవాలనుకొన్నది. భార్య రత్తి కన్నంలో నుంచి బైటకు వచ్చి "రా, క్రిందికి రా, క్రిందికి రా" అని కేకపెట్టింది రతన్ క్రింది వైపుకు కదిలింది. ముంగిస చెట్టుకు దగ్గరగా వచ్చి ఎలుకను పట్టి కొరికేయటానికి సిద్ధంగా ఉంది. ఎలుక ముంగిసను చూచింది. క్షణశకలంలో క్రిందికి పోయే మార్గం లేదని ఎలుకకు స్పష్టమైంది. ఏం చేయాలి? తాను పిల్లికి దగ్గరగా ఉండలేదు. అది ఇట్టే పట్టేస్తుంది. ఎలుక చెట్టుకాండపు కేంద్రం నుంచి పిల్లికి దూరంగా ఒక కొమ్మమీదగా ప్రాకుతూ ప్రక్కప్రక్కలా చెట్టుపైకి పోవాలనుకొన్నది.

గుడ్లగూబ – తెలివిగా ఎలుక పైకి పోయే ప్రయత్నాన్ని చూచి దాన్ని పట్టుకొని ముక్కలు చేయాలనుకొన్నది. పదునుతేరి ముందుకుసాగి ఉన్న గుడ్లగూబ ముక్కును ఎలుక చూచింది. రతన్ అనే మూషిక ప్రాణికి పరిస్థితి అంతా అవగాహన అయింది.

క్రింది ముంగిస, మధ్య పిల్లి, పైన గూబ మూడు రతన్ ను పట్టి చంపటానికి సిద్ధంగా ఉన్నాయి. రతన్ ఆగి చెట్టుబోదె మీదగా కొంచెం పైకి వెళ్ళింది. అయితే అది పిల్లికి దగ్గరైనట్లుంది. ముంగిసకాని, గూబకాని ఎలుక దగ్గరకు వచ్చే వీలులేదు. పిల్లికి కూడా మరీ దగ్గరకాదు. అదీ ఎలుకను పట్టేటంత దగ్గరకాదు.

ఎలుక క్రిందికి వస్తే బాగుండునని ముంగిస ఆశ. ఎలుక పైకి వస్తే బాగుండునని గుడ్లగూబ కోరిక. పిల్లి వలను, ఎలుకను గూర్చి ఆలోచించసాగింది. రతన్ అనే ఆ ఎలుక గాఢంగా ఆలోచించసాగింది.

అది పిల్లితో అన్నది "మార్జాలవిభూ! తమవంటి శక్తిమంతుడైన మార్జాలేశ్వరుడు ఇట్లా వలలో చిక్కుకోవటం విచారం కలిగిస్తున్నది. తమపట్ల నా సానుభూతి ఉన్నది."

పిల్లికి ఎలుకను, వలను చూస్తుంటే ఒళ్లు మండిపోతున్నది. పిల్లి ఎలుకతో అన్నది "రతన్! నన్నుగూర్చి ఆందోళనపడవద్దు. క్రింద ముంగిసను చూడు. అతడు నిన్ను ఆలస్యంగానైనా రాత్రి విందుకు వినియోగించుకొంటాడు. అంతేకాదు, పైకిచూడు! గుడ్లగూబ! అది నిన్ను కైమా చేసుకోవటానికి సిద్ధంగా ఉంది. కనుక నీ గుఱించి నువ్వు ఆలోచించుకో.' రతన్ పైకి క్రిందికి చూచి మార్జాలేశ్వరుడితో అన్నది "మర్జేష్ ! బాగానే ఉన్నది; నేను క్రిందికి గాని పైకి గాని వెళ్ళే తొందరలో లేను. నీ దగ్గరకూ రాను. నేనిక్కడే బైట ఉంటాను."

పిల్లి అన్నది "ఎంతసేపు? చూడు ముంగిస మెల్లగా పైకి వస్తున్నది. గుడ్లగూబ క్రిందికి చల్లగా వస్తున్నది. ఎలుక అన్నది "నిజమే ఆ ముంగిస కాని, గుడ్లగూబ కాని నన్నుపట్టుకొన్నదే అనుకో మ్రింగేసిందే అనుకో. తెల్లవారిన తరువాత నీ పరిస్థితి ఏమిటి? వేటకాణ్ణి గూర్చి అతని నాలుగు కుక్కలగూర్చి మర్చిపోబోకు. నాలుగు కుక్కలలో ప్రతి ఒక్కటీ రెండోదానితో పోటీపడి నిన్ను చీల్చి చెండాడుతవి." పిల్లి అందుకొని "అది తెల్లవారిన తరువాత సంగత్లి్మ మరి ఈ రాత్రికిరాత్రే నువ్వు 'హరీ' అంటావు" అన్నది. రతన్ ఆలోచించి అన్నది "ప్రియమైన పిల్లిగారూ! తప్పించుకొని ఉడాయించే మార్గం ఆలోచించవేమిటి?" పిల్లి "ఏమిటా మార్గం?" అన్నది. ఎలుక జవాబు చెప్పింది. "నా పళ్ళు చాలా పదునైనవని నీకు తెలుసు, నేను ఈ వలను కొరికి నిన్ను విడిపించగలను." పిల్లికి ఆశ అంకురించింది. చిరునవ్వునవ్వి అన్నది "రతన్, భేష్! బ్రహ్మాండమైన ఆలోచన. ముందుకు సాగిరా! ఈ వల పీడ తొలగించు. పైకి రా మిత్రుడా, పైకి రా!"

ఎలుక అన్నది "మార్టేష్ ! నన్ను 'మిత్రుడా!' అని పిలుస్తున్నావేమిటి? నీవు నాకు బద్ధశత్రువువుకదా! వల కొరికేందుకు నేనట్లా పైకి రాగానే నీవు నన్ను గుటకాయి స్వాహా చేస్తావు." పిల్లి అందుకొని "కాదు కాదు వల నుండి విడుదల కావటమే నా లక్ష్యం. తెల్లవారి కుక్కల బారి నుండి బైటపడాలి. కనుక దయయుంచి వచ్చి నాకు సాయపడు" అన్నది. "అంతేకాదు నాకు స్వేచ్ఛరాగానే ముంగిస, గుడ్లగూబ కూడా పారిపోతాయి. అప్పుడు నీకు సంపూర్ణ స్వేచ్ఛ" అని కూడా అన్నది. ఎలుక పిల్లి మాటలకు చిరునవ్వు నవ్వి "మరి నీ సంగతేమిటి? నీ అంతట నీవే నన్ను చంపుతావే!" అన్నది.

పిల్లి వెంటనే "కాదు, మనిద్దరిమధ్య ఒక ఒప్పందం కుదుర్చుకుందాం. ఈ వల నుంచి నన్ను విడుదలచేయి. ఈ వికారపు గుడ్లగూబ నుంచి, దయలేని ఈ ముంగిస నుండి నిన్ను రక్షించటమే కాక ఒక శపథం కూడా చేస్తాను అందేమంటే – నేను నిన్ను చంపను. నీవు నాకు సన్నిహితుడవు, హితుడవు" – అని ఎలుక అన్నది "మార్జాలేశ్వరా! పిల్లులు ఎలుకలు జన్మతః శత్రువులు. స్నేహమెక్కడ?" రతన్ ఈ మాటలు ఎందుకన్నదంటే – పిల్లి మనోనిశ్చయాన్ని మాటతప్పని గుణాన్ని తెలుసుకొనేందుకు –.

అగేం మార్జేశ్ నామక మార్జాలమన్నది "రతన్! మిత్రత్వ శత్రుత్వము అనేవి సందార్భన్ని బట్టి పుట్టేవి. బలమైన కారణంవల్లనే మనుషులు మిత్రులు, శత్రువులు అవుతుంటారు. కొంతమంది ఒక ప్రత్యేక సందర్భంలో మిత్రులౌతుంటారు. సందర్భం వికటించగానే శత్రువులౌతుంటారు. అదంతా సమయ, సందర్భ, స్థల, వ్యక్తిత్వాలను బట్టి జరుగుతుంటుంది. ఈ నాలుగింట ఏ ఒకటి మారినా సంబంధాలు మారుతుంటాయి. మిత్రులు – శత్రువులు, ఎదుర్కొనటం – ఒకటి కావటం, పోటీపడటం – సహకరించటం; అనేవి సందర్భానుసారంగా పుట్టేవే. ప్రియమిత్రుడా! గతం మర్చిపోదాం. పరస్పర ప్రయోజనంకోసం ఒకటౌదాం మనిద్దరం ఒకరినొకరం రక్షించుకొందాం.

ముంగిస, గుడ్లగూబ సావధానంగా వింటున్నవి.

మూషిక మన్నది. "అద్భుతం! అద్భుతం! ఇది కొండమీది దివ్యప్రసంగం కాదు్మ చెట్టుమీది సాధువాదం (Not a sermon on the Mount, but sermon on the Tree) ఇవన్నీ వల తెగిపోగానే మారిపోతాయి. వల తెగగానే నెయ్యమూ తెగిపోతుంది. నేను తెగిపోతాను; నీ వివేకం వికృతదౌర్జన్యం అవుతుంది." పిల్లి ఆ మాటలు విని "కాదు, కాదు నన్ను నమ్ము. విశ్వాసం అంగీకారం అనేవి సమైక్య యత్నానికి విధిగా ఉండాలి."

మూషికం అడిగింది "బుద్ధిగల ఓ పిల్లిగారూ! విశ్వాసము, సమైక్యము అంటున్నారు; వీటినిగూర్చి విపులంగా చెప్పండి" మార్జాలం చెప్పింది. "రతన్! సంఘీభావం కాని సంబంధ బాంధవ్యం కాని నాలుగు విధాలలో ఒక విధమౌతుంది. అది విశ్వాస అంగీకారాల పరిధిని బట్టి ఉంటుంది. దీన్ని గూర్చి చాలకాలం క్రిందట ద్వారకనుంచి వచ్చిన 'బిల్లేశ్వర్' అనే మార్జాల విజ్ఞుడు చెప్పగా విన్నాను. విశ్వాసాంగీకారాలనేవి

ఉంటే ఇరువురు వ్యక్తులు విహితులౌతారు. విశ్వాసం మాత్రమే ఉండి అంగీకారం కుదరకపోతే ఆ యిరువురు అహితు లౌతారు. విశ్వాసాంగీకారాలు రెండూ లేకపోతే వారు బద్ధవిరోధు లౌతారు. అయితే అంగీకారం ఉండి విశ్వాసమనేది లేకపోతే వ్యక్తులు కప్పదాటువేస్తూ నమ్మశక్యంగాని సన్నిహితులౌతారు.'

"విహితులు పరస్పరం సాయం చేసుకొంటారు. ప్రతికక్షులు పరస్పరం సరిచేసుకొంటారు. బద్ధవిరోధులు ఒకరినొకరు హతమార్చుకుంటారు. కప్పదాటుగాళ్ళు పన్నాగాలు పన్నుతూ ఒకరికొకరు గోతులు త్రవ్వుకొంటూ ఉంటారు. సంపూర్ణ అంగీకార విశ్వాసా లున్నప్పుడు విహితులుగా ఉండటంమేలు. ప్రతికక్షులుగా ఉండటంవల్ల కాలంలో నూటికి 30 పాళ్లు, విహితులుగా ఉండటంవల్ల కాలంలో నూటికి 70 పాళ్లు క్షేమకరమే. ఎందువల్లనంటే ప్రతికక్షులు ప్రయోజనాన్ని వృద్ధిచేస్తుంటారు. విరోధ లక్షణం కలవారిని వదలిపెట్టి – నమ్మకం కుదిరి విశ్వాసం వృద్ధిచెందేవరకు వారికి దూరంగా ఉండటం మేలు. కప్పదాటుగాళ్ల విషయంలో చాల జాగ్రత్తగా ఉండాలి. ఎందువల్లనంటే ఒప్పందం చెడిపోయిందంటే సన్నిహితుడు కూడా విరోధిగా తయారౌతాడు."

"రతన్! మరొకసంగతి. నమ్మిక బాంధవ్యాన్ని స్థిరపర్చుతుంది. అంగీకారం ఫలితాల్ని రూఢిపరుస్తుంది. సంకల్పాలు పరిశుద్ధంగా ఉంటే నమ్మిక సంభావ్యమౌతుంది. సంకల్పాలు పరిశుద్ధం కాకపోతే విశ్వాసప్రసక్తే లేదు. లక్ష్యాలు ఒకటైతే అంగీకారం సాధ్యం. లక్ష్యాలు భిన్నమైతే అంగీకార ప్రసక్తే లేదు."

"ప్రియమైన రతన్! మన లక్ష్యాలు ఒకటైనాయి. మనమిద్దరం మన జీవితాలను రక్షించుకోవాలనుకొన్నాం – మన జీవితాలు ప్రమాదంలో ఉన్నాయి. మనం భాగస్వాముల మౌదాం."

ఈ సంభాషణ అంతా అంతవరకు శ్రద్ధగా వింటున్న మంగేష్ అనే ముంగిస మధ్యలో కలుగజేసుకొని "రతన్! ఈ మార్జాలేశ్వరుణ్ణి నమ్మబోకు. ఇతడు ఆశ్చర్యకరమైన సిద్ధాంతాలు వల్లెవేస్తున్నాడు. లక్ష్యాలు ఒకటౌతున్నాయంటున్నాడు. సంకల్పాల సంగతి ఏమిటి? అతనికి సంకల్పశుద్ధి లేదు. అతన్ని నీవు నమ్మలేవు అతన్ని ఆశ్రయించావో అతడు విహితుడుగా ఉండడు. వింతైన కప్పదాటు స్నేహితు డౌతాడు. అంగీకారం పూర్తయిన మరుక్షణమే – అంటే వలత్రాళ్లు తెగి అతడు స్వేచ్ఛాజీవి కాగానే, తప్పకుండా అతడు విరోధియై నిన్ను గుటకాయిస్వాహా చేస్తాడు."

ముంగిస చెప్పింది మార్జాలానికి అనిష్టమైంది. మూషికం ఆలోచనలో పడింది. అప్పుడు గుడ్లగూబ సమస్యకుతోడైంది. "మంగేష్! చాలబాగ చెప్పావు. ఈ పిల్లి మన ముగ్గురికీ శత్రువే. అతడు స్వేచ్ఛగా ఉన్నప్పుడు ఈ ప్రదేశమంతా ఒక కుత్రదారుడివలె తిరిగేవాడు. అతని చూపులన్నీ మనమీదే. రతన్, నిజానికి నీవు అతనికి ఎంతమాత్రం సహాయపడవద్దని గొంతెత్తి చెపుతున్నాను. తెల్లవారి వేటకాడు రాన్మీ ఈ దుష్టమార్జాలాన్ని మట్టుపెట్టనీ. మనకు అప్పుడు స్వేచ్ఛ వస్తుంది.' ముంగిస, గుడ్లగూబల మాటలు విని మార్జాలం తారెత్తిపోయింది. రతన్ సహాయపడకపోతే తనపని అంతే అనుకొన్నది.

మార్జాలమన్నది "రతన్! రక్తదాహం కల ఈ యిద్దరి మాటలు నమ్మవద్దు. ఈ గుడ్లగూబ చిన్నపక్షుల్ని ఎంత నిర్దాక్షిణ్యంగా కొమ్మలమీద భక్షించేదో నేను నా కళ్లతో చూచాను. ఈ ముంగిస ఎంత నిర్లక్ష్యంగా అనేకానేక మూషికాల్ని, ఉడతల్ని, చివరకు పాముల్ని చంపి నమిలి మింగేది మనకు తెలుసు. అన్ని విషసర్పాల్ని మింగింది కనుకనే దాని దేహం, బుద్ధి, చివరకు ఆలోచనలు అన్ని విషదిగ్ధాలైనాయి."

రతన్ ఎవరిమాట సబబుగా ఉందో వింగడించి చూచుకొంటోంది. "మరింతదూరం పరిశీలించిచూస్తే కాని ఒక నిర్ణయానికి రాలే" మని ముంగిస అభిప్రాయపడింది. ముంగిస అన్నది "రతన్! ఈ క్రూర మార్జాలాన్ని చూడు. దీనికి బలైన జీవులు అసంఖ్యాకం. ఇప్పుడు ఇతడు కష్టంలో ఉన్నాడు కనుక సుకుమారమైన విషయాలు చెపుతాడు. ఇప్పుడు మనం ముగ్గురం ఆపదలో ఉన్నాం. ఈ మార్జాలానికి నువ్వు కావాలి. నీ అవసరం తీరిన తరువాత దీని ఆకలి అవసరాలు తీర్చుకొనేందుకు నీవు సాధనమౌతావు. క్రిందికి రా!" ఈ మాటలు చెప్పి ముంగిస చెట్టు బోదె మీదగా ఎలుక దగ్గరకు వచ్చేందుకు కదిలింది. గుడ్లగూబ "వద్దువద్దు ఆగు" అని పెద్దగా అరిచింది. "పైకి రా! ఆ ముంగిస ఈ పిల్లికంటె ప్రమాదకరమైంది దాని పళ్ళు చూడు. అతడు నీ దగ్గరకు వస్తున్నాడు. రతన్! ఆలోచించు అతడు నేలక్రింద ఉండటం ఇష్టపడతాడు. నీవు నేలకు దగ్గరగా ఉంటావు. అతడు నీకు సన్నిహిత శత్రువు. అతన్ని విశ్వసించటంలో అర్థంలేదు. పైకి రా! నీకు నేను కొంచెం ఆహారం పెడతాను.

"రతన్! పైకి వెళ్లవద్దు! ఈ గుడ్లగూబ నీ కే ఆహారమూ పెట్టదు. అతనికి నువ్వు ఆహారమౌతావు." "కాదు అబద్ధమది" అన్నది గుడ్లగూబ.

"కాసేపు ఆగిచూడు."

గుడ్లగూబ కొమ్మలదగ్గరకు పోయి, కత్తిఅంచులులాగా ఉన్న తన ముక్కుకొనల మధ్య చీల్చిన ఒక పిచ్చుకను పట్టుకొని వచ్చి ఎలుకతో అన్నది "రతన్! రా! ఈ సుకుమార పదార్థాన్ని చెరికాస్త రుచిచూద్దాం." ఎలుక రక్తంచిందే ఆ పిచ్చుకనుచూచి భయంతో వణికిపోయింది. ఆ గుడ్లగూబ దగ్గరకు వెళ్ళి ఉంటే తన భవిష్య త్తేమౌతుందో ఊహించుకొంది. ఇక పైకి వెళ్లే ప్రశ్నలేదు. మరి క్రిందకు వెళుతుందా? క్రింద ముంగిస వంక చూచింది.

ముంగిస తనకు లభించే అవకాశం గూర్చి ఆలోచించి అన్నది "రతన్! చూడు ఆ గుడ్లగూబ భీకరత్వం! మార్జాల విషయంలోను అంతే. మిత్రుడా! క్రిందికిరా!" ముంగిస కొంచెం పైకి కదలి నోరు తెరచింది. దాని కోరలు బైటపడ్డాయి. భయంకరంగా ఉన్నాయి. రతన్కు దిగ్భ్రాంతి కలిగింది. ఒక దెయ్యం, భూతం, అగాధ సముద్రం కనిపించాయి రతన్ కళ్ళకు. 'ఇప్పుడు నేనేం చేయాలి?' అనే ఆలోచన వచ్చింది రతనక్కు.

"ఈ ముగ్గురూ ప్రమాదకరమైనవాళ్లే. అవకాశం చిక్కితే వీళ్లలో ఏ ఒక్కడైనా నన్ను మట్టుపెట్టవచ్చు. గుడ్లగూబ, ముంగిస ప్రమాదంలో లేవు. పిల్లిమాత్రం ప్రమాదంలో ఉంది. ముంగిస గుడ్లగూబలతో స్నేహం ప్రమాదకరం. ప్రమాద మేమిటంటే అవి నన్ను చంపవచ్చు. ప్రమాదంలో వున్న మార్జాలాన్ని నేను రక్షిస్తే అది కృతజ్ఞతవల్ల నన్నిప్పుడేకాదు, భవిష్యత్తులో కూడా చంపకపోవచ్చు. అప్పుడది అద్భుతం. అట్లా జరిగితే ముంగిస గుడ్లగూబ నా చాయలకు కూడా రావు. ఎందువల్ల నంటే మార్జాలమంత బలమైన హితుని రక్షణ ఉంటుంది కనుక. పిల్లివద్దకు వెళ్ళి వల కొరికి దానిని రక్షించటమే క్షేమం. శత్రుప్రాణం రక్షించిన అపురూపమైన వ్యక్తిగా నాకు పేరు ప్రతిష్ఠ వస్తుంది."

గుడ్లగూబ, ముంగిస, పిల్లి – ఎలుకను పరిశీలనగా చూస్తున్నవి. పిల్లి అన్నది "రతన్! నేను చెప్పగలిగిందల్లా ఒక్కటే. నేను నీకు కృతజ్ఞతతో ఉంటాను. నా జీవితకాలంలో నిన్ను హింసించను. నాకు సాయపడు, దగ్గరకు రా!"

"క్రిందికి రా!" అంటూ ముంగిస ఒక అంగుళం పైకి జరిగింది. ముంగిస పన్నాగం ఎలుక చూచింది. మాటల మిషలో పెట్టి ఒక్కొక్క అడుగు పైకి వస్తున్నది. గుడ్లగూబ ఒక్కొక్క అడుగు క్రిందికి వస్తున్నది. ఎలుక పిల్లిని కలుసుకోవాలనే నిశ్చయించుకొన్నది. పిల్లితో అన్నది పిల్లితో అన్నది – "మార్జాలేశ్వరా! ఔను, నేను నిన్ను నమ్ముతాను. నిన్ను రక్షిస్తాను, నీవూ నన్ను రక్షించవచ్చు." పిల్లి "అవశ్యం, అట్లాగే" అన్నది.

పిల్లి ఆ మాట అంటున్నప్పుడు ముంగిస చెట్టుబోదె పైకి ప్రాకి ఎలుకను పట్టుకొనేందుకు ప్రయత్నించింది. ఎలుక చటుక్కున పైకి పరుగెత్తింది. గుడ్లగూబ ఎలుకను పట్టుకొనేందుకు క్రిందికి ఒక్క దూకు దూకింది. అంటే అది పిల్లిని దాటి చెట్టు పై భాగానికి రావటం తటస్థిస్తుందని ఆశ. ముంగిసపళ్ళు ఎలుకకు అంగుళాల దూరంలో ఉన్నాయి. ఎలుక ఒక ఎగురు ఎగిరి, పిల్లి రొమ్ము మీద వాలింది.

పిల్లి "స్వాగతం" అన్నది

ఎలుక "నమస్కారాలు" అన్నది

ముంగిస "నిష్ఠ దరిద్రపు ఎలుక" అన్నది

గుడ్లగూబ "నీ పని ఇంతటితో సరి" అన్నది

ముంగిస, గుడ్లగూబ – అక్కడి నుంచి వెళ్ళలేదు. పిల్లీ ఎలుకల వింత భాగస్వామ్యం ఎంతసేపు నడుస్తుందో వాటికి చూడాలని ఉంది. ఎలుక ఏ నిమిషాన్నైనా పిల్లిని విసర్జించవచ్చు. అందుకు ఇంకా అవకాశం ఉంది.

పిల్లి అన్నది. "రతన్! నీవు ప్రాణానికి తెగించి నా దగ్గరకు వచ్చావు. నీకు ఏ ఆపద రాదని నిశ్చయంగా ఉండు. నీవు నా స్నేహితుడివి, భాగస్వామివి. ఇప్పుడు నాకు రక్షకుడవు కూడా అయినావు. త్వరగా వల తెంచు. వల దారాలు నన్ను బాధిస్తున్నాయి."

ఎలుక "మార్జాలేశ్వరా! నీవన్నది నిజమే. దారాలు తప్పక తెంచేస్తాను. అయితే ముంగిస గుడ్లగూబలు సృష్టించిన తీవ్రత నుండి నన్ను కోలుకోనివ్వు. నేను ఒత్తిడిలో ఉన్నాను. కొంచెం నన్ను తేరుకోనివ్వు" అని అన్నది. పిల్లి "ఫరవాలేదు, కొంచెంసేపు ఆగు. మరీ ఎక్కువసేపు వద్దు. ఈ కాస్సేపట్లో స్నేహం గూర్చి కొంచెం నీకు చెప్పనీ."

"అది మంచిదే" అన్నది ఎలుక. "అవసరానికి సాయపడేవాడే అచ్చమైన స్నేహితు" డన్నది పిల్లి.

ఎలుక "ఆచరణాత్మకంగా చేసిచూపేవాడే నిజమైన స్నేహితుడు" అని అన్నది. "స్నేహమంటే పరస్పరం అంగీకారభావంతో ఉండటమే" అన్నది పిల్లి.

"స్నేహమనేది స్నేహితనౌక. అందులో మిత్రులిద్దరూ హాయిగా ప్రయాణం చెయ్యాలి" అన్నది ఎలుక.

"జయాపజయాలు రెండిటిలో స్నేహంగా ఉండటమే నిజమైన స్నేహం" అన్నది పిల్లి.

"స్నేహమంటే......"

"ఒక స్నేహితుడు......"

ఈ పిల్లి ఎలుకల స్నేహోపనిషత్తుకు సంబంధించిన సన్నిహిత చర్చ జరుగుతుండగా గుడ్లగూబ, ముంగిస అసక్తిగా వింటున్నాయి. గుడ్లగూబ అనుకొన్నది "ఈ పిల్లి గొప్ప మాటకారి. పిల్లి మాటలకు ఎలుక మోసపోయింది." ముంగిస అనుకొన్నది "ఈ పిల్లి ఎలుకల నెయ్యానికి ఏమి సంభవిస్తుందో చూద్దాం." పిల్లి ఎలుకలు తమ సంభాషణ కొనసాగించాయి.

స్నేహం, భాగస్వామ్యం, ఆధారాధేయాలు, వాగ్దానాలు, విధేయతలు, అంకితోత్సవాలు, నిజాయితీలు, ఉదాత్తతలు, అహింసలు, దయౌదార్యాలు, పరస్పరత్వ లక్షణాలు – అన్ని క్రమంగా సంక్షిప్తములై మార్జాలమూషికాలు నిద్ర కుపక్రమించాయి.

మూషికం వెన్ను వంచి, ముఖంపైకెత్తి ఒకకాలు వంచిన రెండోకాలి మోకాలి మీద ఉంచి నిర్భయంగా నిద్రపోతున్నది. తెల్లవారు జామున 5 గం? అయింది. ఉదయతార పైకి లేచింది.

పిల్లి సత్యజగత్తులోకి వచ్చినట్లు మేల్కొన్నది. కాని విద్యుత్తు సోకినట్లు బాధతో "రతన్! అప్పుడే తెల్లవారవచ్చింది. వలను కొరికెయ్, ఆలస్యం చెయ్యవద్దు. వేటకాడు వచ్చేస్తాడు" అన్నది.

ఎలుక "ఆందోళనవద్దు. సూర్యోదయానికి ఇంకా కొంచెంసేపుపడుతుంది. హడావుడి వ్యర్థప్రయత్నం కావచ్చు. స్నేహంగూర్చి నాకు మరికొంత చెప్పు" అన్నది. పిల్లికి చికాకు పుట్టింది. "స్నేహం గూర్చి ఇంకేమి సంభాషణలేదు. స్నేహం ఆచరణలో చూపు. వల దారాలు తెంచు. చాలా దారాలున్నాయి. ఆలస్యం అతిప్రమాదం. నిదానం నిటారుదెబ్బ" అన్నది పిల్లి.

ఎలుక "నా దంతాలు చాలా పదునైనవ్మి బలమైనవి. అయిదు నిమిషాల్లో అన్ని దారాలు తెంచేస్తాను. ఇంకొంచెంసేపు వేచి ఉండు" అన్నది. పిల్లి "రతన్మ్ అతి తెలివి

చూపకు! నీవెట్లా చేసినా చూస్తూ ఊరుకుంటాననుకొన్నావా? ఎంతసేపైనా ఇట్లా వేచి ఉండటానికి నేనేమైనా బుద్ధిహీనుణ్ణా? క్రింద, పైన చూడు. ఆ వికారపు గుడ్లగూబ, క్రూరమైన ఆ ముంగిస నీకోసం ఇంకా వేచే ఉన్నవి. మాట నిలబెట్టుకో. మోసం చెయ్యకు" అన్నది. ఎలుక అన్నది "ఎందుకీ అపవిత్రమైన అనధికారపు తొందర? నేనిప్పుడే వలదారాలు తెంచితే నీవు నన్ను ఉదయపు అల్పాహారంగా ఆరగిస్తావు. కాస్త వేచి ఉండు." పిల్లి ఉండబట్టలేక "తెంపులేకుండా ఈ వేచి ఉండటం నీకు ఆటలాగా ఉన్నది. నాకు నచ్చదు. దారాలు తెంచు.... లేకపోతే...

ఎలుక "ఆఁ.... లేకపోతే....? నీవు నన్ను భయపెడుతున్నావు, నమ్మదగినవాడవు కావు" అని అన్నది ఎలుక.

"ఆఁ.... అయితే.... అయితే.... ఏమిటట!"

"నీవు మోసపు జిత్తులమారి పిల్లివి!"

"అట్లాగా! అసహ్యపు మొహమూ నువ్వూనూ"

వాగ్వివాదం వాగ్యుద్ధంగా మారింది. ముంగిస గుడ్లగూబ – 'విహితులు ఎప్పుడైనా అహితులు కాక తప్పదని' సమాధానపడ్డారు. ఎలుక క్రిందికి దూకటమో, పైకి ఎగరటమో చెయ్యక తప్పదనుకున్నాయి. ఓర్పు ప్రయోజనాన్ని సాధిస్తుందని ముంగిస అనుకొన్నది. గుడ్లగూబ "వేచి విజయం సాధించు" అని తనలోనే అనుకొన్నది. గుడ్లగూబ ముంగిస ఇద్దరూ ఏం జరుగనున్నదో చూద్దామని సిద్ధంగా ఉన్నారు. రెప్పవాల్చకుండా చూస్తున్నారు.

పరిస్థితి సురక్షితపరిధికి ఒదుగుతున్నదని రతను బోధపడింది. అయినా అది ప్రమాదస్థాయి దాటలేదు. ఎలుక కంఠస్వరం మార్చింది. లయ ప్రకంపన స్థాయి కూడా మార్చింది. సంలీనరీతిలో పలికింది. "మార్జాలేశ్వరా! ఇంతకుమందే అన్నావ్కు "అసహ్యపు మురికి జంతువు ను" వ్వని. నేనంత మురికిదాన్ని కానని నిరూపిస్తాను. నిన్ను వలనుండి విడిపించే ప్రయత్నం మొదలుపెడుతున్నాను. ఇదుగో ఇది మొదటి దార్లమ్మ తెగిపోయింది చూచావా? " రతన్ పదునైన బ్లేడ్లవలె ఉన్న తన పైపళ్లు క్రిందిపళ్లు బిగించి దారాలన్నీ కత్తెరతో కోసినట్లు కత్తిరించే ప్రయత్నంలో ఉంది. బిగిసి ఉన్న దారం తెగుతుంటే వీణతంత్రులు మ్రోగినట్లు శ్రావ్యమైన నాదం కూడా వినిపించింది. పిల్లి చెవులకు ఆ సంగీతనాదం పరమశ్రావ్యంగా ఉంది. పిల్లి అన్నది "అద్భుతం! అద్భుతం!" గుడ్లగూబ

ముఖం చిట్లించి “బుద్ధిమాలిన ఎలుక” అని అన్నది. ముంగిస ముఖం ముడిచి “నీ గొయ్యి నువ్వే త్రవ్వుకొన్నావు” అని అన్నది.

మార్జాలం తక్కిన తంత్రీనాదాలకోసం చెవులు రిక్కించి కూర్చున్నది. “అదేం కష్టంలేదులే” అంటూ రతన్ సముచితమైన వ్యవధి తీసుకొని ద్వితీయ ఖండన కార్యక్రమం సాగించింది. సూర్యుడుదయించాడు. ఆకాశాన వెలుగు లలముకొంటున్నాయి. రతన్ కొంచెం పస్తాయించింది. మార్జాలం అందుకొని “ఆపకు, సాగిపో! దారాలన్ని తెంచేయ్” అన్నది.

రతన్ మార్జేష్ “ఆందోళనపడకు, నేను నీ తాడు తెంచన్న్మ వలతాడు తెంచుతా. నన్ను నమ్ము అన్నమాట తప్పను. వేటకాడు, వాడి కుక్కలు రాకముందే నిన్ను విడిపిస్తే – వాగ్దానం ప్రక్కకు నెట్టి నీవు నన్ను ఆరగించవచ్చు. అతగాడు వచ్చిన తరువాత గాని తాడు తెంచుకోకుండా ఉభయతారకమైన తెంపరితనం వహిద్దాం. అదే సమయానుకూలమైన మధ్యేమార్గం. సమయం మించని ‘మధ్యేమార్గం’.

గుడ్లగూబ రతన్ మాటలు విని “ఓసి ముష్టి మూషికమా! బుద్ధదేవుడిలా మాట్లాడకు” అన్నది. ముంగిస అందుకొని “ఓయ్! తోక ఝాడించే ఎలుకా! పెద్ద నిర్వహణ నిపుణుడిలా పోజు పెట్టకు” అన్నది. ఎలుక పిల్లి – రెండూ గూబ ముంగిసల మాటలు పట్టించుకోలేదు. ఎలుక అన్నది “సమయానికి కొంచెం ముందుమ్మ దాదాపు సమయానిక్మి సరిగ్గా సమయానికి – పని ముగించటం మేలు.” ఎలుక ఈ కాలపు కొలతలు వల్లెవేస్తున్న సమయంలో కుక్కల భౌభౌరావాలు వినిపించాయి. అందరి కళ్ళు ఆ దిక్కుకు మళ్ళినై. ఆ దిక్కుకు మళ్ళినై. చీరప్పన్ వేటకాడు శునక, శనక, సైనిక, సేనక శ్వానాలతో చెట్టువైపుగా మహావేగంతో వస్తున్నాడు.

చీరప్పన్ భయంకరమైన తన గుబురు మీసాలు మెలిపెట్టుకుంటూ పోతరించిన పిల్లినీ, ఒళ్లు బలిసిన గుడ్లగూబను, మదించిన ముంగిసను చూచాడు. “అద్భుతం” అనుకుంటూ ఆనందపడ్డాడు. కుక్కల్ని విడిచిపెట్టాడు. చెట్టు 20 అడుగుల దూరంలో ఉంది. తానూ తన విల్లంబులు చేతపట్టాడు. ‘ఎలుక వల దారాలను విపరీతమైన వేగంతో కొరికేస్తున్నది. శునక, శనక – నామాలు కల కుక్కలు మంగేష్ నామకమైన ముంగిసపైకి ఎగబడ్డాయి. చీరప్పన్ గూబన్ పేరుగల గుడ్లగూబ మీద తన బాణం ఎక్కుపెట్టాడు. మార్టేష్ నామక మార్జాలం రతన్ తెంచే చివరిదారంకోసం ఎదురుచూస్తున్నది.

శనక–శునకం మంగేష్– ముంగిస దగ్గరకు వచ్చింది. చీరప్పన్ బాణం వదిలాడు. రతన్ తుదిదారం పుటుక్కుమనిపించింది. మంగేష్ ముంగిస విపరీతమైన వేగంతో ఉడాయించింది. రతన్ మార్జేష్ రొమ్ముకు దూరంగా ఒక్కగంతు పెట్టి చెట్టుబోదె అడుగుభాగానికి మహావేగంతో వెళ్లిపోయింది. గూబన్గుడ్లగూబ "గూగూ, గూగూ" అంటూ ఘోషిస్తూ ఎగిరిపోయింది. మార్జేష్ మార్జాలం చెట్టు పై కొమ్మకు దూకి, చీరప్పన్కు దూరంగా మరొక చెట్టు కొమ్మకు పరుగెత్తింది. మొత్తం మీద పక్షులన్నీ ఎగిరిపోయినట్లే.

రప్పన్ – సైనిక – సేనిక శునకాలు చెట్టు మొదటికి వచ్చాయి. ఒక క్షణశకలంలో ముంగిస కుక్కల బారి నుండి తప్పించుకొంది. గుడ్లగూబ చీరప్పన్ బాణానికి అందకుండా పోయింది. పిల్లి వేటకాని వల నుండి బైటకు పారిపోయింది. ఎలుక పిల్లిని తప్పించుకొంది. గుడ్లగూబను, ముంగిసను కూడా తప్పించుకొంది. చీరప్పన్ – శునకాలు – ఆశోపహతమైనట్లైంది.

రతన్ భార్య రత్తి, వాళ్ల పిల్లలు రతను స్వాగతం పలికాయి. రత్తి చురుకైన ప్రియుడు తన మగని కౌగిట్లో ఓలలాడింది. వేటకాడు తన కుక్కలతో తరలిపోయాడు. చెట్టు చిరునవ్వు నవ్వింది.

అయితే కథ ఇంకా పూర్తికాలేదు.

సాయంకాలానికి ముంగిస తన నివాసమైన రంధ్రానికి వచ్చింది. గుడ్లగూబ వృక్షాగ్రానికి వచ్చింది. పిల్లి వృక్షమధ్యానికి చేరుకొంది. పక్షులు మహావృక్షపు వివిధ భాగాలకు చేరుకొన్నాయి. కాలం యథావిధిగా నడుస్తున్నది. పగటిపూట రతన్ మూషికం ముంగిస, పిల్లి, గుడ్లగూబలకు దూరంగా స్వేచ్ఛగా ఉంటూ తన కుటుంబానికి కావలసిన ఆహారం హాయిగా సమకూర్చుకొన్నది. స్వేచ్ఛా పుష్కలత్వ సౌఖ్యాలతో ఆ మూషికానికి అది అపురూపమైన శుభదినం. కాని మూషికం ఏదో ఆలోచిస్తూనే ఉన్నది.

సాయంకాలం సూర్యుడస్తమించిన తరువాత మార్జాలం చెట్టుబోదె మీదగా క్రిందికి దిగివచ్చి మూషిక మున్న రంధ్రం దగ్గర నిలిచి, మూషికాన్ని బయటకు రావలసిందిగా పిలిచి "రతన్! నమస్కారాలు! అనేక నమస్కారాలు. నేను నీకు శాశ్వతంగా ఋణపడి ఉన్నాను" అన్నది.

రతన్ రంధ్రంలోపలే ఉండి "మంచిదే నేను చేసిందేమైనా అది నా రక్షణకోసమే విశేషించి చెప్పతగిందేమీ లేదు. నీవు నన్ను కాపాడావు, నేను నిన్ను కాపాడాను" అన్నది.

మార్జాలం అన్నది “కాదు; నీవు చేసింది విశేషంగా చెప్పదగిందే. నే చిక్కిన వలలోని చివరదారం తెంచకుండానే నీవు వెళ్ళిపోయి ఉండవచ్చు. వేటకాడి కుక్కలు పైకి దూకినప్పుడు ముంగిస పరుగెత్తిందికదా! నీవూ అప్పుడే పరుగెత్తిపోవచ్చు పోలేదే!” మూషికమన్నది “నే నట్లా ఎందుకు చేస్తాను? నేను నా మాటలకు కట్టుబడి ఉన్నానే! మాటంటే మాటే. మాట అనేది జీవితం కంటె విలువైంది. నీకు నేనేం చెప్పానో అదే చేశాను. ఏమైతేనేం? నీకు నా అభినందనలు. ఇప్పుడు సుఖంగా జీవించు. క్లిష్టపరిస్థితి దాటిందికదా!” మార్జాలం అన్నది “కాదమ్మ సుఖంగా జీవించటం కాదు. నేను నా ప్రియమైన ప్రాణమిత్రుడు రతను కృతజ్ఞత చెప్పుకోవాలి. ప్రియమైన్ రతనీ! ఈ రాత్రి నీ కుటుంబ సభ్యులందరితో కలిసి నా ఆతిథ్యం స్వీకరించు. నీకు స్వాగతం చెప్పటం నాకు ఆహ్లాదంగా ఉంటుంది.” మూషికం గజగజలాడింది “కాదు కాదు, నేను రాను. పిల్లికీ ఎలుకకీ స్నేహమెక్కడ? నీవేదో కుతంత్రం పన్నుతున్నావు నాకు తెలుసు నన్నూ నా కుటుంబాన్ని రాత్రి నీవు విందారగించాలనుకొంటున్నావు” అన్నది. మార్జాలం కలతపడి కొంచెం గట్టిగా చెప్పింది “నీవు మన భాగస్వామ్యాన్ని, మన ఒప్పందాన్ని మర్చిపోతున్నావు. మనం నిన్న రాత్రే ప్రదర్శించుకొన్న పరస్పర విశ్వాసం ఏమైంది? ఒక్క రోజులో ఏమీ మారలేదే!” మూషికం అందుకొని “అంతా మారింది. నిన్న నీవు నన్ను చంపలేదు. ఎందువల్ల? ఆపదలో ఉన్నావు కనుక. నీ కా ఆపదే వచ్చి ఉండకపోతే ఈపాటికి నీవల్ల నాకాపద వచ్చి ఉండేది. ఆపదలు అవకాశా లౌతాయి. అవకాశాలు ఆపద లౌతాయి. పరిస్థితులు మారటమే దానికి కారణం. దయచేసి వెళ్లిపో” అన్నది.

మార్జాలం “రతన్! వాస్తవమనేది కేవలం తర్కసహంకాదమ్మ నా గుండె తడివిచూడు. ఆపదల్లో ఆదుకొన్న స్నేహితులే నిజమైన స్నేహితులు. నీవు నాకు శాశ్వతమిత్రుడవని హామీయిస్తున్నాను. నేను నిన్ను ఎప్పటికీ హింసించను. ఇది నా శపథం. నా జీవితంలో నేనిక ఏ ఎలుకనూ చంపను. ఎందువల్ల నంటే – నా జీవితాన్ని కాపాడిన మహామూషికానివి నీవు. ఇది నా నిశ్చయం.” మార్జాలం దృఢంగా బిగ్గరగా అన్న దీమాట. ఎలుక ఆందోళనపడింది. “కాదమ్మ ప్రియమైన మార్జాలేశ్వరా! ఎలుక పిల్లిని ఎప్పుడూ నమ్మకూడదు. ఏదో అత్యవసర పరిస్థితి తప్ప – అదే నిన్న నీకు ఏర్పడిన అత్యవసర పరిస్థితి వంటిది ఏర్పడినప్పుడు తప్ప. దయచేసి వెళ్ళిపో. నీకూ నేను కృతజ్ఞుణ్ణి. నమస్కారాలు. అయితే నా జాగ్రత్తలో నేనుండాలికదా! నేను నీకు దగ్గరగా రాలేనమ్మ

రాను" అని అన్నది. ఎలుక మాటల్లోని నిశ్చితార్థం పిల్లికి బోధపడింది. ముంగిస, గుడ్లగూబ దగ్గరలోనే ఉండి ఈ మాటలన్నీ వింటున్నవి.

ఎలుక మళ్ళీ అందుకుంది. "ఆత్మీయ మార్జాల ప్రభూ! నేనేమి నిశ్చయించుకొన్నానో నీకు చెప్పనీ. ఇప్పుడు ఈ చెట్టుక్రింద ఉండటం నాకు క్షేమంకాదు. ఈ ముంగిస, గుడ్లగూబ, నువ్వు చూపుతున్న శ్రద్ధాసక్తులు చూస్తుంటే నాకు జీవితం సందిగ్ధమౌతున్నది. ఈ వృక్షం మా కుటుంబానికి ఇన్నాళ్లు కన్న తల్లిలా ఉన్నా – దీన్ని వదిలి ఇక్కడి మరొక ఊరు దగ్గరకు పోవలసిన పరిస్థితి ఏర్పడింది. నీకు కూడా నా సలహా ఏమంటే 'ఈ చెట్టు వదిలి వెళ్లమనే' ఎందుకంటే వేటకాడు మనల్ని మర్చిపోడు, మన్నించడు. వేటకాండ్రు, వేటకుక్కలు – ఇక్కడ ఈ ప్రమాదం తప్పదు. ఇంతకుముందు వెళ్ళిన వేటకాడు మరొక బలమైన వల తెస్తాడు. నీ క్షేమ దృష్ట్యా నీవిక్కడి నుంచి వెళ్లు. మీకు నమస్కారాలు, మీరు గౌరవార్హులు శుభరాత్రి; వస్తా! ఇక మనం మళ్లీ చూచుకోవటం ఉండదు."

ముంగిస, గుడ్లగూబ వాటి స్థావరాల్లోకి వెళ్ళాయి. పిల్లి పైకొమ్మల్లోకి వెళ్ళింది. ఎలుక – పెళ్లాం బిడ్డలతో హాయిగా రాత్రి నిద్రపోయింది.

అయితే కథ ముగిసినట్లు కాదు.

మరునాడు ఉదయం, తెల్లవారకముందే రతన్ అతని భార్య రత్తి, బిడ్డలు కొత్త నివాసంకోసం అటు పట్నం ఇటు అడవి కాని ప్రదేశాలకోసం వెదకులాడటం కోసం వెళ్ళారు.

మార్జాలం మూడోనాడు చీరప్పన్ తన శునక సైన్యంతో భయంకరంగా విచ్చేయటం చూచింది. బేజారెత్తి పిల్లి మరీ పైకొమ్మల్లో పోయింది. గుడ్లగూబ ఇంకా పైకిపోయింది. ముంగిస బొక్కలో దూరింది. చీరప్పన్ వెనుకటి కంటె దృఢమైన భయానకమైన వలపన్ని అటు చెట్టు పైభాగంలో కట్టి నిలిచి ఉండేటట్లు చేసి "మర్నాడు పొద్దున రావచ్చులే" అని వెళ్ళాడు.

ఆ దృశ్యమంతా మార్జాలం చూచింది. చెట్టుకు అవతలి వైపుగా వెళ్ళి ప్రక్కనున్న చెట్టుపైకి గభాలున దూకి తిరిగి వెనక్కు చూడకుండా శాశ్వతంగా వెళ్ళిపోయింది. అతనికి గుర్తుంది ముషికం చెప్పినమాట. పట్నాల్లో ఉండే పిల్లులు పాలు, వెన్న, జున్ను

పెంపుడు పశువుల్ని పెంచే గృహాల్లో - ఎట్లా జుర్రుకుంటాయో అవి అడవుల్లోకి వచ్చినప్పుడు చర్చించిన వాటిని గూర్చి చెప్పింది మూషికం.

మట్టిచెట్టు దీర్ఘ నిశ్వాసం పుచ్చింది. పిల్లి ఎలుక తనను విడిచి వెళ్లిపోయాయే అని విచారించింది. ఆరు నెలలు గడిచాయి.

రతన్ మూషికం మున్నార్ నది ఆవలకు వెళ్లి అక్కడ తన నూతన నివాసగృహాన్ని ఎన్నుకుంది. తినుబండారాలు పుష్కలంగా ఉన్న ప్రశాంత ప్రాంత మది. ఆ గృహం సన్నీథామస్, వహీదా అనే దంపతుల గృహం. వారింట్లో రొట్టె, తేనె, పాలు, జున్ను, వెన్న, గుడ్లు, కోడిపిల్లల మాంసపు ముక్కలు ఇంకా ఎన్నో తినుబండారాలు. పరిసర గృహాల్లో కూడా తమకు తినటానికి కావలసినంత లభిస్తుంది. థామసారి ఇంటిప్రక్కనే ఒక కాళీ ప్రదేశపు కన్నంలో కాపురం పెట్టింది మూషికం. ఎంతో ఆనందంగా ఉన్నది తన కుటుంబానికి అక్కడ.

ఎలుక పిల్లల సంఖ్య పెరిగింది. థామస్ భార్య వహీదా ఇంట్లో ఎలుక ల తాకిడి ఎక్కువైందని భర్తతో చెప్పింద్మి ఫిర్యాదు చేసింది. "ఎలుకల దాడి ఎక్కువైంది. వచ్చేవారం గురూజీ కూడా వస్తున్నారు. ఇల్లు శుభ్రంగా ఉండేందుకు ఏం చేస్తావో చెయ్. ఎలుకనేది కనబడకూడదు", మూషిక సమస్య పరిష్కరించేందుకు థామస్ అంగీకరించాడు.

శుక్రవారం రాత్రి రతన్ వహీదాథామస్ వంటగదిలో ప్రవేశించింది. పాలకోసం రొట్టెకోసం వెదుకులాడింది. దాని కంటికి ఒక ఇనుపతీగెల బుట్ట కనిపించింది. అందులో పాలరొట్టె, జున్ను, కోడిపిల్లల మాంసపు ముక్కలు కనిపించాయి. వాటి సువాసన అద్భుతం ఎలుకను ఆకర్షిస్తున్నది. మూతపెట్టి ఉన్న ఆ తీగల బుట్టలోకి ప్రవేశించటం ఎట్లా? దాని కంటికి ఆ బుట్టలో ఒక బెజ్జం వంటిది కనిపించింది. అదే ప్రవేశ ద్వారంగా ఉపయోగపడింది ఎలుకకు. అది నిజానికి వట్టిబుట్టకాదు, ఎలుకలబోను. ఆ బోనులోకి వెళ్ళి చిక్కుకుంది రతన్ ఎలుక. మాంసపు ముక్కలు, పాలరొట్టె రుచి చూచి బైటకు రాబోయింది. దారిలేదే. అంటే అది బందీ అయినట్లే. ఉచ్చులో బిగిసినట్లే. అది భయంతో ఇక తన పని ముగిసిందని అనుకొన్నది. గంటలు గడుస్తున్నవి. ఎలుక ప్రాణానికి యుగాలు గడుస్తున్నట్లున్నది. ఎలుక గిజగిజ కొట్టుకొంటున్నది.

సగం తెరిచి ఉన్న గది కిటికీ నుండి గదిలోకి హఠాత్తుగా ఏదో దూకినట్లు సవ్వడి.

రతన్ ప్రక్కకు తిరిగి చూచి నిర్ఘాంతపోయింది. అది 'మ్యావు' మంటున్న ఒక బలిసిన మార్జాలం. దాని మెడచుట్టు పెంపుడు పిల్లులకుండే బెల్టు కనిపించింది. మార్జాలం గదంతా పరకాయించి చూచి బోనులో ఉన్న బలమైన ఎలుకను గుర్తుపట్టింది. మ్యావుమనే శబ్దం చెయ్యకుండా నోరు మూసుకొని మెల్లిగా బోనుదగ్గరకు వచ్చింది.

రతన్ తన పని ఇక ముగిసిందనే నిర్ధారణకు వచ్చింది. పిల్లి ఎలుక వంక దృష్టి కేంద్రీకరించ చూస్తున్నది. బోను దగ్గరకు వెళ్ళి అన్నది "రతన్!" రతన్ నిర్ఘాంతపోయి తడబడ్డది. అతి కష్టంమీద "మార్జేష్ జీ!" అన్నది "ఔను రతన్! భయంకరమైన ఈ బోనులో ఎట్లా పడ్డావు? ఇది మా యజమాని థామస్ అమర్చిందే" అన్నది మార్జాలం.

ఎలుక "నా జీవితంలో ఎలుకబోను చూడటం ఇదే మొదటిసార్కి నీవెట్లా ఉన్నావ్." పిల్లి చెప్పింది "నాకేం అద్భుతంగా హాయిగా ఉన్నాను. మా ఆంటీ వహీదా నాగురించి ఎంతో శ్రద్ధ తీసుకొంటుంది. నువ్వు నాకెప్పుడూ గుర్తువస్తుంటావు. ఆరోజు నీవు మా యింటికి రాలేదు."

మార్జాలాన్ని బహిరంగంగా తాను విశ్వసించని ఆ సందర్భం మూషికానికి బాగా గుర్తున్నది. తాను నేరం చేసినట్లుగా కూడా భావించింది. మూషికం అన్నది "నేను ఈ బోనులో బంధించబడ్డాను. నా భార్య రత్తి, బిడ్డలు నాకోసం ఎదురుచూస్తుంటారు. వాళ్ళను ఇక నేను చూడలేనేమో!" మార్జేష్ చిరునవ్వు నవ్వి అన్నది "ప్రియమైన రతన్! ఆందోళనపడకు ఈ బోనుల మర్మం నాకు తెలుసు. నన్ను చూడనీ." మార్జాలం ముందుకు వచ్చి తన పాదం బోను తలుపు దగ్గరపెట్టి దాన్ని గట్టిగా క్రిందికి వంచింది. బోను ద్వారం దగ్గర కొంత సందు వచ్చింది.

శ్రీ పిల్లి చెప్పింది "బయటకు వచ్చేయ్." ఎలుక వచ్చేందుకు వెనుకాడింది "త్వరగా రా, రతన్, త్వరపడ్డు తోటమాలి కున్జప్పన్ ఏ నిమిషాన్నైనా రావచ్చు." ఎలుక ధైర్యం చేదుకొని, తన నాలుగుకాళ్లు బోను తలుపుదగ్గర పెట్టి ద్వారం ద్వారా దూసుకొని పిల్లి పాదం రుద్దుకుంటూ బైటకు వచ్చింది. పిల్లి ద్వారం తెరిచే ఉంచింది. ఎలుక బైటకు దుముక్కుంటూ వచ్చి పిల్లివంక చూచింది. మార్జేష్ చెప్పింది. "రతన్ పరుగెత్తిపో, నా పట్ల నీకు నమ్మకం లేదు. ' రతన్ పిల్లిదగ్గరకు వచ్చి అన్నది "మార్జేషా! నేనే పొరపాటుపడ్డాను, క్షమించు. నీది గొప్పమనసు. నన్ను బ్రతికించావు." మార్జేష్ అన్నది

“అది చాలా స్వల్పష్మ్ర నీవు నన్ను కాపాడావు, నేను నిన్ను కాపాడాను. ఎలుక అన్నది “ఇది అటువంటిది కాదు. అప్పుడు మనిద్దరిమధ్య ఒప్పందం ఉంది. ఇప్పుడేముంది? ఏ ఒప్పందం లేకుండానే నీవు నన్ను కాపాడావు, నీవు మహాత్ముడవు.” పిల్లి అన్నది “కాదు, నేను శపథం చేయలేదా? నేను నీకు కృతజ్ఞుడనై ఉంటానని? నేనికనుంచి ఏ ఎలుకను చంపనని శపథం చేశానా? అప్పటి నుంచి ఇంతవరకు నేను ఒక్క ఎలుకను కూడా చంపలేదు.’

రతన్ “నమస్కారం, నమస్కారం, నీకు నమస్కారం; ఎలుక లన్నిటి పక్షాన నా నమస్కారాలు. పిల్లి ఎలుకను ముద్దుపెట్టుకున్నది. ఎలుక పిల్లి భుజంమీది కెక్కింది. తోటమాలి కుంజప్పన్ తలుపు తీశాడు. పిల్లి ఎలుకతో సహా కిటికీలోంచి బైటకు దూకింది. ఎలుక అనుకున్నది “నమ్మకం, ఒప్పందం రెండూ కలిస్తే భాగస్వామ్యం ఉదాత్తమౌతుంది.”

ఆవరణలోని వటవృక్షం తనలో తానే మందహాసం చేసుకుంది. దానికి అన్నీ తెలుసు. అడవిలోని మట్టిచెట్టు మనసు కూడా దానికి తెలుసు. భూగర్భంలో వాటికి రెండు అనుబంధ సూత్రా లున్నాయి. భౌమికమైన పరస్పర జీవానుబంధం భగవత్పరిధిలోనిదే.

***మహాత్ములు తమ జీవితాలకంటే తమ వాగ్దానాలకు ఎక్కువ ప్రాధాన్య మిస్తారు.***
***విశ్వాసం, అంగీకారం ఉత్తమ భాగస్వామ్యసారమే.***
***శత్రువులు మిత్రు లౌతారు.***
***నిజమైన మిత్రులు పరిస్థితుల అవధులు దాటి శాశ్వత మిత్రు లౌతారు.***

# 83. అపరిపూర్ణ సత్యం, అఖండ సత్యం - ఆరుగురు అంధులు

జయపూర్లోని అంధుల పాఠశాలలో ఆరుగురు అంధులు ఉన్నారు. వారి పేర్లు జనక్, జీజీభాయ్, జైనేష్, జోసెఫ్, జావెద్, జస్వీందర్. ఆ అంధుల బడిలో అధ్యాపకుడు జ్యోతిభాయిజీవన్.

ఆ బడిలోని ఆరుగురు అంధులు అనేక విషయాలను గూర్చి చర్చించుకుంటూ ఉంటారు. జైనేష్ అన్నాడు "నా సోదరి జయవంతి నిన్న నన్ను కలిసి ఒక విషయం చెప్పింది. ఆమె తన స్నేహితులతో కలసి జయపూర్ జంతు ప్రదర్శనశాలకు వెళ్ళి అక్కడ అద్భుతమైన ఒక పెద్ద జంతువును చూచారట." జీజీభాయ్ అడిగాడు "ఆ జంతువు ఏమిటి?" జైనేష్ చెప్పాడు "ఏనుగు." జస్వీందర్ అడిగాడు "అది దేనిలాగా ఉంది?". జైనేష్ "నాకు తెలియదు" అన్నాడు. జస్వీందర్ తక్కిన అంధులకు తెలుసునేమోనని వారిని అడిగాడు. వారందరు తమకూ తెలియదన్నారు. ఆ పాఠశాలలో ఈ ఆరుగురే కాక ఇంకా 34 మంది ఉన్నారు. 'వారేమైనా ఏనుగును చూచారేమో తెలుసుకొందామా?' అన్నాడు జైనేష్.

జోసెఫ్ ఒక నవ్వు నవ్వి అన్నాడు "వారంతా అంధులే. అంధుడు అంధుడికి మార్గం చూపగలడా? కళ్లున్నవాడు కళ్లులేనివాడికి దారి చూపగలడు." "సరిగా చెప్పావు" అన్నాడు జిజీభాయ్. జైనేష్ "మా సోదరిని పిలుద్దామా?" జావెద్ "ఎందుకు? మధ్యాహ్నమయ్యాక మన గురువు జ్యోతిభాయి వస్తారుగదా! వార్ని అడుగుదాం" అన్నాడు. అంధులందరూ అంగీకరించారు.

మధ్యాహ్నమయ్యాక జ్యోతిజీవన్ క్లాసుకు రాగానే జస్వీందర్ అడిగాడు "సర్, మీరు ఏనుగును చూచారా?" "ఆ చూచా" జీజీభాయ్ "అది ఆశ్చర్యకరమైన గొప్ప జంతువు ఒకసారి మమ్మల్ని దానిదగ్గరకు తీసుకువెళతారా? దాన్ని తాకి ఎట్లా ఉంటుందో తెలుసుకోవాలి" అన్నాడు. 'ఓ, తప్పకుండా", అన్నారు జ్యోతిజీవన్. "మనం రేపే జయపూర్ జంతుప్రదర్శనశాలకు వెళదాము మనందరికి ప్రత్యేకమైన అనుమతి తీసుకొంటాను. జూ సూపరింటెండెంట్ జగత్‌మెహతా నా స్నేహితుడే. మధ్యాహ్నం

తరువాత సందర్శకులు ఎవ్వరు రాని సమయంలో మనం ఏ ఇబ్బంది లేకుండా మహాగజాన్ని చూడగలం." అనికూడా అన్నారు జ్యోతిజీవన్. అందరూ సంతోషపడ్డారు.

ఆ మరునాడు 'జూ'లో జగత్మహతా, జ్యోతిజీవన్, ఆరుగురు అంధులు ఏనుగు చెరుకుగడ నములుతున్న స్థలానికి దగ్గరగా వెళ్ళారు. జగత్ మెహతా చెప్పాడు "ఇదుగో ఏనుగు, ఇక్కడే ఉంది. దీనికి 'దివ్యగజ'మని పేరుపెట్టాం. జావెద్ "ఓ అట్లాగా? నే నా దివ్యగజం గూర్చి తెలుసుకోవాలనుకొంటున్నాను" అన్నాడు. జగత్ చెప్పాడు "ఈ దివ్యగజం ఎంతో దయగలది ఎంతో ఓర్పుతో స్నేహభావంతో ఉంటుంది. ఇది ఎవ్వరినీ గాయపరచదు. మీరంతా దీనిదగ్గరకు వెళ్ళి, తాకి, స్వీయానుభవం పొందవచ్చు. జ్యోతి "థ్యాంక్స్" అన్నాడు.

ఆ ఆరుగురు ఏనుగు దగ్గరకు వెళ్ళి దాని వివిధ అవయవాలను స్పృశించారు. జనక్ ఏనుగు తొండం పట్టుకొని "ఇది పొడవుగా పాములాగా మెత్తగా సాగుతూ ఉంది." జిజీభాయ్ దంతం పట్టుకొని "కాద్మ్మ ఏనుగు పొడవు వంకర తిరిగి కొస పదనుతేరి ఉంది" అన్నాడు. జైనేష్ ఏనుగు చెవి తాకి "కాదు, కాదు ఏనుగు విశాలపత్రం" అన్నాడు. ఆరోవాడైన జస్వీందర్ ఏనుగు తోక తాకి "నిజానికి ఏనుగంటే ఏమిటో ఇప్పుడు నాకు తెలిసింది. ఇది ఒక పొడవైన పాతత్రాడు" అన్నాడు.

ఏనుగును గూర్చి గ్రుడ్డివారు గుర్తించిన విశేషాలు అల్లంత దూరాన నిలిచి చూస్తున్న జ్యోతి, జగత్ – అంధుల జ్ఞానాజ్ఞానాలను గూర్చి చర్చించుకోసాగారు. ఆరుగురు అంధులు గుర్తించిన విశేషాలను వినలేదు. దివ్యగజరాజు మాత్రం అన్నీ వింటూ నిశ్శబ్దంగా తనలోతాను నవ్వుకోసాగింది.

ఆరుగురంధులు జ్యోతిజీవన్ తో కలిసి తిరిగి తమ పాఠశాలకు వెళ్ళారు. జ్యోతిజీవన్ ఆ మరునాటి నుంచి ఒక నెల సెలవు మీద వెళ్ళాడు. ఈ ఆరుగురికీ స్కూల్లో – నాయకత్వ సంఘపు హోదా ఇచ్చి మరీ వెళ్ళాడు. తక్కిన 34 మంది అంధులకు – ఈ ఆరుగురు దివ్యగజరాజును చూచివచ్చారనే విషయం తెలిసింది. వారందరూ వీర్ని గజరాజు స్వభావం గూర్చి, రూపం గూర్చి, శక్తి సామర్థ్యం గూర్చి భోగట్టా చేయటం మొదలు పెట్టారు.

అనుభవజ్ఞులైన ఆరుగురు అంధులు గజరాజు విషయంలో తాము ప్రదర్శించిన

విశేషాలను వివరించటం మొదలుపెట్టారు. జనక్ "దివ్యగజం పాములాగా పొడవుగా మెత్తగా సాగుతూ ఉంది. దాన్ని తాకినప్పుడు విద్యుత్తంత్రి తాకినట్లనిపించింది. దీర్ఘసర్పం వంటి గజరాజు దివ్యతేజంతో స్ఫురించింది. దాన్ని మనం పూలతో విధిగా పూజించాలి" అని చెపుతూ ఆ దివ్యగజ శతనామాలను గానం చెయ్యటం మొదలు పెట్టాడు.

జిజీభాయ్ నొక్కి వక్కాణించాడు "పదునుతేరిన కొనతో దివ్యగజం పొడవుగా వంకరతిరిగి ఉంది. దాన్ని తాకానో లేదో అగ్నిలా వెచ్చగా తగిలింది. గజరాజు దీర్ఘవక్ర రూపంతో కొనదేరి వెచ్చగా ఉన్నాడు. మనం త్రికరణశుద్ధిగా ఆ దివ్యగజాన్ని పూజించాలి."

జైనేష్ బైటకు చెప్పాడు "దివ్యగజం సుదీర్ఘపత్రం. నేను దాన్ని స్పృశించగానే చల్లదనం, శాంతత్వం, సమైక్యం – అన్నీ అనుభూతమయ్యాయ్యి గజం చల్లని ప్రశాంతమైన ఆకు. ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా నిశ్శబ్దంగా మనం దాన్ని ధ్యానించాలి."

జోసెఫ్ గజం గూర్చి దివ్యప్రసంగం చేశాడు "ఆ గజం ఒక వృక్షం. అది మనల్ని కాపాడుతుంది. మనల్ని గూర్చి జాగ్రత్త వహిస్తుంది. ఆ వృక్ష చ్ఛాయలో మనం అందరం కలసిమెలసి ప్రేమాదరాలతో మసలుకోవాలి. ఆ దివ్యగజం మనపట్ల ఎంతో దయతో ఉంటుంది."

జావెద్ అన్నాడు "సర్వశక్తిమంతమైన దివ్యగజం ఒక కుడ్యం. రోజూ మూడుసార్లు ఆ కుడ్యానికి అభిముఖంగా నిలిచి ప్రార్థన చేయాలి. దివ్యకుడ్యం ఆ గజమే." ఆ దివ్యగజానికి 90 వేర్వేరు పేర్లు చెప్పాడు జావెద్. వాటిలో "అతిముఖ్యమైంది ఏకైకమైన దివ్యకుడ్యం" అన్నాడు.

వారందరూ సంపూర్ణ విశ్వాసంతో వివిధ పద్ధతుల్లో తమ భాషలో తాము ప్రబోధించారు.

అంధప్రపంచం చికాకుపడింది. అసలు నిజమేమిటో వారిలో చాలామంది నిశ్చయించుకోలేకపోయారు. అంధగురువులు ఆరుగురిలో ప్రతి ఒక్కడు తాను చెప్పిందే పరమసత్యమని రూఢిపరిచాడు. సర్వశక్తిమంతుడైన భగవంతుణ్ణి స్పృశించిన అనుభూతిని అతడు పొందాడుగదా!

పాఠశాలలో వేరు వేరు సరిహద్దుల్ని ఆక్రమించుకొని ఉన్న అంధప్రపంచం భిన్న భావుకులుగా విడిపోయింది. ఎవరి పూజాస్థలం వారిదే. ఎవరి ఆచరణలు వారివే. తమ గురుస్థానీయుడే నిజమైన భగవత్సందేశకుడని వారి నమ్మకం.

దేశిక ప్రధాన శిష్యుల మధ్య వాదప్రతివాదాలు ప్రారంభమైనాయి. వాదాలు వివాదాలుగా విమర్శలుగా ప్రతివిమర్శలుగా కొనసాగాయి. వేర్వేరు అంధభాషల్లో గ్రంథ సంపుటాలు పొడసూపాయి. పరమసత్యం తమ గ్రంథంలోనే ఉన్నదని వారు విశ్వసించారు. వాదప్రతివాదాలు వాగ్వివాదాలు తగాదాలకు మూలభూతాలైనాయి. తగాదాలు సమరపు చిచ్చులు రేపాయి. అంధ ప్రపంచం దుర్భర నరకంగా మారింది.


కథ పూర్తికాలేదు.

నిజానికి ఈ తగాదాలకు చికాకులకు మొదటి ఆరుగురు అంధులు దూరంగానే ఉన్నారు. తమ వాదాంశాన్ని తాము ఉద్ఘాటించారే తప్ప తమ స్నేహాన్ని విస్మరించలేదు. కాని తక్కిన అంధవీరుల మీద వారికి ఏమాత్రం అదుపులేకుండా పోయింది.

మతాదేశికులు గ్రుడ్డిగా తమ గురువును విశ్వసిస్తున్నారు. గురువులు తాము దర్శించిన అంశాన్నే ఉద్ఘాటిస్తున్నారు. ఇటువంటి అయోమయపు రణరంగ వాతావరణ స్థితిలో వారి గురుదేవుడైన జ్యోతిజీవన్ సెలవు పూర్తయి తిరిగివచ్చాడు. బడి అంతా కలయదిరిగాడు. కంటికి కనిపిస్తున్న వాతావరణాన్ని విశ్వసించలేక పోతున్నాడు. బడి అంతా ఒక అసంతృప్త పదార్థంవలె మారింది. శిష్యులు, అనుయాయులు సర్వ శక్తిమంతమైన దివ్యగజాన్ని చెపుతున్నదంతా విన్నాడు.

విషయాన్ని ఆలోచించి జ్యోతిజీవన్ అవగాహన చేసుకొన్నాడు.

దివ్యగజరాజును గూర్చి ఈ అసంగత సంభాషణలు ఎట్లా ప్రారంభమైనాయో అతడు తెలుసుకోవాలనుకొన్నాడు. తనకు అత్యంత సన్నిహితులైన జనక్, జిజీభాయ్, జైనేష్, జోసెఫ్, జావెద్, జస్వీందర్లను చూచాడు. వారి వ్యక్తిగత అభిప్రాయాలను విడివిడిగా అడిగి తెలుసుకొన్నాడు. తాను వారితో కలిసి జంతుప్రదర్శనశాలకు వెళ్ళిరావడమే దీని అంతటికీ మూలకారణమని గుర్తించాడు. వారందర్నీ దగ్గరకు పిలిచి అడిగాడు “మీరంతా ఆ దివ్యగజాన్ని తాకి చూచారా?” అందరు “ఔను, ఔను” అని జవాబిచ్చారు. జ్యోతిజీవన్ “అయితే మీ మీ అభిప్రాయాల్ని తక్కినవారికి వివరించి చెప్పండి” అన్నాడు. ఆరుగురు అంధులు తమ అభిప్రాయాల్ని తక్కినవారికి వివరించి చెప్పారు. మళ్లీ మళ్లీ తమ అభిప్రాయాల్ని ఉద్ఘాటించారు. అప్పుడు జ్యోతిజీవన్ అన్నాడు “ప్రియ మిత్రులారా! మీరంతా కొంత నిజాన్నే చెపుతున్నారు. పూర్తి నిజాన్ని చెప్పటంలేదు. మీలో ఎవరికి వారు చెప్పేది తప్పుకాదు్మ కాని సొంతం ఒప్పుకాదు.




సత్యమే సర్వ సంపూర్ణత్వంలోని అంశమే అందులోని అంతర్భాగం

విశ్వాంతర్భాగమే అందులోని అంశం

అన్ని అంశముల ఐక్యమే ఈ విశ్వం.

ఆ ఆరుగురు ఎవరికి వారు తమ గురువైన జ్యోతిజీవన్తో తాము చెప్పిందే ఒప్పనీ – ఒక్కొక్కడు తనవరకు తాను చెప్పిందే ఒప్పనీ వాదించారు. ఎవరికివారు తాము స్వయంగా దివ్యగజాన్ని స్పృశించి తెలుసుకొన్నారు కనుక దాన్ని దృఢంగా విశ్వసించారు. జ్యోతిజీవన్ వారి పరిమితానుభూతిని అవగతం చేసుకొని ప్రస్తుత పరిస్థితిని గూర్చి ఆలోచించాడు.

మరునాడు ఉదయం అతడు మైసూరు నుండి ఆరు గులాబీరంగు కొయ్య ఏనుగుల్ని తెచ్చి టేబుల్చుట్టు ఆరుగురు అంధుల్ని కూర్చోబెట్టాడు. ఒక్కొక్క ఏనుగుబొమ్మను ఒక్కొక్కరిముందుంచి అన్నాడు “మిత్రులారా! గుండ్రని ఈ మేజాబల్లమీద ఆరు కొయ్య ఏనుగులు – ఒక్కొక్కరిముందు ఒక్కొక్కటి ఉన్నది. ఇదొక ‘రౌండ్ టేబుల్’ సమావేశం. నేను మీలో ఒక్కొక్కరి దగ్గరకు ప్రత్యేకంగా వస్తాను. దివ్యగజం విషయంలో మీ అభిప్రాయభేదాల్ని పునస్సమీక్ష చేసుకోవటానికి సాయపడతాను.”

అందరు ఆవేశపూరితులై ఎవరికివారు తమ అనుభవ విశేషాలే అవశ్యం రుజువౌతాయనుకొన్నారు. ఎవరికివారు తనదొక్కటే, ఇప్పుడు సరైన మార్గమౌతుందని, అందరు “అద్భుతం! జ్యోతిజీ! మేం సిద్ధం” అన్నారు.

జ్యోతిజీవన్ ముందుగా జనక్ దగ్గరకు వెళ్ళి అతని వ్రేళ్లు పట్టుకొని కొయ్య ఏనుగుతుండం పట్టుకొనేట్లుగా చేశాడు. జనక్కు ఒళ్లు గగుర్పొడిచి అన్నాడు “ఔను, మీరంతా వినండి. దివ్యగజం పొడవుగా రబ్బరు పాములా ఉంది. జ్యోతిజీ! మీకు నమస్కారం.” జ్యోతి జనకన్ను అదేవిధంగా ఉంచి, జిజీభాయ్ దగ్గరకు వెళ్ళాడు. అట్లాగే జైనేష్ జోసెఫ్, జావెద్, జస్వీందర్ దగ్గరకు కూడా వెళ్లి ఒక్కొక్కరిచేత క్రమంగా గజం దంతం, చెవి, కాలు, ప్రక్కభాగం, తోక పట్టించాడు. వారు క్రమంగా “పదునుతేరిన కొన, పెద్ద ఆకు, చెట్టు, గోడ, తాడు” అంటూ ఒక్కసారి అమితానందావేశాలలో మునిగి తేలారు. అప్పుడు జ్యోతిజీవన్గారు పెద్దగంట కొట్టారు. అందరు నిశ్శబ్దంగా ఉన్నారు. జ్యోతి అన్నాడు “ప్రియమిత్రులారా! ఇప్పుడు మీ రెండుచేతులు ఏనుగుచుట్టూ త్రిప్పుతూ దాని శరీరమంతా స్పృశించండి” వారందరు నిదానంగా తమ రెండు అరచేతులను వ్రేళ్ళను ఆ ఏనుగు చుట్టు త్రిప్పుతు వాటి శరీర భాగాలన్నిటినీ స్పృశించారు.

వారికి గజస్పర్శానుభవంలో పాము, వాడికొన, పెద్ద ఆకు, చెట్టు, గోడ, తాడు మాత్రమే కాక ఇంకా అనేకానేక రూపాలు గోచరించాయి. వారికి నోటమాట రాలేదు.

గ్రుడ్డితనానికి మూగతనం తోడైనట్లైంది. కాని వారి వ్రేళ్లు మాత్రం గ్రుడ్డితనాన్ని మూగతనాన్ని అధిగమించి వారి ఉచ్ఛ్వాసనిశ్వాసాల్లో ఆశ్చర్యాన్ని ధ్వనింపజేశాయి.

అనుభూతి ఉచ్ఛ్వసిస్తున్నది. వారి జ్ఞాన నేత్రాలు విప్పారి ప్రకాశిస్తున్నవి. భౌతికంగా వారు చూడలేనివి జ్ఞానవేత్రాలు చూస్తున్నవి. జ్ఞానవేత్రాల ద్వారా నేను అనేది నయనంగా మారింది. ఒక పెద్ద మెరుపు మెరసినట్లే ఆరుగురిలో ప్రతి ఒక్కడు సత్యసందర్శనం చేయగలిగాడు. జావెద్ ఏనుగునెత్తి కౌగిట అదుముకొన్నాడు. జోసెఫ్ తన ముందరి ఏనుగును ఎత్తి ముద్దుపెట్టుకొన్నాడు. జానక్ తన ఫాలతలానికి తాకించుకొన్నాడు. జైనేష్ గుండెకు హత్తుకొన్నాడు. జస్వీందర్ భుజానికెత్తుకొన్నాడు. జిజీభాయ్ రెండు చేతుల్తో ఏనుగును బాగా పైకి ఎత్తిపట్టుకొన్నాడు.

జనక్ “సర్వము గజముఖుడైన గణేశుడే; అందరము చక్కగా చెప్పగలిగాం” అన్నాడు. జావెద్ “మనలో ప్రతి ఒక్కరం కొంత కొంత అనుభూతిని పొందాం; జ్యోతిజీకి నమస్కారాలు. ఇప్పుడు మనం పూర్ణానుభవం పొందుతాం” అన్నాడు.

వారందరు జ్యోతిజీవన్ పాదాలకు మ్రొక్కి అన్నారు “గురూజీ, మీరు మాకు జీవనజ్యోతి అయినారు. నమస్కారాలు, అనేక నమస్కారాలు” అన్నారు. జ్యోతిగురూజి అన్నారు “వివిధ పద్ధతుల్లో వివిధ దేశికులు ఏకైక సత్యాన్ని దర్శించారు. వివిధ విధాలుగా అభివర్ణించారు.” అందరు ఆనంద కందళితులైనారు. జ్యోతిజీ అన్నాడు “పదార్థగత సత్యం ఒక్కటే. ఆత్మగత సత్యాలు అనేకం.” ఔను! అవి సమైక్యమై, దివ్యమై, ఆరోగ్యవంతమై ఆనందస్థితిలో ఉంటాయి. అయితే కథ ఇంకా పూర్తికాలేదు.

మధ్యాహ్నం తరువాత జీవన్ జ్యోతి అభినవ జ్ఞానసంపన్నులైన ఆరుగురిని జైపూర్ జూకి తీసుకొనివెళ్ళాడు. ఆ సమయానికి జగత్ అక్కడ ఉన్నాడు. జ్యోతి అతనితో మాట్లాడాడు. జగత్ వారినందరినీ గజముఖ గణేశుడి దగ్గర తీసుకువెళ్ళాడు. గణేశునకు జ్యోతి అరటిపండ్లు, బెల్లము అందించాడు. గణేశుడు మహానందం పొందాడు. గణేశుడు ఆ ఆరుగురు అంధులు అఖండ ప్రకాశంతో ఉండటం చూచాడు. ఆరుగురి చేతుల్లో గణేశ ప్రతిరూపాలైన దారుగజములను చూచాడు.

గజముఖ గణేశుడు సంతోషంతో ఘీంకారం చేశాడు. జగత్, జ్యోతి ఆరుగురు సందర్శకుల్నీ గణేశుడి దగ్గరకు తీసుకువెళ్లారు. గణేశుడు ఆ ఆరుగురిని పరమప్రేమతో

తన తుండంతో స్పృశిస్తూ పరిష్వంగం చేసుకొన్నంత తృప్తిగలిగించాడు. అతడు జిజీభాయ్ను తనదంతాల పైభాగానికి ఎత్తి తల తగిలేట్లు చేసి మెల్లగా క్రిందికి దించాడు. అప్పుడు వారందరు గణేశుణ్ణి వివిధ కోణాల్లో వివిధ స్థలాల్లో స్పృశించాడు. దారు గణేశుని వల్ల వారు పొందిన అనుభూతి ఇప్పుడు పూర్ణరూప గణేశునివల్ల పూర్ణానుభూతిగా మారింది. క్రొత్తగా వారు దర్శించిన విశేషాలను తిరిగి స్థిరపరచుకొన్నారు.

గజరాజు వీపుపై కుర్చీ, బెంచి గల హౌదా ఉంది. దానిపైకి ఎక్కేందుకు వారికి జగత్, జ్యోతి సాయపడ్డారు. అందరూ సుఖాసీనులైనారు. జగత్‌జ్యోతి మాత్రం ఏనుగు మెడమీద కూర్చున్నారు. జగత్ "కదులు, పదబాబూ" అన్నాడు. గజరాజు సంతోషంతో ఘీంకరించి కదలసాగాడు. పైన కూర్చున్న ఆరుగురు గణేశుని చేత సత్యలక్షణాన్ని అనుభూతికి తెచ్చుకొన్నారు. వారికి విశ్వమే ఊయలై తమను ఊపుతున్నట్లనిపించింది.

కలసి ఏకకంఠంతో వారంతా గానం చేశారు.

సత్యం సందర్శిస్తే – సర్వం విజయమే

సత్యం కనిపించకపోతే అంతా అగమ్యమే

మనమంతా ఒకటే! మన దృష్టీ ఒకటే!

తికమక అనేదే లేదు.

సత్యం సందర్శిస్తే సర్వం విజయమే

సర్వం విజయమే.

గజరాజగణేశుడు అందాల చెట్టు నుండి అనేక పుష్పాల జడివాన కురిపించాడు ఆ ఎనిమిదిమందిమీద. వారంతా మహానందం పొందారు.

గణేశుడు ఎత్తైన చెట్టునుండి ఎనిమిది పండ్లుకోసి ఆ ఎనిమిది మందికీ ప్రసాదంగా అందించాడు. వారు పరమ సంతృప్తి పొందారు. గణేశుడు తన తుండంతో సరోజలం పీల్చుకొని దేశికుల మీద దేశిక దేశికుల మీద కురిపించాడు. దేశిక బృందానికి ఆశీస్సులందుకొన్నట్లైంది.

జస్వీందర్ చెప్పాడు "జ్యోతిబాయి! జ్యోతిబాయి! మేము నీకు ఋణపడ్డాము. నీవు మాకు నూతన నయనాలు ప్రసాదించావు." జగత్ అన్నాడు "మేము గణేశుణ్ణి భిన్న

భిన్న రూపాలలో చూచాము. ఆ స్వామి మమ్మల్ని అందర్నీ సమానంగా చూచాడు్మ మా అందరిపైన తన ఆశీస్సులు కురిపించాడు. ఆయన ఆశీస్సులు అందుకునేందుకు ఉన్ముఖంగా ఉండాలి. ఊరికే వాదించటం అనవసరం "గణేశుడు ఎట్లా ఉన్నాడు? అతని తత్త్వమేమిటి? అత డేం చేస్తాడు?" మనం అంతర్విమర్శ చేసుకోవటం ముఖ్యం "నేనెట్లా ఉన్నాను? అసలు నేనేమిటి? నేనేం చేస్తున్నాను? మనం కూడా ఆ గణేశుడంత ఆశ్చర్యంగా ఉదాత్తంగా ఉండాలంటే ఏం చేయాలి? మనలో సర్వశక్తిమంతమైన గణేశత్వాన్ని చూచుకొన్న అనుభూతి పొందగలిగితే ప్రతివాడు తనలో గణేశత్వాన్ని అవశ్యం గుర్తించుకోగలడు."

జీవన్ జ్యోతి అన్నాడు "భగవాన్ గణేశుడు అందరిలో ఉన్నాడు; అందరూ గణేశులే."

వారిలో ఆరుగురు ఏకత్వానుభూతి పొందారు. జోసెఫ్ అన్నాడు. "మీరు మాకు జగత్ జీవనజ్యోతులు.

అందరు ఆనందంతో ఉన్నారు. ఆనందానుభూతి పొందారు.

సర్వశక్తిమంతుడైన గణేశుడు ఆనందించాడు. అతడు "మానవత్వం దైవత్వాన్ని గుర్తించగల"దని సంభావించాడు.

అయితే కథ ఇంకా ముగియలేదు.

దేశికులు తిరిగి అంధప్రపంచానికి వెళ్ళి, గణేశ భగవానుని సర్వవిధ పరపూర్ణ దివ్య సమైక్యాన్ని వారితో పంచుకొని సహానుభూతి పొందారు. అంధప్రపంచం – సత్సంకల్ప, స్నేహ, సమైక్య ఆనందావేశ ప్రకాశప్రపంచంగా పరిణతి చెందింది. కథ ముందుకు సాగుతూనే ఉంటుంది. ఎందాకా? అంటే కొంత అంధత్వంలో ఉన్న ప్రస్తుత ప్రపంచం – సత్సంకల్ప స్నేహ సమైక్య ఆనందావేశ ప్రబుద్ధమై సంపూర్ణ ప్రకాశంతో విరాజిల్లేదాకా.

***సత్యమే సర్వం.***
***సంపూర్ణత్వంలోని ఆంశమే దానిలోని అంతర్భాగం***
***విశ్వాంతర్భాగమే తదంశం***
***సర్వాంశ సమైక్యమే సకల విశ్వం.***

# 84. మాంత్రికులు, మామిడిచెట్టు - బాబా, బాబు, బేబీ

"బాబా..... !"

"ఆఁ..... నేనే..... ఏం బాబూ!"

మహామాంత్రికుడైన వాసుదేవ్కు తన శిష్యుడైన దీపక్ అంటే ఎంతో ప్రేమ. ఆ ప్రేమతోనే గురువు తన శిష్యుణ్ణి "బాబు" అని ఆప్యాయంగా పిలుచుకొంటాడు.

దీపక్‌బాబుకు వాసుదేవ్‌బాబా అంటే ఎంతో గౌరవాభిమానం. గురువుగారి మంత్రశక్తులంటే శిష్యుడికి అద్భుతాశ్చర్యాలు. బాబా బాబుకు పరమాదర్శం. ఏదో ఒకరోజున బాబుకూడా తాను బాబా అంతవాణ్ణి కావాలని ఆపేక్ష.

బాబా, బాబు ఎన్నో బస్తీలకు పట్నాలకు కదలివెళ్ళారు. బాబా ప్రదర్శించిన మాంత్రిక ప్రదర్శనలకు జనం గుంపులుగుంపులుగా వచ్చేవాళ్లు. బాబు బాబాకు సహాయంగా వెంట ఉండేవాడు. బాబాకు వందలకొద్ది గారడీమాయలు తెలుసు. బాబా ఏమీ గోప్యం లేకుండా వాటి రహస్యాలన్నీ బాబుకు నేర్పాడు. ఒక విధంగా బాబా బాబును తన కొడుకులాగా చూచుకొన్నాడు. అయితే బాబు మాత్రం బాబాను తన తండ్రిలాగా భావించలేదు. ఆయన నొక గొప్ప మాంత్రికునిగానే భావిస్తూ, ఆ విద్యలో ఆయనతో పోటీపడాలని ఆలోచిస్తూ ఉండేవాడు.

బాబు బాబాగారి గారడీ చమత్కారాలన్నీ ఆంతరంగికంగా గ్రహించి, వాటిని బాబా ముందే ప్రదర్శించాడు. బాబా "ఇంకా బాగా అభ్యాసంచెయ్యి, విద్యను వృద్ధిచేసుకో" అని అంటూ ఉండేవాడు. బాబు తన గురువుచేసే గారడీలన్నీ తానూ చెయ్యగలనని ఆలోచించసాగాడు. ఒక ప్రదర్శనంలో అవన్ని తనచేత కూడా చేయించమని గురువుగారిని అడిగాడు.

ఒక రెండు సంవత్సరాలు బాబు అదే పనిగా అడగగా అడగగా, బాబా బాబుకు ప్రదర్శనావకావం కలిగించాడు. పాత్రలు బంతులు, నాణాలు మాయం చెయ్యటం, రంగులు మార్చటం, వస్తువుల్ని వాటంతట అవే కదిలేటట్లు చెయ్యటం, చేత్తో మాయం చెయ్యటం, కార్డుల్ని ప్రక్కకు పడేట్లు చెయ్యటం, టోపీలోంచి పావురాల్ని తియ్యటం, దొర టోపీలోంచి సీమకుందేళ్ళను తియ్యటం, ఇంకా ఇంకా ఎన్నో గారడీలు బాబు

చేస్తుండేవాడు. చిన్నమాంత్రికుడైన బాబును జనం బాగా అభిమానించేవారు. అయితే బాబా ఒక గారడీవిద్యను మాత్రం బాబు చెయ్యటానికి ఎప్పుడు అనుమతించలేదు. అదేమంటే మామిడిటెంకను అప్పటికప్పుడే మామిడిచెట్టుగా మార్చే విద్య. వాసుదేవ్బాబా చేసే గారడీల్లో ఇది ప్రసిద్ధమైన గారడి. ఆయన ఎండిన మామిడి టెంకను బయటకు తీసి అందరకు చూపేవాడ్ను టెంకను పైకెత్తి గాలిలో నిలిపి "చూడండి, ఈ టెంకను చూడండి. దీనిని నేలమీద ఈ పీటపైన గుడ్డసంచిలో పాతిపెడతాను" అని చెప్పాడు. ఆ విత్తు బీజరూపమైన చిన్నరాయి లాంటిది.

అక్కడ కూర్చుని చూస్తూ ఉన్న అందరినీ అడిగాడు "ఈ విత్తు మొలకెత్తి పైకిలేచి పళ్లు కాయటానికి ఎంతకాలం పడుతుంది?" జనమంతా "మూడు నాలుగేళ్లు" అని మామూలుగా చెప్పే జవాబు చెప్పారు. బాబా పకపకానవ్వి సాధారణస్వరంతో "మూడేళ్లి! అయితే చూడండి! మూడు నిమిషాల్లో ఏమౌతుందో!" అని అనేవాడు. ఆ మామిడి టెంకను తన కుడిచేత్తో పట్టుకొని, ఒక కాళీ సంచిని ఎడంచేత్తో పట్టుకొని అందులో ఏమీలేదని తెలిసేటట్లు గాలిలో అటుఇటూ ఊపేవాడు. సంచి తెరుచుకొనేవైపును పైకి త్రిప్పి దాన్ని పీటమీద ఉంచి, ఆ సంచిలో బీజశిలను కుడిచేత్తో అడుగున ఉంచాడు. ఒక మూడు నిమిషాలు ఆగాడు.

బాబా అనేక మంత్రాలు పలికాడు. జనమంతా ఎంతో ఉత్సాహంతో ఉద్వేగంతో ఏవింత జరగబోతోందో తెలుసుకోవాలని ఎదురుచూస్తున్నారు. సంచిలో ఏదో జరగబోతోందన్నమాట! సంచి నిండిపోతున్నట్లు పెద్దదౌతున్నది. బాబా మంత్రోచ్చారణ చేస్తున్నాడు....

"ఓం, హ్రీం, క్లీం, క్లీం, దా, దా, దా, దాం.... దా, దా, దా, దాః......, బం, బం, ఫట్!!" పీటమీదున్న సంచి పైకెత్తాడు. అప్పుడే పండి నిగనిగలాడుతున్న పండ్లతో రెండున్నర అడుగుల ఎత్తున్న మామిడిచెట్టు పీటమీద కనిపించింది. జనం చప్పట్లు తెగగొట్టారు. బాబా విజయకంఠంతో "మూడు నిమిషాల్లో జరిగేది అదే" అని అన్నాడు. అటువంటి అద్భుత ప్రదర్శనాలు ఏళ్ల తరబడి జరిగాయి. శిష్యుడైన బాబు 6 సంవత్సరాలు వేచి చూచాడు. అటువంటి ప్రదర్శన గురువుగారు తనచేత కూడా చేయిస్తాడేమో అని. గురువు ఎంతమాత్రం శిష్యుడికి ఆ అవకాశం ఇవ్వనేలేదు. శిష్యుడు గురువును ప్రాధేయపడి అభ్యర్థించినా గురువు అతనికి ఆ అవకాశం ఇవ్వనేలేదు.

బాబు ఈవేళ చాలా అసహనంగా ఉన్నాడు. "బాబా" అని పిలిచాడు. బాబా "ఔను, నేనే బాబూ!" అన్నాడు. బాబు బాబాతో "ఈవేళ నేను మామిడిచెట్టు చేస్తా" అన్నాడు. "ఈవేళకాద్సుమ్మ నీకింకా ఎక్కువ అభ్యాసం కావాలి! దానికి ఇంకా ఒకటి రెండేళ్లు పట్టవచ్చు" అన్నాడు బాబా. బాబు "బాబా, నేను సిద్ధంగా ఉన్నాను. నేను చెయ్యగలను. మీరు నాకు ఎందుకు అనుమతి ఇవ్వటంలేదు?" అన్నాడు. బాబు చికాకుగా "బాబా! గురువుల్తో ఉన్న సమస్యే ఇది. వారు ఇతరులెవ్వరు తమంతవారు కారనుకుంటారు బాబా'' ''అదికాదు నాయనా! గురువు తన శిష్యులు తనకంటే సమర్థులు కావాలనుకొంటాడు బాబు." "అది జనానికి చెప్పటానికి ఒప్పించటానికి మాత్రమే. నిజం చెప్పాలంటే గురువులు శిష్యుల్ని అణగదొక్కుతారు." బాబు "నాయనా! నిన్నుకూడా అట్లా అణగదొక్కటం జరిగిందా?" అన్నాడు. బాబు "అణగదొక్కటం మాత్రమేకాద్సుమ్మ ఒత్తిడిపెట్టి బాధించటం కూడా జరిగింది" అన్నాడు. బాబు "నాయనా! ఒక ఆరు నెలలు ఓర్చుకో! మహామాంత్రికుడివి ఎట్లా కావాలో నీకు చూపుతాన్సుమ్మ అది మామిడి మంత్రం కాద్సుమ్మ మేధామంత్రం" అన్నాడు.

"బాబా! నా బుర్ర భద్రంగానే ఉంద్సిమ్మ నా మామిడి మంత్రం కూడా సిద్ధంగానే ఉంది. దాన్ని ఈవేళ ప్రదర్శించి తీరుతా అది మీకు ఇష్టమైనా కాకున్నా" అన్నాడు. బాబా చిరునవ్వు నవ్వాడు. "నీ ఇష్టం వచ్చినట్లు చెయ్స్మి నేను నీకింకా ఎక్కువ అభ్యాసం కావాలన్నాను" అన్నాడు బాబా వాసుదేవ్. దీపిక్బాబు "కాదు" అన్నాడు. వాసుదేవ్ "అలాగే కాని, చూదాం" అన్నాడు.

పాత్రలు తారుమారైనాయి. బాబా మద్దెల వాయిస్తున్నాడు. బాబు బాధ్యత స్వీకరించాడు. అతడు వయసులో ఉన్నాడు. అందంగాను ఉన్నాడు. అతని కంఠం కూడా పండబోయే మామిడికాయలా స్వచ్ఛంగా ఉన్నది. ప్రేక్షకజనం కూడా వచ్చారు. బాబు మధ్యవయస్కుడైన ఒక వ్యాపారి ముందు నిలిచి చేయి చాచాడు. వ్యాపారి బాబు చేతిలో ఒక రూపాయి నాణెం వేశాడు. బాబు తన కుడి అరచేయి మూసి వెనకకు త్రిప్పి మళ్లీ పైకి త్రిప్పి తెరిచాడు. ఆశ్చర్యం! అరచేతిలోని నాణెం మాయమైంది. అప్పుడు అతడు మూసి ఉన్న తన ఎడమ అరచేయి పై కెత్తి తెరచి చూపాడు. నాణెం అతని ఎడమ అరచేతిలో తళతళ మెరుస్తూ కనిపించింది. ప్రేక్షకజనం చప్పట్లుకొట్టారు. బాబా కూడా బాబును అభినందించాడు. బాబు ఆరు ఉంగరాలున్న ఒక గుడ్డ సంచి తెరిచాడు.

అందులోని ఒక్కొక్క ఉంగరాన్ని ప్రేక్షక జనంలోని ఒక్కొక్కడికి ఇచ్చాడు. ఆ ఒక్కొక్కడి దగ్గరకు బాబు తన గుప్పిళ్లు తెరచి వెళ్ళాడు. జనం బాబు చేతుల్లో ఆ ఉంగరాలన్నీ ఉంచారు. బాబు తన అరచేతులు మూసి మళ్ళీ తెరిచాడు. తెరిచే సమయానికి ఉంగరాలన్నీ మూసి ఉన్న అతని ఎడమ గుప్పిట్లో ఉన్నాయి. ఒక్కొక్క ఉంగరాన్ని కుడిచేత్తో తీసి జనానికి చూపాడు. ఆశ్చర్యం! ఉంగరాలన్నీ గొలుసులా అమరి ఉన్నాయి. గొలుసులా వ్రేలాడుతున్న ఉంగరాల్ని కుడిచేతిలోకి తీసుకొన్నాడు. కుడిచేయి తెరచి, ఉంగరాల గొలుసును నేలమీదికి విసిరాడు. ఆరు ఉంగరాలు దేని కవి విడిగా నేలమీద పడ్డాయి. మహాజనం కరతాళ ధ్వనులు చేస్తూ సంతోషంతో పెద్దగా అరిచారు.

బాబు ఒక ఇత్తడి చేదలో నీళ్లు నింపి అది అందరికీ చూపాడు. జనం మధ్యకు వెళ్ళి ఆ చేదలోని నీళ్లు గుండ్రగా జనం మీద చల్లాడు. జనం చేతులు పైకెత్తి చప్పట్లు కొడుతూ నీటి జల్లు తమపై పడుతున్న అనుభూతి పొందబోతున్నారు. ఆశ్చర్యం! వాళ్లమీద నీటి జల్లు కాదు పూలజల్లు కురిసింది. జనం సంతోషంతో వెర్రెత్తిపోయారు. బాబు ఇప్పుడు శిఖరాగ్రంమీద ఉన్నట్లున్నాడు. అతడు నిలబడి, సంచి చేతిలోకి తీసుకొని దాన్ని తెరచి అందరికీ చూపాడు. చూపి అన్నాడు “భగల్పూర్ నివాసులైన సోదరీ సోదరులారా! మీకిప్పుడు అత్యద్భుతమైన ఒక ప్రక్రియ చూపబోతున్నాను చూడండి.” అతడు తన దగ్గరగా ఉన్న కొయ్య పెట్టెలో నుంచి ఒక మామిడి టెంకను పైకెత్తి అన్నాడు. “మహాజనులారా! ఈ మామిడి విత్తును ఈ సంచిలో నాటి, సంచిలో నుంచి మామిడి చెట్టును బైటకు తీస్తాను.” అతడు తన చేతిని పీటమీద ఉంచి, మూసి ఉన్న సంచిమూత తెరిచాడు. తెరిచిన సందులోనుంచి మామిడి మొక్కను బాగా పైకెత్తాడు. అతని ఎడమచేతిలో మామిడి టెంకవున్నద్మి కుడిచేతిలో మామిడి మొక్క ఉన్నది. టెంక చెట్టూ రెండూ ఒకేసారి చూపటం చాల పొరపాటు.

జనంలో ఒక్కడు కూడా చప్పట్లు కొట్టలేదు. బాబు తన తప్పు తెలుసుకొన్నాడు. జనం పకపకానవ్వి ఎగతాళిచేస్తూ వెళ్ళారు. వసూలైన డబ్బు ఏడు రూపాయలే. హీనంగా ఇంత తక్కువ ఎప్పుడూ వసూలు కాలేదు. బాబా లోగడ చేసిన ప్రదర్శనల్లో రూ? 120 కు తక్కువ ఎప్పుడూ వసూలుకాలేదు.

బాబు తన తప్పు తెలుసుకొని లోలోపల బాగా క్రుంగిపోయాడు. తల దించుకొన్నాడు. బాబా తనను తిడతాడేమోనని కూడా అనుకొన్నాడు. బాబా అతని దగ్గరగా వచ్చాడు.

అతని బుజాలమీద ప్రేమాదరాలతో తన చేయి ఉంచి అన్నాడు. "బాబూ! విచారపడవద్దు. నేను నీకు ముందే చెప్పాను. నీకు ఇంకొంచెం పరిపక్వత రావాల్సి ఓర్పు, నేర్పు కావాలి." బాబు పెదవి కదపలేదు. బాబా చెప్పాడు "మామిడి చెట్టు గారడి చాలా టక్కరితనంతో కూడినది. భారతదేశంలో నిజమైన మామిడిచెట్టు గారడీ విద్వాంసులు ముగ్గురే ఉన్నారు." బాబూ నిశ్శబ్దంగానే ఉన్నాడు.

"ఇక వెళదాం" అన్నాడు బాబా. విశ్రాంతి గృహానికి వచ్చారు. వంట బాబాయే చేశాడు. బాబు మెతుకు ముట్టలేదు. "ఎంత అవమానం! నేను ప్రపంచ ప్రఖ్యాత మహామాంత్రికుణ్ణి కావాలి" అని అనుకొన్నాడు. వారు పండుకొని నిద్రకు ఉపక్రమించారు. బాబా బాబును దగ్గరకు తీసుకొని అన్నాడు "విచారపడవద్దు, రేపు ప్రయత్నిద్దాం" అంటూ బాబా నిద్రపోయాడు. బాబుకు నిద్రపట్టలేదు. బాబా తెల్లవారుజామున 5 గం?కు లేచాడు. ప్రక్కకు తిరిగి పక్కగుడ్డ చూచాడు. అది ఖాళీగా ఉంది. బాబా బాబుకోసం వెదికాడు. ఎక్కడా బాబు జాడ లేదు. బాబా సుదీర్ఘకాలం బాబు కనపడదని తెలుసుకొనే ఉన్నాడు.

కాలం యంత్రంలోని చక్రంలా తిరుగుతున్నది. సంవత్సరాలు గడుస్తున్నాయి. బాబు గురుసన్నిధి వదలి వచ్చిన తెల్లవారుజామున 4 గంటలకు లేచాడు. అప్పటికి బాబా నిద్రపోతూనే ఉన్నాడు. అది చూచి బాబు తన సంచి తీసుకొని అందులో తన గుడ్డలు పెట్టుకొని, ముఖం కడుక్కొని బైటకు వచ్చేశాడు. ఆ మధ్యాహ్నం తరువాత బాబు పాట్నా లారీ ఎక్కాడు. ప్రయాణ మధ్యంలో ఒక డాబా దగ్గర కొన్ని గారడీలు ప్రదర్శించాడు. లారీ డ్రైవర్లు బాబుకు ఆహారం పెట్టి డబ్బులు కూడా ఇచ్చారు.

అతడు డబ్బు లందుకొని, తన సంచి తీసుకొని మద్రాసు (చెన్నై) వెళ్లే "మరొక లారీలో ఎక్కాడు. దారిపొడుగునా అతడు ఆలోచనలోనే మునిగి ఉన్నాడు. అతడు కృతనిశ్చయుడైనాడు. మద్రాసు చేరుకొని అక్కడ కొన్ని వీధి ప్రదర్శనలు చేశాడు. అతడు మాట్లాడే హిందీ, అతని చేష్టలు మద్రాసు జనాన్ని ఆకర్షించాయి. ఎగ్మూర్ రైల్వేస్టేషన్ దగ్గర ఆగి బాబు తన గారడీ ప్రదర్శిస్తుండగా తెల్లలుంగీ తెల్లచొక్కాతో ఉన్న ఒక పెద్దమనిషి ఆగి ప్రదర్శనం చూచాడు. వెళ్ళిపోయారు. జంబునాథన్ అనే ఆ పెద్దమనిషి మాత్రం అక్కడే ఉండి, బాబు దగ్గరకు వెళ్ళి అతన్ని తమిళంలో అడిగాడు. "నీ యారు?" (నువ్వెవ్వరు?) బాబు "నమస్కారమండి" అన్నాడు. బాబు ఆ పెద్దమనిషి తనతో పలికింది

"నీవు నా యార్ (స్నేహితుడు)" అని అనుకొన్నాడు. జంబునాథన్ "నీ పేరేమిటి?" అని హిందీలో అడిగాడు. అతనికి హిందీ వచ్చు. అతడు చాలా సంవత్సరాలు ముంబై దగ్గరున్న ఠాణేలో ఉన్నాడుకదా!

బాబు చాలా సంతోషపడ్డాడు. జంబునాథను తన కథ చెప్పాడు బాబు. జంబునాథన్ సానుభూతి ప్రకంపనతో బాబును తన స్వస్థలమైన తిరుచిరాపల్లికి తీసుకువెళ్ళాడు. తిరుచిరాపల్లి శ్రీరంగనాథాలయస్థానం. జంబునాథన్ గారి అర్థాంగి లలిత. ఆమెగారు బాబుపట్ల మాతృవాత్సల్యం చూపింది. హిందీ బాగా వచ్చు. 'నీ పూర్తి పేరేమిటి?' అని అడిగింది లలిత. "బాబు దీపక్ ప్రకాశ్" అని బాబు జవాబు చెప్పాడు. జంబునాథన్ "అట్లా అయితే నిన్ను మేము బాబు దీపక్ అని పిలవనీ" అన్నాడు. తన పేరులోని ఈ చిరుమార్పు దీపక్ లో కొంత మార్పు తెచ్చింది. బాల్యస్వభావం నుంచి పెద్దవాడి తరహా తెచ్చింది.

జంబునాథను శ్రీరంగంలో మ్యాజిక్ మాస్టర్ మదురై మాణిక్కమ్ మూపనార్ అనే సన్నిహిత మిత్రుడొకడున్నాడు. అతడు మహామాంత్రికుడు. జంబునాథన్ బాబును అతని దగ్గరకు తీసుకుని వెళ్ళాడు. మాణిక్కమ్ పంచ'మ'కార ప్రసిద్ధి పొంది ఉన్నా డక్కడ. భారతదేశపు ప్రస్తుత మాంత్రిక కళాకారుల సంఘ బహూకృతి మాణిక్కమ్ (ఇంగ్లీషులో Association of Magic Artists సంక్షిప్తంగా చెపితే A.M.A. అనవచ్చు) అందివున్నాడు. దీపక్ – మాణిక్కమ్ గురుసన్నిధిలో విద్యార్థి అయినాడు. మాణిక్కమ్కు డా? రంగాచారి అయ్యంగానే ఒక ఆంగ్లాచార్యులు తెలుసు. ఆయన దగ్గరకు మాణిక్కమ్ బాబును ఇంగ్లీషు నేర్చుకొనేందుకు పంపాడు. ప్రసిద్ధుడైన ఆ ఆంగ్లాచార్యుడు తమిళుడే. జంబునాథన్ కూడా బాబుతో నిత్యం ఇంగ్లీషులోనే మాట్లాడుతూ అతడు స్వయంగా నిత్యం 'హిందూ' వార్తాపత్రిక చదువుకొనే స్థాయికి వచ్చేట్లు చేశాడు. మాణిక్కమ్ కూడా బాబు దీపక్కు వృత్తివిద్యగా గారడీని బాగా నేర్పాడు.

గారడీ వీధి ప్రదర్శనలు చేసే ఒకనాటి బాబు ఇప్పుడు పరిపూర్ణ విద్యామాంత్రికుడు కాగలిగాడు. మాణిక్కమ్ దీపక్ను కలకత్తాలోని మహామంత్రికుడైన టి.సి. సర్కార్ దగ్గరకు పంపాడు. బాబు అక్కడ రెండు నెల లున్నాడు.

ఇప్పుడు బాబు దీపక్ మాణిక్కమ్ సర్కార్లు చేసే గారడీ ప్రదర్శనల్లో పాల్గొంటున్నాడు. ఒక్కమాటలో చెప్పాలంటే బాబు దీపక్ ఒక మహామంత్రికుడు. టి.సి. సర్కార్ –

బాబుదీపకు అమెరికాలోని షికాగోలో ఉన్న 'హౌదినీ మాంత్రిక కళాసంస్థ'లో ఆరు నెలలు ప్రాతినిధ్యం వహించి ప్రదర్శనలిచ్చేట్లుగా సిఫారసు చేశాడు. ఈ సిఫారసు %జుఖజు% ద్వారా చేశాడు. బాబూ దీపక్ చేసిన పెక్కు గారడీవిద్యలు అమెరికావాసుల్ని అశేషంగా అలరించాయి.

షికాగోలో బాబూ దీపక్ పేరు బాబీగా మారింది. బాబీ, దీపక్ అనే ఈ రెండు పేర్లు బాబును అమెరికన్లు ఆప్యాయంగా పిలుచుకొనే చనవుపేర్లు. బాబు ప్రపంచప్రసిద్ధ మాంత్రికుల్లో తానూ ఒకడైనాడు. ఎన్నో గొప్పప్రదర్శనలు చేశాడు. తాళం వేసి ఉన్న పెట్టెలోనుండి అదృశ్యుడై బైటకు రావటం, ఒక అమ్మాయిని రంపంతో రెండు ముక్కలు చేసి, ఆ రెండు ముక్కలు అట్లా విడివిడిగా ఉండగానే ఆ అమ్మాయి హాయిగా మాట్లాడటమ్మ్మి రంగస్థలం మీద భేతాళ కళేబరం నృత్యప్రదర్శన చేయటం, పెనుత్రాటిపై నిలిచి భారతీయులు చేసే గారడీ చేయటం, పెద్దపులి మేక కావటం మేక తిరిగి పెద్దపులి కావటం, మేధాపఠనం, మేధాశక్తిని పరీక్షించే పలుగారడీలు – ప్రదర్శించాడు.

అంతర్జాతీయ మాంత్రిక కళాకారుల సంఘం వార్షికోత్సవంలో (International Association of Magic Arts - I.A.M.A.) 1977 సంబబలో బాబీ దీప్ ఉత్తమ మాంత్రికుడుగా సమ్మానితుడైనాడు.

బాబీ ప్రపంచ మాంత్రికుల్లో అగ్రస్థానంలో ఉన్నా, అతడు పూర్తిగా ఆనందంగా లేడు. అతనికి భాగల్పూరు, బాబా, మామిడిచెట్టు గారడీ దుర్ఘటన మరపుకు రావటంలేదు.

బాబా భాగల్పూరులో మళ్లీ ప్రదర్శన ఇస్తున్నాడు. 150 మంది ప్రదర్శన తిలకిస్తున్నారు. బాబాకు ఇప్పు డొక చిన్నారి శిష్యురాలు సహాయకురాలుగా ఉన్నది. ఆమె 'బేబీ'గా ప్రసిద్ధి పొందింది. బేబీ పిన్నద్మ్మి అందమైంద్మ్మి అబల మాత్రమే కాదు, సబల కూడా. పేరు జ్యోత్మ్మి బాబా దత్తత తీసుకొని గారడీవిద్యలో శిక్షణ యిస్తున్నాడు. బాబా యిప్పుడు మద్దెల మ్రోగిస్తున్నాడు. బేబీ ప్రదర్శన ఇస్తున్నది. మహాజనానికి దగ్గరగా ఒక 'తాతా ఇండికా' కారు వచ్చి ఆగిన సంగతి ఎవరు గుర్తించలేదు. బాబీ బాబు ప్రదర్శన చక్రం దగ్గరకు వచ్చి చిరునవ్వు నవ్వుతూ నిలబడ్డాడు. తానూ ఒక ప్రేక్షకుడిలాగా. తాను ఎంతటి మహామాంత్రికుడు కాగలిగాడో బాబీ – బాబాకు చూపాలనుకొన్నాడు. తనను బాబా ప్రశంసిస్తే తప్ప – తన గుర్తింపును గూర్చిన ఆరాటం అణిగేట్లు లేదు.

బేబీ 'మామిడి గారడీ' మొదలుపెట్టింది. ఆమె అన్నది "సోదరీసోదరులారా! ప్రపంచ మహామాంత్రికుడైన ప్రియమైన మా బాబాగారి గొప్ప గారడి ఇది. ఈ గారడిని నేనిప్పుడు ప్రదర్శిస్తున్నాన్నమ్మ తిలకించండి."

ఆమె మామిడి టెంకను కాళీ సంచిలో పెట్టి, లోపలి నుండి మామిడి మొక్కను బైటకు లాగింది. మహాజనం చప్పట్లు చరిచారు. ప్రదర్శన చక్రంలోకి బాబీ ప్రవేశించాడు. "అద్భుతం, అమోఘం, అమోఘం" అన్నాడు. "ఈ గారడి నేను చేద్దునా?" అన్నాడు. బేబీ "బాబాగార్ని అడుగు" అన్నది. బాబీ, బాబావంక చూచాడు. బాబా తల ఊపాడు.

కోటు, బూటు, సూటులో ఉన్న ఈ క్రొత్త పెద్దమనిషిని చూచి జనం ఆశ్చర్యపడ్డారు. రంగప్రవేశం చేసిన బాబీ "మహాజనులారా! మీకు క్రొత్త విశేషాలు చూపుతాను. ఔను, ఇక్కడ మామిడి టెంకవున్నది. ఇక్కడ సంచి ఉన్నది. ఇక్కడ పీట ఉన్నది. చూడండి సంచి కాళీగా ఉంది. ఇప్పుడు సంచిలో టెంకను పెట్టనివ్వండి. సంచిని మూసెయ్య నివ్వండి" అన్నాడు. మాస్టర్ బాబీదీపక్ పొట్లం లోపలి నుంచి దూరదర్శిని మంత్రదండం బైటకు తీసి దాన్ని సంచి చుట్టూ పైకి క్రిందికి ఆడించాడు. "చిన్, చిన్, జిన్! రా, రా, రా!" అన్నాడు. సంచి వ్యాకోచం చెందింది.

బాబీ సంచి తెరచి లోపలినుంచి ఒక మామిడి మొక్కను బైటకు తీశాడు. మరొక మొక్క, మరొక మొక్క, ఇంకొక మొక్క..... అట్లా మొత్తం అయిదు మామిడి మొక్కలు తన రెండు చేతుల్లో పట్టుకొని నిలిచాడు. మహాజనం చప్పట్లు కొట్టిందే కొట్టడం, కొట్టిందే కొట్టడం. బేబీ చప్పట్లు కొట్టింది. బాబా చప్పట్లు కొట్టాడు. అది గుర్తించినట్లుగా బాబీ తన చేతులు పయికెత్తాడు. "ఇది విశ్వవిఖ్యాతమైన గారడి World Class Magic (WCM)" అన్నాడు. బేబీ బాబావంక చూచింది. బాబా నిలబడి "ఔను; ప్రపంచ ప్రఖ్యాత గురువు బాబీ దీప్! ఈ గొప్ప గారడి చూపేందుకు భగల్పూరు వచ్చినందుకు థాంక్స్, నీవు ప్రపంచంలోని ఉత్తమోత్తమ మాంత్రికుల్లో ఒకడివి" అన్నాడు.

బాబీ కోపంతో బొమలు ముడిచి "ఏం, ఎందుకు మాంత్రికుల్లో ఒకడినా? కాదమ్మ నేనే ఉత్తమోత్తమ మాంత్రికుణ్ణి. అయిదు చెట్లే అందుకు సాక్ష్యం" అన్నాడు.. బాబా చిరునవ్వుతో బేబీ వంక చూచాడు. బేబీ అయిదు మామిడి మొక్కలు తీసి సంచిలో పెట్టి, సంచి మూసివేసింది. ఇప్పుడు బేబీ చేతనత్వంతో కదలసాగింది. "ఓం, హ్రీం, శ్రీం" అంటూ నృత్యభంగిమలో హస్త ప్రకంపన చేసింది. సంచి ఛిన్నాభిన్నమైంది.

మహాజనం చప్పట్లు చరిచింది. బేబీ బాబీని అడిగింది "మామిడి టెంక ఎక్కడ?". బాబీ ఆశ్చర్యపడ్డాడు. బాబాను అడిగాడు "నేను విత్తును చూపేదా?" – బాబా అన్నాడు "దాచిన విత్తును చూపటం గారడీ విద్యలో నిషిద్ధం; అయినా ముందుకు సాగిపో." బాబీ మందహాసం చేసి సంచిలోపలి రహస్యపు జేబులోకి తన రెండువేళ్ళు పోనిచ్చాడు. సాధారణంగా ఆ రహస్యపు జేబులోనే టెంకను దాచిపెట్టడం జరుగుతుంది. అయితే టెంక ఇప్పుడక్కడ లేదు!

బాబ్బీ వెదికాడు వెదికాడు; తెగవెతికాడు; అతడు తికమకపడ్డాడు. బేబీ చిరునవ్వు నవ్వింది. ఆమె బాబీ ముందుకు వెళ్లి సాష్టాంగపడి, తిరిగి కొయ్యపీట దగ్గరకు వచ్చింది. "విత్తనం ఎక్కడ?" అని ఆశ్చర్యంగా అడిగింది. బాబ్బీకి జవాబు తోచలేదు. ఆమె "ఇదుగో, ఇక్కడ" అంటే తన కుర్తా జేబులో నుంచి విత్తనం బైటకు తీసింది. మహాజనం సాభినందనంగా ఉచ్చైస్స్వనం చేశారు. బాబ్బీ దిగ్భ్రాంతి చెందాడు. బేబీ తన చేతులు పైకెత్తి ఆడిస్తూ మహాజనానికి థ్యాంక్స్ చెప్పింది. బాబా చిరునవ్వు నవ్వాడు.

బాబా నిటారుగా నిలిచి బాబ్బీతో అన్నాడు "నిన్ను చూడగలిగినందుకు సంతోషం నీ పురోగతి, కృతార్థత AMA వార్తల ద్వారా తెలుసుకొంటూనే ఉన్నాను. నీవిక్కడకు వస్తావని కూడా తెలిసింది. బాబ్బీ ఆశ్చర్యంతో "బాబా! మీకు AMA తెలుసా?" బాబా అన్నాడు "తెలుసు బాబు! 30 సంబబల క్రిందట AMAను స్థాపించిన వాణ్ణి నేనే." బాబ్బీ "ఓ అట్లాగా!" అన్నాడు. అతడు బేబీతో "మామిడి విత్తు జేబులో పెట్టుకొనే ఈ క్రొత్త జిత్తు ఎట్లా నేర్చుకొన్నవ్?" అన్నాడు. బేబీ చెప్పింది "అంతా గురువుగారి కృప". బాబ్బీ బాబాతో "ఈ రహస్యం మీరు నాకు నేర్పలేదు" అన్నాడు. బాబా నవ్వి అన్నాడు "ఇది నేర్పితే వచ్చినదికాదు; బేబీ స్వయం సృష్టి. సృజనశక్తికి అవధులు లేవుకదా!" బాబ్బీ బేబీవంక చూచాడు. బేబీ చిరునవ్వుతో "అదంతా గురుకృప" అన్నది.

గురువు చెప్పాడు "బాబు, గురువు దారి మాత్రమే చూపుతాడు. విద్యార్థి నూతన మార్గం సృష్టించుకొని, గురువు నధిగమించి, గురువుకు మరింత కీర్తిని కూర్చాలి. నీవూ, బేబీ – బేబీ నీవు – నాకు గురువుగా పరిపూర్ణత కూర్చారు. అక్షరాలా నీవు దీపక్ష్మ బేబీ సార్థకంగా జ్యోతి. బాబ్బీ మళ్ళీ బాబుగా మారాడు. అతని కన్నుల నుండి బాష్పాలు రాలుతున్నాయి. "బాబా! బేబీ తమకు మంచి పేరు తెచ్చింది. ఆ మార్గంలో నేను మీకు ఏమీ సేవ చెయ్యలేదు, నా పేరుకోసమే నేను ప్రాకులాడాను." బాబా

అన్నాడు “సరే! అదంతా బాగానే ఉంది. నీ హృదయాంతరాళాల్లో నీకు తెలుసు” అందువల్లనే తిరిగి ఇక్కడకు వచ్చావు.

బాబు బాబాముందు వినమ్రుడైనాడు. బాబా బాబును కౌగిలించుకొని అన్నాడు “విద్యార్థి ప్రశస్తి నార్జించినప్పుడు అధ్యాపకుడు ఆనందం పొందుతాడు. విద్యార్థి కృతార్థత అధ్యాపకుని కృతార్థతే! బేబీ అన్నది “విద్యార్థి ప్రదర్శన ఇస్తుంటే ఆ ప్రదర్శన నిజంగా అధ్యాపకుడు ఇస్తున్నట్లే.” “అద్భుతం” అన్నాడు బాబ్బీబాబు. బాబా అందుకొని “అయితే మామిడి గారడీలోని నీ పొరపాటు నా పొరపాటన్న మాటే. అయిదు మామిడిమొక్కల నీ ప్రజ్ఞ, మామిడి విత్తనం మాయం చేసిన బేబీ ప్రజ్ఞ నా ప్రజ్ఞా ప్రభావమే. నాకు మహానందంగా ఉంది” అన్నాడు.

బాబు బాబ్బీ, బేబీ – ఇద్దరూ బాబాకు దగ్గరగా వచ్చారు. బాబా ఇద్దరినీ వాత్సల్యంతో కౌగిలించుకొన్నాడు. వాసుదేవ్ ఆ విధంగా దీపక్ జ్యోతినీ ఆలింగనం చేసుకొన్నాడు. బాబా బాబుతో అన్నాడు “నా ప్రియపుత్రిక అయిన ఈమెను నీకు అర్ధాంగిగా సమర్పించనీ.” బేబీ సిగ్గుపడింది. బాబు వికాసం పొందాడు. “అన్నిటికంటే ఇది గొప్పగారడి” అన్నాడు బాబు. “మీరు నన్ను ఆత్మజుడి స్థాయి నుండి అల్లుడి స్థాయికి తీసుకువచ్చారు.” బాబా “కాదు, ప్రణయాత్మజ స్థాయి” అన్నాడు. బేబీ అందుకొని “మామిడిచెట్టును వేపచెట్టుగా మార్చినట్లు” అన్నది. అంటూనే తన కుర్తా అంచు నుండి ఒక వేపమొక్క బైటకు తీసింది. త్రుళ్ళిపడి “ఏం? నేను చేదుగా ఉన్నానా?” అన్నాడు. బాబా “చేదుకాదు, సాధువుగా గుణోత్తరంగా ఉన్నావు” అన్నాడు. బేబీ “తమరు వెన్నలాంటి వారు సాక్షాత్తు వెన్నపూసే” – అన్నది.

బాబా, బాబు, బేబీ – ముగ్గురు ఒకటైనారు ఆ ఆనందంలో

బాబా అన్నాడు “బాబూ! మన ముగ్గురి కథ విషాద తర్క– మాంత్రిక– సంగీతాత్మకం” “అదేమిటి?” అన్నారు పడుచు జంట. బాబా చెప్పాడు “విషాద సందర్భం వచ్చినప్పుడు ఊరికే చిరచిరలాడే బదులు తర్కసహంగా ఆలోచించాలి. ‘సమధికాలోచనా ప్రయత్నం తర్వాత మాంత్రికశక్తిలా పరిష్కారమార్గం స్ఫురిస్తుంది. అప్పుడు జీవితం సంగీతాత్మకం అవుతుంది. అదే, ఇప్పుడు మనం మన అనుభూతిలో చవి చూస్తున్నామే అదే.”

బేబీ అన్నది “బాబా! బాబు! అసలు గొప్ప గారడీ ఏమిటో నన్ను చెప్పమంటారా?” ఇద్దరు ఆమెతో “చెప్పు, చెప్పు” అన్నారు. బేబీ చెప్పింది “చూడండి! బాబు బాబ్బీ

కావటం మొదటి గారడీ. బాబ్బీ తిరిగి బాబు కావటం రెండో గారడి. బేబీ బీబీ (భార్య) కావటం మూడో గారడి. కాని బాబా బాబాగానే నిలిచిపోయాడ్సు శాశ్వత నిత్యసత్యంలా నిలిచిపోయాడు. అన్నిటికంటే ఇది గొప్ప గారడి.

అందరు తెగనవ్వుకొన్నారు. తర్కాన్ని విషాదచ్ఛాయను అధిగమించిన గారడివలె సంగీతం ఆవిర్భవించి మంత్రదండంలా మాయమైంది. వాసుదేవగురువు మందహాసం చేశాడు. సహస్రదీప ప్రకాశం కనిపించింది.

దీపక్, జ్యోతి వాసుదేవ ప్రకాశాన్ని ప్రతిబింబించారు.

*శిష్యుడు ప్రదర్శన మిస్తే*
*గురువు ప్రదర్శించినట్లే.*
*సృజనాత్మకతకు అవధులు లేవు.*
*విషాద - తర్క - మాంత్రిక - సంగీతం జీవిత యానమే.*

# 85. చావబోయేముందు కోరిక - దొంగ, రాజు

అది ఒక అమావాస్య రాత్రిృ గాఢాంధకారర్మృ రాత్రి గం? 2–30 ని? వేళ. ఆ గృహం విశాల ప్రదేశానికి మూడోవైపు సందులో ఉంది. ఆ గృహం కాకతీయ సామ్రాజ్యంలోని చళికి రాజ్యపు ముఖ్యపట్టణమైన భువనగిరిలో ఉన్న వరిధాన్యపు వ్యాపారి ధనసెట్టి లోపలి గది గోడకు వేసిన మూడడుగుల కన్నం గల గృహం. వీధివైపుకు ఉన్న గృహం. అదుగో ఆ కన్నంముందు ఊపిరి బిగబట్టుకొని అశ్వపతివర్మ, సిద్ధిశర్మ నిలబడి ఉన్నారు.

అశ్వపతివర్మ యువరాజు. నల్లని సిపాయి దుస్తుల్లో ఉన్నాడు. చేతిలో కర్ర, తాడు, చాకు, ఖడ్గం, శిరస్త్రాణం ధరించి ఉన్నాడు. సిద్ధిశర్మ కూడా అవే ధరించి ఉన్నాడు. అతడు బుద్ధిశాలి; నూతన కల్పనాచతురుడు. మహామంత్రి బుద్ధిశర్మకు పుత్రుడు. గోడ కన్నం దగ్గర నిలబడి ఉన్న అశ్వపతివర్మ సిద్ధిశర్మలకు కన్నం లోపలనుండి – ఏవో వస్తువులు మూటకడుతున్న చిరు సవ్వడులు వినిపిస్తున్నాయి.

ఇంట ి లోపల భుల్లుకుడనే పేరుగల పరమ భయంకరుడైన చోరుడున్నాడు. భుల్లూకచోరుడు భువనగిరిలో ప్రసిద్ధుడు. భువనగిరిని హడలెత్తించిన భుల్లూకుడు చేస్తున్న ఈ దొంగతనం ఇప్పటికి 136వది. అతడు దొంగతనం చేస్తున్నప్పుడుకాని, చేసిన తరువాత కాని అతన్ని పట్టుకోగలిగినవారు ఎవ్వరూ లేరు. ఇప్పటికి నాలుగుసార్లు సమర్థులైన రక్షణాధికార్లు అతన్ని ముఖాముఖి ఎదుర్కొని కూడా, బలమైన సంకెళ్లతో చేతులు కట్టి కూడా బంధించలేకపోయారు. భుల్లూకుడు చిక్కినట్లే చిక్కి పాములాగా సర్రున జారుకొని తెలివిగా తప్పించుకొనిపోయాడు.

రాజ్యంలో ఇప్పటికి ఆరేళ్లుగా భుల్లూకుడు దొంగలా విహరిస్తున్నాడు. అయితే స్థలాల మార్పు, దొంగతనపు పద్ధతులు లక్ష్యాల మార్పుతో ఒక లెక్కప్రకారం మాచెడ్డ చిక్కులు సృష్టిస్తూ జనానికి గాబరా కలిగించాడు. కడచిన రెండేళ్లలో, అతడు శనివారపు రాత్రుల్లో గం॥ 1–30 ని॥ – గం॥ 3–30 ని॥ మధ్య అందరూ గాఢ నిద్రలో ఉన్నప్పుడే దొంగతనాలు చేస్తున్నాడు. ఆశ్చర్యమేమంటే – భుల్లూకుడు ఇంతవరకు ఒకర్నీ చంపలేదు. ఒక ఏణ్ణర్థం క్రిందట – రుద్రనాయక సేనాని – భుల్లుకుని పట్టుకొను విషయంలో తన అశక్తతను ప్రకటించాడు. అదెప్పుడు జరిగిందంటే – మహాప్రభువైన భూపతివర్మ అతని

మహామంత్రి అయిన బుద్ధిశర్మతో భల్లూకచోరుని బంధించే విషయమై ప్రస్తావించినప్పుడు జరిగింది.

బుద్ధిశర్మ – రెండు పగళ్ళు – రాత్రులు ప్రభువుతోను అనుభవజ్ఞులైన మంత్రులతోను సేనానులతోను రహస్య సమాలోచనం జరిపిన తరువాత భల్లూకచోరుని బంధించే బాధ్యత యువరాజైన అశ్వపతివర్మకు, తన సొంత కుమారుడు అతని సహచరుడు అయిన సిద్ధిశర్మకు అప్పగించారు. అశ్వపతివర్మ స్వయంగా కుశాగ్రబుద్ధి అయిన మహావీరుడు, సమర్థ చైతన్యమూర్తి అయిన నాయకుడు. ఇది యువ సమాజానికి మంచి పరీక్ష అని మహాప్రభువు ప్రధానమంత్రి ప్రజ్ఞను అభినందించాడు.

ఈ భయంకరచోరుని అన్వేషించే విషయంలో యువరాజుకూ, యువమంత్రికీ దొంగల్ని పట్టే చురుకుదనం చూపటమే కాకుండా, నగరం గూర్చి, జనం గూర్చి, సంపన్న ప్రదేశాలను గూర్చి, రాజ్యంలో రాత్రి జీవితం గూర్చి అనేక విషయాలు తెలుసుకొనే అవకాశమూ కలిగింది.

అశ్వపతి, సిద్ధిశర్మ భల్లూకచోరుణ్ణి బంధించటం తమకొక సామర్థ్య పరీక్షగా భావించారు. మహామంత్రి వారిద్దరినీ ఆ పనిపై ఆరాత్రే పంపి, దొంగని పట్టిన తరువాతనే తిరిగి నగరానికి రావచ్చునని చెప్పాడు. కావాలంటే ఒక పదిమంది యువవీరుల్ని తమవెంట తీసుకుపోవచ్చు. తమ ఉనికికి కావలసిన ఏర్పాట్లు తామే చేసుకోవాలి. ఉపసేనాని గణపతినాయకుడు, సహాయకోశాధికారి సువర్ణగుప్తుడు అశ్వపతి సిద్ధిశర్మలకు అవసరమైన సామాగ్రిని నిధులను సమకూరుస్తారు. 20,000 వెండి నాణాలు నెలసరిగా వారికి అందజేయబడతాయి. రెండవ నెల నుండి నెలకు 500 వెండి నాణాలు తగ్గించి ఇవ్వటం జరుతుంది.

దొంగ రెండేళ్ళలో చేజిక్కితే పట్టుకొన్న పదిమంది సభ్యులకు ఖచ్చితమైన బహుమానం ఉంటుంది. యువరాజుకు, అతని ముఖ్యసలహాదారుడికి ధనరూపమైన బహుమాన మేమీ ఉండదు. ఘరానా దొంగను పట్టిన ఘనవిజయమే వారికి గట్టి బహుమతి!

వారిలో పన్నెండు మంది నాలుగు సముదాయాలుగా చీలి, కొత్త పేర్లు పెట్టుకొని భువనగిరిలోని నాలుగు మూలల్లో ఉన్న అద్దె యిళ్లలో ఉండటం మొదలుపెట్టారు. రోజు విడిచి రోజు రాత్రివేళ 11 గం॥ వేళ ఏదో ఒక యింటిలో ముందుగా

నిర్ణయించుకొని కలుసుకొంటూ ఉండేవారు. శనివారాల్లో సాయంకాలం 3 గం॥కు కలుసుకొనేవారు. తీవ్రంగా కృషిచేసేవారు. చురుకైన భుల్లూకుడు ఇంకా చురుగ్గా కృషిచేసేవాడు. శనివారాలు విధిగా దొంగతనాలు జరిగేవి. ఎడతెగని క్రమపద్ధతిలో దొంగతనాలు చేసే పెనుదొంగగా భుల్లూకుడు పేరుమోశాడు.

అతన్ని పట్టాలని సముదాయంగా చేరిన వారు మూడుసార్లు ముఖాముఖి భుల్లుకునితో పోరాడి అతన్ని ఉన్నవాణ్ణి ఉన్నట్లు పట్టుకొన్నారు. ఒకసారి రామ్మాల్ అనే శక్తిమంతుడైన నాయకుడి భుజం గట్టిగా కొరికి తప్పించుకుపోయాడు. ఇంకొకసారి గబగబా చెట్టుపైకి ప్రాకి గోడ ఎక్కి దానిమీద నుంచి ఇంకొక చెట్టుమీదికి, ఇంకొక చెట్టుమీదికి మూడుసార్లు దూకుకుంటూ వెళ్ళాడు. ఇంకొకసారి సుబ్బరాజు అనే సిపాయి గొంతుపట్టుకొని కత్తితో నొక్కిపట్టి చంపుతానని భయపెట్టాడు. అశ్వపతి స్వయంగా తానే భుల్లూకుణ్ణి వదిలి పెట్టవలసి వచ్చింది. అది అష్టమి వృద్ధి చంద్రుడి వెన్నెల్లు ఆ వెన్నెలలో భుల్లుకుడి బలమైన అశ్వంలా ఉన్నదేహం అశ్వపతి చూడగలిగాడు.

సిద్ధిశర్మ - భుల్లుకుడి దొంగతనాలు స్పష్టం చేసే - చిత్రపటం స్థలాల పేర్లతో తారీఖుల్తో సిద్ధం చేశాడు. దొంగతనాలు జరిగిన స్థలాల క్రమం సమయం భవనాల నిర్మాణ పద్ధతి, స్పష్టం చేశాడు. గట్టి దొంగతనాలు జరిగిన భవన సముదాయం, సమయం తేలికగా ఊహించగలిగాడు.

ఇప్పటికే 18 మాసాలు గడిచాయి ఈ వివరాలన్నీ వారు కనుక్కోవటానికి. అశ్వపతి ఉపసేనాని అయిన గణపతినాయకుని కలిశాడు. గణపతి ప్రధాని నుండి ప్రభువు నుండి అశ్వపతి అశక్తత గూర్చి తాను అందుకున్న సమాచారం తెలియజేశాడు. దొంగను పట్టే ప్రయత్నంలో ఒక్కడుగు కూడా ముందుకు సాగలేకపోవటం ప్రభువుకు అసంతృప్తి కలిగించింది. ప్రధాని గణపతి గారితో "తెలివి గల దొంగను పట్టే విషయంలో సిద్ధి ఇంత మందుడుగా ఉంటాడని తాను ఊహించలేదు" అని చెప్పవలసిందని కూడా చెప్పాడు. యువరాజుకు, అతని సలహాదారుకు గుండె రగిలిపోయింది. 18 మాసాలుగా గృహసౌఖ్యం విసర్జించి దృఢనిశ్చయంతో శ్రమించిన వారు దొంగను పట్టాలనే నిర్ణయానికి వచ్చారు.

సిద్ధిశర్మ, రామ్మాల్ తాము అనుసరించదలచిన పద్ధతులను పరిశీలించు కొన్నారు. శుక్రవారం నాడు సిద్ధి - అశ్వపతితో, సహచరులతో ఒక విషయం చెప్పాడు. అదేమంటే


కాదు, కాదు
ప్రధానమంత్రి అతన్ని సజీవంగా
తీసుకురమ్మన్నాడు

- శనివారం భుల్లూకుడు ధనసెట్టి ఇంటిగోడకు కన్నంవేసి పెద్ద ఎత్తున దొంగతనం జరుపగలడనే అంచనా. సిద్ధి ఆలోచన సరైందే. రాత్రి గం|| 1-40 ని||కు భుల్లుకుడు ధనసెట్టి గోడ వెనుక ప్రత్యక్షమైనాడు. అతని చేతిలో పదునైన రంపపుకత్తి, గాజుపూతతో నిగనిగలాడే త్రాడు ఉన్నాయి. గోడలో కన్నం వెయ్యటం పూర్తి అయింది. భుల్లూకుడు సెట్టి గృహంలో అదృశ్యంగా ఉన్నాడు. యువరాజు సిబ్బంది అంతా అక్కడ ఉంది. అశ్వపతి, సిద్ధి గోడ కన్నం ప్రక్కగా విగ్రహాల్లాగా నిలబడి ఉన్నారు. రామ్మాల్ సిద్ధి వెనుకగా ఉన్నాడు. సుబ్బరాజు యువరాజుతో ఉన్నాడు. ప్రభునాయకుడు ఇనుప గొలుసుతో రామ్మాల్ తరువాత ఉన్నాడు. మిగతా అందరు వీథికి ఇరువైపుల ఉన్నారు. భుల్లూకుడు అవతల వైపుగా పరుగెత్తి పోయినా పట్టుబడక తప్పదు.

సున్నితమైన అడుగుల సవ్వడి వినిపిస్తున్నది. గోడ కన్నం వెనుక నీడ కదలికలు కనిపిస్తున్నాయి. భుల్లూకుడు కన్నంలోపలి నుంచి బైటకు ఒక కఱ్ఱ ఉంచి దానిని గుండ్రగా తిప్ప సాగాడు. యువరాజు, అతని సలహాదారు వేగంగా ప్రక్కకు తొలగారు. భుల్లూకుడు కఱ్ఱ వెనక్కు తీసుకొని బైటకు అడుగుపెట్టాడు. అతని భుజాలమీద రెండు సంచులున్నాయి. అతని ఎత్తు 5 అ. 11 అం. రెండడుగులు వేశాడు. అశ్వపతి, రామ్మాల్ దొంగమీద ఒక్కదూకు దూకారు. ఒక్క కుదుపులో సిద్ధి - దొంగ భుజంమీది ఒక సంచి లాగాడు. వెంటనే రెండో సంచి కూడా లాగి వెనక్కు విసిరివేశాడు. అశ్వపతి భుల్లూకుడి భుజంమీద ఒక్కటి చరిచాడు. భుల్లూకుడు ఇనుములాంటి తన ఎడమ గుప్పిటితో యువరాజు పొట్టలో ఒక్క పోటు పొడిచాడు. సుబ్బరాజు ఒక్క దూకు దూకి భుల్లుకుడి ఎడమ భుజంమీద ఒకటి చరిచాడు. "కుక్క కాటుకి చెప్పుదెబ్బ్మ దెబ్బకు దెబ్బ" అన్నాడు. రక్తం చిందింది. ప్రభునాయకుడు భుల్లూకుణ్ణి ఇనుప గొలుసుతో ఒక్కటి చరిచి, గొలుసు రెండో చివర అశ్వపతికి అందించాడు. భుల్లూకుడు సిద్ధిని ఒక్క తన్ను తన్ని కింద పడవేశాడు.

అశ్వపతి గొలుసుతో భుల్లుకున్ని కట్టివేశాడు. గొలుసుతో చుట్టుకుపోయి ఉన్న భుల్లూకుణ్ణి ప్రభు గట్టిగా కట్టివేసి వాడి కంటిమీద ఒకటి చరిచాడు. రామ్మాల్, సుబ్బరాజు, ప్రభు, సువర్ణరాజు, విట్టల్నాథ్, రామోజి, కళోజి, వీరన్న, చంద్రసేన్, రాజవీరు ఈ పదిమంది భుల్లూకుణ్ణి చుట్టుముట్టి తాళ్లతో బంధించారు.

చంద్రసేన్ - భుల్లుకుడి తల తెగవేయాలని ఖడ్గం చేబూనాడు. అశ్వపతి, సిద్ధి

ఇద్దరు ఒక్కసారిగా "వద్దు" అన్నారు. అశ్వపతి చంద్రసేన్ ముంజేయి పట్టుకొన్నాడు. "ప్రధానమంత్రి భుల్లూకుడు బ్రతికే ఉండాలన్నాడు." భుల్లుకుణ్ణి మరింత గట్టిగా బంధించారు. సువర్ణరాజు, విటల్నాథ్ నడుపుకొస్తున్న రథం వచ్చింది. కాళ్లు చేతులు కట్టివేయబడ్డ భుల్లూకుడు రథంలోకి విసిరివేయబడ్డాడు.

ఆ భయంకర చోరుణ్ణి ఆ స్థితిలో తీసుకొని వెళ్ళారు. అప్పుడు రాత్రి దాటి గం॥ 3–15 ని॥ అయింది. భుల్లూకుణ్ణి – జైలు అధికారి బాపిరావుకు అప్పజెప్పటం జరిగింది. భుల్లూకు డిప్పుడు బంధిఖానాలో ఉన్నాడు. అశ్వపతి సహచరుల్ని ఆలింగనం చేసుకొన్నాడు. దొంగపట్టుబడ్డాడనే వార్త అగ్నిజ్వాలలా వ్యాపించింది. అశ్వపతి, సిద్ధి, వారి సహచరులు కథానాయకులైనారు.

భుల్లూకుణ్ణి న్యాయస్థానంలో అనుభవజ్ఞుడైన జస్టిస్ చిన్నప్పనాయకుడు విచారించాడు. ఒక నెలరోజులు విచారణ జరిగిన తరువాత జస్టిస్ చిన్నప్ప భుల్లుకుడికి మరణశిక్ష విధించాడు. భువనగిరి విముక్తమైంది.

భుల్లుకుడు తన కేసును ఉన్నత న్యాయస్థానానికి నివేదించుకొన్నాడు. ప్రభువు ప్రధానమంత్రిని ముఖ్య న్యాయనిర్ణేతగా నియోగించాడు. సిద్ధిశర్మ భుల్లుకుని శిక్ష అమలుపరిచే విషయం నివేదించాడు. అశ్వపతి, రామ్మల్, సుబ్బరాజు, ప్రభు, విట్టల్నాథ్, సువర్ణరాజు, చంద్రసేన్ – సాక్షులుగా హాజరైనారు. సిద్ధి పూర్తి వివరాలు అందజేశాడు. దాదాపు 45 మంది బాధితులు వచ్చి దొంగ నేరాలకు సంబంధించి వ్మాలాలు ఇచ్చారు. ప్రధాన న్యాయమూర్తి బుద్ధిశర్మ నిందితుడికి ఉరిశిక్ష ఖాయం చేశాడు. పాల్గుణమాసం ఏకాదశినాడు భుల్లూకుడి ఉరిశిక్ష జరగాలి. ప్రభువు దయకోసం భుల్లూకుడు ప్రాధేయపడ్డాడు. తక్షణం అతని ప్రార్థన తిరస్కృతమైంది. ఫాల్గుణ దశమినాడు భుల్లూకుడు భూపతివర్మ ప్రభువుకు తన మొర వినిపించదలచుకొన్నాడు.

ప్రభువు అతని మొర వినదలచాడు.

శాసనసభా మందిరం ప్రేక్షక జనంతో నిండిపోయింది.

తాళ్లతో కట్టివేయబడి ఉన్న భుల్లూకుడు ఒక ప్రక్కన నిలబడి ఉన్నాడు. నిటారుగా నిలబడి ఉన్నాడు. ఎత్తుగా, నల్లగా కొట్టవచ్చినట్లున్నాడు. కళ్ళు కూడా జ్యోతుల్లా వెలుగుతున్నాయి. అతని ముఖంలో ఎక్కడా భయ విషాదచ్ఛాయలు లేవు. నాయకుడులా

చేతులు కట్టుకొని ఉన్నాడు. వానికి కుడి ప్రక్కగా సిద్ధిశర్మ ఉన్నాడు. ఆ భయంకర చోరునికి మరొకప్రక్కన యువరాజున్నాడు. యువరాజు వెనుక పదిమంది వీరులున్నారు. ప్రభువైన భూపతివర్మ సాధుస్వరంతో దొంగను అడిగాడు. “నీ కేం కావాలి? దయచూపవలసిందంటూ నీవు చేసిన ప్రార్థన తిరస్కృతమైంది.” భుల్లుడుకు అన్నాడు “ప్రభూ! తమ దయను అర్థించటానికి నేనిక్కడకు మళ్లీ రాలేదు. నాది ఒక చివరి కోరిక ఉన్నది. అది తీర్చవలసిందిగా అర్థించుతున్నాను.” ప్రభువు అడిగాడు “భుల్లుకా! ఏమిటది?” భుల్లాకుడు చెప్పాడు, “దయగల ఓ రాజా! నేను మరణించబోయే ముందు నీ ముందు కవితాగానం చేయాలని ఉంద్మి ఇదే నా అభ్యర్థన, ప్రార్థన. న్యాయార్థినై పెట్టుకొనే అర్జీ.” సభలో ఉన్న అందరూ దిగ్భ్రాంతి చెందారు. దొంగ! కవిత్వం.

ప్రధానమంత్రి, ప్రభువూ చిరునవ్వులు నవ్వారు. రుద్రనాయకుడూ నవ్వాడు చిన్నగా. సువర్ణరాజూ నవ్వాడు మెల్లిగా. భుల్లుకుడూ నవ్వాడు. ప్రార్థన పూర్వకంగా చేతులు చాచాడు తలవంచి.

ప్రభువు అన్నాడు “అట్లాగే, భుల్లుకా! మేం సిద్ధమ్మి నువ్వు మొదలుపెట్టవచ్చు.’ సభ మొత్తం భుల్లాక కవితాగానాసక్తితో నిండిపోయి ఉంది. భుల్లాకుడు ముందుకు వచ్చాడు. చేతులు పైకెత్తి శరీరాన్ని లయాన్వితంగా తాళగతితో ఆడించటం మొదలుపెట్టాడు. అయితే తాళ్లతో బంధితుడై ఉండటంవల్ల కదలికలు కూడా కట్టుబడిలో ఉన్నాయి. అయితే ఈ కట్టుబడి కూడా మరొకవిధంగా చూడ ముచ్చటగానే ఉంది. సిద్ధిశర్మ అనుకొన్నాడు “ఆ భయంకర సరీసృపం ప్రాకేపాములా తయారై ఇప్పుడు నర్తించే బృహత్పాశంలా తయారైంది.”

భుల్లాకుడు స్పష్టమైన శ్రుతి మేళనగళంతో గ్రీకు వాద్యం పలికినట్లు పలకటం మొదలుపెట్టాడు. ఇప్పటి వరకు దొంగగా చెలామణి అయి, ప్రస్తుతం కవిగా కనిపించే భుల్లాకుడు ప్రభువైన భూపతివర్మ నుద్దేశించి ఈ క్రింది విధంగా కవితాగానం చేశాడు.

“భట్టి మరణించె, భాలు మరణించె,
భిక్కు మరణించె, భీషణుడును మరణించె.
భుల్లాకుడనైన నేనిప్పుడు మరణిస్తే
ఓ భూపతి ప్రభూ! నీవూ తప్పక మరణిస్తావు.”

అది వింటూ అందరూ నిశ్చేష్టులైనారు; కవి కొనసాగించాడు.

"మృత్యుదేవతైన యమునకూ ఉంది తర్కసహమైన ఆలోచన
భ, భా, భి, భీ, భు, భూ!
ఈ అక్షర క్రమంలోనే యముడూ వర్తిస్తాడ్సుమ్మ
అయినా నేను బ్రతికితే ప్రభూ! నీవూ బ్రతుకగలవు."

సభ అతా ఉవ్వెత్తుగా హాసగర్జనలు చేసింది. అశ్వపతి, అతని సహచరులు కరతాళధ్వనులు చేశారు. ప్రధానమంత్రి తన అరచేతిని పైకెత్తి తానూ మెల్లగా నవ్వాడు. సిద్ధి ఒక్కడే నిశ్శబ్దంగా ఉన్నాడు. అభినందన కోలాహలంలో ప్రభువూ చేరాడు.

అందరూ ఇప్పుడు ప్రభువు వంక చూస్తున్నారు. భుల్లూకుడు తన మోకాళ్ల మీద వంగి చేతులు మోడ్చి వేచి చూడసాగాడు. ప్రభువు ప్రధానివంక చూచాడు. వారిద్దరిమధ్య నిశ్శబ్ద సంభాషణ సాగింది. ప్రభువు నేత్రాలు తళుక్కుమన్నాయి.

భూపతివర్మ ప్రభువు అన్నాడు "అద్భుతం! భుల్లుకా! నీ కవితా నైపుణ్యం అద్భుతం. మాకు సంతోషానందాలు కలిగాయి. నీకు ఒక వరం ఇస్తున్నాం. నీ హాస్యచతురతకు ముగ్ధులమై అందుకు ఫలితంగా నీకు మరణశిక్షను రద్దుచేస్తున్నాం. నీవిప్పుడు స్వేచ్ఛాజీవివి.'

సభ కరతాళధ్వనులు చేసి వెంటనే నిశ్శబ్దమైంది. అందరూ అనుకొన్నారు "ఈ దొంగ మళ్లీ తన పూర్వవృత్తి ప్రారంభిస్తాడు, ప్రభువు ఇప్పుడు తీసుకున్న నిర్ణయం న్యాయమైందేనా?" సభాసదుల్ని భయం ఆవరించింది. వాళ్ళు భయావహంగా కనిపించారు.

సిద్ధి చిరునవ్వు నవ్వాడు. భుల్లూకుడు సుదీర్ఘ దరహాసం చేశాడ్సుమ్మ లేచి నిలబడ్డాడు. చేయెత్తి సాభినయంగా ప్రభువుకు నమస్కరించాడు. నిటారుగా నిలబడ్డాడు. ప్రధానమంత్రి చేసిన సంజ్ఞ ననుసరించి భుల్లుకుని బంధాలు విడివడ్డాయి. చేతులు స్వేచ్ఛగా గుండ్రగా తిప్పుకొన్నాడు. సల్ప దరహాసం చేశాడు. స్వపతివంక ప్రశ్నార్థకంగా చూచాడు. సిద్ధివంక, పదిమంది సహచరులవంక చూచాడు.

అతడు ప్రభువుపట్ల గౌరవసూచకంగా వినమ్రుడై అయిదడుగులు వెనుకకు వేశాడు. లేచి బయటకు వెళ్ళేందుకు వెనుదిరిగాడు. రెండడుగులు వేశాడు. "ఆగు!" అన్నాడు ప్రభువు, భూపతివర్మ ప్రభువు ఒక నిమిషం నిశ్శబ్దంగా భుల్లుకునివంక చూచాడు.

సభ అంతా పరమ నిశ్శబ్దంగా ఉంది. అదేపనిగా వేచి ఉండటం దుర్భరంగా ఉంది వారికి. రాజుకు, సిద్ధికి, ప్రధానికి అశ్వపతికి మాత్రం అట్లాలేదు. భుల్లుకుడికి మాత్రం అదొక విలక్షణమైన అనుభవం. చిట్టచివరకు ప్రభువు నిలబడి క్రిందికి వచ్చి భుల్లుకుడి ముందు నిలిచి అతనిభుజం మీద మృదువుగా చరిచాడు. భుల్లుకుడికి విద్యుత్తు సోకినట్లైంది. ప్రభువు దరహాసం చేశాడు. మధురంగా గానం చేశాడు. సక్రమంగా, ఆవేశపూరితంగా లయాన్వితంగా, ఉచ్ఛైస్స్వనంతో గానం చేశాడు. తాళబద్ధంగా చేతులు కదలించాడు. గానం చేసేటప్పుడు అతని కంఠధ్వని అద్భుత వేణునాదంవలె ఉంది. దయాపూర్ణమైన కంఠంతో ప్రభువు అన్నాడు "ప్రియభుల్లుకా!

భరతు డుదాత్తు; దుత్తమోత్తముడు!
భారవికవి అర్థగౌరవోదాత్తుడు!
భీమేశ్వరదేవుడు పరమదయాచిత్తుడు!
భీష్ముడు సత్యసంధుడు; మహోన్నతుడు!
భూపతినైన నేను నీవు పెట్టిన దయాపరీక్షలో కృతార్థుడను.
ఓ భుల్లుకా! నీవెందుకు కాలేవు నా పరీక్షలో కృతార్థుడవు?
భ, భా, భి, భీ, అందరూ ఉత్తములే
నీకు తెలుసు 'భూ' నాయకులూ ఉత్తములే
నడుమనున్న 'భు' నామకులూ ఉత్తములు కావాలి
ప్రియభుల్లుకా! సజ్జనుడవై ఈ జగత్తును సుఖమయం చెయ్;
ఉండు ఉత్తముడవై"

సభాసదులు, భుల్లూకుడు నిశ్చేష్టులైనారు. ఎట్లాగో తేరుకొని రాజకవి భూపతివర్మకు తామూ జయజయధ్వానాలు చేశారు. దొంగను పట్టుకొనేందుకు నియుక్తులైన పన్నెండుమంది సభ్యులు ప్రభువుచుట్టు మూగి ఆనందంతో ఆయనను తమ హస్తాల పైకెత్తి పట్టి అభినందించారు.

జయజయ ధ్వానాలు సాగుతూనే ఉన్నాయి. ప్రభువు ఆసద్దు కొంత అణగితే బాగుండు ననుకొన్నాడు. చేతులు పైకెత్తాడు. అంతే, అంతా నిశ్శబ్దం. అందరి ముఖాల్లో ఆనందం.

భుల్లూకుడు ప్రభువు దగ్గరకు వచ్చాడు. అతని నయనాలు అశ్రుపూర్ణములై ఉన్నాయి. ప్రభువు ముందు వినమ్రుడై అన్నాడు. "వందనాలు ప్రభూ! ఈ క్షణం నుండి నేను

ఉత్తముడుగా ఉత్తమోత్తముడుగా ఉండేందుకు ప్రయత్నిస్తాను. దొంగతనానికి శాశ్వతంగా వీడ్కోలు. సౌజన్యానికి స్వాగతం. దొంగతనాలవల్ల నాదగ్గర మిగిలి ఉన్న సొమ్మంతా తిరిగి ఇచ్చేస్తాను. అపహృత ధనంలో నాలుగోవంతు ఇప్పటికే గ్రామీణులు ఆటవికులు అయిన ప్రజలకు దానం చేశాను. మిగిలింది సొమ్ము కోల్పోయిన వారికి తిరిగి యిచ్చే ఏర్పాటు మీరు చేయవచ్చు."

అందరూ చప్పట్లు కొట్టారు.

పదవీ విరమణ చేసిన భుల్లుకచోరుడు అన్నాడు "ప్రభూ! ఇప్పుడు తాము చెప్పినట్లుగా నేను నడచుకొంటాను."

సిద్ధి - అశ్వపతి చెవిలో ఏదో చెప్పాడు. అశ్వపతివర్మ ప్రధానమంత్రి వంక సగౌరవంగా చూచి, తన తండ్రితో అన్నాడు "మహారాజా! సిద్ధి, నేను తమకు సవినయంగా ఒక సూచన చేయదలచాం, చౌర్య విద్యలో ఆరితేరిన భుల్లూకసింగు గారిని మన నేరపరిశోధక సంఘం సభ్యుడుగా ఆహ్వానించడానికి సిద్ధంగానే ఉన్నాం. ప్రధానమంత్రి తల అనుకూలంగానే ఊపాడు. సభ ఎడతెగకుండా ఆనందంతో ఊగిపోయింది. భుల్లూకుడు అందరికీ అభివాదం చేశాడు.

అతడు నేరపరిశోధక సంఘం దగ్గరకు వెళ్ళి సంఘాధికారి రామ్మూల్కు నమస్కరించాడు. అక్కడి నుంచి సుబ్బరాజు దగ్గరకు వెళ్ళి అతని కౌగిలించుకొని ముద్దాడాడు. సుబ్బరాజు కూడా భుల్లూకుణ్ణి కౌగిలించుకొని "ముద్దుకు ముద్దు గాటుకు గాటు" అన్నాడు. "ఇచ్చి పుచ్చుకో - కుక్కకాటుకు చెప్పుదెబ్బ కారాదు" అన్నాడు సిద్ధి.

నేర పరిశోధక శాఖ నూతన సభ్యుడితో కూడా ప్రభువు ముందు నిలిచి ప్రణామం చేసింది.

భువనగిరి సుఖంగా నిట్టూర్పు విడిచింది.

***ఆశించని దయ అద్భుత పరిమాణం తెస్తుంది.***
***కొట్టి కొట్టించుకోవటంకంటె ఇచ్చిపుచ్చుకోవటం మేలు.***
***సృజనశక్తి ఉపద్రవాల్ని అధిగమిస్తుంది.***




నీ వడిగేది ముఖ్యమైందే.
అయితే నీ వడిగే తీరు అంతకంటె ముఖ్యమైంది.

# 86. జయాపజయాలు - మత గురువు, ప్రార్థన

ముంబైలో ఉన్న మాహిమ్ చర్చికి ఆదివారంనాడు మహాజనం వెళుతున్నారు. మతగురువైన ఫాదర్ ఫిలిప్స్ "పర్వతం మీది ధర్మోపన్యాసం (Sermon on the Mount)" గూర్చి ప్రసంగిస్తున్నాడు.

జార్జి, టోని – చర్చి ప్రక్కవైపుగా ఉన్న ద్వారం వద్ద నిలిచి ధూమపానం చేస్తున్నారు. ధర్మోపన్యాసంలోని భాగంగా మతగురువు "అడగండి; అది మీకు అందుతుంది" అని చెప్పాడు. జార్జి టోనీని అడిగాడు "జనం వెళుతున్నారు లోపలికి; గురువుగార్ని "మేము లోపలికి వచ్చి పొగపీల్చవచ్చునా?" అని అడుగుదాం; "అడగండి, ఇస్తాం" అన్నాడు కదా! అడుగుదాం టోనీ అన్నాడు. "మంచి ఆలోచన; నీవు వెళ్లి అడుగవచ్చుగదా?" జార్జి లోపలికి వెళ్ళాడు. గురువు దగ్గరకు వెళ్ళి చిన్న గొంతుతో అడిగాడు. గురువు కళ్ళెర్రచేసి, తల అడ్డంగా త్రిప్పి ఏదో చెప్పాడు. జార్జి తిరిగి వచ్చాడు.

"వీల్లేదు అన్నాడు" అని చెప్పాడు జార్జి టోనీతో. టోనీ అడిగాడు "అసలు నీవాయనను ఏం అడిగావు?" జార్జి చెప్పాడు "గురుదేవా! ప్రార్థన చేస్తూ పొగ త్రాగవచ్చా మేం?" అని అడిగాను. ఆయన మొగమాటంలేకుండా "వీల్లేదు" అని అన్నాడు. నేను తిగిరి వచ్చాను.

"అయితే కొంచెం ఆగు; నే నడుగుతాను" అంటూ టోనీ చిరునవ్వుతో లోపలికి వెళ్ళాడు.

చిరునవ్వుతోనే గురుదేవుణ్ణి అడిగాడు. గురుదేవుడు సెలవివారనవ్వి టోనీకి ఏదో జవాబు చెప్పాడు.

టోనీ 'ఫాదర్ ఫిలిప్స్'తో కరచానలం చేసివచ్చాడు. అతడు సంతోషంగానే ఉన్నాడు.

జార్జి ఆతురతతో "ఏమైంది? ఏమైంది?" అని అడిగాడు టోనీని. "ఫాదర్ అంగీకరించాడు" అని చెప్పాడు టోనీ. "ఇంతకు నీ వే మడిగావు?" అన్నాడు.

జార్జి. టోనీ జార్జికి దగ్గరగా శిరస్సువంచి చెప్పాడు. "నేను ఫాదర్ని అడిగాన్మ్మ ఫాదర్ ! మేము పొగత్రాగుతూ వుండగా ప్రార్థన చేయవచ్చునా? అన్మి" ఫాదర్ తన గుప్పిళ్లు తెరచి, హాయిగా చిరునవ్వు నవ్వుతూ మర్యాదగా, మన్ననగా అన్నాడు. "ఔను


నీవు ఏ వేళనైనా ప్రార్థన చేయవచ్చు!" నేను ఫాదర్కు అభివందనం చేసి వెనక్కు తిరిగివచ్చాను.

జార్జి దిగ్భ్రాంతి చెందాడు ఆశ్చర్యంతో.

***నీవు అడిగేతీరును బట్టి***
***అందుకొనే సౌకర్యం కలుగుతుంది.***
***నీ వడిగేది ముఖ్యమే. అయితే – అడిగే తీరు ఎట్లా ఉన్న దనేది ముఖ్యం.***

# 87. అడిగి తీసుకో - అదే గురు ప్రబోధం

మాహిమ్ చర్చిలోని ఫాదర్ ఫిలిప్స్ మరొకసారి చెప్పాడు "అడుగు! తీసుకోగలవు." "అడుగు, అడుగు, అడగటమనేది అద్భుత సందర్భం. అడిగినప్పుడు నీవు బాలుడవౌతావు. బాల్యం అడుగుతుంది. యౌవనం తీసుకొంటుంది. ప్రౌఢత్వం పంచుకొంటుంది. వార్ధకం దానం చేస్తుంది.



"చేయిచాచి అడిగినప్పుడు నీవు బిడ్డడవౌతావు"
"అడుగకుండా తీసుకొన్నప్పుడు పడుచువాడ వౌతావు
పరులతో పంచి తీసుకొన్నప్పుడు పెద్దవౌతావు
నీవు ఉదారంగా ఇచ్చినప్పుడు వృద్ధుడవే అవుతావు."

"అడగటంలో తప్పులేద్మ్మ అది బిడ్డని పవిత్రతకు నిదర్శనం. పరులతో పంచి పుచ్చుకోవటంలో కూడా తప్పులేదు. అది పెద్దరికపు పరిణతికి గుర్తు. దానం చెయ్యటంలోను తప్పులేదు. అందులో వృద్ధపితామహుని ఔదార్యం గోచరిస్తుంది. తానే తీసుకోవటంలోనే ఉంది సమస్య. అది యౌవనపు వెర్రి సాహసాన్ని సూచిస్తుంది." ఫాదర్ ఫిలిప్స్ చెపుతూనే ఉన్నాడు "ఆశ్చర్యపడే బాలకుడు, అటు ఇటు నడిచే పడుచువాడు, విజయశీలుడైన ప్రౌఢుడు, వివేకశాలి అయిన వృద్ధుడు అందరూ నీలోనే ఉన్నారు."

"యాచనలో ఆశ్చర్యంతో ఎదురుచూస్తావు. తీసుకొని చేతికి అందిన తరువాత విలువల నుంచి దూరమౌతుంటావు. పరులతో పంచుకోగలిగినప్పుడు వారి సహృదయతను పొందుతావు. నీవు ఉదారంగా ఇవ్వగలిగినప్పుడు సమైక్య వివేకాన్ని ప్రతిబింబించగలవు."

"యాచనలో చేయి చాచటం తప్పదు. తీసుకొన్నప్పుడు చేయి వెనక్కు తీసుకొంటావు. నలుగురితో పంచుకోగలిగినప్పుడు వారితో చేతులు కలుపుకో గలుగుతావు. దానం చేసేటప్పుడు పుచ్చుకొనేవాని చేతిలో నీ చేయి పెడతావు."

"అడుగు, పంచుకో, ఇవ్వు - తీసుకోవద్దు. అప్పుడే నీవు పవిత్రుడవౌతావు, పరిణతుడవౌతావు, ఉదారుడవౌతావు - అహంభావ మనేది ఉండదు."

"ఆమెన్! తథాస్తు" అని ఫాదర్ ఫిలిప్స్ పలకగానే భక్తులందరు ప్రార్థనలో మునిగి కరుణార్థులైనారు.

వారి మీద భగవత్కరుణ జలజలా కురిసింది.

***అడుగు, పంచుకో, ఇవ్వు. తీసుకోవటం మానివేయి.***

# 88. పరులను గౌరవించు - అదే మహమ్మద్, మోసెన్ ప్రబోధం

యూదులు, క్రైస్తవులు, మహమ్మదీయులు ముగ్గురు ఆత్మీయులే. యూదుల మతమైన 'జూడాయిజం' నుంచే క్రైస్తవం ప్రభవించింది. బైబిల్ లోని ప్రాచీన భాగం యూదుమతానికి చెందిందే. బైబిల్లోని ఆధునిక విభాగం (New Testament) జీసస్ క్రీస్తు, ఇతర ప్రవక్తల దివ్య సూక్తులతో కూడి ఉంది.

మహమ్మద్ ప్రవక్త యూదుమతం, క్రైస్తవమతం సందేశాలను అంగీకరించి, ఖురాన్ మాత్రమే భగవంతుని చరమసందేశమని ప్రవచించాడు.

యూదులకు–మోసెస్ భగవత్సందేశాన్నందించినవాడు. క్రైస్తవులకు జీసస్ అంతకంటే గొప్ప సందేశవాహకుడు. మహమ్మదీయులకు మహమ్మద్ ప్రవక్త సర్వోత్తమ సందేశవాహకుడు.

ఒక రోజున ఒక ముస్లిమ్ భక్తుడు తనకు సన్నిహితుడైన యూదుతో మాట్లాడుతున్నాడు. ముస్లిమ్ అన్నాడు "భగవంతుడు ప్రజలందరిలోకి ఉత్తమత్వాన్ని మహమ్మద్ ప్రవక్తకే ఇచ్చాడు." యూదుమతస్థుడన్నాడు "అటువంటి ఉత్తమత్వాన్ని భగవంతుడు మోసెస్కు మాత్రమే ఇచ్చాడు." వెంటనే ముస్లిమ్ మతస్థుడు చేయెత్తి యూదు మతస్థుడికి ఒక్కటిచ్చాడ్ను అంతేకాదు అతడు మహమ్మద్ ప్రవక్త దగ్గరకు వెళ్ళి జరిగినదంతా చెప్పాడు. ప్రవక్త అన్నాడు "నాకు మోసెస్ కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవద్దు ఎందుకంటే పునరుత్థాన సమయంలో ప్రజలంతా స్పృహ కోల్పోతారు. నేనూ స్పృహ కోల్పోతాను. అయితే అందరికంటే ముందు నాకు స్పృహ వస్తుంది. అంతేకాద్ను భగవత్సింహాసనం దగ్గర మోసెస్ నిలబడి ఉండటం చూస్తాను. సింహాసనమును చేత్తో స్పృశిస్తూ ఉంటాడు. అయితే మోసెస్ కూడా స్పృహకోల్పోయి తిరిగి తెలివి తెచ్చుకొన్నాడేమో నాకు తెలియదు. అల్లా అతన్ని ఆ ప్రమాదం నుండి పరిహరించాడేమో!"

ప్రవక్తకు మోసెస్ పట్ల ఉన్న గౌరవాన్ని ముస్లిం గుర్తించాడు.

అయితే కథ ఇంకా ముగియలేదు.

ముస్లిమ్ యూదుమతస్థుడి దగ్గరకు వెళ్ళి, అంతా వివరించి చెప్పి, ప్రవక్త చెప్పింది కూడా తెలియజేసి, తన తప్పిదాన్ని మన్నించవలసిందిగా యూదుమతస్థుని క్షమాభిక్ష


భగవంతుడు మోసెస్‌కు
అందరికంటె ఆధిక్యం
ప్రసాదించాడు
భగవంతుడు మహమ్మదుకు
అందరికంటె ఆధిక్యం
ప్రసాదించాడు


కోరాడు. యూదు అతన్ని కౌగిలించుకొని చెప్పాడు "మనం కలిసి ప్రార్థన చేద్దాం." అట్లాగే వారు కలిసి ప్రార్థన చేశారు. ముస్లిం వెళ్లిపోయాడు. యూదు తన కన్నులు మూసుకొని అన్నాడు "మహా సందేశవాహకుడవైన మోసెస్ ప్రభూ! మహమ్మద్ ప్రవక్త తనంతతాను తనకంటే నీవు గొప్పవాడవని చెప్పాడ్ను అద్భుతంగా ఉంది." శూన్యగగనం నుండి ఒక ప్రగాఢ కంఠం వినిపించింది. "కాదు, కాదు, కాదు. మహమ్మద్ ప్రవక్త – అందరు ప్రవక్తల స్వరూపమే. మనమంతా ఆ భగవంతుని కంఠ నాదాలమే. ఒక్కొక్క కంఠనాదం ఒక్కొక్క అందాన్ని విరజిమ్ముతుంది. నిజమైన ప్రవక్తలు లోకంలోని ప్రవక్తలందరు తామే అని గుర్తించగలరు. నేనే మహమ్మద్ను మహమ్మదే నేను.

యూదుమతస్థుడు మహమ్మదు ముందుకు వెళ్ళి సాష్టాంగపడ్డాడు. మహమ్మద్ ఆప్యాయంగా అన్నాడు "బిడ్డా! లే."

యూదు తల పైకెత్తి చూడగా, తన యెదుట మోసెస్ కనిపించాడు.

ప్రపంచం ప్రకాశపూర్ణమై కనిపించింది.

***గురువులు ఇతర గురువుల్ని గౌరవిస్తారు.***
***ఇతరుల గొప్పతనం చూచినప్పుడు – అతడు దివ్యపథంలో ఉన్నాడన్నమాట.***
***నిజమైన ప్రవక్తలు ప్రవక్తలందర్లో తమను చూడగలుగుతారు.***


ప్రశ్నలన్నీ భగవంతుని
సన్నిధికి తీసుకువెళ్ళేవే.
జవాబు లన్నీ
నరుని దగ్గరకు తీసుకువెళ్ళేవే
ఇదే నరనారాయణీయం

# 89. ప్రశ్నోత్తరాలు - నరుడు, నారాయణుడు)

నరుని ప్రశ్న 1) నీ వెవరు?

నారాయణుని జవాబు : నీవే నేను

ప్ర 2) నీ వేం చేస్తున్నావ్?

జ : నీవు చేస్తున్న దానికి నేను ప్రత్యక్ష సాక్షిని

ప్ర 3) నీ వుండే దెక్కడ?

జ : నీతోనే

ప్ర 4) నీ పని ఎప్పుడు పూర్తి చేస్తావు?

జ : నీవు పరిపూర్ణత సాధిస్తే నాపని పూర్తయినట్లే

ప్ర 5) బాగున్నావా?

జ : నీవు బాగుంటే బాగున్నట్లే బాగుండకపోతే బాగా లేనట్లే

ప్ర 6) ఏమిటీ ఇదంతా?

జ : ఇది నా అభివృద్ధి పద్ధతి. నీవే నా అభివృద్ధి.

***ప్రశ్నలన్నీ***
***భగవతుని సన్నిధికి తీసుకువెళ్ళేవే.***
***జవాబులన్నీ***
***నరునిదగ్గరకు తీసుకువెళ్ళేవే. ఇదే నరనారాయణీయం.***




జాతి భేదంతో నిమిత్తం లేకుండా
విశిష్ట ప్రేమ విశ్వవ్యాప్తంగా ఉంటుంది.

# 90. సత్కర్మ ఫలాలు - యాత్రికుడు, వృక్షం

ప్రయాణం పూర్తిచేసుకొని ఒక యాత్రికుడు ఇంటికి తిరిగివస్తున్నాడు. షిర్డిలో ఒక నెల ఉండి, తిరిగి యింటికి వస్తున్నాడు. కాలినడకన వస్తున్నాడు. ఐదేళ్ల కొకసారి స్వస్థలమైన అహమ్మదాబాద్ నుండి షిర్డికి కాలినడకన వెళ్ళి తిరిగి అక్కడి నుండి స్వస్థలానికి కాలినడకనే వస్తానని వ్రతదీక్ష పూనినాడు. ప్రస్తుతం అతడు చేస్తున్నది నాలుగవ యాత్ర.

ఆరోజు ఎండ తీవ్రంగా ఉంది. భోజనం ముగించాడు. గతరాత్రి భోజనం చేశాడు. అప్పుడు మధ్యాహ్నం 3 గం॥ అయింది. పైగా మండు వేసవి. మంచినీళ్ళ సీసా కాళీ అయింది. అతడు జలగాం ప్రాంతంలో ఉన్నాడు. గొంతుతడి ఆరిపోతున్నది. ఆకలి దహించివేస్తున్నది. అలసిసొలసి ఉన్నాడు. పైన చండభానుడు. వీథికి అవతలివైపున, హఠాత్తుగా అత డొక మామిడిచెట్టును చూచాడు. వీథి దాటి గబగబా చెట్టుదగ్గరకు పోయి చల్లని చెట్టు నీడన వాలిపోయాడు. కడుపులో ఆకలిమంట. నాలుక తడారిపోయింది.

అనుకోకుండా అతని ఒడిలో ఒక పండు రాలింది. వెంటనే దాన్ని శుభ్రంగా చేతితో తుడిచి కొరికి తినటం మొదలుపెట్టాడు. మామిడి రసం ముక్కలు తియ్యగా ఉన్నాయి. ఆకలి కొంచెం సర్దుమణిగింది. దప్పికకూడా కాస్త తగ్గింది. శక్తి కొంచెం పుంజుకుంటున్నది. ఉత్సాహం వస్తున్నది.

మరో మామిడిపండు ఆరగిస్తే బాగుండుననిపించింది. ఆశ్చర్యం! అతని ఒళ్ళో మరొక మామిడిపండు రాలిపడింది. "భగవత్కృప అని అనుకొన్నాడు. అంతలోనే పైనుండి ఒక గొంతు వినిపించింది "నీకు నమస్కారం." యాత్రికుడికి ఆశ్చర్యం కలిగించింది. "ఎవ రామాట్లాడింది?" అన్నాడు. పై నుండి స్పష్టమైన గొంతు వినిపించింది. "ఈ నేల మీద పదేళ్ల క్రిందట నీవు పాతిన మామిడి టెంక నుండి పెరిగిన మహావృక్షాన్ని." యాత్రికుడికి జ్ఞప్తి వచ్చింది. "ఔను." ఇదే దారిలో అతడు షిర్డీ వెళుతూ ఒక సాయంకాలం ఒక రాతిమీద కూర్చుండి తన సంచిలోని మామిడిపండు తీసుకొని తిన్నాడు, తిన్న తరువాత టెంకె పారవేయబోతూ ఒక ఆలోచన వచ్చి ఆగాడు. మంచి ఆలోచన – నేల కొంచెం త్రవ్వి మామిడి టెంక భూమిలో పాతిపెట్టాడు. పాతిపెట్టబోయేముందు టెంకె చుట్టూ మామిడిపండు పైతోలు కప్పి ఉంచాడు. భద్రంగా

నేలలో పాతిపెట్టాడు. తన ఫ్లాస్కులో ఉన్న నీళ్లు అందులో పోసి తన దారిన తాను వెళ్ళాడు. ఈవేళ ఆ టెంకే ఇంత పెద్ద వృక్షమై తన ప్రాణం కాపాడింది.

యాత్రికుడు నిలబడ్డాడ్ష్మ వృక్ష కాండానికి సన్నిహితంగా వెళ్ళాడు. కాండాన్ని కౌగిలించుకొన్నాడు. వృక్షం ఆనందతుందిలమైంది. భక్త యాత్రికుని దేహంలో విద్యుద్వేగంతో ఆనంద ముప్పొగింది. అతడన్నాడు "అద్భుతం! అద్భుతం!" అత డా చెట్టు కుదుట్లో ఓ క్షణం కూర్చొని – ఒక తండ్రి ఉన్నత స్థితికి వచ్చిన తన కుమారుణ్ణి పరిశీలనగా చూచే విధంగా ఆ చెట్టును చూచాడు. అతనికి అమిత తృప్తి అనుభూతమైంది. మరొక మామిడిపండుతో పనిలేని పరిస్థితి ఏర్పడింది.

కాని లేచి నిలబడ్డాడు; రెండో పండు తీసుకొన్నాడు. తాను ఆకలితో తిన్న మొదటి మామిడిపండు టెంక, రెండో పండు తన సంచిలో వేసుకొన్నాడు. "ఈ టెంక తీసుకువెళ్ళి మా యింటి ఆవరణలో పాతిపెట్టుకొంటాను" అని అనుకొంటూ చెట్టుకు నమస్కరించాడు. అతని నమస్సు లందుకొన్న మామిడిచెట్టు మహానందం పొందింది. ఆ దివ్య వృక్షం తన తండ్రిపై పత్రాంజలి సమర్పించింది.

జీవితంలోని ఆత్మజ్ఞాన స్పందన అటు చూత వృక్షంలోను, ఇటు జీవన యాత్రికుడిలోను సారూప్యసానుభూతి స్పందనతో బ్రహ్మానందస్ఫూర్తిని కలిగించింది.

***నీవు చేసిన మంచిపనుల ఫలితాలు నీకోసం ఎదురుచూస్తుంటాయి.***
***బీజావాపనాన్ని బట్టే ఫలసిద్ధి.***
***జాతిభేదంతో నిమిత్తం లేకుండానే విశిష్ట ప్రేమ విశ్వవ్యాప్తంగా ఉంటుంది.***

# 91. ప్రాధాన్య వివక్ష, పరమానందం - స్వామి సత్యానంద, శాన్‌ఫ్రాన్సిస్కో యువకుడు

స్వామి సత్యానందసరస్వతి దరహాసం చేశాడు. స్వామి ఆత్మవివేకంతో విలువలకు మాత్రమే ప్రాధాన్యమిస్తూ, నీతినియమాలకు, సిద్ధాంతాలకు జీవితంలోను, సమాజంలోను ప్రాముఖ్యమిస్తూ ప్రపంచంలోని అనేక మతాల అధ్యాత్మిక మార్గాలను విశదీకరించిన ప్రాజ్ఞుడు. ఆయన ఇప్పుడు అమెరికాలోని వాషింగ్టన్, షికాగోలకు వెళుతున్నాడు. 1893లో స్వామి వివేకానందుడు షికాగోలో చేసిన అమోఘ ప్రసంగ శతవార్షికోత్సవాన్ని 2000 దార్శనిక సదస్సు (Vision 2000 Conference) నిర్వహిస్తున్న సందర్భంగా వెళుతున్నాడు. సత్యానందస్వామి ప్రవచనం వాషింగ్టన్ వాసుల్లో 10,000 మందిని, షికాగోవాసుల్లో 3,000 మందిని అమెరికా వాసులుగా ఉన్న భారతీయుల్లోని అసంఖ్యాకుల్ని ఎంతగానో ప్రోత్సాహపరిచింది.

స్వామీజీ ప్రసంగం అంతరవగాహనకు స్పష్టతకు సుప్రసిద్ధం. క్లిష్ట సమస్యలను, ఆలోచనాత్మకమైన అన్యోన్య ప్రేమాదరాన్వేషణతో మహాజనానికి సుగమం చేసే శక్తి కలది. అందువల్లనే అనుభవజ్ఞులైన భారతీయులు, అమెరికాలో కృతార్థులై ఉన్నవారు స్వామీజీని శాన్ఫ్రాన్సిస్కోకు అహ్వానించారు. తమ ప్రాంతంలో ఉన్న యువకుల్ని ప్రబోధించవలసిందిగా అభ్యర్థించారు.

అమెరికాకు తరలివెళ్ళిన భారతీయులు స్వయంకృషితో చురుకుగా పనిచేసి భారతదేశానికి తమవల్ల పేరుప్రతిష్ఠలు వచ్చేట్లు చేశారు. అవసరమైనంత మేర చక్కగా సర్దుబాట్లు చేసుకొంటూ, గ్రహించవలసినవి విజయవంతంగా గ్రహిస్తూ ఆదర్శోత్సాహంతో అమెరికాలో గడుపగలుగుతున్నారు.

అమెరికా వెళ్ళిన తొలితరం భారతీయులు తమ జీవితంలో ఎంతో అభ్యుదయం సాధించారు. ఇప్పుడు యువతరంగా ఉన్నవారి సంతానం ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు.

పాశ్చాత్య సంస్కృతి ఆధునిక వ్యవసాయం వంటిది. తక్షణ ఫలితాలు ఆశించే పద్ధతి. భూమిలో విత్తనాలు నాటుతావు. ఋతువు మారే సరికి ధాన్యం చేతి కందుతుంది. సంవత్సరం తరువాత సంవత్సరం దీనినే మళ్లీ మళ్లీ అనుసరిస్తూ ఎక్కువ పంట పండేట్లు


నాయనా రాకేష్! ప్రతి దశలోను మానవునకు ఎదురుపడే అభిమాన విషయాలు రెండుంటాయి. ఒకటి ప్రేయస్సు, ఇంకొకటి శ్రేయస్సు.
ఏదైనా ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా మనం కోరుకొనేది - సంభోగసుఖంతో సహా - ఎందుకు అనుభవించి ఆనందించకూడదు?
ఆశ చంపుకో అవసరాలు తీర్చుకో

చేయి. పెట్టుబడిపై వచ్చే ఫలితం ప్రధానసూత్రం పాశ్చాత్య సాంకేతిక సంస్కృతి ఇదే. ప్రాచ్య సంస్కృతి తోటపనివంటిది. అంటే ఉద్యానవనకృషి. అంటే నేలలో మామిడి టెంక నాటగానే సరిపోదు. టెంక మొక్కె పెరిగేదాకా దాన్ని పోషిస్తూనే ఉండాలి. చెట్టయ్యే దాకా సంరక్షణ చెయ్యాలి. వెంటనే కాయలు పండ్లు లభించవు. చెట్టు కాపుకు రాగానే కాయలు పండ్లు వస్తాయి. ఇప్పుడు ఎక్కువ శ్రమ చెయ్యనక్కరలేదు. మళ్లీ విత్తులు నాటనక్కరలేదు. ఏడాది తరువాత దానంతటదే పండ్లు అందిస్తూ పరిసర ప్రాంతమంతటినీ ఉద్యానవనంగా మారుస్తుంది.

తక్షణ కృషి, అనంత సహనం పాశ్చాత్య ప్రాచ్య పద్ధతుల్లో సన్నిహిత ఫలం, సుదూర ఫలం సక్రమంగా అందజేస్తాయి.

శాన్ ఫ్రాన్సిస్కో సమాచార సాంకేతిక దేశం (I.T. Country). సమాచార సాంకేతిక విజ్ఞానం తీవ్రమైన పోటీని ఎదుర్కొంటూ ఉంటుంది. ఫలితాలు పద్ధతులు నిత్య పరిణామానికి లోనౌతుంటారు. వీరి చికాకును చిరాకును తొలగించటానికే స్వామీజీని శాన్ఫ్రాన్సిస్కోకు ఆహ్వానించారు. సుమారు 80 మంది యువతీ యువకలోకం సమావేశానికి హాజరైంది. ఆ యువతీ యువకుల్ని చూడగానే స్వామీజీకి కొంచెం దిగ్భ్రాంతి కలిగింది. వారి వేష భాషాలంకరణలు, వారు కూర్చునే పద్ధతి, నిలుచుండే పద్ధతి, అమెరికా యాసతో మాట్లాడే ఇంగ్లీషు అన్ని విభిన్నంగా ఉండి వారసలు భారతీయులు కారేమో అనే భావన కలిగించాయి స్వామీజీకి. అయితే వారి ముఖాల్లోని వెలుగు, సంభాషణల్లోని పరిణామ సౌలభ్యం, కన్నుల్లోని వెన్నెల వెలుగులు – స్వామీజీ హృదయాన్ని వాత్సల్యనిర్భరం చేశాయి. స్వామి వేదాలనుగూర్చి, ఉపనిషత్తులనుగూర్చి, ఆత్మ యొక్క అనంత శక్తినిగూర్చి, లక్షణంగూర్చి ప్రతి మానవునిలో ఉండే దివ్యత్వ లక్షణం గూర్చి ప్రసంగించాడు. భక్తి, కర్మ, జ్ఞాన, ధ్యాన చతుష్కంగూర్చి కూడా వివరించాడు. ప్రసంగం పరిసమాప్తమయ్యేసరికి సమావేశ మందిరమంతా సిద్ధాంతాల విలువలతో సుప్రకంపితమైపోయింది.

ఇప్పుడిక ప్రశ్నోత్తరాల సమయం.

పొడవైన జుట్టుతో, ఒక చెవికి పోగుతో ఉన్న ఒక చురుకైన యువకుడు లేచి అమెరికా యాసతో ఇంగ్లీషులో అన్నాడు "స్వామీజీ! నా పేరు మరుపాక రాకీ. అద్భుతమైన

మీ ప్రసంగానికి అభివందనాలు. తమర్ని నేనొక ప్రశ్న అడగవచ్చునా?" స్వామీజీ "తప్పక, అలాగే కొనసాగించు" అన్నాడు ప్రేమతో. రాకీ అడిగాడు "స్వామీజీ! మానవుడు గొప్ప పురోగమనం చేశాడు. చంద్రుడిమీద కాలుమోపాడు. ప్రపంచమంతటినీ సన్నిహితం చేసేందుకు "సెల్ఫోన్" కనిపెట్టాడు. వేదాలు, ఉపనిషత్తులు, భారతీయ ప్రాచీన కృతులు ఒక చిన్న 'చిప్' (%ుసీరిచీ%)లో అమర్చగలిగాడు. మానవజాతి ప్రకృతినే పాలించగలుగుతున్నది. జీవశాస్త్రం (%ఔరిళిశిలిబీనీ%) జీవ లోక స్వభావాన్నే మార్చి నూతన జీవుల్ని సృష్టించే మార్గంలో ఉంది. మనిషి తాను లక్షించింది చేయగలడు." ఈమాట చెప్పి మరుపాక ఓ క్షణం ఆగాడు. కుండ బ్రద్దలు కొట్టినట్లు అతడు చెప్పేదంతా అందరు వింటున్నారు. స్వామీజి తలపంకించాడు. రాకీ మళ్లీ మొదలుపెట్టాడు. "స్వామీజీ! మనిషి తాను కోరింది క్షణాలమీద సాధించగలుగుతున్నాడు. ప్రపంచం అతని అరచేతిలో ఉంది. అటువంటప్పుడు అతడు ఏది, ఎక్కడ, ఎప్పుడు సుఖం అందించాలనుకుంటే అది, అక్కడ, అప్పుడు అతనికి సుఖం అందించలేదా? రతి సుఖంతో సహా."

యువకులంతా రాకీ పలికిన ఈ మాటలు స్వామీజీని దిగ్భ్రాంతుణ్ణి చేస్తా'యనుకొన్నారు. కాన స్వామీజీ చిరునవ్వు మాత్రమే నవ్వాడు.

సమావిష్టులైన యువకుల్ని అందర్నీ చూచాడు స్వామి. ఆ యువలోక ముఖ మండలిలో రాకీ ప్రశ్న ప్రతిబింబిస్తూనే ఉంది. స్వామీజీ రాకీవంక చూచి అన్నాడు. "రాకీ! ఇంతకూ నీ అసలు పేరేమిటి?" ఇది రాకీ ఊహించిన ప్రశ్న కాదు. రాకీ చిన్న గొంతుతో "రాకేష్" అన్నాడు. స్వామీజీ అన్నాడు "రాకేష్! నీ ప్రశ్న చాలా ముఖ్యమైంది. అత్యవసరమైంది. ఇది ఒక్క అమెరికా యువలోకానికి మేత్రమేకాదు. భారతదేశంలో సర్వయువలోకానికి సంబంధించింది. మనం ఏది కోరితే, ఎక్కడ కోరితే, ఎప్పుడు కోరితే దాన్ని అక్కడ అప్పుడు ఎందుకు పొందలేమన్నది చాలా కీలకమైన ప్రశ్న."

"ప్రియమైన రాకేష్! ప్రతిదశలోనూ మానవలోకాన్ని రెండు అభిమతాలు ఎందుర్కొంటున్నాయి ఒకటి ప్రియమైనది. ఇంకొకటి అభిలషించతగింది. వీటినే "ప్రేయస్సు," "శ్రేయస్సు" అంటారు. ప్రియమైనది మనం మనసా కోరి, వాంఛించి, ఇంద్రియ శరీర చిత్తముల స్థాయిలో సుఖంపొందేది. ఇక అభిలషించదగిందంటే ఆధ్యాత్మికస్థాయిలో సవ్యమైందీ్మ మంచిదైనదీ సర్వాంగీణమైన సంతోషాన్ని కలిగిస్తూ ధర్మబద్ధమైందన్నమాట." స్వామీజీ చెపుతూనే ఉన్నాడు "ప్రియమైన బాలబాలికలారా!

ఇంద్రియసుఖాన్నిచ్చేది మొదట్లో మధురంగా ఉండి చివర్లో చేదుగా ఉంటుంది. ముందు అమృతంలా ఉండి చివర వెగటు పుట్టిస్తుంది. అభిలషణీయమైంది అట్లాకాదు. ముందు చేదుపుట్టించి, చివరకు సహజమధురంగా ఉంటుంది. ముందు చేదుమందులా అనిపించినా, చివరకు అమృతరసానందాన్నిస్తుంది."

అందరు తదేక దీక్షతో వింటున్నారు. వాళ్ల ఆననాలలోను, ఆలోచనల్లోను, అవగాహన ప్రకాశించసాగింది. సత్యానందజీ ప్రేమాదర ప్రబోధాత్మకంగా "ప్రియమైన రాకేష్! మానవజాతి ముందు ప్రత్యక్షమయ్యేవి – కోరికలు, అవసరాలు. అన్నవస్త్రాలు, ఇల్లు, విద్యా గౌరవాధ్యయనాలు, ఉత్తమ జీవితస్థాయి, ఇతరమైన అమూల్య సమీకరణలు అవసరాల క్రిందకు వస్తాయి. ఈ అవసరాలు తీర్చుకోక తప్పదు. ఇక కోరిక లంటారా? అవి మన వాంఛలను ఆశ్రయించుకొని ఉంటాయి. వాటికి సంపూర్ణ తృప్తి కలిగించటం అసాధ్యం. కొన్ని కోరికల్ని తీర్చుకోగానే క్రొత్తవి పుట్టుకొస్తూనే ఉంటాయి.

"సర్వజీవుల అవసరాలను తీర్చగలిగే ద్రవ్యోత్పత్తి, సాధనాలు భూమాతకున్నాయి. కాని కోరికలను తీర్చగలిగే శక్తి కొంతవరకే పరిమితం.

"అవసరాలపై ఆధారపడిన అలవాట్లు సంభావ్య, సామర్థ్య, సార్థక్య, సుదూరానందానికి దారితీస్తాయి. కోరికలపై ఆధారపడ్డ అలవాట్లు అసంభావ్య, అసామర్థ్య, నిరర్థక, వ్యర్థ లక్షణాలతో అల్పసంతోషానికీ, అధిక దుఃఖానికీ దారితీస్తాయి.

"మనం ఇష్టపడవలసినవి రెండే. వ్యర్థమైన, అసమర్థమైన దుఃఖభాజనమైన కోరికల దారి ఒకటి. దర్శనీయమై, పొదుపరితనంతో కూడి, ఆనందాత్మకమైన అవసరాల దారి ఇంకొకటి."

"కోరికలు సుఖకరం కావచ్చు. అవసరాలు మాత్రం అభిలషించదగినవి. ఆత్మీయులైన బిడ్డలారా! పిన్నలారా? మీరేది కోరుకొంటారు? కోరికలా? అవసరాలా?" అందరూ ఏకకంఠంతో అన్నారు "అవసరాలే." స్వామీజీ సమన్విత స్వరంతో "సుఖించదగినవా? అభిలషించదగినవా?"

రాకీ లేచి నిలబడ్డాడు. అందరు అన్నారు "అభిలషించదగినవే" అని. స్వామీజీ అన్నాడు "అట్లా అయితే మీరు అభిలషణీయమైన అవసరాల దారినే ఎన్నుకోండి. ఏదిపడితే అది, ఎవర్నిపడితే వాళ్ళని, ఎక్కడపడితే అక్కడ, ఎట్లాపడితే అట్లా – అన్ని

సౌకర్యాలను, చివరకు రతి సుఖంతో సహా మీరు ఎందుకు కోరుకొని ఎదురుచూడాలి? జీవితభాగస్వామ్యానికి ఒక వ్యక్తి చాలునే." రాకేష్ "అవును సార్, అవును" అన్నాడు.

స్వామీజీ మళ్లీ అందుకొన్నాడు "ఎక్కడపడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు నీవు రతిసుఖం కోసం వెంపర్లాడితే - నిన్ను 'ఎయిడ్స్' వ్యాధి ముంచేస్తుంది. అందులోంచి నిన్ను తేల్చగలవాళ్ళెవ్వరూ ఉండరు." అందరూ పెద్దగా నవ్వి చప్పట్లు చరిచారు.

స్వామీజీ అందుకొన్నాడు "చూచుకోదగ్గ త్రోవ ఒక్కటే ఉంది. ప్రాచ్యదేశీయుల నైతికమైన విలువలకు పాశ్చాత్యదేశీయుల సాంకేతికశాస్త్ర కల్పనలను జోడించటమే. ప్రాచ్యుల ఆత్మశక్తి పాశ్చాత్యుల ప్రక్రియాశక్తి ఉత్తమోత్తమ సంబంధం.

స్వామీజీ అన్నారు "రాకేష్, రాకేశుడంటే చంద్రుడు, రాకాచంద్రుడు పూర్ణశశి. ఎంత అద్భుతంగా ఉంది? ఇంగ్లీషులో 'Rock' అంటే రాయి. "రాకాచంద్రుడి నుంచి రాతి వరకు" అంటే - అభినందనీయం నుంచి ఆనందాస్పదం వరకు అని అర్థం. నాయనా! రాకీ నుండి మరల రాకేశ్ అవటానికి రా!

రాకేశ్ నవ్వి నమస్కరించాడు.

సభలోని యువలోకమంతా ఉవ్వెత్తుగా లేచి, ఊగిపోతూ చప్పట్లు కొట్టారు. స్వామీజీ వారికి వీడ్కోలు చెప్పేందుకు తానూ లేచాడు.

ఋతంభర కావటానికి సిద్ధమై వస్తున్న 'రీటా' తిరిగి అన్నది "స్వామీజీ! అనేకానేక వందనాల్లు మీ ప్రస్తుత ప్రసంగం చాలదు. తమరు మా పితరులతో కూడా ప్రసంగించాలి. వారి మనఃస్థితిలో కూడా మార్పు రావాలి.' అందరు అంగీకరించారు. స్వామీజీ అంగీకరించారు. సమావేశం ముగియలేదు.

కథ పూర్తి కాలేదు.

***సుఖకరమైనవి ఆదిలో అమృతం; అంతంలో విషం.***
***అభిలషణీయమైనవి ఆదిలో విషంలా కనిపించవచ్చు; కాని అంతంలో అమృతమౌతాయి.***
***కోరికలు విసర్జించు; అవసరాలు తీర్చుకో.***

# 92. యువలోక నిర్వహణ - స్వామి సత్యానందుడు, శాన్‌ఫ్రాన్సిస్కో పితరులు

రాకేష్, ఋతంభర, మరొక అయిదుగురు యువనాయకులు - సమావేశానికి తమ తలిదండ్రుల్ని తీసుకొని వచ్చేందుకు బైటకు వెళ్ళారు. స్వామీజీ కుర్చీలో కూర్చొని ఉన్నారు. ఆరుగురు యువతీయువకులు స్వామీజీతో చర్చించేందుకు వచ్చారు. తక్కిన యువజనం తమలో తాము మాట్లాడుకొంటున్నారు. గది అంతా పక్షుల కలకలారావంతో నిండినట్లుంది. అందరు హాయిగా కిచకిచలాడుతున్నారు.

పదినిమిషాలైన తరువాత కొందరు తలిదండ్రులు వచ్చారు. అందరు సమావేశమైన తరువాత రాకేశ్ తండ్రి - ధనేశ్వర్ మరుపాక అన్నాడు "స్వామీజీ! నమస్కారమ్మ మా పిల్లలు మీ ప్రసంగానికి పులకరించిపోయారు. వాళ్లకు అభినవమైన అంతర్దృష్టి ఏర్పడింది. ఆవేశాత్మకమైన మీ సందేశానికి మా కృతజ్ఞతలు. వాళ్ళిప్పుడు మమ్మల్ని మీ సందేశం వినవలసిందంటున్నారు."

స్వామి సత్యానంద అన్నాడు "ఔను, నా భావాలు మీతో కూడా పంచుకోవటం నాకానందం. ఇక్కడ ఉన్న బుద్ధిశాలినులైన అమ్మాయిల్లో ఒకమ్మాయి క్రిందటి సమావేశంలో జరిగిన విషయాలను సంక్షిప్తంగా చెపితే బాగుంటుంది. మీలో ఆ పని ఎవరుచేస్తారు?" అందమైన ఎత్తైన అమ్మాయిల్లో ఒకమ్మాయి - పేరు మిన్ని - నిలబడి అన్నది "స్వామీజీ, నమస్కారం, ఇప్పుడు 'మిన్ని' అనే నా పేరును 'మీనాక్షి' అని చెప్పాలని ఉంది. ఆధ్యాత్మికమైన మీ సందేశ సారాంశాన్ని చెప్పటం కష్టమే. అయినా ప్రయత్నిస్తాను."

శ్రావ్యమైన సాలోచనాత్మకమైన పద్ధతిలో మీనాక్షి స్వామీజీ ప్రసంగాన్ని, రాకేష్ ప్రశ్నను, స్వామీజీ సమాధానాన్ని చెప్పింది. అప్పుడు ఆ అమ్మాయి అన్నది "విలువల విలువను, తారతమ్య నిరూపణ పద్ధతిని ఇప్పుడు గ్రహించగలిగాం. వ్యర్థమైన కోరికలను కుంచింపజేసుకొని, అత్యవసరమైన వాటిని అవశ్యం సాధించుకోవాలనే నిశ్చయానికి వచ్చాం. భారతదేశానికి మేము మంచి పేరు తెస్తాం." అందరు కరతాళ ధ్వనులు చేశారు. మీనాక్షి ముందుకు వచ్చి స్వామీజీకి సాష్టాంగనమస్కారం చేసి, ఆయనగారి ఆశీస్సులందుకొని, తాను కూర్చుండే చోటుకు తాను వెళ్ళింది. స్వామీజీ అన్నారు "తలిదండ్రులైన మీకు ఏవైనా సంశయాలుంటే నన్నడగవచ్చు.'

బల్వంతసింగ్ థిల్లాన్ నిలిచి అడిగాడు "స్వామీజీ! అమెరికాలో ఉన్న తలిదండ్రులకు యువలోకానికి సంబంధించిన బృహత్సమస్య ఒకటున్నది." "ఏమిటా సమస్య" అడిగాడు స్వామీజీ. థిల్లాన్ చెప్పాడు "తలిదండ్రులు పడుచుతనంలో ఉన్న తమ బిడ్డలను అజమాయిషీ చేసుకోలేకపోతున్నారు. పితరులకు యువకులకు మధ్య ఆనుకూల్యం కనిపించటంలేదు. ఇది ఇక్కడ అంతటా వ్యాపించి ఉన్నది. దీనికి మీ పరిష్కారమేమిటి?"

థిల్లాన్‌తో అందరు ఏకీభవించారు. తమ హృదయాల్లో ప్రజ్వలిస్తున్న ప్రధాన సమస్యను బహిర్గతం చేసినందుకు అందరు అతన్ని అభినందించారు. స్వామి సత్యానంద సరస్వతి - పితరులను బిడ్డలను - చూచి చిరునవ్వు నవ్వి థిల్లాన్ జీతో అన్నాడు "తలిదండ్రులకు యువసంతానానికి సంబంధించిన - ముఖ్య ప్రశ్న అడిగినందుకు కృతజ్ఞతలు. ఈ సమస్య ఒక్క అమెరికాకు మాత్రమే సంబంధించింది కాదు్మ ఒక్క భారతదేశానికే సంబంధించిందికాదు, ఇతరమైన అన్ని దేశాలకు సంబంధించింది. నా అభిప్రాయాలు మీకు చెప్పనీయండి. పితరులు సంతానంతో నిభాయించుకోలేక పోతున్నారు. ఈ వివాదం నిజమైంది. నిఖిల ప్రదేశాల్లోను ఉన్నదే." అంటూ స్వామీజీ ఆగాడు. అందరూ అత్యాసక్తితో వింటున్నారు.

స్వామీజీ అన్నాడు "ప్రియమైన పితరులారా! మీ యువ సంతానాన్ని నిభాయించుకొనే సంగతి మరచిపోండి. తల్లిదండ్రులు పిల్లల్ని సంబాళించుకోగలరు. కాని యువకుల్ని అదుపుచెయ్యలేరు. 15 సం॥ల వరకు ఏమీ సమస్యలేకపోవచ్చు (పిన్న వయసు గడచి, 17, 18 సం॥ల వయసు వచ్చేసరికి ఒక విలక్షణ స్థితి ఏర్పడుతుంది). 15 సం॥ల వరకు పితరులు బిడ్డలు పరస్పరభావానుకూలంతో పాటు ప్రణయ సాన్నిహిత్యం కూడా పెంచుకొంటారు. 'ప్రియమైన డాడీ, అతి ప్రియమైన మమ్మీ' అని పిలుచుకొనే పిల్లల పుట్టినరోజు పండుగలు మహాపర్వదినాలౌతవి. బాగా నేర్చుకోవటం, బాగా ఆడుకోవటం పరమచమత్కారంగా గడుస్తుంది కాలం. అందరు అంగీకారసూచకంగానే ఉన్నారు. యువకుల కళ్లలో పితరుల కళ్లలో చిన్నతనవు బంగరు రోజుల వెలుగులు విరజిమ్మాయి. స్వామీజీ అన్నాడు "గతకాలపు సుఖ స్వప్నాల క్షణికచ్ఛాయాచిత్రాలు జ్ఞప్తికి తెచ్చుకోండి ఆ తరువాత బాల్యానికి పడుచుతనం వస్తుంది. నవ్వుల వినోదం నిదానంగా ఆగి బ్రతుకు ఒత్తిళ్లు ప్రారంభమౌతాయి. పడుచుతనం వచ్చిన బాలబాలికలు తలిదండ్రులకు కొంచెం కొంచెం దూరం కావటం మొదలౌతుంది. రాత్రులు ఆలస్యంగా రావటం


వృద్ధాశ్రమానికి పంపిన
నీ తలిదండ్రుల్ని తిరిగి
తీసుకొనిరా.
ఉమ్మడి కుటుంబం
ఉల్లాసపల్లవిత ఉద్యానవనం

పోవటం మొదలౌతుంది. తెల్లవారిన తరువాత కూడా నిద్రపోవటం అలవాటౌతుంది. టెలిఫోన్లు అదేపనిగా మ్రోగటమ్మొ ఫోన్ తండ్రి అందుకుంటే అవతలవాళ్లు మాట్లాడరు. యువలోకం తామే ఫోనందుకొంటే పరస్పరం చిన్నగా ఇతరులకు వినపడకుండా మాట్లాడుకోవటమ్మొ యువతీయువకుల మధ్య ఫోన్ సంభాషణలు ఇట్లాగే ఉంటాయి. యువకులు లైసెన్స్ లేకుండానే కార్లు నడుపుతారు. తలిదండ్రులకు అయోమయంగా ఉంటుంది ముఖ్యంగా తండ్రులకు" – స్వామీజీ ఈ మాటలు చెపుతుండగా తండ్రులందరు తలలూపారు. తల్లులు తెలిసి చిరునవ్వు నవ్వారు.

స్వామీజీ అడిగాడు "ఇది ఎందుకిట్లా జరుగుతున్నది?" పితరుల నుండి జవాబు కోసం స్వామీజీ కొన్ని క్షణాలు ఆగాడు. ఏదైనా జవాబు వస్తుందేమో ననుకొన్నాడు. రాలేదు. స్వామీజీ మొదలుపెట్టాడు "మనం సావధానంగా చూద్దాం." తీవ్రంగా నిశితంగా చూస్తూ అన్నాడు "పిల్లలు యంత్రాలు కారు, దీపాలు కారు. పిన్నితనంలో ఏదీ చేయటంకాని, చూడటం కాని సాధ్యం కాకపోవచ్చు. కన్నవారు ఆ సందర్భాల్లో దీపసహితమైన యంత్రాలవంటి వారు. దీపం కాని యంత్రంకాని దీపమున్న యంత్రం మంచి సహాయకారి. ఆ యంత్రాల కలయిక ప్రయోజనకారి. పరస్పర సాహాయ్య సహాకారభావం పరిపూర్ణ బంధంతో నడుస్తుంది. అందువల్లనే పిల్లలకు పితరులకు ఉండే బంధం, అనుబంధం అద్భుతావహమైనది.'

"పిల్లవాడు పడుచువాడయ్యేసరికి – యంత్రము దీపములేని స్థితి మారి, దీపంలేని యంత్రంలా అవుతాడు. యంత్రం సంపూర్ణశక్తి సమన్వితమౌతుంది. ధాటిగా స్పష్టం చెయ్యగలుగుతుంది. ఇప్పుడు, అదే యింటో – దీపసహితమైన యంత్రం దీపరహితమైన యంత్రం ఒకటి కావటం కనిపిస్తుంది. ఒకే వాహనంలో భిన్నశక్తులు గల రెండు యంత్రా లున్నట్లుతుంది. యంత్రం ఘర్షణపడతాయి. పితరుడు అదుపులో ఉండగల యంత్రం. పడుచుబిడ్డడు అదుపులేని యంత్రం. ఈ యంత్రానికి అదుపంటే అసహ్యం. అదుపు, అదుపులేకపోవటం ఒకదానితో ఒకటి ఘర్షణపడతాయి. అప్పుడే ఒత్తిడి, వివాదం, ఎదుర్కోవటం, బాధానుభవం."

స్వామీజీ అగాడు. అగాధమైన భావాల స్పష్టత – దీపసహిత దీపరహిత యంత్రముల వంటి బుద్ధి హృదయాలలోకి క్రమంగా ప్రవేశించి ఇంకిపోయింది. అగాధ నిశ్శబ్దం సమాధానాన్వేషణతో నిండిపోయింది. స్వామీజీ హఠాత్తుగా గాంభీర్య తీవ్రతల నుండి

సహజ ప్రకృతిలోకి వచ్చాడు. ముఖభంగిమ మారింది. చిరునవ్వు పొడసూపింది. "అప్పుడు సహాయపడగలవారెవరు? పడుచువారితో నిభాయించగలవారెవరు? ఒక మార్గం ఉంది. అదే పితామహ మార్గం పితామహులు యంత్రంలేని జ్యోతివంటివారు." ఈ భావం అర్థం చేసుకోవటానికి అందరికీ ఒక క్షణకాలం పట్టింది. అర్థం కాగానే చప్పట్లు కొట్టారు. హఠాత్ స్పష్టత శతోరి లాగా ప్రకాశించింది. 'శతోరి' అనేది జెన్ బుద్ధిజంలో హఠాత్తుగా వచ్చే గుర్తింపు.

స్వామీజీ నవ్వాడు. అందరూ నవ్వారు. పితరుల నవ్వు, పడుచువారి నవ్వు ఒకటై ప్రవహించాయి. స్వామీజీ అన్నాడు "యంత్రం లేని దీపం, దీపం లేని యంత్రం – పరస్పరం మంచి స్నేహభావంతో ఉన్నాయి. పితామహులకు పడుచువారికి మధ్య – అంతర్నిర్మితమైన పరిపూర్ణానుబంధం కుదిరింది. తండ్రి, కొడుకు ఘర్షణపడుతుంటే, రంగంలోకి పితామహుడు ప్రవేశించి "చిట్టిబాబూ! మీ బాబును నేనెరుగుదును ఆయన మొదటి నుంచీ ఇంతే. ఆయన నాతోను ఘర్షణపడుతుండేవాడు. ఈ వేళ నీవు నేను కలిసి నీ మోటారు బైకు మీద వెళ్ళి సినిమా చూద్దాం." మనుమడు అతని తండ్రి ఇద్దరు చల్లబడతారు. వాత్సల్యపూర్ణుడైన పితామహుని దయాపూర్ణ సన్నిధివల్ల సభామందిరం సౌఖ్యమందిరమైంది. సత్యానందజీ పితరులతో సంభాషిస్తూనే ఉన్నాడు. "మీ పడుచు బిడ్డలు ఇంట్లో సుఖంగా ఉండాలంటే – మీరు వృద్ధాశ్రమాలకు పంపిన మీ పితరుల్ని ఇళ్లకు తీసుకురండి. పితామహులు, పితరులు, పడుచువారు, పిల్లలు – వీరందరితో గూడిన సమష్టి కుటుంబం అచ్చమైన ఆనందవనం."

అందరు నిలిచి జయజయధ్వానాలు చేశారు. పితరులు పడుచుబిడ్డల్ని గుండెలకు హత్తుకొన్నారు. ద్వారాలు తెరుచుకొన్నాయి. కాంతి ప్రసరించింది. స్వామి సత్యానంద సరస్వతి – పితామహునివలెనే ప్రకాశానందమూర్తియై వెలిగారు.

***సహాయపడే పితరులు, ఆధారపడే పిల్లలు – ఆదర్శప్రాయమైన మంచి జంట. విజ్ఞులైన పితామహులు సంచరించే పడుచువారు మరీ మంచి జంట. సమష్టి కుటుంబం ఆనందోద్యానం.***

# 93. గండాన్ని దాటిన జరిత, కుమారులు

అగ్ని కోపజ్వాలల్తో ఉంది. పెద్ద చెట్లు, చిన్న చెట్లు, పొదలు, తీవలు అన్నీ విస్తారంగా వ్యాపిస్తున్న అగ్ని జ్వాలలకు ఆహుతి అవుతున్నాయి. భయభ్రాంతమైన సర్పాలు, సరీసృపాలు, జంతువులు దగ్ధపటలమౌతున్నవి. అనేక పక్షులు దూరంగా ఎగిరిపోయాయి. అగ్ని వేడి సోకిన పక్షులు తమ గూళ్ల నుంచి త్వరగా ఎగిరిపోలేక క్రిందపడి అగ్నికి ఆహారమైనాయి.

ఖాండవవనం జ్వాలల్లో చిక్కుకొని ఉన్నది. వన పరిధికి బైట నిలబడి ఉన్న కృష్ణార్జునులు అంతరాయం లేకుండా అడవి దహనమౌతున్నాదో లేదో చూస్తున్నారు. అగ్నిదేవుడు మహానందంలో ఉన్నాడు. చిరకాలంగా తాను వాంఛిస్తున్న ఖాండవారణ్య దహనం ఇప్పుడు సాధ్యమైందికదా!

రంతిదేవ ప్రభువు మహాగ్నిహోమం జరుపుతున్నప్పుడు వేలకొద్దీ మణుగుల నెయ్యి, వెన్న అగ్నికి ఆహారంగా అర్పించాడు. ఆదిలో అగ్ని ఆనందంగా ఉన్నా, వెన్న నెయ్యి మ్రింగగా మ్రింగగా తీవ్రమైన అజీర్ణం చుట్టుకొని, అతిభయంకరమైన కడుపునొప్పి పట్టుకొంది.

తట్టుకోలేక అగ్ని బ్రహ్మదేవుని దగ్గరకు వెళ్ళి తన బాధ చెప్పుకొన్నాడు. బ్రహ్మగారన్నాడు "ప్రియనందనా! ఖాండవారణ్యానికి వెళ్ళు. అందులో ఏముంటే దాన్ని దహించు. అందులో ఔషధములైన వ్రేళ్లు అనేకం ఉన్నాయి. అడవితో పాటు వాటిని ఆరగించావో నీ అజీర్ణం మచ్చుకైనా మిగలదు. అయితే ఒక విషయంలో జాగ్రత్త! మహేంద్రుడు ఆఖాండవాన్ని రక్షిస్తూ ఉంటాడు. కారణం అందులో తనకు స్నేహితుడైన తక్షక సర్పరాజు తన పెద్ద కుటుంబంతో కాపురముంటూ ఉంటాడు.

అగ్నిదేవుడు పితృదేవుడైన బ్రహ్మకు నమస్కరించి వెళ్ళి ఖాండవదహనం ప్రారంభించాడు. క్షణాల్లో మబ్బులు పట్టాయి. దేవేంద్రుని ఆదేశం ప్రకారం వర్షం కురవటం మొదలైంది. అగ్ని ప్రయత్నాలన్ని వృథా అయినాయి. అగ్ని సరైన సమయంకోసం వేచి ఉన్నాడు.

కౌరవ జనకుడైన ధృతరాష్ట్రుడు – ఖాండవప్రస్థంలోని భాగమైన ఖాండవారణ్యాన్ని పాండవులకు వారితో ఏర్పడిన సమాధానానికి అనుకూలంగా ఇవ్వవలసి వచ్చింది.

ధృతరాష్ట్రుడు తన కుమారులైన దుర్యోధనాదులకు ఇచ్చిన మహాసామ్రాజ్యానికి బదులుగా పాండవులకు ఖాండవప్రస్థం ఇచ్చాడు.

పాండవుల్లో అగ్రజుడైన యుధిష్ఠిరుడు అందుకు అంగీకరించి ఖాండవవనంలో తమ రాజధానిని నిర్మించుకొనేందుకు వీలుగా ఆ అరణ్యాన్ని శుభ్రం చేయించవలసిందిగా కృష్ణార్జునులను కోరాడు. దాన్ని నిర్వర్తించేందుకు కృష్ణార్జునులు వన పరిశీలనకై వచ్చారు. అగ్నిదేవుడు వారిని చూచాడు. తన ప్రయత్నానికి ఇంద్రుడు చేస్తున్న విఘాతాన్ని వారికి చెప్పాడు. చెప్పటమే కాదు, వారికి తనయందు ఆదరాభిమానాలు కలగటానికి వారికి అనేక దివ్యాయుధాలు సమర్పించాడు. గాండీవధనుస్సు అట్లా సమర్పించిన ఆయుధాల్లో ఒకటి.

కృష్ణార్జునులు అగ్నికి సహాయపడతామని హామీ ఇచ్చారు. ఖాండవవనం పరిధి చుట్టూ సాయుధులై నిలబడ్డారు. అగ్ని జ్వలించటం మొదలైంది. మేఘమండలంతో ఇంద్రుడూ వచ్చేశాడు. అర్జునుడు వాయవ్యాస్త్రాలతో మేఘమండలిని తరిమివేశాడు. ఇంద్రుడు నిశ్చేష్టుడైనాడు. రానున్న మహావిధ్వంసాన్ని గుర్తించి తక్షకుడు దూరంగా తొలగిపోయాడు. ఇతరులు అట్లా వెళ్లలేకపోయారు. అగ్ని నిర్భయంగా అన్ని మూలలలకూ వ్యాపిస్తున్నది. జరిత భయంతో నిశ్చేష్టురాలైంద్మి ఉత్కంఠతో తికమకపడుతున్నది.

జరిత అందమైన వన్నెవన్నెల పావురం. ఇప్పుడామె ఒక దేవదారు వృక్షపు కొమ్మమీద ఉన్నది. ఆ వృక్షం ఎత్తైన మహావృక్షం. అందులోని గూటిలో కొమ్మలు బోదె కలిసిన చోట విశ్రాంతిగా ఇంకా రెక్కలురాని నలుగురు కుమారులు, జరిత కుమాళ్లే ఉన్నారు. వాళ్ల పేర్లు జరితారి, సారసృక్కు, అస్తంబమిత్రుడు, ద్రోణుడు. వాళ్లు తల్లికోసం ఎదురుచూస్తున్నారు. వీచే వేడిగాలి ఉష్ణత అప్పటికే ఆ నలుగురినీ బాధిస్తున్నది.

జరిత ఆలోచించింది. “నేనేం చెయ్యాలి? భయంకరమైన ఈ అగ్ని వృక్షాన్ని సమీపిస్తున్నది. ఈ నలుగురు పసికూనల తండ్రి బాధ్యతారహితంగా వెళ్లిపోయాడు.

తిరిగి తాను ఎప్పుడు వచ్చేది కూడా చెప్పలేదు. తాను మహర్షి కనుక ఈ పసికందులకోసం ఈపాటికే ఏమైనా చేసి ఉండవచ్చు. ఆయన ఇక్కడ లేడుగదా! నేను తల్లిని కనుక ఆయనలాగా వెళ్ళిపోగలనా? ఆమె ఆలోచన ఇంకా ఇలా సాగింది “ఏ నిమిషంలోనైనా ఈ అగ్ని ఈ చెట్టును దహించవచ్చు కనుక జాగ్రత్తపడాలి.” ఆమె ఒక

నిర్ణయానికి వచ్చి అన్నది "బుజ్జి బాబులారా! మంటలు తరుముకొస్తున్నయ్. గాలి కూడా తీవ్రంగా ఉంది. ఈ మంటల్లో తగలబడిపోవటం కంటే ఈ చెట్టుకు ఒక పెద్ద కన్నం ఉంది – అందులో చొరబడండి."

నలుగురు కుమాళ్ళలో పెద్దవాడైన జరితారి తల్లివంక చూచి అన్నాడు గట్టి గొంతుతో "అమ్మా! ఆందోళనపడవద్దు. ఆ కన్నంలో మేము చొరబడలేం, చొరబడితే అందులో ఉన్న ఎలుక మమ్మల్ని తినేస్తుంది. ఆ తల్లి ఎలుక తన పిల్లలతో అందులో ఉంది. చాలా ఆకలితో ఉన్నది.'' అంతేకాదు, మేమిక్కడే ఉంటే మంటలు మమ్ము చుట్టుముడతాయనుకొంటున్నావు. అది నిజమే. మేము అటు అగ్నికీ, ఇటు ఎలుకకూ మధ్య చిక్కుపడ్డాం. చూడమ్మా, చూడు, మేమాకన్నంలోకి వెళితే తల్లి ఎలుక ఆరగిస్తుంది మమ్మల్ని. ఇక్కడే ఉంటే తీవ్రంగా వీచేగాలి, ఈ అగ్నిని మాకు సోకకుండా దూరంగా పారదోలే అవకాశమూ లేకపోలేదు. తల్లి ఎలుక విషయంలో చావు తథ్యం. మంటను దూరంచేసే గాలి విషయంలో మా చావు సందేహాస్పదం. ఒకవైపు చావు తథ్యమ్మ ఇంకొకవైపు సంధిగ్ధం. సంధిగ్ధంలో బ్రతికే అవకాశం కొంచెమైనా అది బ్రతికించే లక్షణమ్మ తల్లి ఎలుక దారుణంకంటే కొంత నయం కదా!


జరిత, జరితారి తమ్ముళ్లు ముగ్గురు ఎంతో ఆసక్తితో వింటున్నారు. జరితారి దూరదృష్టి నచ్చింది. అభినందనార్హమనిపించింది. పెద్దన్న జరితారి అన్నాడు "అమ్మా! నీవిక్కడ ఉంటే నిన్ను మంట ఆక్రమిస్తుంది. మాకు ఏవిధంగాను సాయపడలేవు. అంతేకాక నీవు ఎగిరిపోతే – నీవు మమ్మల్ని రక్షించవచ్చు అదృష్టవశాత్తు గాలి మంటను దూరంగా తరిమివేయనూవచ్చు. ముందుకుపోదాం. ఎగిరిపో, దయచేసి ఎగిరిపో." వెంటనే సారసృక్కు, అస్తంబ మిత్రుడు, ద్రోణుడు ముగ్గురూ అన్నారు "అమ్మా, అవును, అవునమ్మా! వెళ్లిపో; నీవు తిరిగి వచ్చి మాతో ఉండవచ్చు."

తల్లి కన్నుల నుండి జొట జొటా నీళ్లు వచ్చాయి. జ్ఞానవంతమైన జరితారి తార్కికవాక్కులు జరిత మాతృ ప్రేమకంటే బలీయములైనాయి. అమ్మ తన కుమాళ్ళని ఒకరి తరువాత ఒకర్ని ఆప్యాయంగా ముద్దుపెట్టుకొని, అడవిలో నుండి మెల్లగా బైటి గాలిలోకి ఎగిరిపోయింది. పోయి ఒక కొండమీద వ్రాలి అడవిలో అగ్ని ఎప్పు డారిపోతుందా అని ఎదురుచూస్తున్నది.

అగ్ని అతివేగంగా మహావృక్షం వైపు వస్తున్నది. తల్లి ఎలుక తన బిడ్డలతో కలిసి చెట్టు తొ్రలోకి వెళ్లిపోయింది. మంట వేడికి నాలుగు పావురాళ్లు గడగడ లాడుతున్నాయి. నలుగురు సోదరుల్లో పెద్దవాడైన జరితారి అన్నాడు "సోదరులారా! దిక్కుమాలిన ఈ ఎలుక తల్లి నోట్లో పడి చావటంకంటే, పూజ్యుడైన అగ్నిదేవుని కాహారం కావటం పుణ్యం. మనం నలుగురం అగ్నిదేవునకు మనల్ని సమర్పణం చేసుకొందాం. ఆత్మయజ్ఞం కొనసాగిద్దాం. వేదాలలో అగ్ని ప్రధానదైవం. చతుర్వేదాల్లో ప్రతి ఒక్కటి అగ్నిని స్తుతిస్తుంది. మహర్షియైన మన పితృదేవుడు మందపాల మహర్షి గొప్ప దార్శనికుడు్మ మనకు వేదాలు నేర్పాడు మనం పుట్టటానికి ముందే గర్భంలో పిండరూపంలో ఏర్పడినప్పుడే నేర్పాడు వేదాలు. వేదగానం మొదలు పెడదాం. నేను ఋగ్వేదంలోని ఋక్కులు గానం చేస్తాను. సారసృక్కూ! నీవు సామగానం చెయ్, అస్తంబమిత్రా! నీవు యజుర్గానం చెయ్, ద్రోణా! ప్రియమైన చిన్ని తమ్ముడా! నీవు అథర్వణ వేదంలోని మహామధురమైన ఛందోగానాన్ని వినిపించు."

సారసృక్కు అన్నాడు "బ్రహ్మాండం! మొదలు పెడదా మిక" అస్తంబమిత్రుడు "నేను సిద్ధం" అన్నాడు. ద్రోణుడు "అద్భుతం" అన్నాడు. వారందరు ముందు చతుర్వేదాల శాంతిమంత్రంతో ప్రారంభించారు. ఋగ్వేద శాంతిమంత్రం "శన్నో మిత్రః శం వరుణః చతుర్వేదాల శాంతిమంత్రాలు ఆలపించిన తరువాత విడివిడిగా చతుర్వేదాలలోని అగ్నిసూక్తాలు పఠించటం మొదలుపెట్టారు. వారు సూక్తాలు గానం చేస్తున్న ఆ దృశ్యం పరమాశ్చర్యకర సన్నివేశం. విస్తరించే మహాగ్నిజ్వాలల కాంతిలో ఆ నాలుగు ఋషిపక్షులు నేత్రాలు ముకుళించి, పరమానందంతో, మహాభక్తి, శక్తి, యుక్తులతో వేదగానం చేయటమనే అద్భుత సన్నివేశంలో ఆ నాలుగు పక్షులు నాలుగు వేదాల్లా గోచరించాయి. అది ఒక మహాయజ్ఞంలా ఉంది. అద్భుతమైన సంగీతపు కచేరిలా ఉంది. సూర్యోదయానికి ముందు వినవచ్చే పక్షుల కలకలారావ సంఘటిత పర్వదినంగా గోచరించింది. ఆ వేదగానంలో ఆధ్యాత్మిక ప్రకంపనలు అంతర్భూతమై ఉన్నాయి.

అగ్ని సూక్తాలు పఠిస్తున్న నలుగురు పక్షి సోదరులున్న మహావృక్షం దగ్గరకు వస్తూ అగ్నిదేవుడు వేదసూక్తాలు విని హృదయం కరిగి ఆగిపోయాడు. దయ, సానుభూతి ప్రకంపనం ఆ అగ్ని హృదయంనుండి నీటి ఊటలా పొంగి ప్రవహించాయి. వృక్షపరిసరాల్లో అగ్ని చల్లబడింది. అదొక మహాయజ్ఞవేదిక వలె ఉంది. ఆ స్థలంలో ఆ



సమయంలో అగ్ని ఆత్మజ్ఞానం ఫలించదొడగింది. పక్షిసోదరులకు తండ్రి అయిన మందపాల మహర్షిని గుర్తుకు తెచ్చుకొన్నాడు. మందపాలుడు మరొక అడవికి వెళ్లబోయేముందు తన ఆత్మశక్తితో – అగ్నివల్ల రాబోయే ప్రమాదాన్ని గుర్తించి అగ్నిని ప్రార్థించాడు. అగ్ని అతనికి వరం ఇచ్చాడు. మందపాలుడు అభ్యర్థించాడు "ఓ అగ్నిదేవా! నీవు ఖాండవవనాన్ని దహించే సందర్భంలో నా నలుగురు పుత్రుల్ని మాత్రం సురక్షితంగా చూడు. ఆ నలుగురు నాకు బ్రహ్మవరప్రసాదితులు." అగ్నిదేవుడు మందపాలునకు మహాప్రసాదంగా ఆ వరాన్ని సఫలం చేశాడు. పుత్రులు సురక్షితులు.

మహోదాత్తుడైన అగ్నిదేవుడు మందపాలుని అభ్యర్థన, ఆ నలుగురు పుత్రుల పవిత్ర భక్తిశ్రద్ధల గుర్తించి దయాపూర్ణుడై వారిని హృదయపూర్వకంగా ఆశీర్వదించాడు. ఆత్యాశ్చర్యకరంగా ఆ నలుగురు పక్షిసోదరులకు రెక్కలు మొలిచాయి. జరిత తిరిగివచ్చి సంతృప్తుడైన అగ్నిదేవుణ్ణి, పక్షపూర్ణులైన ప్రియ పుత్రులను చూచి అగ్నిదేవునకు నమస్సు లర్పించింది. "దయాపూర్ణుడవైన అగ్నిదేవా! నీకు శతసహస్ర ప్రణామాలు." అప్పుడు అందరూ కలిసి ఋగ్వేద ప్రథమ సూక్తాన్ని – మానవులకు అగ్నిశక్తికి గల సంబంధాన్ని స్పష్టం చేసే సూక్తాన్ని గానం చేశారు.

"అగ్నిమీళే పురోహితమ్<br>
యజ్ఞస్య దేవం ఋత్విజమ్ హోతారం రత్నధాతవమ్"

(ఉజ్జ్వల భవిష్యద్దాత, సర్వసమర్పణాంజలులకు ప్రభువు మార్గదర్శి, సంపద్దానాలకు అధిపతి అయిన ఆత్మీయాగ్ని దేవుణ్ణి ప్రార్థిద్దాం)

అగ్ని ఆ మహోదాత్త వృక్షానికి దూరంగా మరొక దిక్కుకు వెళ్ళాడు.

ఖాండవారణ్యం బూడిదైపోయింది. అగ్ని అజీర్ణవ్యాధి అదృశ్యమైంది. కృష్ణార్జునులు ఖాండవప్రస్థమనే స్పష్టమైన తావును సంపాదించుకోగలిగారు.

విచిత్ర పక్షిసోదర చతుష్కంతో కూడిన దేవదారువృక్షం – ఖాండవారణ్యానికి చెరగని అందాల గుర్తుగా, కావలికాచే రక్షక వృక్షంలా నిలిచిపోయింది.

జరిత సజీవులైన తన పుత్రులను చూచుకొని పరమానందభరితురాలైంది. మందపాలుడు కూడా వచ్చి వృక్షశాఖపై కనిపించాడు. జరితను నలుగరు పుత్రులను చూచి అతడు కూడా పరమానందభరితుడైనాడు. కాని జరితకు మాత్రం మందపాలుణ్ణి

చూడగానే కోపం కట్టలు తెంచుకొంది. ఆమె అన్నది "నీవు బాధ్యత తెలియని తండ్రివి. మన బిడ్డలు కష్టసమయంలో, క్లిష్టసమయంలో ఉన్నప్పుడు నీవిక్కడ లేకుండా పోయావు. పురుషులకు, స్త్రీల కష్టాలు తెలియవు. తల్లుల బాధ తల్లులకు మాత్రమే తెలుస్తుంది." మందపాలుడు చిరునవ్వు నవ్వాడు. "అత్యంత ప్రియురాలవైన ఓ జరితా! కాస్త మనస్సు చల్లపరుచుకో, పూర్ణసత్యం తెలియక నీవు నన్ను నిందిస్తున్నావు. అగ్ని ఈ అరణ్యాన్ని దహించబోతున్నదని నాకు ముందుగానే తెలుసు. నే నీ అడవి విడిచి వెళ్ళబోయే ముందు అగ్నిదేవుణ్ణి "నా బిడ్డలను కాపాడు స్వామీ!" అని ప్రార్థించాను."

"అంతేకాదు. మన బిడ్డలు పసికందులుగా ఉన్నప్పుడే నేను వారిని వేదద్రష్టలనుగా తీర్చిదిద్దానా లేదా? చూడు నా అభ్యర్థనను మన్నించి, వర ప్రసాదితులైన మన బిడ్డల భక్తిశ్రద్ధల వల్ల అగ్నిదేవుడు మన బిడ్డలకు రెక్కలు వచ్చే వయసు రాకముందే విస్తృతపక్షాలు ప్రసాదించాడు. ఇప్పుడు వాళ్లు స్వేచ్ఛగా ఎగురగలరే!"

జరితారి తక్కిన సోదరులు తమ రెక్కలాడించి అన్నారు "సాధు! సాధు!". జరిత చాల సంతుష్టురాలైంది. మందపాలునకు దగ్గరగా జరిగింది. మందపాలుడు చిరునవ్వు నవ్వి అన్నాడు "సంతానం తలిదండ్రులిద్దరికీ సాధారణ సంపద్మ సామాన్య బాధ్యత. తల్లి, తండ్రి సంతానాన్ని వారి ప్రవృత్తుల కనుగుణంగా చూచుకొంటారు. తల్లుల కష్టాలు తండ్రులకు బాగా తెలియకపోవచ్చు. తల్లులకు మాత్రం తండ్రుల ఆరాటం ఎలా తెలుస్తుంది? స్త్రీలకు వారి సమస్యలు వారికుంటాయి. పురుషులకు వారి సమస్యలు వారి కుంటాయి. సమస్యను పరిష్కరించుకోవటంలోనే ఉంది నేర్పు. వారివారి శక్తి సామర్థ్యాల ననుసరించుకొని, వారి వారి సహజ కౌశల్యాల ననుసరించుకొని సమస్యాపరిష్కారం సాధ్యమౌతుంది."

జరిత "నేను అంగీకరిస్తున్నాను" అన్నది క్షమాపణ కోరే కంఠధ్వనితో. సరిగా అదే సమయానికి సారసృక్కు కాలుతడబడి చెట్టు బోదె కన్నంలో పడ్డాడు. అతని తలిదండ్రులు, సోదరులు దిగ్భ్రాంతులై నిశ్చేష్టులైనారు. కన్నంలోనుంచి మెత్తనిదెబ్బ సవ్వడి దాని వెంట ఎలుకల చప్పుడు, అవి పరుగెత్తుతున్న అలికిడి వినిపించాయి. ఏమిటో తెలుసుకొందామని మందపాలుడు కన్నంలోకి ప్రవేశించే ప్రయత్నంలో ఉన్నాడు. జరితారి "ఆగండి, వేచిచూద్దాం, ఎలుక లేవో మాట్లాడుకోవటం వినిపిస్తున్నది" అన్నాడు. వేచిచూచారు. నల్లటి పెద్ద ఆడ ఎలుక బైటకు వచ్చింది. దానినోటిలో సజీవంగా ఉన్నట్లు బైటికి కనిపించే సారసృక్కు ఉన్నాడు.

ఆ ఎలుక కన్నంలో నుంచి గబగబా బైటికివచ్చి తల్లి పక్షి అయిన జరిత దగ్గరకు వచ్చింది. నాలుగు ఎలుక పిల్లలు ఒక వరసలో వచ్చాయి. తల్లి ఎలుక జాగ్రత్తగా సారసృక్కును తల్లి ఉన్న కొమ్మమీద దగ్గరగా ఉంచింది. పక్షులన్నీ ఆనందంతో కలకలారావం చేశాయి. జరిత అన్నది "నా నమస్కారం అందుకో. జరిత కళ్లనుంచి, మందపాలుడి కళ్లనుంచి, సోదరపక్షిత్రయం కళ్లనుంచి ఆనందబాష్పాలు రాలుతున్నాయి.

తల్లి ఎలుక అన్నది "జరిత! నీవు అదృష్టవంతురాలవు. నా పేరు 'మూషిక' వీళ్లు నా సంతానం. నలుగురు కుమారులు. వీళ్ల పేర్లు మూషక్, ముషందన్, ముషాతన్, ముషత్కుమార్. భయంకరమైన అగ్నిప్రమాదంలో చచ్చిపోతామేమో అని భయపడ్డాం. ఈ వృక్షం కూడా తగలబడిపోతుందేమోనని భయపడ్డాం. కాని నీ పుత్రులైన జరితారి, వారి సోదరులవల్ల ఇది సురక్షితమైంది. వీరు వేదమంత్రాలు వల్లిస్తున్నప్పుడు ఈ వృక్షమంతా స్వర్గలోక ప్రకంపనంవలె ఆనందంతో కదలాడింది. చెట్టులోని కన్నంలో ద్రవించి, ఒక విధమైన ద్రవపదార్థం ఊటవలె బైటకు వచ్చింది. దాన్నే మేము భక్షించాం. చాల ఆశ్చర్యం కలిగింది, కొంచెం ఆగండి" అంటూ మూషికం లోపలికి వెళ్ళి అర్ధచంద్రాకారంగా ఉన్న రెండు ఉండలు తెచ్చి జరితకు సమర్పించి "దీన్ని రుచి చూడండి" అంటూ మరొక సంగతి చెప్పింది "నీకు, జరితారికి మధ్య జరిగిన చర్చ నేను విన్నా. అప్పుడు నేను నా బిడ్డల్ని రంధ్రపు పైకొనకు తీసుకొని వచ్చాను ముఖ్యంగా నీ బిడ్డల వైదిక గానం వినిపించటానికే. యథాతథంగా వారు శాంతిమంత్రాలు విన్నారు." మందపాలుడు అందుకొని "అమ్మా నమస్కారం. మా సారసృక్కును మాకు క్షేమంగా తిరిగి అప్పజెప్పినందుకు నమస్కారం. వాళ్లు శాంతి మంత్రాలు చదివారు. నీవు దాని అర్థాన్ని ఆచరించి చూపావు."

మూషిక అన్నది "అయ్యా మేము నీకు కృతజ్ఞత చెప్పాలి. మేము నాలుగు విషయాలు తెలుసుకొన్నాం మన జరితారి నుండి ఆయన సోదరుల నుండి. అదేమంటే – ఒకటి నిశ్చితమైన కష్టం సందిగ్ధమైన కష్టం అనే ఈ రెంటిలో సందిగ్ధ కష్టాన్ని అంగీకరించటమనేది క్షేమం. ఇక రెండవది – కష్టంలో చేయగల ప్రయత్నాలన్నీ చేసి చివరకు భగవత్ప్రార్థన చేయటం. మూడవది – పరులను అనుకూల మార్గంలోనే ప్రోత్సహించటం. నాల్గవది నీకున్న నైపుణ్యాలన్నీ వినియోగించటం. పూర్తిగా ఎగిరేందుకు రెక్కలు లేకపోవచ్చు కాని హాస్య చమత్కారాలు, బుద్ధిశక్తి వినియోగించాలి."

"నేను మీ నుండి ఒకటి నేర్చుకొన్నాను. తండ్రి – తల్లి ఒకరినొకరు అపహాస్యం చెయ్యకూడదు. పురుషుడు, స్త్రీ – జీవిత భాగస్వాములు. ఇప్పుడు నేను నా భర్త మూషికేశ్వరులకోసం ఎదురుచూస్తున్నాను. అగ్నిప్రమాదం ప్రారంభమైన తర్వాత ఆయన బైటే ఉన్నారు – ఆయనకు అగ్నిప్రమాదం సంగతి అసలు తెలియదు. పర్యవసానంగా – నీ కుమార రత్నాల ద్వారా మేము వేదాలు నేర్చుకొన్నాం. మనం ఒక శాంతి మంత్రం చదువుదాం.

ఎలుకలు గానం చేశాయి. పక్షులు కూడబలికాయి.

"ఓమ్, సహనావవతు<br>
సహనౌ భునక్తు<br>
సహవీర్యం కరవావహై<br>
కర తేజస్వి నావధీతమస్తు<br>
మావిద్విషావహై."<br>
"మనం సమష్టిగా రక్షింపబడాలి<br>
మనం సమష్టిగా ఆనందించాలి<br>
మనం కలసి శక్తిమంతంగా పనిచేయాలి<br>
ఆసక్తితో మనం సమష్టిగా అధ్యయనం చేయాలి<br>
మనమధ్య ఎప్పుడూ అభిప్రాయ భేదమనేది లేకుండా చూడాలి."

శాంతి అనేది వృక్షంలోకి చొచ్చుకొనిపోయింది. పంటలు పండని ఖాండవక్షేత్రంలోకి కూడా శాంతి ప్రవేశించింది. మందపాలుడు, జరిత, వారి పుత్రులు ఎగిరిపోయారు. క్రొత్తగా రెక్కలు వచ్చిన సోదరపక్షులు ఆశ్చర్యంగా ఎగురుతున్నాయి. దగ్గరలో ఉన్న సరస్సు వైపుకు వెళ్లాయి. ఎలుకలు, నూతనావాసానికి దారి పట్టాయి. మూషిక పుత్రుల తండ్రి మూషికేశ్వరుడు దారిలో వారిని కలుసుకొన్నాడు.

వృక్షం – పలువురికి ఆశ్రయమైన అనుభవాన్ని మాత్రమే కాక వేదాధ్యయనం వినే స్వీయానుభవం కూడా పొందగలిగింది. కాని రెండు ఉత్తమ కుటుంబాలు తనను విడిచి వెళ్ళినందుకు విచారపడింది. ఖాండవవనం బూడిదపై ఏకైక శ్యామలోదాత్తవైచిత్రివలె మహావృక్షం పరమసుందరంగా ప్రకాశిస్తున్నది. కృష్ణ దన్నాడు. "ఆశ్చర్యం! ఒకప్పుడు ఖాండవం ఎట్లా ఉండేది? అది తిరిగి ఎట్లా ఉండగలదు? అనేదానికి ఇదొక మంచి

జ్ఞాపిక.” అర్జునుడు అన్నాడు “ఆశ్చర్యకరమైన ఈ అందాల చెట్టుచుట్టూ ఇంద్రప్రస్థమనే ఒక ఉద్యానవన పట్టణాన్ని నిర్మిద్దాం.” ప్రాత క్రొత్త తరాలకు గల సమైక్య భావానందాన్ని ఆ వృక్షం తన అనుభూతిలోకి తెచ్చుకొన్నది.

***నిశ్చితమైన కష్టానికీ***
***సందిగ్ధ కష్టానికీ మధ్య***
***సందిగ్ధ కష్టాన్నే స్వీకరించాలి.***
***తండ్రి, తల్లి సంతానం గురించి***
***వివిధ పద్ధతుల్లో జాగరూకత వహిస్తారు.***
***ఒకడికి ఎగురగల రెక్కలు రాకపోవచ్చు***
***కాని***
***ఆలోచించగల బుద్ధిశక్తి లేకుండా ఉండరాదు.***

# 94. సమైక్య స్నేహబంధురమైన జీవిత భాగస్వామ్యం - ద్రౌపది, సత్యభామ

పాండవులు తమ పన్నెండేళ్ల అరణ్యవాసపు చివరి రోజుల్లో కామ్యకవనం చేరుకొన్నారు. శీతాకాలపు తొలినాళ్ళు సుఖప్రదంగా ఉంది. పున్నమినాటి పండు వెన్నెల రాబోతూ ఉంద్కి సాయంసధ్య, చంద్రు డింకా ఉదయించలేదు. యుధిష్ఠిరుడు, అతని నలుగురు సహోదరులు – భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు దేవేరి ద్రౌపది తమ కుటీరాల ముంగిటిలో కూర్చొని ఉన్నారు. వారితో పాటు విద్యావివేక పూర్ణులైన ఆచార్యదేవులు కూడా ఆసీనులై ఉన్నారు. ఏదో రథం వస్తున్న సవ్వడి విన్పించింది. ఆ అందాల అటవీ ప్రదేశానికి శుద్ధ పూర్ణిమ సాయంవేళ – శీతభానుడిలా శ్రీకృష్ణుడు రథం దిగాడు. పరమసౌందర్యవతి అయిన ఆయన అర్ధాంగి సత్యభామ – సత్రాజిత్తనయ కృష్ణుని ప్రక్కనే ఉన్నది. ఆ దంపతుల జంట దేవదూతల జంటలా గోచరించింది. అందరు వారి దగ్గరకు గబగళా వెళ్ళారు. పాండవులు కృష్ణుని కౌగిలించుకొని ఆహ్వానించారు.

సత్యభామ కూడా వచ్చినందుకు ద్రౌపది చాల సంతోషపడింది. ఇద్దరు పరస్పరం కరస్పర్శ చేసుకొని కౌగిలించుకొన్నారు.

కృష్ణుడు యుధిష్ఠిరునితో గౌరవ సూచకంగాను, భీమునితో సత్సంకల్పయుతం గాను అర్జునునితో స్నేహపూర్వకంగాను, నకుల సహదేవులతో ప్రేమవాత్సల్యాలతోను మాట్లాడాడు. తన ప్రియ సహోదరి అయిన ద్రౌపది నుండి అందరి క్షేమాలు తెలుసుకొన్నాడు. కృష్ణుని సోదరప్రేమకు రక్షణాదార్యాలకు సర్వదా ఆమె కృతజ్ఞురాలు.

ఒక చిరుమంట చుట్టు కూర్చొని అందరు చలి కాచుకొంటున్నారు. ధర్మజ శ్రీకృష్ణులు తక్కినవారితో అప్పటి పరిస్థితులను చర్చించటం మొదలుపెట్టారు. సరిగా ఆ సమయానికే పరమజ్ఞాని, వివేకశాలి అయిన దేవర్షి మార్కండేయుడు వచ్చాడు. ఆ మహర్షికి నమస్సు లర్పించి అందరు ఆయనను ఆహ్వానించారు. అప్పుడే నారదమహర్షి కూడా విచ్చేశాడు. ఆయనను కూడా సగౌరవంగా ఆహ్వానించారు. ఆయన కూడా వారితో కలిశాడు.

అంతట యుధిష్ఠిరుడు మార్కండేయుని అడిగాడు "ఓ మహర్షీ! మానవులు తాము చేసే సుకృతదుష్కృతాలను ఏపద్ధతిలో అనుభవిస్తారో దయచేసి తెలియజేయవలసింది.

ఆ ప్రశ్న అందరికి సంతోషం కలిగించింది. మార్కండేయుడు చెప్పాడు "సజ్జన వ్యక్తి విషయంలో వ్యక్తి సుకృతఫలాలు ఈ జీవితంలోనే అనుభవానికి వస్తాయి. ఉదాహరణకు మన ద్రౌపదినే చూడండి ఆమె తన భర్తల విషయంలోనే కాకుండా తన భర్తలతో కూడా కలిసిమెలసి ఉండే అతిథి అభ్యాగతులందరి విషయంలో కూడా ఎంతో ఆదరం చూపిస్తుంది. అవ్యాహతంగా ఆమె చేసే సత్కృత్యాలను బట్టే ఆమె భర్తలు ఆమెను పరమాదరంతో చూస్తారు.

అక్కడ ఉన్న అందరి దృష్టి ద్రౌపదివంక మళ్ళింది. అంతలో పూర్ణచంద్రుడు ఉదయించాడు. ఆనందప్రదమైన ఆ వెన్నెలలో ద్రౌపది ముఖం సుప్రకాశితమైంది సంతోషంతో. యుధిష్ఠిర, భీమార్జున నకుల సహదేవులు నిశ్శబ్దమైన తమ ప్రసన్న దృక్కుల ద్వారానే ఆమె మీద తమ ప్రేమామృతాన్ని కురిపించారు. యుధిష్ఠిరు డన్నాడు ''ఔను, మేము అదృష్టవంతులం.'' ద్రౌపది సంతోషంతో పొంగిపోయింది. అభినందనాత్మకంగా కృష్ణుడు ద్రౌపది వంక తన చూపులు ప్రసరిస్తూ అన్నాడు "యాజ్ఞసేనీ! ప్రియసోదరీ! నీవు నాకు గర్వకారణం."

ఆ మాటలు విని, సత్యభామ ద్రౌపది వంక ఈర్ష్యాసూయలతో చూచింది. మార్కండేయుడు మళ్లీ చెప్పటం మొదలుపెట్టాడు.

గుర్తుతెచ్చుకోండి, దుర్మదాంధుడైన దుశ్శాసనుడు ఈ మన ద్రౌపదిని వివస్త్రను చేయటానికి ప్రయత్నించిన సభను గుర్తు తెచ్చుకోండి. అప్పు డామె రక్షణకోసం కృష్ణ భగవానుణ్ణి ప్రార్థించింది. కృష్ణుడు ఈమె అభ్యర్థనను తన దివ్యశక్తితో గ్రహించాడు. అంతేకాదు్మ ఇంతకుముందు ఈమె ఎవరికైనా అవసరమైనప్పుడు వస్త్రదానం ఏమైనా చేసిందా? అనే సంగతి కూడా తన ఆత్మజ్ఞానం ద్వారా తెలుసుకొన్నాడు.

అందరు ఆసక్తితో వింటున్నారు. "ఔను, ఆమె వస్త్రదానం చేసింది. వెనుక ఒక ఋషి వ్రేలు తెగిపోయినప్పుడు ఆమె తన చీర చింపి అతని రక్తాన్ని తుడిచి ఆ ఋషి వ్రేలికి కట్టుకట్టింది. ఆమె ఆనాడు చించి కట్టుకట్టింది తన చీర చెరగుముక్క మాత్రమే అయినా కృష్ణుడు ద్రౌపదికి చీరలకు చీరలు ప్రసాదించి మానం కాపాడాడు. దుశ్శాసనుడు ఆమె చీరలను తొలగించలేని దుస్థితిలో పడ్డాడు. ద్రౌపది సురక్షిత అయింది.

ఋషి ఇంకా చెపుతున్నాడు. "ఆలోచించండి! ద్రౌపది చేసిన దానాల పద్దు శూన్యంగా ఉన్నట్లైతే – దాన్ని వేలకొద్ది రెట్లు హెచ్చించి సాయపడదలచుకొన్నా ఆమెకు దక్కేది

శూన్యమే. ఆమెకు ఒక గుడ్డపేలిక కూడా లభించేది కాదు. చేసిన సేవ సామాన్యమైందైనా ఫలితం పుష్కలంగా ఉంటుంది. ద్రౌపదిలోని ధర్మసేవారతి గొప్పది."

సత్యభామ ద్రౌపది చేయి పుచ్చుకొన్నది.

మార్కండేయుడు చెపుతూనే ఉన్నాడు. "నీవు వేసిన బీజం ఫలాన్ని ప్రసాదిస్తుంది. నీ అనుభూతే అనుభవంగా మారుతుంది. నీ ఆలోచనను బట్టే నీలో మార్పు వస్తుంది. నీ స్వత్వమే నీ అభ్యుదయం." కృష్ణుడు మార్కండేయుని వివేక గాంభీర్యాన్ని అభినందించాడు. అందరు అభినందించారు. మార్కండేయుడు మళ్లీ పుంజుకొన్నాడు. "ఒక్కమాట! కర్మ సిద్ధాంతంలోని క్లేశాన్ని గూర్చి మీకు నివేదించాలి.' సత్యభామకు కర్మసిద్ధాంతంలో ఆసక్తి చాలా తక్కువ. అంతకంటే ఆమెకు ద్రౌపదీ సిద్ధాంతంలో ఆసక్తి మరీ ఎక్కువ.

ఆమె మెల్లగా ద్రౌపదిని – ఆ ఉన్నత జీవిత సిద్ధాంతాల చర్చలో నుండి ఇవతలకు లాగింది. ఆ మానవతీమణు లిద్దరు వింతగా అడుగులు వేసుకొంటూ ధర్మజుని కుటీరం ముందున్న పారిజాత సుందర వృక్షం వైపునకు వస్తున్నారు. సత్యభామ ద్రౌపది చేతులు కలుపుకుంటూ వచ్చి అక్కడ ఉన్న మెత్తని పరుపులు మీద ఒకరికొరకు ఎదురెదురుగా కూర్చున్నారు.

తూర్పున నిండు చంద్రుడు పైకి వస్తున్నాడు. సత్యభామ ద్రౌపదిని అడిగింది. "యాజ్ఞసేనీ! నీది చాలా విచిత్ర ప్రకృతి. నీవల్ల నీ భర్తలందరు సుఖంగా ఉండటమేకాక, నీపట్ల అంకిత భావంతో ఉన్నారు. చాలామంది స్త్రీలు తమ ఏకైక భర్తను కూడా సుఖపెట్టలోకపోతున్నారు. వివాహం అందాలతోట మాత్రమే కాద్మ్మ ముళ్లపొద కూడా. ఏ భర్త, భార్య అభిప్రాయభేదాలు తగాదాలు, విరోధాలు, క్లిష్ట పరిస్థితులు లేకుండా ఉంటారు. అయితే నీకు, నీ భర్తలకు మధ్య సుస్థిరమైన, ఆధారభూతమైన, చక్కని దివ్యమైన సంబంధాన్ని చూడగలిగాను." ఆ మాటలు ద్రౌపదికి సంతోషకరంగా ఉన్నా సత్యభామ ఇంకా ఏదో చెప్పవలెననుకొంటున్నదని బోధపడింది.

సత్యభామ అందుకొన్నది. "కృష్ణా! (నల్లగా కృష్ణవర్ణంతో ఉండే ద్రౌపదికి 'కృష్ణ' అనే పేరుకూడా ఉంది) వాసుదేవునికి అష్టభార్యలు గాక ఇంకా అనేక అనధికార భార్యలూ ఉన్నారు. పురుషులలో శ్రేష్ఠుడనబడే పురుషోత్తముడు కదా కృష్ణుడు! అసలు

ఆయన హృదయము, మనస్సు ఎవ్వరికీ తెలియదు. ఆయన నాతో ఉన్నప్పుడు నాకు పరమ ప్రేమాస్పదుడుగా కనిపిస్తాడు. నేనొక్కర్తనే ఆయనకు కావలసినదాన్ని అని అనిపించేటట్లు ఉంటాడు. ఆయన భార్యలందరిలో ఎవరికి వారికి ఆయన అట్లాగే కనిపిస్తూ ఉంటాడని నా అభిప్రాయం. ఒక్కసారి నాకు దూరమైనా డంటే ఇక ఆయన మనస్సులో నేనుండననే నా నిశ్చయం."

ద్రౌపది చిరునవ్వు నవ్వి అన్నది "ఆత్మీయురాలవైన ఓ సాత్రాజితీ! అది నిజంకాదు. కృష్ణుడు ఎవ్వరినీ మరిచిపోడు. అతని మనస్సు దాటి ఎవ్వరూ బైటకుపోరు. అతని అంతరాత్మ సర్వరక్షక లక్షణం కలది. ముఖ్యంగా నిన్ను విపరీతంగా ప్రేమిస్తాడు." సత్యభామ అన్నది "ఆ మహనీయుని నటనా కౌశలం అది. ఆయన నన్ను ప్రేమిస్తూ ఉండవచ్చు కాని నా అదుపులో ఉండడు. మరి నీ ప్రాణేశ్వరులో! అందరూ నీ అదుపులోనే ఉంటారు. నీవు సైగ చేస్తే చాలు, ఆ పని వారు క్షణాల్లో పూర్తిచేయటానికి సిద్ధంగా ఉంటారు. చంద్రునికోసం ఎదురుచూచే తెల్లకలువల్లా ఉంటారు."

ద్రౌపది సత్యభామలోని న్యూనతా భావాన్ని, ఆమె ఇతరుల్ని ఎట్లా తన అదుపులో పెట్టుకోవాలని అనుకుంటుందో అంతా ఇట్టే పసిగట్టింది.

సత్య అడిగింది "ఆత్మీయురాలైన ఓ ద్రౌపదీ! నీ ప్రేమ రహస్యమేమిటో దయయుంచి నాకు కూడా చెప్పరాదూ! అసలు నీ భర్తలు నీకు విధేయులై ఉంటారని నీవెట్లా నిశ్చయించుకోగలుగుతున్నావు? ఏదైనా తపస్సు వంటిది చేస్తున్నావా? ఏదైనా మందు, మాకు వంటివి ఉన్నవా? మంత్రపఠనమో, ప్రార్థనో, గారడో, జిత్తులో, వ్యూహమో – ఏమిటది? విచిత్రమైన నీ వ్యూహం ఏమిటో చెపితే నేనూ దాన్ని నేర్చుకొని కృష్ణుడు నాకు విధేయుడుగా ఉండేట్లు చూచుకొంటాను."

ద్రౌపది దిగ్భ్రాంతి చెందింది. తనకు కలిగిన మానసిక క్షోభను నిబ్బరించుకొన్నది. సగం పెదవివిప్పి చిన్న నవ్వు నవ్వింది. "సత్యగారూ! మీరు వికట స్త్రీల అలవాట్లను గూర్చి మాట్లాడుతున్నారు. ఈ అల్పచేష్టలను గూర్చి నీ వెట్లా ఆలోచించగలుగుతున్నావు? మంత్రాలు, తంత్రాలు, మందులు మాకులు, గారడీలు – ఇటువంటివి మగని మీద దుష్ప్రభావాన్ని ప్రసరింపజేస్తాయి. అది ప్రమాదం కూడా. తప్పు, తప్పు, అది సరైన దారి కానేకాదు."

ద్రౌపది నుండి అటువంటి తీవ్ర ధోరణిలో జవాబు వస్తుందని సత్య ఊహించలేదు. ఆమె కొంచెం చల్లబడ్డది. ద్రౌపది నవ్వింది. సత్య భుజం ప్రేమగా కదలించి, అన్నది "ప్రియమైన సత్యా! నీవు అమాయకురాలవు. నీవు ప్రస్తావించిన జిత్తులన్నీ తాత్కాలికమైనవి. అసలు నీకు వాటితో పనేముంది? నీవు ఆ పూర్ణచంద్రుడిలా పరమసౌందర్యవతివి. నీ హృదయం పవిత్రమైంది. కాని నీ మనఃపరిధి, భావనాపద్ధతి, దృష్టికోణం సరైనవికావు. నేను నీతో చెప్పుకోదలచిన విశేషాలు – గంభీరసత్యం, సంతోషకరమైన ఆరోగ్యవంతమైన సమైక్య లక్షణం కల జీవిత భాగస్వామ్యం. భార్యాభర్తలకు కావలసిన వివి."

ఇంకా ఇట్లా అన్నది "గుర్తుంచుకో! వివాహం అనేది భాగస్వామ్యమ్మ భాగస్వామ్యమంటే భాగ–స్వామ్యమే. ఇద్దరు కలసి ముందుకు నడుపుకోవాలి. అజాగ్రత్తగా ఉంటే ఎవరైనా దాన్ని విచ్ఛిన్నం చెయ్యవచ్చు. జాగరూకతతో ఏ ఒక్కరైనా రక్షించవచ్చు. ఇద్దరు కలిస్తే గృహాన్ని స్వర్గసీమ చేసుకోవచ్చు. బెడిసికొడితే నరకలోకంగా మారవచ్చు.

సత్యభామ ఉన్ముఖంగా వింటున్నది. ద్రౌపది దీక్షతో ప్రవచిస్తున్నది. యాజ్ఞసేని ద్రౌపదీ ప్రవచనం – "వివాహాలన్నీ శుభాకాంక్షలతో ప్రారంభమౌతాయి. ఆశీస్సులు, ఆశంసలు సమైక్య సుఖ సందర్శనాలతో ఆరంభమౌతాయి. ఇంతటి శుభప్రారంభాన్ని దుఃఖమయం చేసేదేమిటి? సుఖమయం చేసేదేమిటి? ప్రియమైన సత్యా! రెండు పరిధులున్నాయి. ఒక అనైక్యరూపమైన దుష్టపరిధి. ఇంకొక సమైక్య రూపమైన అమూల్య పరిధి.

"ముందు దుర్వార్తలను ప్రస్తావించుకొని తరువాత సద్వార్తల గూర్చి చెప్పుకొందాం. అనైక్యరూపమైన దుష్టపరిధిని గూర్చి ప్రస్తావిస్తాను. దుష్టపరిధి ఆశనిరాశలు, పుస్కార తిరస్కారాలతో నిండి ఉంటుంది. నిరాశకు నిర్లక్ష్యమే హేతువు. ఇద్దరు జీవిత భాగస్వాములు ఒకచోట చేరినప్పుడు అది అంతులేని తియ్యని వెన్నెల రేయిలా ఉంటుంది. అద్భుతంగా ఉంటుంది. దంపతుల్లో ఒకరు రెండవారిలోని మంచినే చూస్తారు, రెండవవారికి సాయపడేందుకు ఎంతైనా ప్రయత్నిస్తారు. తోడునీడగా ఉంటారు. ఆ చిన్న సానుభూతి సాహాయ్యాలే మహాదాన సౌభాగ్యాల్లా కనిపిస్తాయి. అంతా బాగే ఉంది. ఇక అప్పుడు కోరికలు పొడసూపుతాయి. భాగస్వామి మొదట్లో ఇచ్చిన చనువు ఇప్పుడు అధికారంగా హక్కుగా మారుతుంది. ప్రతి భాగస్వామి రెండవ భాగస్వామిని

అది కావాలి, ఇది కావాలి అని ఆశించటం మొదలౌతుంది. అది అట్లాగే కొనసాగుతూ ఆశలు తామరతంపరల్లా పేరుకొంటాయి.”

“ఆశలు చాలా విలక్షణమైనవి. ఒక ఆశ సఫలమైందంటే ఇంకా అనేక ఆశలు పొటమరిస్తాయి. ఆశలు కీకారణ్యంలా ఆవిర్భవిస్తాయి. ఆశలు తీర్చేందుకు భాగస్వాములు చర్యలకు పూనుకోవాలి. ఆదిలో భాగస్వామి ఆశలు సఫలం చేసేందుకు ఎంతో ప్రయత్నం జరుగుతుంది. ఒక్కోసారి ఆశలు అసంపూర్ణంగా ఫలించటం అసంతృప్తికి దారితీస్తాయి. అసంతృప్తవాంఛలు చిన్నవే అయినా, క్రమంగా పెద్దవౌతాయ్ఝ్మ చికాకులకు, అసౌకర్యాలకు దారితీస్తాయి. పరస్పరం నిర్లక్ష్యభావానికి దారితీసి కష్టకారణమౌతాయి.”

“అప్పుడు భాగస్వాముల్లో ఒకరు తాను నిర్లక్ష్యానికి గురైనట్లు భావిస్తారు. నిర్లక్ష్యమనేది ఒక రకమైన శిక్షే. నిర్లక్ష్యం చేయబడ్డవ్యక్తి రెండోవ్యక్తికి సంబంధించిన పనుల పట్ల నిర్లక్ష్యం చూపవచ్చు. అప్పుడు రెండోవ్యక్తి కూడా తాను నిర్లక్ష్యానికి గురైనట్లు బాధపడవచ్చు. ఇట్లా ఉభయుల అనుభూతులు గాయబడతాయి. గాయపడే మనసులు మరింత నిర్లక్ష్య భావాన్ని పెంచుతాయి. నిర్లక్ష్యత బలపడుతుంది. అదే నిరసనకు దారితీస్తుంది. ఇప్పుడిక ఒక ‘నిరసన’ భావం ప్రారంభమౌతుంది. ‘ఆశాభావం’లో భాగస్వాములు పరస్పరం ఆప్యాయతతో చూచుకొంటారు. నిర్లక్ష్యభావంతో భాగస్వాములు ఒకరికొకరు చూపుల్లో కూడా దూరమౌతారు. నిరసనలో భాగస్వాములు ఒకర్నొకరు చిన్నచూపు చూస్తారు. నిరసనలో ఒకర్నొకరు చూచుకోవాలనే ఆసక్తి కూడా భగ్నమౌతుంది.”

“ఈ దశలో అసంతృప్త వాంఛలో అసంపూర్ణ చర్యలు, నిర్లక్ష్య తీవ్రతలు, గాయపడిన మనసులు, నిరసనానుభూతులకు, అపార్థాలకు దారితీస్తాయి. భాగస్వాముల పరస్పర అసహ్యాభావంతో వ్యతిరేకపు ఆలోచనలు వృద్ధిచెందుతాయి. పరస్పరం ఒకరి పరిసరాలు ఒకరు చూడాలనే ఆసక్తి కూడా చూపరు. ఏకాకితనం నిండుకుంటుంది. ఇంతకుముందు భాగస్వాములుగా ఉన్నవాళ్లు ఇప్పుడు ఎవరి ప్రపంచం వారిదిగా ఉంటారు.”

“ఆవిధంగా ‘ఆశించటం, నిర్లక్ష్యం చేయటం, చిన్నపుచ్చటం, నిరాకరించటం’ అనే అసంపూర్ణ చర్యలతో, గాయపడిన మనసులతో, అపార్థం చేసుకొన్న సత్యాలతో, వ్యతిరేక భావాలతో ఒక దుష్టపరిధిగా మారుతుంది. అందులో భాగస్వాములు ముందు బందీలై తరువాత వియోగావస్థ ననుభవిస్తారు.’

ద్రౌపది చెప్పటం ఆపింది.

సత్య విచారంగా ఉంది. ఆశించిన భావాల బరువు, నిర్లక్ష్యపు కంటకాలు, అవమాన మేఘాలు, నిరాకరణమనే విషం – అన్నీ ఆమెకు అవగతమైనాయి. ఆమెకు పూర్వ స్మృతులు – జ్ఞాపకం వచ్చాయి. కృష్ణుని నుండి తాను ఎన్ని ఎన్ని ఎన్నెన్నిసార్లు ఆశించిందో జ్ఞప్తికి వచ్చాయి. తలిదండ్రులను కూడా మరచి కృష్ణుడు ఎప్పుడు తనతోనే ఉండాలని ఆశించింది. ఆయన తక్కిన భార్యలందర్నీ – రుక్మిణితో సహా అందర్నీ విస్మరించాలని ఆశించింది. చెప్పినట్లు తాను ఆడమన్నట్లు ఆయన ఆడాలని ఆశించింది. దేవలోకపు పారిజాతాన్ని తెచ్చి కృష్ణుడు తన పెరటిలో నాటాలని కోరింది. కృష్ణునకు అగ్రజుడైన ఇంద్రుణ్ణి విజితుణ్ణి చేసి తన కోర్కె తీర్చాలనుకొన్నది. ఔను అదంతా కృష్ణుని ఉదాత్తత. అంతులేని ఆమె కోరికలు తీర్చాలని యత్నిస్తూ ఎప్పుడు చిరునవ్వుతో ఆమెను లాలిస్తూ ఉండేవాడు.

సత్య ద్రౌపది వంక చూచి ఆమె చేయిపట్టి పశ్చాత్తాపపడుతున్నానన్నది. ద్రౌపది చిన్నగా నవ్వుతూ అన్నది "ఆ మాట నాకు కాదు, నీవు కృష్ణునకు చెప్పాలి"

అట్లాగే "తప్పక చెపుతాను, కాని యాజ్ఞసేనీ! ఈ దుష్టభావనా పరిధి నుండి బైటపడే మార్గమేమిటి" అని అడిగింది సత్య.

గర్వస్వభావి అయిన సత్యభామ అట్లా పరిణత మనస్కురాలైనందుకు ద్రౌపది చాలా సంతోషపడింది. ఆమె అన్నది "సత్యా! ఈ పున్నమినాటి వెన్నెలలో నీవు పరమాద్భుతంగా కనిపిస్తున్నావు. చంద్రునికంటే నీ వదనమే కొంచెం ఎక్కువ బాగా ఉంది." అంటూ సత్యను తన దగ్గరకు తీసుకుంటూ ముద్దాడింది. సత్యభామ కూడా తిరిగి ద్రౌపదిని ముద్దాడింది. ఇద్దరు నవ్వుకున్నారు. అనుకోని శక్తులు ఆత్మశక్తిని ఇనుమడింపజేస్తాయి. ద్రౌపది అన్నది "ప్రియమైన సత్యా! అనైక్యభావ దుష్టపరిధి నుండి బయటపడే మార్గం చెప్పటానికి ముందు సమైక్య భావపరిధి ఎంత అమూల్యమైందో చెప్పనీ." పండువెన్నెల సత్యభామ భావపరిధిని కూడా మార్చింది. ఆమె మాటలకందని మహానందంలో తేలియాడింది.

యాజ్ఞసేని, కృష్ణ అనే సార్థకనామాలు గల ద్రౌపది చెప్పసాగింది. "అమూల్యమైన జ్ఞానపరిధి సంకల్ప–ఆచరణ–స్థితి–సంతృప్తులపై ఆధారపడిన పరిధి. భాగస్వాములిద్దరు

సన్నిహితులైనప్పుడు మొదట్లో వెన్నెల రేయి విహారం కొనసాగినట్లుంది. అది ఆశ్చర్యంగానే ఉంటుంది. ఒకరికొకరు సాహాయ్య సానుభూతులు చూపుకొంటూ సంతోషంగానే ఉంటారు. అంతా బాగానే ఉంటుంది."

సత్యభామకు కృష్ణుడు చూపిన ఆదరాభిమానాలు జ్ఞప్తికి వచ్చాయి. స్వర్గం నుండి పారిజాత వృక్షం తీకుసురావటం మాత్రమే కాదు, నరకుడితో యుద్ధం చేయవలసి వచ్చినప్పుడు తనకు తోడుగా సత్యను మాత్రమే తీసుకువెళ్ళాడు. ఆమె యుద్ధ వీరత్వాన్ని నైపుణ్యాన్ని ఎంతగానో మెచ్చుకొన్నాడు. ఈ చనువు ఆయన తక్కిన భార్య లెవ్వరికీ ఇవ్వలేదు. ఇట్లా ఆలోచిస్తుంటే కృష్ణుడిలో వేనవేల అభిమానాంశాలు గోచరించాయి. జీవిత భాగస్వామిగా అతడు తనకు చేయనిది ఏమీలేదు.

సత్య ద్రౌపదివంక చూచింది. ద్రౌపది చెపుతూనే ఉంది. "అమూల్యమైన సత్పరిధిలో అన్నీ అనుకూల భావాలే! దుష్టపరిధిలో అన్నీ ప్రతికూల భావాలే. కనుక ఓ సత్యా! వ్యతిరేక భావాల నుండి అనుకూల భావాలవైపు మళ్లు దుష్టపరిధి నుండి సత్పరిధికి సాగివచ్చే మార్గం ఇదే. అనుకూల భావాలను ఆచరణాత్మకం చేసుకో. సమైక్య భావాలు, అనుభూతులు సత్యప్రమాణా లౌతాయి. నే చెప్పింది స్పష్టంగా ఉందా?" "ఔను, ఔను అంతా సత్యబద్ధంగా ఉంది" అన్నది అందాల సత్యభామ. కృష్ణుడు దరహాసవదనంతో ఎప్పుడు అనుకూలుడుగానే ఉంటాడని ఆమె గుర్తించింది. ఒకరకంగా తాను అదృష్టవంతురాలనని అనుకొన్నది.

సత్య నిలువబడింది. ద్రౌపదికి దగ్గరగా వచ్చి సాష్టాంగ నమస్కారం చేసంది. "యాజ్ఞసేనీ! నాకు నీవు గురుమూర్తి" వన్నది. ద్రౌపది "కాదు కాదు, మనం స్నేహితురాంద్రం, పరమ బంధువులం పరమాత్మ బంధువులం." సత్య అన్నది

"పాంచాలీ! నీవు ఎంతో వివేకశాలినివి. ఇదంతా నీవెక్కడ నేర్చుకొన్నావు?" ద్రౌపది ఎంతో గౌరవభావంతో చెప్పిది. "మా అత్తగారైన కుంతీదేవి నాకు ఇదంతా ప్రబోధించింది. ఆమెగారే నాకు గురుమూర్తి. ఎక్కడైనా అత్తగార్లు కుటుంబ సమైక్యాన్ని బోధించగల మహోపాధ్యాయినులు. స్త్రీలకు తల్లులు ఉపాధ్యాయినులు మాత్రమే. అత్తగార్లు మహోపాధ్యాయినులు. అమ్మలు అమ్మలు మాత్రమే అయితే అత్తలు అత్తమ్మలౌతారు." ఇద్దరూ నవ్వుకొన్నారు.

సత్యభామ అనుకొన్నది "నాకు ఇద్దరత్తమ్మలు – దేవకి యశోద – కనుక నేను ఎక్కువ అదృష్టవంతురాలిని. నేను ద్వారకకు తరలిపోగానే వారిద్దరినీ కలుసుకొని వారి నుంచి ఎంతో నేర్చుకోవాలి." ద్రౌపది అన్నది "మనం మనకు దగ్గర్లోనే ఉన్న సభాసదుల వద్దకు పోదాం. మహర్షి వాక్కులు వినాలి."

ఒకరికొకరు చెట్టపట్టాలుగా చేతులు కలుపుకొని మహాజనం దగ్గరకు వెళ్ళారు. పున్నమి చంద్రుడు పైనుంచి చిరునవ్వు చిందించాడు.

కథ ఇంకా ముగియలేదు.

***ప్రతికూలభావాల నుండి అనుకూలభావాల వైపుకు కదలిరా.***
***అనుకూల భావాలు అసంపూర్ణ క్రియల నుండి సంపూర్ణ క్రియల వైపుకు కదలివస్తాయి. గాయపడిన భావాల నుండి సమైక్యభావాల వైపుకు కదలిరండి. సమైక్యభావాలు అపార్థ సత్యాల నుండి అవగత సత్యాల వైపుకు కదలివస్తాయి.***

# 95. రుక్మిణీ సత్యభామ విశ్వాసాంగీకారాలు

కథ ముగియట మనేది లేదమ్మ కొనసాగుతూనే ఉంటుంది.

కృష్ణపాండవుల చుట్టు చేరి ఉన్న వారినందరిని సత్యభామ ద్రౌపది సమీపించే సరికి మార్కండేయ మహర్షి దేవసేనాపతి అయిన స్కందునకు సంబంధించిన మంత్రాల వివరణ ముగిస్తున్నాడు.

సత్యభామా ద్రౌపదులు సన్నిహితంగా వచ్చేవేళకు మార్కండేయుడు మంత్రముల స్వస్తి పలకటం జరిగింది. కృష్ణుడు లేచి మహర్షి ఆశీస్సులు అందుకొంటున్నాడు. కృష్ణు దన్నాడు “ఇది పున్నమనాటి రేయి. అడవి ఎంతో అందంగా ఉంది. ఈ పున్నమి వెన్నెలలో యీ తిరుగు ప్రయాణంలో అడవి అందాన్ని మా ప్రియ సత్యభామ చూడాలని నేను అభిలషిస్తున్నాను.”

నకులుడు అడిగాడు “అడవిలోకి మీతోపాటు నేనుకూడా వచ్చేదా?” కృష్ణుడు కూడా నవ్వి సాత్యకి వంక చూచాడు. సత్యభామ అన్నది “మీకు ఆందోళన వద్దు ఆత్మీయుడైన సాత్యకి మాతోనే ఉన్నాడమ్మ మాకు ఏ అపకారమూ జరుగదు.” ద్రౌపది నకులునితో అన్నది “ప్రియమైన నకులుడుగారూ! సత్యభామ శక్తిసామర్థ్యాలు మర్చిపోవద్దు. ఆమెగారు నరకాసురు నెదుర్కొని సమరంలో అతని అంతు చూచింది.”

అందరూ చప్పట్లు కొట్టారు. సత్యకు సంతోషంగానే ఉంది కాని కొంచెం సిగ్గుపడింది. కృష్ణునివంక వ్రేలు చూపుతూ “అదంతా ఆ మహానుభావుని వల్లనే” అని అన్నది. “అంతేకాదు నాద్వారా విజయం సాధించింది ఆయనగారే. పట్ల వారికి గల ప్రేమ కారణంగానే విజయగౌరవం నాకు దక్కేట్లు చూచారు. ” సత్యభామలో క్రొత్తగా కనిపించే నూతన వినయస్వభావం గర్వరాహిత్యం అందరికీ అచ్చెరువు గొల్పింది. ద్రౌపది సంతుష్టురాలైంది. మార్కండేయు డన్నాడు “కృష్ణు డెక్కడ ఉంటే అక్కడ ప్రపంచమంతా పాదాక్రాంతమౌతుంది. కృష్ణుడు రథం వైపు వెళ్ళాడు. సత్యభామ ద్రౌపదిని కౌగిలించుకొని “దేశికురాలా! వందనమ్మ నీవేమీ ఆందోళనపడనక్కరలేదు. బాధలన్నీ తొలగిపోతాయి. నీవు త్వరలో మరల భారత మహారాజ్ఞి వౌతావు” అన్నది.

ద్రౌపది కృష్ణునివంక చూచి “అది ఆ మహానుభావుని కరుణ” అన్నది కృష్ణుడు

చిరునవ్వు నవ్వాడు; ద్రౌపది వెన్నుతట్టి - సత్య రథమెక్కేందుకు సాయపడి, తానూ రథమెక్కాడు. సాత్యకి విల్లమ్ములతో సత్యాకృష్ణులకు ముందున్న ఆసనంలో కూర్చున్నాడు రథం కదిలింది.

మార్గంలో కృష్ణుడు అడవి అందాన్ని, ఉద్భిజ్జములైన మొక్కల వింతల్ని జంతుప్రపంచ విశేషాల్ని వివరిస్తున్నాడు. పూర్ణచంద్రుడు ప్రకాశిస్తున్నాడు. సాత్యకి ఏకాగ్రమనస్కుడై ఉన్నాడు.

సత్య కృష్ణవాక్కులు అర్థార్థంగా వింటున్నది. ఆమె మనసంతా జీవిత భాగస్వామ్య సమైక్య ప్రబోధంపై కేంద్రీకృతమై ఉంది. ఆమె కృష్ణునకు సన్నిహితంగా కూర్చొని కృష్ణునివంక మాటిమాటికి ప్రేమతో మాత్రమే కాక నూతనమైన గౌరవ ప్రశంసాభావాలతో చూస్తున్నది. కృష్ణుడు సత్య హృదయపరిణామాన్ని పసిగట్టాడు. సత్యపై ద్రౌపదీ ప్రభావం ఏవిధంగా ప్రసరించిందో కూడా దర్శించగలిగాడు.

సత్య ఆలోచించుకోసాగింది. అష్టభార్యలతో కృష్ణుని జీవిత భాగస్వామ్యం సమీక్షించు కోసాగింది. అష్టభార్యలంటే రుక్మిణి, జాంబవతి, మిత్రవింద, నాగ్నజితి, కాళింది, భద్ర, లక్షణ, తాను. ఈ అష్టభార్యలతో కృష్ణునకు శ్రేష్ఠమైన సంబంధాలున్నట్లే కనిపిస్తున్నది. కాని రుక్మిణితో గల భాగస్వామ్యం పరిపూర్ణము, సమగ్రము అనిపిస్తున్నది. తనతోసహా తక్కిన ఏడుగురితో కృష్ణునకు అప్పుడప్పుడు చిరాకులు చికాకులు రాకపోలేదు. అందుకు కారణం ఈ ఏడుగురిలో పరిపూర్ణ అవగాహనా దృష్టి లేకపోవటమే కావచ్చు. అటువంటప్పుడు కృష్ణ రుక్మిణుల భాగస్వామ్యమే ఆదర్శప్రాయమైందని ఆమెకు అనిపించింది. దీని రహస్యం ఏమిటి? కృష్ణుణ్ణి తాను అడగవచ్చు; కాని ఇప్పుడు కాదు; సత్య ఆలోచించసాగుతూనే ఉన్నది. కృష్ణుడు సంతోషంగానే ఉన్నాడు. కృష్ణుడు, సత్యభామ సంభాషణ లేకుండా నిశ్శబ్దంగా ఉన్నారు. సాత్యకికి ఆశ్చర్యంగా ఉంది. ముఖ్యంగా వదినగారైన సత్యభామ అంత నిశ్శబ్దంగా ఉండటం అతనికి అచ్చెరువు కొల్పింది. సాధారణంగా ఆమె మాట్లాడటం మొదలుపెడితే అంతూదరీ ఉండదు. ఈవేళ ఆమె ప్రవృత్తి విచిత్రంగా ఉంది. కృష్ణుడికి విషయం తెలుసు.

అయినా ఆయన సత్యను అడిగాడు "ప్రియాతి ప్రియమైన ఓ సత్యా! ఇంతకు నీకు పాంచాలి ద్రౌపదికి మధ్య జరిగిన వ్యవహారం ఏమిటి?" సత్యభామ చిరునవ్వు నవ్వి ప్రియ కృష్ణుని భుజం చుట్టు తన చేయివేసి అన్నది "అబ్బే, ఏం లేదు. అది ఆడువారి

మధ్య జరిగిన సంభాషణ. తమరు తెలిసికోవలసింది ఏమీ లేదు. సాత్యకి పెద్దగా నవ్వాడు. సత్య అడిగింది "ఏం నాయనా? అంత నవ్వు తెప్పించే అంశం ఏమిటో!" సాత్యకి చెప్పాడు "నీ వీ విషయాలు ఎవరికి చెపుతున్నావంటే అన్నీ అంతకు ముందే ఎవరికి తెలుసో వారికి చెపుతున్నావు. ఆయన నీవు చెపితే తప్ప తెలుసుకోలేనివాడుకాడు వదినా?". సత్యకూడా మెల్లగా నవ్వుకొంటూ అన్నది 'అట్లా అయితే నాకు యాజ్ఞసేనికి మధ్య ఏం జరిగిందో ఆ సర్వజ్ఞుడే స్వయంగా చెప్పవచ్చుగదా!". కృష్ణు దన్నాడు "మహా రహస్యాలు వెల్లడించదగినవికావు.

సత్యా కృష్ణుల ప్రయాణం సాగుతూనే ఉన్నది. నిశ్శబ్ద గంభీరాలోచనలతో, చిరునవ్వులు చిందే చూపులతో, ఆత్మీయ సన్నిహితత్వంతో. ఈ వింత దంపతులతో కలసి ప్రయాణం చేయటం సాత్యకికి సంతోషంగానే ఉంది. "ఇంతలో ఒక అందమైన అడివిపూల చెట్టు కనిపించింది. సాత్యకి రథం ఆపించి కిందికి వెళ్లి అడివిపూల గుచ్ఛం చేసి వదిన గారికి అర్పించాడు. సత్యకృష్ణులు చాలా సంతోషించారు. సత్య ఆ పుష్పగుచ్ఛం రుక్మిణికి సమర్పించాలని సంకల్పించింది. వారి ప్రయాణం మరల సాగింది. మధ్యలో విశ్రాంతి, మళ్ళీ ప్రయాణం, మళ్ళీ విశ్రాంతి. ఎట్లాగైతేనేం? ద్వారక చేరుకొన్నారు. సరిగా ఆ రోజు సాయంకాలమే సత్య రుక్మిణికి తా నామెను కలుసుకోదలచుకొన్నట్లు కబురు పంపింది. ఇది ఒక విధంగా వింతగానే ఉంది. సత్య ఒకరింటికి ఎప్పుడో కాని వెళ్ళదు. పని ఉన్నవాళ్ళెవరో వారే తన యింటికి రావాలి. సత్య రుక్మిణి యింటికి వెళ్ళిన సందర్భాలు ఒకటి రెండు మాత్రమే. అవీ కృష్ణుని పుట్టినరోజు పండుగలు. మరి ఇప్పుడో! అక్కగారైన రుక్మిణిని కలుసుకొనేందుకు ఆమె అనుమతిని అడుగుతున్నది.

రుక్మిణి వయసులో పెద్దదైన తన చెలికత్తె నొకామెను సత్యభామను తీసుకొని రావలసిందిగా చెప్పిపంపింది. సత్యభామకు రుక్మిణి తన ద్వారం దగ్గరే ఆప్యాయంగా స్వాగతం పలికింది. సత్యకు తన సంభాషణను ఎట్లా ప్రారంభించాలో ఒక నిశ్చయం ఏర్పడలేదు. కాని అది అంత సమస్యేమీ కాదు. రుక్మిణి సత్యను కౌగిలించుకొని లోపలికి తీసుకొని వచ్చి అసీనురాలిని చేసింది. అక్కడ సేవక బృందం చాలా ఉంది. సత్య నిలువబడి రుక్మిణిని సమీపించి పాదనమస్కారం చేసింది. అనూహ్యమైన ఈ గౌరవం ఆర్ద్రహృదయయైన రుక్మిణి హృదయం మరింత ఆర్ద్రం చేసింది. సత్యను పైకిలేపి తన ప్రక్కన కూర్చోబెట్టుకొంది.

రుక్మిణి అన్నది "సోదరీ! నేను నీకు చేయగలిగిందేమిటి? నీవు బాగున్నావుకదా! నీ కామ్యక వనయాత్ర సుఖంగా జరిగిందికదా! ప్రేమాస్పదుడైన మన స్వామి – కృష్ణస్వామి తన ప్రేమాలోకనములు నీ మీద ప్రసరింపజేశాడుగదా! ద్రౌపది ఎట్లా ఉన్నది? పాండవులందరు క్షేమమేకదా! ధౌమ్యగురు వెట్లా ఉన్నాడు?" రుక్మిణి వేసే ఈ కుశలప్రశ్నల వల్ల అందరిపట్ల రుక్మిణికి గల సౌమనస్యభావం సత్యకు స్పష్టమైంది. సత్య ఈ ప్రశ్నలన్నిటికీ వినయగౌరవాలతో జవాబు చెప్పింది. సాధారణంగా ఆమెలో ఉండే దుడుకుతనం మచ్చుకైనా కనపడలేదు. సత్య లేచి, తన ప్రక్కనున్న కామ్యక వన పుష్పగుచ్ఛం తీసుకొని రుక్మిణికి బహూకరించింది.

"అక్కగారూ! ఇవి కామ్యకవన కుసుమాలు. నా కోరికపై సాత్యకి నీకోసం ఇవి సేకరించాడు" అన్నది సత్య. రుక్మిణి "ఓ, అట్లాగా! అక్కడ కూడా నన్ను నీవు జ్ఞప్తిలో ఉంచుకొన్నావు." సత్య "ఔను, నేను పున్నమినాడు ద్రౌపదిని కలసిన దగ్గరనుండీ నీవు నా మనోబుద్ధులు ఆక్రమించుకొనే ఉన్నావు." రుక్మిణి అడిగింది "ఉత్తమురాలైన ద్రౌపది నిన్ను ఎట్లా ఆహ్వానించింది? నీతో ఏం చెప్పింది?" సత్య ద్రౌపది చెప్పిన సమైక్య భాగస్వామ్య ప్రస్తావన అంతా చెప్పింది. రుక్మిణి అంతా శాంతంగా విని అన్నది "ప్రియమైన ఓ సత్యా! నీకు ఈ రాత్రి ఇక్కడే విందు ఏర్పాటు చేసే చనవు తీసుకొన్నాను. నీకు సమ్మతమేగా?" సత్యకు ఆనందాశ్చర్యాలు కలిగాయి. "నేను నీకు కృతజ్ఞురాలను" అని నమస్కరించింది. "చెల్లి సత్యా! నీవు ఈ రాత్రికి ఇక్కడ ఉంటావుగదా!" అని అడిగింది. సత్యభామ 'కాదు' అనలేకపోయింది. నిజానికి ఆమె కొంచెం అలసిపోయి ఉన్నది. కనుక ఉండిపోవటమే మంచిదని అనుకున్నది. రుక్మిణి అన్నది "ఔను, నీవు అలసిపోయి ఉన్నావని నాకు తెలుసు. ఈవేళ ఇక్కడ ఉండి విశ్రాంతి తీసుకో." సత్య సంతోషంతో అట్లాగే నన్నది. అప్పుడు రుక్మిణి అన్నది "ద్రౌపది నీకు చెప్పింది అత్యంతాశ్చర్యకరమైన మార్గం. ఆమె ఆ మార్గంలో పయనించి అయిదు పర్యాయాలు కృతకృత్యురాలైంది. నేను ఆమెతో పూర్తిగా ఏకీభవిస్తాను."

సత్య రుక్మిణితో అన్నది "మన కృష్ణస్వామితో నీ భాగస్వామ్యం పరిపూర్ణమైంది. దీని రహస్యమేమిటి? నేను ప్రత్యేకంగా తెలుసుకోవలసింది వేరేదైనా ఉందా? నాకు అది ప్రబోధించు. ఈ క్షణం నుంచి నీవు నాకు అక్కగారివి మాత్రమే కాద్సు గురువుగారివి కూడా." రుక్మిణి చెప్పింది "ప్రియమైన సత్యా! నీకు ద్రౌపది చెప్పింది రూపాంతర

ప్రక్రియ. బాహ్యపరిస్థితులతోను, పరుల ప్రవర్తనతోను సంబంధంలేని నిరంతరమైన అనుకూల భావనా స్థాయిలోను ఉండిచెప్పిన మాట్మ అంతేకాదు, దుష్టపరిధికి, అమూల్యపరిధికి తోడుగా భాగస్వామ్యాన్ని నడిపించే సాధనాలు రెండున్నాయి. ఇవి చాలా ముఖ్యమైనవి. మన కృష్ణయ్యగారు, నేను అనుసరించేవి ఈ సాధనాలే." సత్య ఈ మాటలు వింటూనే రుక్మిణికి సన్నిహితంగా వచ్చి "అక్కగారూ! ఏమిటవి?" అని అడిగింది. సత్య – రుక్మిణితో ఎంత ఎక్కువసేపుంటే అంతసేపు ఆమె మాటలు ఎంత ఎక్కువగా ఉంటే అంత ఆప్యాయంగాను అనిపించి – రుక్మిణితో అనుకూలంగా ఉండసాగింది. రుక్మిణిపట్ల ఆమెకు గౌరవభావం అధికం కాసాగింది. రుక్మిణి అన్నది "ప్రియమైన సత్యా, జాగ్రతగా విను. విశ్వాసం, అంగీకారం అనేవి భాగస్వామ్యానికి మూలస్తంభాలవంటి రెండు ప్రబల సాధనాలు. ఈ రెండు సాధనాలు కలిసికట్టుగా పనిచేస్తే భాగస్వామ్యం చక్కగా ముందుకు సాగుతుంది. ఊరికే సాగిపోవడం కాద్మ్మ మహానదిలో మంచి నౌకలా సాగిపోతుంది."

సత్యకు ఆ మాటలు ఎంతో ఆసక్తిని కలిగించాయి. "బ్రహ్మాండగా ఉంది" అన్నది. రుక్మిణి అన్నది "సత్యా! భాగస్వాముల మధ్య విశ్వాసం, అంగీకారం అనేవి పరిపూర్ణంగా ఉంటే వారు పరస్పర సహకారులౌతారు. సహకారులు ఒకరికొకరు సాయపడతారు. విశ్వాసాంగీకారాలు ఉంటే మహత్తరమైన శక్తి సానుభూతి ఏర్పడతాయి. భాగస్వామ్యానికి ఆదర్శప్రాయమైన స్థితి ఇదే."

"విశ్వాసం ఉండి అంగీకారం లోపించిందనుకో, భాగస్వాములు ప్రతికక్షు లౌతారు. విశ్వాసం సంపూర్ణగా ఉంటే భాగస్వామ్యంలో దోషం లేదు. సహకారులు పరస్పరం సహాయం చేసుకొంటూ ఉంటే, ప్రతిపక్షులు పరస్పరం వృద్ధి చేసుకుంటూ ఉంటారు. సహకారుల స్థితి బలకరమైన ఆహారం వంటిది. ప్రతిపక్షుల స్థితి రోగం కుదిర్చే మందువంటింది. రెండూ అవసరమే కాని ఆహారపు అవసరం ఎక్కువగా ఉంటూ మందుల అవసరం తక్కువగా ఉండాలి. ఆహారం మంచి పరిమాణంలో తీసుకోవాలి. ఔషధం పరిమిత సమయంలో పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. మందు లెక్కువై ఆహారం తక్కువైతే అదే ఒక సమస్య. విశ్వాసం, అంగీకారం 70%, 80% నిష్పత్తిలో ఉండాలి. అనంగీకారం విశ్వాసంతో 20%, 30% నిష్పత్తిలో ఉండాలి. విశ్వాసం ప్రదర్శితంకాదు. అంగీకారం అవశ్యం ఉండాలి."

"ఇప్పుడు మనం మూడవస్థితికి వద్దాం. విశ్వాసాంగీకారాలు రెండూ లేనప్పుడు సాధారణ భూమిక లేకుండానే భాగస్వాములు బద్ధ విరోధులౌతారు. ఈ స్థితిలో బుద్ధులు, హృదయాలు ఒకటి కావు. భాగస్వాము లిద్దరు శత్రువులౌతారు. పరస్పరం భౌతికంగా, ఆవేశాత్మకంగా, వైజ్ఞానికంగా, ఆధ్యాత్మికంగా అంతమొందించుకోవటానికి పిచ్చి ప్రయత్నం చేసుకొంటారు. ప్రమాదకరమైన ఈ బాంధవ్యాన్ని తొలగించుకోవాలి."

ఇప్పుడు నాల్గవ స్థితిని గూర్చి ఆలోచిద్దాం.

"విశ్వాసం లేక, అంగీకారం మాత్రమే ఉంటే భాగస్వాములు హృదయం లేని కార్యకర్తలౌతారు. వారు కలిసి ఉన్నారన్నమాటే కాని అది నిజమైన కలయిక కాద్సుృ మనసులు కలవని కలయిక మాత్రమే. ఈ దశలో తలలు కలుస్తాయి. హృదయతంత్రులు కలవవు. అస్థిరమైన ఈ సంబంధం రాజకీయపు ఒప్పందం లాంటింది. ఒక చిన్న అభిప్రాయభేదం వచ్చినా వారు బద్ధశత్రువు లౌతారు. విశ్వాసం లేని ఒప్పందాలతో ఉన్న కార్యకర్తలు విచిత్రపు సహవాసుల్లా ఉంటారు." సత్య గాఢమైన శ్రద్ధాసక్తులతో వింటున్నది.

రుక్మిణి మళ్లీ అందుకొన్నది "ఇప్పుడు మనం ముందుగా విశ్వాసాంగీకారాలు, హృదయాలు బుద్ధులు, సంబంధబాంధవ్యాలు సహకారుల వంటివై సమైక్యం చెందినప్పుడు ఆ స్థితిని సమీక్షిద్దాం."

దీని తరువాత రెండవదిగా మన విచారించవలసిందేమంటే – విశ్వాసముండి అంగీకారం లేకపోవటం, హృదయాలు కలసి బుద్ధులు వేరైపోవటం, సంబంధ బాంధవ్యాలు ప్రతికక్షత్వ సూచకం కావటం.

అటు విశ్వాసం, ఇటు అంగీకారం రెండూ లేని స్థితి, అటు బుద్ధులు ఇటు హృదయాలు కలవని స్థితి, సంబంధ బాంధవ్యం శత్రుత్వ సూచకం కావటం.

నాల్గవది – విశ్వాసముండి అంగీకారం లేకపోవటం, హృదయాలు కలవక బుద్ధులు మాత్రమే ఒకటి కావటం, సంబంధ బాంధవ్యం విచిత్రపు సహవాసుల మైత్రిలో అంతర్భవించటం.

నడుమ నడుమ కొద్దికాలం ప్రతికూలురతోడి సంబంధం, అనుకూలురతోటి అధిక సమయ సంబంధం – అభివృద్ధి మార్గంలో నడిచే భాగస్వామ్య లక్షణంగా భావించవచ్చు.

"విరోధుల తోటి సంబంధం ప్రమాదకరమైన పరిస్థితి. విశ్వాసం బలపడేవరకు పరస్పరం ఒకరికొకరు కొంచెం దూరంగా ఉండటం మేలు. మనసులు కలవని వింత సహకారుల సంబంధం కాలక్రమంగా శత్రుత్వ లక్షణాలతో కొనసాగే అవకాశం లేకపోలేదు. ఈ దశలో విశ్వాసం పెంపొందించుకోవటానికి ప్రయత్నం చెయ్యాలి. ఆ విధంగా విశ్వాసం ప్రాథమికమైన ప్రాముఖ్యం సంతరించుకొంటుంది. అంగీకారం అత్యవసరము, అభిలషణీయం. కనుక సత్యా! విశ్వాసమనేది తాళపుచెవి వంటిది. అది ఉంటే అంతా ఉన్నట్లే. పూర్ణ విశ్వాసంతో అనంగీకార పరిస్థితుల్లో కూడా అంగీకారాలు ఇట్టే ప్రభవిస్తాయి. ఈ విశ్వాస మనేదే లేకపోతే వ్యతిరేకతలు అట్లాగే ఉండిపోతాయి. ఈ వ్యతిరేకతలు ఎక్కడివో కావు. వెనుక కుదుర్చుకొన్న ఆచరింపబడని అంగీకారాల నుండి పుట్టుకొచ్చినవే.'

సత్యభామ సుప్రకాశితంగా ఉంది. "ఔను, ముందు విశ్వాసం తరువాత అంగీకారం." రుక్మిణి అన్నది "అద్భుతం! అది నీకు లభించింది. 51% విశ్వాసమ్మ 49% అంగీకారం. సత్యా! ఈ విశ్వాసాంగీకారాలకు వెనుక ఏముందో, ముందు ఏముందో చూద్దాం. విశ్వాసం వెనుక సంకల్పమ్మ అంగీకారం వెనుక లక్ష్యం ఉంటాయి. కనుక సంకల్పానికి 51%, లక్ష్యానికి 49% ప్రాధాన్యం ఇవ్వు. సంకల్పాలు పరిశుద్ధంగా ఉంటే విశ్వాసం అందులో అంతర్భూతమయ్యే ఉంటుంది. విశ్వాసం వలన బాంధవ్యం పెనవేసుకొని ఉంటుంది. అంగీకారం వలన ఫలితం ఎదురుచూస్తూ ఉంటుంది. కనుక 51% బాంధవ్యానికి, 49% ఫలితాలకు కేటాయించుకోవాలి.

"ఫలితాలతో సంబంధం
సంకల్పాలతో లక్ష్యాలు
అంగీకారంతో విశ్వాసం"

అందమైన పూలకుండల మూల వెనుక ప్రక్కగా మార్జాలదంపతులు కనిపిస్తున్నారు. పిల్లిరాజు, పిల్లిరాణి - ఇద్దరు రుక్మిణీ సత్యల సంభాషణలను శ్రద్ధగా వింటున్నారు. పిల్లిరాణి, రాజు దగ్గరకు వెళ్ళి అన్నది "అద్భుతంగా ఉంది ఈ విజ్ఞానం. దీనిని మన పిల్లి సమాజంలో ప్రచారం చేద్దాం. మనవాళ్లలో కుటుంబ సమైక్యం సాధిద్దాం!". పిల్లి రాజు అందుకొని "అదుగో రుక్మిణి అమ్మవారు ఇంకా ఏదో చెపుతున్నది. మనం వినాలి" అన్నాడు.

రుక్మిణి చెపుతున్నది “మరొక విషయం, విశ్వాసం, సంకల్పాలు, సంబంధాలు ఆధ్యాత్మికమైన లక్షణాలు కూడా. అంగీకారం, లక్ష్యాలు, ఫలితాలు అనేవి భౌతికమైన పదార్థాలు. కనుక ముందు ఆధ్యాత్మికమైనవ్మి తరువాత భౌతికమైనవ్మి ముందు లక్షణాలు, తరువాత పదార్థాలు.”

“కనుక సత్యా! ప్రియుడైన కృష్ణునితోటి నీ జీవిత భాగస్వామ్యంలోను ఇతర సంబంధాలు అన్నింటిలోను – విశ్వాసం సృష్టించుకొనేందుకు ప్రయత్నించు. దానిని పొడిగించుకుంటూ స్థిరపరుచుకో. అప్పుడు సమష్టిగా ఆయనతో ఒక ఒప్పందానికి రా.”

సత్య రుక్మిణి ముందు వినమ్రయై “రుక్మిణి అక్కగారూ! నేను నీకు ఋణపడి ఉన్నాను. దయయుంచి నన్ను నీ శిష్యురాలిగానే ఎప్పుడు భావించ్మ్మ చిన్న చెల్లెల్ని కదా!” అని అన్నది. రుక్మిణి “ఔను, అట్లాగే మన విశ్వాసం సడలదు. మరి విందుకు వెళదామా?” అని అన్నది.

సరిగా ఆ సమయానికి అక్కడకు వచ్చిన కృష్ణ దన్నాడు “ఈ అంశంమీద నేను అంగీకరిస్తున్నాను. విందు పసందుగా ఉంటుందని విశ్వసిస్తున్నాను. మీ యిద్దరితో నేనూ విందుకు వస్తున్నాను.”

రుక్మిణీ సత్య లిద్దరు లేచి సంతోషంతో కృష్ణునకు ఆహ్వానం పలికారు. అందరు విందారగించారు. కామ్యకవనంలో ద్రౌపది తనకేమి బోధ చేసిందో, ద్వారకలో రుక్మిణి ఏమి బోధచేసిందో సత్య అంతా కృష్ణునకు చెప్పింది. కృష్ణ దన్నాడు “అద్భుతం, అద్భుతమ్మ్మ ఇప్పుడు మీరిద్దరు పరస్పర సహకారిణులైనారు. నేనే కొంచెం ఇబ్బందిలో పడ్డాను.” రుక్మిణి అన్నది “లేదు, ఇబ్బందిలో కాద్మ్మ లాభసాటిగా ఉన్నారు.”

సత్య అడిగింది “ద్రౌపది ఈ అంశం గూర్చి ఎందుకు ప్రస్తావించలేదు? పనిచేసే పద్ధతిని గూర్చే చెప్పిందికాని, సిద్ధాంత విషయాన్ని చెప్పలేదు. సిద్ధాంతం పట్ల అవగాహన లేకనా?” రుక్మిణి చిరునవ్వు నవ్వుతూ కృష్ణుని వంక చూచింది. కృష్ణుడు నవ్వుతూ సత్యతో అన్నాడు “ఆమెకు ఖచ్చితంగా తెలుసు. ఇది ఆమె రుక్మిణి నుంచే నేర్చుకొన్నట్లు నాకు చెప్పింది. పదిహేనేళ్ల క్రిందట ఆమె ద్వారకలో ఉన్నప్పుడు రుక్మిణిని కుంతీదేవి లాగో, తన తల్లి లాగో చూచుకొనేది. నీవు రుక్మిణి నుండే నేర్చుకోవాలని తాను ఈ అంశం నీకు చెప్పలేదు.

సత్య అన్నది "మీ యిద్దరి భాగస్వామ్యం పరిపూర్ణమైంది. అయితే ఎవరు ఏ పాత్ర నిర్వహిస్తున్నారో!" కృష్ణ దన్నాడు "ఆమె విశ్వాసం, నేను అంగీకారం." సత్య అన్నది "అయితే ఆమె మూలతత్వం, మీరు భౌతిక తత్త్వ మన్నమాట!" రుక్మిణి అడ్డుతగిలి "కాదు, ఆయనే మూలతత్వమూ, భౌతిక తత్త్వమూ కూడా." సత్య సందిగ్ధంలో పడి "అప్పుడు నే నెవరు?" అని అడిగింది.

కృష్ణుడు రుక్మిణి ఏకకంఠంతో "నీవు నేనే" అన్నారు. కృష్ణుడు మళ్ళీ చెప్పాడు "మనమంతా ఒకటే." అది విని సత్య ఆశీరానందాలు అభివ్యక్తం చేసింది. ఆనందప్రకాశంతో కుంచించుకుపోయింది సత్య. విశ్వ మానందమయమైంది.

***విశ్వాసం మొదటిది. అంగీకారం తరువాతిది.***
***విశ్వాసాంగీకారాలు భాగస్వామ్య నౌకను సురక్షితంగా నడిపే చక్కని సాధనాలు.***
***విశ్వాసముంచి, అంగీకారానికి రా.***

# 96. సరైన జవాబులు - యక్షుడు, యుధిష్ఠిరుడు

హైదరాబాద్ లోని అంతర్జాతీయ నిర్వహణ సంస్థ (International Institute of Management, Hyderabad) శిక్షణ తరగతిలో ప్రొఫెసర్ రాజేశ్వర్ మోతేరామ్ – హాజరైన జనరల్ మేనేజర్లందరికీ కలిపి చెప్పాడు :

"మహాభారతం జ్ఞాన సముద్రం. పాలనకు, పోరునకు, వ్యూహరచనకు, రాజనీతికి దారిచూపటానికి, ధైర్యానికి, దయకు మార్గాతిక్రమణకు, వాటిని నిర్వహించే పద్ధతులకు, ఉపాయాలు, పరిష్కారాలు, జీవితమార్గం – వీటన్నింటికి మూలగ్రంథం, సమన్వయ గ్రంథం. మానవ వర్తనకు, అవసరాలకు, నడవడికి, ఆశయాలకు, విభేదాలకు, సమన్వయాలకు, ఆశలకు, ఉద్యమాలకు, విలువలకు, సిద్ధాంతాలకు సక్రమార్గానికి మహాభారతం ఒక విజ్ఞాన సర్వస్వం."

ధర్మరాజుగా ప్రసిద్ధుడైన యుధిష్ఠిరుడు విపరీతమైన దాహంతో ఒక సరస్సు దగ్గరకు వెళ్లగా అక్కడ చచ్చిపడి ఉన్న తన నలుగురు సహోదరుల్ని చూచాడు. భయంకరమైన ఆ దృశ్యం చూచి దిగ్భ్రాంతుడై కాసిని నీళ్లు త్రాగాలని సరస్సు దగ్గరకు వెళ్ళాడు.

దివ్యశక్తి గల యక్షుడు – యుద్ధంలో స్థిరంగా నుండగల యుధిష్ఠిరుణ్ణి హెచ్చరించాడు "నా ప్రశ్నలకు జవాబు చెప్పకుండా సరస్సులో నీళ్లు త్రాగావంటే నీ తమ్ములకు పట్టిన గతే నీకూ పడుతుంది." యుధిష్ఠిరుడు దాహార్తిని సంబాళించుకొని యక్షునితో "ప్రశ్నలడుగు" మన్నాడు. ఆ యిరువురి మధ్య జరిగిన సంభాషణ మానవులకు నిర్వహణాధికారులకు మార్గదర్శకంగా ఉంటుంది. ఆ ప్రశ్నలు జవాబుల్లో ఉన్న నాయకత్వ నిర్వహణ లక్షణాలను ఇక్కడ పొందుపరిచి చూపాలనుకొన్నాను. ఇది మాటకు మాట యథాతథంగా అనువాదం చేసి చూపే పద్ధతికాదు. భగవాన్ వేదవ్యాస విరచిత మహాభారతం ప్రస్తుత కాలానికి కూడా ఎట్లా అన్వయిస్తుందో చూపటం ప్రధాన లక్ష్యం.

ప్రశ్న 1. యక్షుడు అడిగాడు :
ముందు నా ప్రశ్నలకు జవాబు చెప్పు. ఆ తరువాత నీకు కావలసినన్ని నీళ్ళు త్రాగవచ్చు. ఈ సరస్సు నాదే.

జవాబు 1. యుధిష్ఠిరుడు చెప్పాడు.
ఓ శక్తిమంతుడా! నీ హక్కులను భంగపరిచే ఉద్దేశం నాకులేదు. నన్ను నేను పొగడుకోవటమూ నాకిష్టం ఉండదు. పెద్దమనుషులు ఆత్మస్తుతికి పాల్పడరు. ఏమైనా నా బుద్ధి శక్తి ననుసరించి నీ ప్రశ్నలకు జవాబులు చెపుతాను. దయచేసి ప్రారంభించు.


బాగుంది, నీవు సరైన జవాబులు చెప్పావు ఇప్పుడు చెప్పు! - పరమ ధనవంతుడైన వ్యక్తి ఎవరు?
ఇష్టానిష్టాలకు, ఆనందవిషాదాలకు, భూతభవిష్యత్తులకు అతీతంగా ఉండే వ్యక్తి

ప్ర.2
1. సూర్యుడు దేనివల్ల ప్రశాశిస్తున్నాడు?
2. సూర్యునితో కలసి ఉండే దెవరు?
3. సూర్యుడు దేనిలో అస్తమిస్తున్నాడు?
4. సూర్యునకు ఆధార మేమిటి?

జ2
1. సూర్యుడు ఆత్మశక్తితో ప్రశాశిస్తున్నాడు.
2. సూర్యునితో కలసి ఉండేది ప్రకాశం
3. సూర్యుడు సక్రమ పరిధిలో అస్తమిస్తున్నాడు
4. సూర్యునకు ఆధారం సత్యమే.

ప్ర. 3.
1. మనుష్యుడు దేనివల్ల వివేకవంతు డౌతున్నాడు?
2. మనుష్యుడు దేనివల్ల గొప్పవా డవుతున్నాడు?
3. మనుష్యుడు దేనివల్ల ఇతరులతో సమైక్యం చెందుతున్నాడు?
4. మనుష్యుడు ఏ మార్గం ద్వారా బుద్ధిశాలి అవుతున్నాడు?

జ.
1. మనుష్యుడు జ్ఞానం వల్ల వివేకవంతు డౌతున్నాడు
2. మనుష్యుడు ధ్యానశక్తి వల్ల గొప్పవా డవుతున్నాడు.
3. మనుష్యునకు ఇతరులతో సమైక్యం చెందే శక్తి ధృతి స్థిరత్వాల వల్ల సిద్ధిస్తుంది.
4. జ్ఞాన వృద్ధుల వద్ద నేర్చుకొనే దానివల్ల మనుష్యుడు బుద్ధిశాలి అవుతాడు

ప్ర. 4.
1. వ్యక్తికి దివ్యత్వం ఎట్లా సిద్ధిస్తుంది?
2. వ్యక్తి సాధుశీలు డెట్లా అవుతాడు?
3. వ్యక్తికి మానవత్వం ఎట్లా సిద్ధిస్తుంది?
4. వ్యక్తి దుర్మార్గు డెట్లా అవుతాడు?

జ.
1. వ్యక్తి ఆత్మాభ్యుదయం వల్ల దివ్యుడౌతాడు.
2. తన ఆలోచనలకు శమదమాదులు కూర్చటం వల్ల సాధుశీలు డౌతాడు.
3. వ్యకి మర్త్యుడు కనుక మృత్యుభయం వల్లనే అతనికి మానవత్వం సిద్ధిస్తుంది.
4. వ్యక్తి పరులను దూషించటంవల్ల దుర్మార్గుడు, ధూర్తుడు అవుతున్నాడు.

ప్ర 5. 1. నిర్వహణాధికారిలోని దివ్యత్వ లక్షణం ఏమిటి?
2. నిర్వహణాధికారి యొక్క విధ్యుక్త ధర్మ మేమిటి?
3. నిర్వహణాధికారిలోని దోషం ఏమిటి?
4. నిర్వహణాధికారి పాపి ఎట్లా అవుతాడు?

జ. 1. మూల ద్రవ్య సాధనాలను సద్వినియోగం చేయటం ద్వారానే నిర్వహణాధికారి దివ్య డౌతాడు.
2. పనుల బాధ్యతను స్వీకరించి దానిని పూర్తిగా నిర్వహించటమే నిర్వహణాధికారి ధర్మం.
3. భయపడే స్వభావమే నిర్వహణాధికారిలోని దోషం.
4. అధికార బాధ్యతా విసర్జనమే నిర్వహణాధికారిని 'పాపి'ని చేస్తుంది.

ప్ర. 6. 1. అత్యుత్తమ ప్రయత్నమేది?
2. ప్రయత్నానికి సాధన ప్రక్రియ ఏది?
3. ఏ రకమైన ప్రయత్నం చేయాలి?
4. ప్రయత్నానికి హద్దు ఏది?

జ. 6. 1. జీవితమే అత్యుత్తమ ప్రయత్నం.
2. ప్రయత్నానికి బుద్ధి సాధనం.
3. ప్రయత్నానికి – వార్త, ఉత్తర ప్రత్యుత్తరాలు సాధనం
4. వార్తలు, ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా గోచరించే లక్ష్యమే ప్రయత్నానికి పరమమైన హద్దు.

ప్ర. 7. 1. పై నుంచి పడే వాటిలో ఏది ఉత్తమమైంది?
2. నేలలో పాతిపెట్టే వాటిలో ఉత్తమమైంది ఏది?
3. పేరు సంపాదించుకోదలచిన వారికి ఏది ఉత్తమమైంది?
4. అత్యంత ప్రియమైన మాటలు ఏవి?

జ. 7. 1. పై నుంచి పడే వాటిలో వర్షం ఉత్తమమైంది.
2. నేలలో పాతిపెట్టే వాటిలో బీజం ఉత్తమమైంది.
3. సంపాదించుకొన్న ఆస్తే పేరుప్రతిష్ఠలు తెస్తుంది కనుక అదే ఉత్తమమైంది.
4. కన్న సంతానపు వాక్కులే అత్యంత ప్రియమైనవి.

ప్ర. 8. 1. జీవన్మృతు లెవరు?

జ. 8. 1. అతిథి దేవులతోను, పితృదేవులతోను, పరిచారులతోను కలసి ఆరగించనివారు జీవన్మృతులు.

ప్ర. 9. 1. భరించే శక్తి భూమికంటే ఎవరి కెక్కువ?
2. ఆకాశం కంటే ఉన్నతమైన వారెవరు?
3. వాయువు కంటే ఎక్కువ వేగం ఎవరి కున్నది?
4. మనిషికి అత్యంత బాధాకరమైం దేది?

జ. 9. 1. భూమికంటే తల్లికే భరించే శక్తి ఎక్కువ.
2. ఆకాశం కంటే ఉన్నతుడు తండ్రి.
3. వాయువేగం కంటే మనోవేగం ఎక్కువ.
4. మనిషికి అత్యంత బాధాకరమైంది ఆందోళన.

ప్ర. 10. 1. నిద్రపోతూ కూడా కళ్లు మూయని దేది?
2. పుట్టిన తరువాత కూడా పెరగని దేది?
3. హృదయం లేని వారెవరు?
4. ఆగకుండా కదలిపోయే దెవరు?

జ. 10. 1. చేప నిద్రపోతూ కూడా కళ్లు మూయదు.
2. పుట్టిన తరువాత కూడా పెరగనిది గ్రుడ్డు.
3. తలిదండ్రుల గూర్చి జాగ్రత్త తీసుకొననివారు హృదయం లేనివారు.
4. ఆగకుండా కదలిపోయేది కాలం.

ప్ర. 11. 1. ప్రయాణంలో ప్రియమిత్రు డెవరు?
2. గృహంలో ప్రియమిత్రు డెవడు?
3. రోగికి ప్రియమిత్రుడు?
4. మరణవేళ మిత్రుడు?

జ. 11. 1. ప్రయాణంలో ప్రియమిత్రుడు డబ్బు.
2. గృహంలో గృహిణి గృహస్థుడు ఒకరికొకరు నేస్తాలు.
3. రోగికి ఆప్తమిత్రుడు వైద్యుడు.
4. జీవితకాలంలో ఇతరులకు నీవేమిచ్చావో అదే మరణవేళ నీకు మంచి నేస్తం.

ప్ర. 12. 1. స్వయం ప్రభ కలిగి మూలమైన దేది?
2. ఆధారపడి ఉండే దేది?
3. చలిని పోగొట్టేది ఏది?
4. పాతిపెట్టడానికి ఉత్తమోత్తమమైన తావు ఏది?

జ. 12. 1. స్వయం ప్రభ కలిగి మూలపదార్థ మనదగినది సూర్యకాంతి.
2. సూర్యుడిపై ఆధారపడి వెలిగేది చంద్రకాంతి.
3. చలిని పోగొట్టేది వేడి.
4. పాతిపెట్టేందుకు మిక్కిలి మంచి తావు భూమి.

ప్ర. 13. 1. హక్కును బలపరిచేది ఏది?
2. కీర్తిని స్థిరపరిచేది ఏది?
3. స్వర్గాన్ని ప్రసాదించేది ఏది?
4. సుఖాన్ని సుస్థిరం చేసేది?

జ. 13. 1. హక్కును బలపరిచేది స్వయంశక్తి.
2. కీర్తిని స్థిరపరిచేది తనకు తానుగా ఒక్కడే దానం చేసేది.
3. స్వర్గాన్ని ప్రసాదించేది సత్యవాక్కు
4. సుఖాన్ని సుస్థిరం చేసేది నడవడి.

ప్ర. 14. 1. ఆత్మ సమాను డెవరు?
2. భగవద్దత్తమైన సాహచర్యం ఎవరితో?
3. బ్రతుకునకు హేతువేది?
4. మానవుడు చేయదగిన ఉత్తమ కార్యమేది?

జ. 14. 1. ఆత్మ సమానుడు పుత్రుడే – (ఆత్మావై పుత్ర నామాసి)
2. భగవద్దత్తమైన సాహచర్యం కలవారు దంపతులు.
3. బ్రతుకునకు హేతువు పరిసర ప్రకృతి.
4. మానవునకు ఉత్తమ కర్తవ్యం దానం.

ప్ర. 15. 1. ఉత్తమోత్తమమైన ఆశీస్సు ఏది?
2. ఉత్తమోత్తమ సంపద ఏది?
3. ఉత్తమోత్తమ లాభం ఏది?
4. ఉత్తమోత్తమ సౌఖ్యం ఏది?

జ. 15. 1. నైపుణ్యమే మహాశీస్సు.
2. విద్యకు సాటి ధనంబు లేదిలన్.
3. ఆరోగ్యమే మహాభాగ్యము.
4. తృప్తికి మించిన సౌఖ్యం లేదు.

ప్ర. 16. 1. అత్యుత్తమ విధి ఏది?
2. ఫలితాలను ప్రసాదించేది ఏది?
3. విషాదాన్ని తొలగించేది ఏది?
4. భగ్నం కాని దేది?

జ. 16. 1. పరులను రక్షించటమే అత్యుతమ విధి.
2. బాగా చేసే పనే ఫలితాలను ప్రసాదిస్తుంది.
3. మనస్సును అదుపులో ఉంచుకోవటం వల్లనే విషాదం తొలగిపోతుంది.
4. సజ్జనుల మధ్య గల సంబంధం ఎన్నడు భగ్నం కాదు.

ప్ర. 17. 1. దేన్ని విడిచిపెడితే వ్యక్తి పరులకు ప్రీతిపాత్రుడౌతాడు?
2. దేన్ని విడిచిపెడితే పశ్చాత్తాపమనేది ఉండదు?
3. దేన్ని విడిచిపెడితే వ్యక్తి సంపన్నుడౌతాడు?
4. దేన్ని విడిచిపెడితే వ్యక్తి సుఖపడుతాడు?

జ. 17. 1. అహం విడిచిపెడితే వ్యక్తి పరులకు ప్రీతిపాత్రుడౌతాడు.
2. కోపాన్ని విడిచిపెడితే పశ్చాత్తాపం ఉండదు.
3. కోరికలను విడిచిపెడితే అదే ఎక్కువ సంపద.
4. స్వార్థం విడిచిపెడితే వ్యక్తి సుఖపడుతాడు.

ప్ర. 18. 1. విద్యార్థికులకు బహూకృతులు ఎందుకిస్తారు?
2. కళాకారులకు, నర్తకులకు బహూకృతు లెందుకిస్తారు?
3. సేవాపరులైన వారికి బహూకృతు లెందుకిస్తారు?
4. ప్రభువులకు ప్రధాన కార్యనిర్వాహకులకు బహూకృతు లెందుకిస్తారు?

జ. 18. 1. విద్యాధికులకు గౌరవ వందన సూచనగా బహూకృతు లిస్తారు.
2. నర్తక కళాకారులకు అభినందించటం బహిరంగంగా జరిగితే అది వారికి కీర్తి తెస్తుంది.
3. సేవాపరులకు ఇచ్చే బహుమతులవల్ల వారిని మనం గుర్తించామని వారికి మన ప్రోత్సాహం తప్పక ఉంటుందని తెలియజెప్పినట్లేతుంది.
4. ప్రభువులకు, ప్రధాన కార్యనిర్వాహకులకు బహుమతులిస్తే – వారితో మనకు గల స్నేహభావాన్ని తెలియజెప్పటానికి వారి నుండి మనకు రావటానికి వీలైన ప్రమాదాన్ని తొలగించుకోవటానికి పనికివస్తుంది.

ప్ర. 19. 1. మనిషి దేనివల్ల దెబ్బతింటాడు?
2. దేశం దేనివల్ల దెబ్బతింటుంది?
3. అంకితభావం దేనివల్ల దెబ్బతింటుంది?
4. ప్రయత్నం దేనివల్ల దెబ్బతింటుంది?

జ. 19. 1. మనిషి దారిద్ర్యం వల్ల దెబ్బతింటాడు.
2. దేశం దుష్టపాలనవల్ల దెబ్బతింటుంది.
3. దుష్టనాయకుని వల్ల అంకితభావం దెబ్బతింటుంది.
4. ప్రయత్నం సహకారభావం లేకపోవటం వల్ల దెబ్బతింటుంది.

ప్ర. 20. 1. సరైన మార్గదర్శకత్వపు సారం ఏమిటి?
2. జలసారం ఏమిటి?
3. విషం ఏమిటి?
4. నేర్చుకొనేందుకు సరైన సమయం ఏది?

జ. 20. 1. ఉత్తమ నాయకుడే ఉత్తమ మార్గదర్శకత్వపు సారం.
2. జలసారం పరిసర వాతావరణమే.
3. యాచనే విషం.
4. అధ్యాపకుడు కనిపించే వేళ, అధ్యయనానికి ఏ సమయమైనా సరైందే అనే భావము నేర్చుకొనేందుకు సరైన సమయం.

ప్ర. 21. 1. తపస్సు అంటే ఏమిటి?
2. ఆత్మ సంయమం అంటే ఏమిటి?
3. క్షమించటం అంటే?
4. అనుకూలంగా వెనుదీయటం అంటే?

జ. 21. 1. తన విధిని సంపూర్ణాంకిత భావంతో నిర్వహించటమే తపస్సు.
2. మనస్సును అదుపుచేసుకోవటమే ఆత్మ సంయమం.
3. పరులు మనకు వ్యతిరేకంగా చేసే పనులను సహించటమే క్షమాగుణం.
4. చెడ్డ చర్యలకు, చెడ్డ పనికి దూరంగా ఉండగలగటమే అనుకూల తిరస్కారం.

ప్ర. 22. 1. జ్ఞానం అంటే ఏమిటి?
2. అదుపు అంటే?
3. దయ అంటే?
4. నిర్వక్రత అంటే?

జ. 22. 1. ప్రాపంచిక జీవితాన్ని అవగాహన చేసుకోవటమే జ్ఞానం
2. అదుపు అంటే శాంత చిత్తత.
3. అందరికీ మేలు చేయాలనే మానసిక స్థితి.
4. సమత్వమే సముచితం.

ప్ర. 23. 1. ప్రజలకు మిక్కిలి అజేయుడైన శత్రువు ఎవరు?
2. వ్యాధి అంటే ఏమిటి?
3. నిజాయితి అంటే?
4. వంచకుడు – దగాకోరు ఎవరు?

జ. 23. 1. 'తన కోపమే తన శత్రువు' ప్రజలకు పరమ అజేయుడైన శత్రువు వారి కోపమే.
2. అవిధేయత అనేదే అసలైన వ్యాధి.
3. సహాయకారిగా ఉండేవాడి లక్షణమే నిజాయితి.
4. వంచకుడైన దగాకోరు వ్యక్తి పరమ ప్రమాదకారి.

ప్ర. 24. 1. అజ్ఞానమంటే ఏమిటి?
2. గర్వ మంటే?
3. సోమరితన మంటే?
4. విషాద మంటే?

జ. 24. 1. తన్నుతాను తెలిసికోకపోవటమే అజ్ఞానం.
2. తన్ను తాను అధికుడనని ఊహించుకోవటమే గర్వం.
3. చైతన్యరాహిత్యమే సోమరితనం.
4. అజ్ఞానమే విషాదం.

ప్ర. 25. 1. స్థిరత్వం కల వాడెవరు?
2. సహన మంటే?
3. స్నాన మంటే?
4. దాన మంటే?

జ. 25. 1. తన విధి నిర్వహణలో స్థిరంగా ఉండేవాడే సుస్థిరుడు.
2. ఆవేశాలను అణచుకోగలగడమే సహనం.
3. స్నానమంటే కేవల దేహాన్ని శుద్ధి చేసుకోవటం కాదు; మనస్సును బుద్ధిని పరిశుద్ధం చేసుకోవటం.
4. పరులకు రక్షణ, నిర్భయత్వం ప్రసాదించటమే దానం.

ప్ర. 26. 1. విద్యాధికు డంటే ఎవరు?
2. నాస్తికుడంటే?
3. బుద్ధిలేని వాడంటే?
4. వాంఛ, దౌర్జన్యా లంటే?

జ. 26. 1. సన్మార్గం తెలిసినవాడు విద్యాధికుడు.
2. అవిశ్వాసం పట్ల మాత్రమే విశ్వాసం కలవాడు నాస్తికుడు.
3. సత్యసందర్శనాన్ని తిరస్కరించేవాడే బుద్ధిలేనివాడు.
4. అమితమైన కోరికలనే 'వాంఛ' అంటారు. ఆలోచనలలో కూడా పరులపై దాడి చేయడాన్ని దౌర్జన్యం అంటారు.

ప్ర. 27. 1. అహం అంటే ఏమిటి?
2. ప్రదర్శనం అంటే?
3. దివ్యత్వం అంటే?
4. పిశాచ లక్షణం అంటే?

జ. 27. 1. 'నేను నాది' అనేదే అహం.
2. అతిగా చూపటమే ప్రదర్శనము.
3. సమర్పణలోనే దివ్యత్వం ఉంది.
4. పరులపై అపనిందలు వేయటమే పిశాచత్వం.

ప్ర. 28. 1. ధర్మార్థ కామములు పరస్పర విరుద్ధమైన పురుషార్థాలు, వాటిని సమన్వయించి సమైక్యపరచటం ఎట్లా?

జ. 28. 1. నిర్దుష్టంగా పనిచేయటం ధర్మవర్తనం, సమాజ శ్రేయానికి సంపదను వినియోగించుకోవటం అర్థలాభం; సమాజశ్రేయాన్ని ఆకాంక్షించటం నిజమైన కామం. సమాజశ్రేయానికి సంపదను సద్వినియోగం చేయటం ఆకాంక్షతో ఉద్యమ తీవ్రతతో ధర్మవర్తనాన్ని వృద్ధి చేసుకోవటం అర్థకామాన్ని సంతరించుకోవటం వల్ల ఈ పురుషార్థాలు మూడు సమైక్యం చెంది పురుషుణ్ణి ఉదాత్తుణిగా తీర్చిదిద్దుతాయి.

ప్ర. 29. అంతులేని నరకానికి హేతువు ఏమిటి?

జ. 29. ఇస్తానని వాగ్దానం చేసి ఇవ్వకపోవటమే అంతులేని నరకానికి హేతువు. విజ్ఞులను, గురువులను, పితరులను, దివ్యులను అవమాన పరచటమూ నరకహేతువే. సంపద ఉండికూడా, పరులకు కొంచెం కూడా ఇవ్వకుండా తాను ఏమీలేని దరిద్రుణ్ణని చెప్పటం కూడా అంతులేని నరకానికి హేతువు.

ప్ర. 30. ఓ ప్రభూ! ఒక వ్యక్తి పుట్టుకవల్లనే బ్రాహ్మణుడౌతాడా? లేక సత్ప్రవర్తన, విజ్ఞానం, అధ్యయనం మొదలైన వాటివల్ల బ్రాహ్మణు డౌతాడా?

జ. 30. ఓ మహాయక్షా! కేవలం పుట్టుకవల్ల గాని, జ్ఞానంవల్ల కాని, అధ్యయనం వల్ల కాని, ఒక వ్యక్తి విజ్ఞుడు కాడు. సచ్ఛీలం, సత్ప్రవర్తన అనే వాటివల్ల విజ్ఞుడౌతాడు. వ్యక్తి తన శీలాన్ని పదిలంగా కాపాడుకోవాలి. శీలంలో కొద్దిపాటి బలహీనత ఉన్నంత మాత్రాన అతణ్ణి దుర్బలుడననక్కరలేదు. కాని తన శీలాన్ని పూర్తిగా కోల్పోయిన వ్యక్తి తన్నుతాను పూర్తిగా

కోల్పోయినట్లే. వ్యక్తి గొప్ప విద్వాంసుడై యుండి కూడా శీలరహితుడైతే అతడు అచ్చమైన అజ్ఞాని క్రింద లెక్క. తన ఇంద్రియ చాపలాన్ని నిర్జించుకొని తన జీవితాన్ని పరుల ప్రయోజనం కోసం సమర్పణం చేస్తాడే అతడు నిజమైన విజ్ఞుడు. అతన్నే బ్రహ్మజ్ఞాని అనీ బ్రాహ్మణుడనీ అనాలి. కేవలం జన్మచేత మాత్రమే ఎవ్వరు బ్రాహ్మణులు కారు.

"బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః" అనే భగవత్సూక్తి ప్రసిద్ధమే కదా!

ప్ర. 31. 1. ఆనందకరంగా ప్రసంగించగల వక్త సాధించే దేమిటి?
2. సంకల్ప శక్తితో వ్యక్తి సాధించే దేమిటి?
3. చాల మంది స్నేహితులు గల వ్యక్తి సాధించే దేమిటి?
4. సన్మార్గ వర్తనుడైన వ్యక్తిగా సాధించే దేమిటి?

జ. 31. 1. ఆనందకర ప్రసంగకర్త అందరికీ ఇష్టుడౌతాడు.
2. సంకల్పబలం గల వ్యక్తికి లక్ష్యసాధన సులభం.
3. బహుస్నేహితులు గల వ్యక్తి సుఖంగా ఉంటాడు.
4. సన్మార్గవర్తనునకు శ్రేష్ఠత్వ సాధన సులభం.

ప్ర. 32. 1. ఎవరు సుఖి?
2. ఆశ్చర్యకరమైంది ఏది?
3. దారి ఏది?
4. వార్త అంటే?

జ. 32. 1. అప్పులేని వాడు అమిత సుఖి.
2. జనులు అనుదినం ఎవరో ఒకరు చనిపోవటం చూస్తూనే ఉంటారు. అయినా ప్రతి వ్యక్తి ఇంకా ఇంకా ఎంత కాలమైనా బ్రతకాలనే కోరుకొంటాడు. ఇంతకంటే ఆశ్చర్యకరమైంది ఏముంటుంది?
3. ఉదారబుద్ధులు, కృతార్థులైన గొప్పవారు నడచిన దారి నిజమైన దారి:
4. కాలం గడుస్తున్నది. దృశ్య పదార్థాలు అదృశ్యమైపోతున్నాయి. నూతన పదార్థాలు ప్రత్యక్షమౌతున్నవి. 'వార్త' అంటే ఇదే కదా!

ప్ర. 33. చక్కగా చెప్పావు. సరైన జవాబులు చెప్పావు. ఇప్పుడు చెప్పు. ప్రపంచంలో మహాసంపన్నుడు ఎవరు?

జ. 33. ఇష్టానిష్టాలకు అతీతుడు, ఆనంద విషాదాలకు అందనివాడు, భూత భవిష్యత్తులు బుద్ధికి పట్టనివాడు నిజమైన మహాసంపన్నుడు.

యక్షు డన్నాడు "ఓ రాజా! లోకోత్తర మహాసంపన్నుణ్ణి చక్కగా నిర్వచించావు. ఇప్పుడు నీ తమ్ముల్లో ఎవరైనా ఒకరి పేరు చెప్పు. అతడు సజీవుడౌతాడు.

యుధిష్ఠిరుడు చెప్పాడు "నీలవర్ణదేహుడు, ఉజ్జ్వలనేత్రడు, సమున్నత సుందర శరీరుడు, విశాలోరస్కుడు దృఢగాత్రుడు అయిన నా ప్రియ సహోదరుడు నకులుణ్ణి బ్రతికించు."

యక్షుడన్నాడు "అదేమిటి? అత్యంత ప్రేమగల భీమార్జునులను - యుద్ధవీరులను విడిచి నీ సవతి సోదరుణ్ణి కోరుకొన్నా వేమిటి? నీకు విజయం సాధించిపెట్టగల యుద్ధవీరులు భీమార్జునులు కదా!"

యుధిష్ఠిరుడు చెప్పాడు "ఓ మహాయక్షా! మనం మంచిని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. మంచిని ధ్వంసం చేస్తే అది మనల్ని ధ్వంసం చేస్తుంది." దయ అనేది గొప్ప విధ్యుక్త ధర్మం. ఇది నాకు బాగా తెలుసు. సమత్వభావ మనేది అత్యుత్తమ లక్షణం గల వర్తనం. కుంతీమాద్రు లిద్దరు మా తల్లులు. మా రెండవతల్లికుమారుని పట్ల దయచూపట మనేది మా యిద్దరు తల్లుల సమానత్వాన్ని సంభావించటమే. కుంతి పెద్దకొడుకునైన నేను జీవించి ఉండగా మాద్రి పెద్దకొడుకైన నకులుడు విధిగా జీవించి ఉండాలి."

యక్షు డన్నాడు "అద్భుతం, చాల చక్కగా చెప్పావు. నిజానికి ఇప్పుడు నే నడిగిన ఈ ప్రశ్నయే నా చివరి ప్రశ్న. వాంఛా సంపదలకంటే దయాసమానత్వ దృష్టులే గొప్పవని నీవు ఆచరణపూర్వకంగా ప్రదర్శించావు. మహానుభావా! నీ సహోదరులందరు సజీవులౌతారు."

ఇంతవరకు జరిగిన ఈ చర్చ ధర్మరాజైన యుధిష్ఠిరునకు, ధర్మదేవత అయిన యక్షునకు మధ్య జరిగింది. యమధర్మరాజే యక్షరూపంలో వచ్చాడు.

ఇప్పుడిది తండ్రికి కొడుకునకు మధ్య జరిగిన చర్చ అన్నమాట. ధర్మరాజు చెప్పిన సమాధానాల్లో ఒకటి 'ఆత్మావై పుత్రనామాసి' అనేది. పుత్రుడంటే ఎవరో కారు సాక్షాత్తు తండ్రే. అంటే ఒకడు తన ఆత్మను తానుగా సంప్రశ్నించుకోవటం జరిగిందని భావం.

అప్పుడు అడిగే అతడు సరైన ప్రశ్న అడిగితే తనకు తాను సరైన జవాబులు తప్పకుండా రాబట్టుకోగలుగుతాడు.

నిన్ను నీవు ప్రశ్నించుకో! నీకు నీవు జవాబు చెప్పుకో.

రాజేశ్వర్ గారు తన ప్రసంగం ముగించాడు.

తమ్మనభట్ల శ్యామసుందర్ అడిగాడు "అయ్యా! అంధుడెవరు? చెవిటి ఎవరు? మూగ ఎవరు? కుంటి ఎవరు?"

ప్రొఫెసర్ రాజేశ్వర్మైత్రేరామ్ చిరునవ్వు నవ్వి అన్నాడు "ప్రియమైన శ్యామ్! సత్యదర్శనం చేయలేనివాడు అంధుడు. వివేకవంతమైన సలహా వినలేనివాడు చెవిటివాడ్ను సత్యం పలుకలేనివాడు మూగవాడు. ఆపదలో ఉన్నవారికి సాయపడేందుకు పరుగెత్తి పోలేనివాడు కుంటివాడు."

శ్యామ్ తృప్తిగా దరస్మితం చేశాడు.

తరగతి మొత్తం అభినందనానందంతో నిండిపోయింది.

***ఉత్తమ కార్యకర్త ఉత్తమ వ్యక్తి.***
***రక్షిత సత్కార్యం మనల్ని రక్షిస్తుంది.***
***కరుణ అనేది గొప్ప విధ్యుక్త ధర్మం.***
***సమభావన అనేది పరమ సత్ప్రవర్తన.***

# 97. మృత్యువు ఎప్పుడైనా, ఎక్కడైనా చావుదెబ్బ కొట్టవచ్చు' -శ్రీనగర యోగి

శ్రీనగర యోగి అయిన అమృతబాబా ఆత్మజ్ఞాని. తన కున్న సమయంలో అధికభాగం ధ్యానం చేసేందుకు వినియోగిస్తాడు. ఆయన పరమదయాశాలి, కరుణాళువు, ఉదారుడు. బాబాగారి ఆశీస్సులులు వరాల్లాగా, సలహాలు సమస్యా పరిష్కారాలుగా ఉంటాయని పలువురి విశ్వాసం.

మానసధరుడు బాబాగారి శిష్యుల్లో అంకిత భావంతో శుశ్రూష చేసే శిష్యుడు. అతడు బాబాకు అనేక విధాల సేవ చేస్తుంటాడు. నీళ్లు, ఆహారం అందించటం, ఆశ్రమాన్ని శుభ్రం చేయటం, సందర్శకుల్ని ఆహ్వానించటం, భక్తుల్ని ఆదరించటం ఇట్లా ఎంతో సేవ చేస్తుంటాడు.

బాబాగారి ఆశ్రమం దాల్ సరస్సు ఒడ్డున ఉన్నది. శ్రీనగర్కు వచ్చే యాత్రికులు చాలా మంది బాబాగారి ఆశీస్సులకోసం ఆయనను సందర్శిస్తూ ఉంటారు. అమృతబాబా మతాతీతుడైన విశ్వయోగి. సర్వమతసారం ఆయన అనుభూతిలో అంతర్భవించినదే. అనేకులైన ముస్లిం భక్తులు బాబాను – గుర్తింపు పొందిన ఫకీరుగా భావిస్తారు.

ఒకరోజు మానస్ మార్కెటుకు వెళ్ళి మధ్యాహ్నం గం॥ 12–30 ని?కు వచ్చాడు. బాబా దగ్గరకు వచ్చి "బాబాజీ, నేను ఇక్కడ నుంచి వెళ్ళిపోతున్నాను" అని అన్నాడు. బాబా ప్రశాంతంగా "బిడ్డా! ఎక్కడికి వెళుతున్నావు? అని అడిగాడు. మానస్ అన్నాడు "బాబా నేను ఇప్పుడే జమ్ముకు వెళుతున్నాను. ఇక్కడ ఇక ఒక నిమిషం కూడా ఉండలేను." బాబా జాలిపడి అన్నాడు "ఇంత తొందరెందుకు? ఏమిటి ఒత్తిడి.?" మానస్ అప్పటికే తన వస్తువులన్నీ సర్దుకొని ఉన్నాడు. తన స్వెట్టరు కూడా వేసుకొంటున్నాడు. అతడు అన్నాడు "ఈవేళ నేను మార్కెటుకు వెళ్ళి కూరగాయలు కొంటున్నాను. హఠాత్తుగా అక్కడ మృత్యుదేవత అయిన యమధర్మరాజు నావంక సూటిగా చూస్తున్నట్లు గుర్తించాను. నాకు గాభరా పుట్టింది. అతడు నన్ను చంపి, నా ఆత్మను ఎత్తకొని వెళ్లిపోతాడేమో అని అనిపించింది. నేను పరుగెత్తిపోవాలి. ఈ శ్రీనగర్ నాకు ప్రమాదకరమైంది."

బాబాజీ జాలిగా అన్నాడు "ప్రియ మానస్! మృత్యువనేది కాలమాసన్న మైనపుడే కబళిస్తుంది. కాలం దగ్గరపడిందంటే నీ వెక్కడున్నావనే ప్రశ్నేలేదు. కనుక వెళ్ళిపోవద్దు.

ఇక్కడే ఉండు" మానస్ ఆ మాట విని "అట్లాకాదు బాబా! నీ వేదాంతం గొప్పదే. కాని ఇది నా జీవిత సమస్య. నేను ప్రమాదంలో ఉన్నాను, వెళ్లిపోతున్నాను. దయచేసి నన్ను దీవించండి." అంటూ అతడు బాబాగారి దగ్గరకు వచ్చి, పాదనమస్కారం చేసి, టక్కున లేచి, తిరిగి బాబా వైపు చూడకుండా, కనీసం ఆయన ఆశీస్సులకోసమైనా ఆగకుండా దూసుకుపోయాడు. బాబా ద్వారం తెరుచుకొని మూతపడింది.

కథ పూర్తి అయినట్లు కాదు.

బాబా ఆ సాయంకాలం ధ్యానంలో కూర్చొని మృత్యుదేవత అయిన యమధర్మరాజును తన అంతరాత్మలోకి పిలిపించాడు. ఆయన వచ్చాడు. మృత్యుదేవత వెలుగుచీకట్ల సమ్మేళనం కదా! దివ్వె కంపించిపోతూ ఉంటుంది. ఆ ప్రకంపనలో ప్రతి కదలిక కాలాన్ని గణించుతుంది. నిజానికి కాలము, మృత్యువు – అభిన్నములే. అందుకే మనం "కాలం సమీపించింద్మి కన్ను మూశాడు" అని అంటాము.

బాబా అన్నాడు "ఓ మృత్యుదేవతా! మా ప్రియ శిష్యుడైన మానసుని ఎందుకు బాధిస్తున్నావు?" ఆ మాట విని మృత్యుదేవత దీప కళిక మరింత వెలిగింది. మృత్యుదేవుని గొంతునుండి వినిపించింది "మానస్! వాని కేమైంది?" బాబా అన్నాడు. "అత డీవేళ మార్కెట్లో నిన్ను చూచి భయప్రకంపితుడైనాడు. పరుగెత్తుకొని వచ్చాడు." మృత్యుదేవుడు చిరునవ్వు నవ్వి "మానసుడా! అతడిక్కడేం చేస్తున్నాడు? నేను అతన్ని మరొక మూడు గంటల్లో జమ్ములో పట్టుకొంటాను." బాబా కూడా చిన్నగా నవ్వి "అతడు శ్రీనగర్ నుండి జమ్ముకే పరుగు తీశాడు." మృత్యుదేవత "ఓ అట్లాగా? మంచిదే సరైన దారిలోనే వెళ్ళాడు; అతని గమ్యం చేరుకుంటున్నాడన్నమాట!" అని అన్నాడు.

"బాబాజీ! ప్రతి ప్రాణి పుట్టిన దగ్గర నుంచి మృత్యుఘడియ వరకు అనుదినం కదలిపోతూనే ఉంటాడు. ఈ ప్రపంచం నుండి నిష్క్రమించే కాల, స్థలాలకు అనుగుణంగా ప్రతి వ్యక్తీ తన వైయక్తిక సాంకేతిక స్థలానికి కదలిపోతూనే ఉంటాడు." యమరాజు పల్కిన ఈ మాటలకు కూడా బాబా నిశ్శబ్దంగానే ఉన్నాడు. యమరాజు అదృశ్యం కాదొడగాడు. అప్పుడు బాబాజీ అన్నాడు "ఆగు" అని. మృత్యుదీపకళిక ప్రకాశించ దొడగింది. మృత్యుదేవత అన్నాడు "అట్లాగే నయ్యా! నేను చేయగలిగిందేమిటి?" బాబా అన్నాడు "ప్రియమైన మృత్యుదేవా! మా మానసునకు మరొక అయిదు సంవత్సరాల

ఆయుస్సు ప్రసాదించు బాబూ!" మృత్యుదేవత "మహారాజా! అది అసంభవం. వారి వారి విధివ్రాతలకు అందరు కట్టుబడి ఉండవలసిందే!" బాబా అన్నాడు "ఔను అది సాధారణ పరిస్థితుల్లో. కాని ఆపవాదాలున్నాయి. నీకు గుర్తుండే ఉంటుంది. సత్యవంతుడు, మార్కండేయుడు, ధ్రువుడు, నచికేతుడు ఇంకాకొందరు. మృత్యుకాలాన్ని దాటే అవకాశం లేకపోలేదు. అది నీచేతిలోనే ఉంది." మృత్యుదేవత అన్నాడు "మీరు చదివిన పట్టికలోని వారు మహాభక్తవరేణ్యులు. వారి అంకితభావం నా హద్దులు దాటిపోయింది. అటువంటిది అపూర్వంగా ఎప్పుడో ఒకసారి జరుగుతుంది. మృత్యువు అవిలఘ్యం. క్షమించండి, నే సెలవు తీసుకొంటున్నాను.

మృత్యువు వెనుదిరిగి అదృశ్యం కావటం మొదలైంది. బాబా కేంద్రీకృతమైన తన దృష్టిని మృత్యువు వంక సారించాడు. తుది క్షణంలో మృత్యుదీపం ప్రజ్వలించ సాగింది. ప్రశ్నార్థకమైన చిరునవ్వుతో మృత్యుదేవత అన్నాడు "బాబాజీ! ముఖ్యంగా మీ కారణంగా ఈవేళ నా విధిని కుంచిస్తున్నాను.' బాబా నమస్కారం చేశాడు. మృత్యువు అన్నాడు "బాబాజీ, మీరు మానసను మరొక అయిదేళ్లు బ్రతికించాలని అనుకుంటే మీ ఆయుస్సులో 10 సం॥లు కోల్పోవటానికి సిద్ధపడాలి." అంటే కాలస్వరూపుడైన మృత్యుదేవుడు మహాయోగిని పరీక్షిస్తున్నాడన్నమాట. జీవితం ఎవరికైనా విలువైనదే కదా! ఎవరూ తన జీవితాన్ని ముందుగా కోల్పోవటానికి ఇష్టపడరు. బాబా ఈ నియమానికి వెనుకంజ వేస్తాడని మృత్యుదేవుడు భావించాడు. బాబా వెంటనే జవాబిచ్చాడు "మానస వంటి ఉత్తమ మానవుని కోసం నా ఆయుస్సులో పదేళ్లు అర్పించటానికి సిద్ధంగా ఉన్నాను. అర్పించేశాను స్వీకరించు."

మృత్యుదేవత సంతుష్టుడైనాడు. "గొప్పగా ఉంది మీ త్యాగం. మానస మరొక అయిదేళ్లు సజీవుడుగా ఉంటాడు." అయితే మృత్యుదేవుడు క్రమంగా ఆర్ద్రమైపోతున్నాడు. బాబా అడిగాడు "ప్రియమైన యమధర్మరాజా! నాకింకా ఎన్నేళ్ల జీవితం ఉన్నది?" యము దన్నాడు "ఇది బహిర్గతం చేయగూడని సత్యం. కాని ఉదార పురుషడవైన నీకు నేను చెప్పక తప్పదు. మానసకు దానం చేసిన 10 సంబబలు కాక ఇంకా మీకు 8 సం?ల వయస్సు ఉంది." బాబా ప్రసన్న మనస్కుడై అన్నాడు "అట్లాగైతే నాకు మరొక్కసాయం చెయ్యవలసింది, మీ లెక్క ప్రకారం నా ఎనిమిదేళ్ల ఆయుస్సులో సగం – అంటే మరొక్క నాలుగేళ్లు మానస ఆయుస్సు పొడిగించవలసింది. నేనిప్పుడే ఇహలోకం

విడిచిపోవటానికి సిద్ధంగా ఉన్నాను.” మృత్యుదేవత ఆశ్చర్యపడ్డాడు. దిగ్భ్రాంతుడైనాడున్నూ కాని మనస్సు సంతోషంతో నిండిపోయింది. “ఆహా! ఇక్కడ ఒక మహాపురుషుడు ఈ భౌతిక ప్రపంచంతో తనకు గల సంబంధాన్ని మరొక వ్యక్తికి పూర్తిగా దానం చెయ్యటానికి సిద్ధంగా ఉన్నాడు” అంటూ యమధర్మరాజు పరమ సంతుష్టుడైనాడు.”

ఆ సంతోషంతోనే అన్నాడు “అద్భుతం, అమోఘం, మానసుడు మార్కండేయ నచికేతులంత గొప్పవాడు. కారణం అతనికి మీ అంత గొప్ప గురువు లభించటమే.” అయితే యమధర్మరాజు మరొక మంచిమాట కూడా అన్నాడు. “మీ గురుశిష్యులిద్దరు ఇంకా 18 సం? ఎక్కువగా జీవిస్తారు.” ఈ వరప్రసాదానికి బాబా చేతులు జోడించి ప్రశాంత మనస్కుడై యమధర్మరాజును స్మరించాడు.

అయితే కథ ఇంకా పూర్తి కాలేదు.

బ్రహ్మదేవుడు యమధర్మరాజుతో అన్నాడు “యమా! నీ అధికారపు పరిధిని అతిక్రమించావు. మానసునకు 18 సం॥ అధికాయుస్సు నీవు ఎట్లా ఇవ్వగలిగావు?” యముడన్నాడు “ఔను స్వామీ! నేను నా హద్దులు అతిక్రమించాను. అమృతబాబా త్యాగశక్తి అతన్ని మీ స్థాయికి పైకెత్తింది. నా దృష్టిలో అతడు బ్రహ్మ ప్రతిరూపుడై కనిపించాడు. అది మీ ఆజ్ఞ అనిపించింది. అయ్యా! నాదొక అభ్యర్థన, అదేమంటే నా నియమాతిక్రమణకు శిక్షగా ఒక్కపని చేయండి. నా యమధర్మ రాజాధికార కాలంలో ఒక 18 సం॥లు తగ్గించండి. అదీ చాలదనుకొంటే ఆ తరువాత తమ ఇష్టం. అధికారం మీ చేతిలోదే కదా!”

బ్రహ్మదేవుడు దరహసిత వదనుడై అభినందనపురస్సరంగా శిరఃకంపం చేశాడు.

యమధర్మరాజు అమరుడైనాడు. అమృతుడైనాడు.


***చావుకు భయపడి, పారిపోరాదు.***<br>
***తనకున్న సర్వం సమర్పిస్తే***<br>
***ఆ జీవి అమరు డౌతాడు.***


# 98. మోక్షాన్వేషణ - స్వామీజీ, శరణ్ కుమార్

లక్నోలోని రామకృష్ణ మిషన్లో ఉన్న స్వామి ముక్తినాథానందజీ పాదాలపైన పడి శరణ్కుమార్ అభ్యర్థించాడు "స్వామీజీ! నాకు ముక్తి ప్రసాదించు, అదే మోక్షం. నేను ఎదురుచూస్తున్నది ఆ నిర్వాణంకోసమే. ఈ భౌతిక ప్రపంచం నుండి స్వేచ్ఛ ప్రసాదించు. నీవంటి గురువు నాకు ముక్తి ప్రసాదించగలడు.' స్వామీజీ అతని మాటలు విని చిరునవ్వుతో అన్నాడు "ముక్తి? స్వేచ్ఛ? అంత అత్యవసరంగా, అంతవేగంగానా? అంత తొందరేమిటి?" శరణ్ అన్నాడు. "స్వామీజీ! నీ నీడను నేను బ్రతుకుతున్నాను. నాకు వెంటనే స్వేచ్ఛ ప్రసాదించు. లేకపోతే నేను ఆమరణాంత నిరాహారదీక్ష అవలంబిస్తాను." ముక్తినాథానందజీ అతన్ని ఒప్పించే పద్ధతిలో చెప్పసాగాడు "శరణ్! అది అట్లా క్షణాలమీద జరిగేది కాద్సుమ్మ నీవు సాధన చేయాలి, ప్రార్థన చేయాలి, ధ్యానం చేయాలి. ప్రజాసేవ చేయాలి. ఒక మూడు నెలల తర్వత వచ్చేయి. '

సరిగా 90వ రోజున శరణ్ వచ్చి స్వామీజీ ముందు నిలబడ్డాడు. స్వామీజీ 'ఏమిటి?' అని అడిగాడు. "మోక్షం, స్వేచ్ఛ" అన్నాడు శరణ్. స్వామీజీ అడిగాడు "నీవు ప్రార్థన, ధ్యానం, ప్రజాసేవ చేశావా?" శరణ్ చెప్పాడు "లేదు, స్వామీజీ! నాకు నీ వంటి గురువుండగా నేను అవన్నీ ఎందుకు చెయ్యాలి? పరమపురుష లేనాడో చెప్పారు "భగవదనుభూతికి గురువే ప్రదేశద్వార"మని, నీవే నాకు ఆ ద్వారం. " స్వామీజీ అన్నాడు "అయితే ఆ ద్వారంలో ప్రవేశించటానికి అనుమతి పత్రం కావాలి. దాని కోసమే వెళ్ళి ప్రజాసేవ చేస్తూ, ప్రార్థన ధ్యానాలు కొనసాగించు." శరణ్ "అక్కర్లేదు. నీపట్ల నాకు గల భక్తిభావమే ద్వార ప్రవేశానికి అనుమతి పత్రమ్సుమ్మ నన్ను బాధించవద్దు. ఇప్పుడే స్వేచ్ఛ ప్రసాదించు" అన్నాడు. స్వామీజీ "స్వేచ్ఛ సినిమా టిక్కెట్టు కాదు, వెళ్లు, గురుపూర్ణిమ రేపనగా మళ్లీ రా" అన్నాడు.

గురుపూర్ణిమ రేపనగా శరణ్ స్వామీజీ ముందు నిలబడ్డాడు. "మోక్షం" అన్నాడు. స్వామీజీ "రేపు ఉదయం గం॥ 5-30 ని॥లకు హనుమాన్ గుడి దగ్గరి గోమతీ నది మెట్లమీద నన్ను కలుసుకో" అన్నాడు. "అట్లాగే" అని తిరిగి వెళ్లబోతూ వెనుదిరిగి "నమస్కారం" చేసి మరీ వెళ్ళాడు. తెల్లవారి గం॥ 5-30 ని॥కు సరిగా గోమతీ నది మెట్లమీద ప్రసిద్ధ హనుమద్దేవాలయ సమీపంలో నిలబడ్డాడు. స్వామీజీ అప్పటికే అక్కడ ఉన్నాడు. తెరపి లేకుండా ఒకటే వాన. నది పొంగి ప్రవహిస్తోంది వేగంగా. శరణ్,


నదిలో మునిగి
నీవుందగలిగినంతసేపు
ఉండు


నేడు నీవు
నా గురువువు

గురుసన్నిధిలో సాష్టాంగ ప్రణామం చేసి, చేతులు కట్టుకొని నిలబడ్డాడు. స్వామీజీ తన తొమ్ము వరకు నీళ్లు వచ్చేట్లు నదిలో దిగాడు. స్వామీజీ సుప్రకాశితంగా ఉన్నాడు. వంతెనపై నుండి వచ్చే వెలుగు స్వామీజీ తేజశ్చక్రంగా కనిపిస్తున్నది. స్వామీజీ అన్నాడు "శరణ్! చొక్కా విప్పి, నదిలోకి దిగు." శరణ్ వెంటనే సవినయంగా చొక్కా విప్పి, చొక్కా జేబులో తన చేతి గడియారాన్ని ఉంచి, చొక్కా మెట్లమీద ఉంచాడు. నీళ్లలోకి దిగి స్వామిజీకి అభిముఖంగా నిలిచాడు.

స్వామీజీ అన్నాడు "ఏం కావాలి నీకు?" "ముక్తి" అన్నాడు శరణ్. స్వామీజీ "నీళ్ళలో మునిగి నీవుండ గలిగినంతసేపు ఉండు" అన్నాడు. శరణ్ నదిలో మునిగి 55 సెకండ్ల తరువాత పైకి వచ్చాడు. అతని తల తడిసి ఉంది. బైట చలిగా ఉంది. శరణ్కు కొంచెం వణుకు వచ్చింది. స్వామీజీ "శరణ్ వణుకవద్దు. వణికిపోతే మోక్షం రాదు." శరణ్ వణకటం ఆపుకొని, కడ్డీలా నిలబడ్డాడు. ' "లోప లేం జరిగింది?" అడిగాడు స్వామీజీ! "ఏం జరగలేదు" అన్నాడు శరణ్. "మళ్ళీ మునుగు" అన్నాడు స్వామీజీ. శరణ్ మునిగి 1 నిమిషం, 3 సెకండ్ల తరువాత బైటకు లేచాడు. ఆయాసంతో ఊపిరి పీల్చి వదలుతున్నాడు. "ఏమైంది?" అడిగాడు స్వామీజీ "ఏం జరగలేదు. నేనూరికే మునిగిలేస్తున్నాను. నాకు ముక్తి ప్రసాదించేందుకు నీవేమీ చెయ్యటం లేదు. నదిలో మునకలేసినంత మాత్రాన మోక్షం వస్తే ఈ ప్రపంచమంతా ముక్త జీవుల మయమైపోతుంది స్వామీజీ! ప్రయోజనకరమైంది ఏదైనా చెయ్." శరణ్ నిస్పృహతో అన్నాడు.

స్వామీజీ "మళ్ళీ మునుగు" అన్నాడు. శరణ్ స్వామీజీని తేరపారిచూచాడు. అతని కళ్లలో "ఎన్నిసార్లిలా మునగాలి?" అనే ప్రశ్న స్పష్టంగా కనిపిస్తున్నది. స్వామీజీ తీవ్రస్వరంతో గట్టిగా "ఇప్పుడు మునుగు" అన్నాడు. శరణ్ నదిలో మునిగాడు. స్వామీజీ దృఢమైన తన దీర్ఘబాహువుల్ని చాచి బలంగా శరణ్ను క్రిందికి అదిమిపట్టాడు. శరణ్కు దిగ్భ్రాంతి కలిగింది. శ్వాస ఆడటంలేదు. నాడి ఒకటే కొట్టుకోవటం. స్వామీజీ ఇనపచేతుల పట్టునుండి బయటపడటానికి కొట్టుకులాడు తున్నాడు. దారిలేదు. స్వామిపట్టు బలంగా ఉంది. కొంచెం కూడా వదలేట్టులేదు. శరణ్ స్పృహతప్పిపోతున్నాడు. బుఱ్ఱ తిరిగిపోతున్నది. ప్రపంచం పరిభ్రమిస్తున్నట్లుంది అతనికి. సరిగా ఆ సమయంలో స్వామీజీ తన చేతిపట్టు కొంచెం విడిచి, వాలిపోతున్న అతని చేతుల్ని వదిలిపెట్టాడు.

శరణ్ నీళ్లలో నుండి ఒక్క ఉదుటున బైటపడ్డాడు. అతని ముఖం భయావహంగా ఉంది. నోరు తెరిచాడు. ముఖం కందగడ్డలా ఉంది. గుడ్లు మిటకరించినట్లున్నాడు. ఊపిరి అందక గిజగిజలాడుతున్నాడు.

స్వామీజీ చేతులు పట్టుకొని వివేకానందస్వామిలా నిశ్శబ్దంగా నిలబడి ఉన్నాడు. శరణ్ దగ్గాడ్స్మ ఊపిరాడుతున్నట్లు లేదు. ఊపిరి చేదుకొన్నాడు, పాండురంగడు నిలబడినట్లుగా చేతులు రెండు ప్రక్కలకు వదలి, ఒక నిట్టూర్పు విడిచాడు. శరణ్ కు స్థిరంగా నిలబడటానికి 5 నిమిషాలు పట్టింది. స్వామీజీ విగ్రహంలా నిలబడి ఉన్నాడు. శరణ్ తీవ్రంగా అన్నాడు "స్వామీజీ ఏమిటిది? నాకు చావు దగ్గరపడినట్లుంది" స్వామీజీ జవా బివ్వలేదు. శరణ్ అన్నాడు "స్వామీజీ! తమరు గొప్ప గురువని భావించాను. మోక్షమార్గానికి తమరు శిష్యుల్ని పంపే పద్ధతి ఇదేనా?" స్వామీజీ అడిగాడు "నీళ్లలో ఏమైంది?" శరణ్ తుపాకి పేల్చినట్లన్నాడు "ఏమైందంటున్నరా? రాక్షసబలంతో మీరు నన్ను మునగనీయకుండా పట్టుకొన్నారు. నేను చావురుచిచూచాను."

స్వామిజీ అడిగాడు "ఆ సమయంలో నీ భావాలు ఎట్లా ఉన్నాయి?" శరణ్ చెప్పాడు "ఏముంది? తమ ఉడుంపట్టు నుంచి ఎట్లా బైటపడి ఒడ్డుకు చేరుకోవాలా? అనేదే ముఖ్యభావం." స్వామీజీ అడిగాడు "మరి, మెట్లమీద నీవు పెట్టుకొన్న నీ చొక్కా చేతిగడియారం గూర్చి ఆలోచించలేదా?" శరణ్ "లేదు; నీళ్లలో నుంచి బైటపడి ఇంత ఊపిరి పీల్చుకోవాలన్నదొక్కటే ఆలోచన" అన్నాడు. స్వామీజీ చిరునవ్వు నవ్వి అన్నాడు "ఇంతకూ నీ అనుభూతి విశేషాలేమిటి?" శరణ్ అన్నాడు "నీళ్లలో నుండి స్వేచ్ఛ పొందట మొక్కటే అభిలాషానుభూతి." స్వామీజీ అడిగాడు. "అందుకు నీవు ఏం చేశావ్?" శరణ్ అన్నాడు "ఏం చేశాను? నీళ్లలో నుండి బయటపడేందుకు పోరాడటమే.

స్వామీజీ చిరునవ్వు పొడిగించాడు.

"ప్రియమైన శరణ్! మోక్షానికి మార్గం ఉంది. నీ భావనలు, అనుభూతులు, చర్యలు అన్ని ఏకచిత్తంగా ఆ సర్వాంతర్యామి దిక్కుగా ప్రసరించాలి. సర్వవాంఛలకు, కోరికలకు పదార్థాలకు దూరంగా ఆ సర్వేశ్వరుని దిక్కుగా ప్రసరించాలి. అనన్య ఏకాగ్రమనస్సుతోనే నీకు మోక్షం వస్తుంది. మోక్షమార్గానికి అనుమతిపత్రం లేకపోలేదు." అన్నాడు స్వామీజీ.

అయితే కథ ఇంకా ముగియలేదు.

కాలం ముందుకు సాగుతున్నది. పంచాంగానుసారం నెలలు ముందుకు నడుస్తున్నాయి. గోమతీనది వద్ద సంకేతితమైన ముక్తిమార్గంలో స్వామి ముక్తినాథానందను శరణ్ దర్శించి కాలం ఇప్పటికే మూడేళ్లు గడిచింది.

పూరీ జగన్నాథ దేవాలయం సందర్శించటం గొప్ప అనుభూతి. భయంకర మైన ఒరిస్సా తుఫాన్లో మానవనష్టం, జంతు నష్టం, భవన నష్టం, గృహ నష్టం, వృక్ష నష్టం సంభవించగా అక్కడ చేయవలసిన సేవాకార్యక్రమం ఆరు నెలలు నిర్విరామంగా చేసి స్వామీజీ భగవద్దర్శనం చేశాడు.

స్వామీజీ ఒక గొప్ప దైవకార్యంగా భావించి అక్కడ తన సేవలు అందించాడు. ప్రజలు ముక్తినాధానందజీని సాక్షాత్తు భగవంతునిగానే భావించారు. ఆయన గుడిలో నుండి బైటకు రాగానే మధ్యవయస్కులైన ఒక దంపతులు తమ యిద్దరు బిడ్డలతో వచ్చి ఆయన పాదాలపై బడి నమస్కరించారు. భర్త అన్నాడు మా “స్వామీజీ! కరువుతో కడగండ్లపాలైన మా గ్రామాన్ని తమరు ఎట్లా రక్షించారో దాన్ని మేము మరవగలమా? మాది కోణార్క - నా పేరు చింతామణి మహాపాత్రో - ఈమె నా శ్రీమతి సుమిత్ర. ఈ చిరంజీవులు అరిందముడు, ఆనందిత మా బిడ్డలు. స్వామీజీ! కోణార్కలో తమరంతా ఎట్లా ఉన్నారు? తిరిగి తమరు అక్కడకు ఎప్పుడు వెళుతున్నారు? తమకు నేను పండ్లు సమర్పించుకుంటాను.” స్వామీజీ అన్నాడు “మిమ్ము చూడగిలిగినందుకు సంతోషం, రేపే ముము తిరిగి వెళతాము.”

చింతామణి అన్నాడు “స్వామీజీ! భువనేశ్వర్ దారిలో ఉన్న బలరాంపూర్ గ్రామంలోని సఫేదా బాబా ఆశ్రమానికి ఈరోజు మేము వెళుతున్నాం. బాబా తన ఉనికితో జనానికి ఆనందతరంగాలు అందించిన సుప్రసిద్ధ సిద్ధుడు. ఆయనను నేనొకసారి చూచాను. నా కుటుంబ సభ్యులైన ఈ సుమిత్ర, అరిందముడు, ఆనందిత కూడా బాబాను దర్శించి ఆయన ఆశీస్సులు అందుకోవాలని వీరిని తీసుకొని వచ్చాను. స్వామీజీ చిరునవ్వు నవ్వి అన్నాడు “అచ్ఛా మహర్షుల్ని దర్శించటం మంచిదే. మీతో నేను కూడా వస్తాను. మనందరం మా బండిలోనే వెళదాం, అదే మా మహీంద్రాజీవ్.”

చింతామణి సంతోషించాడు. అతనికి తెలుసు స్వామీజీ మహిమలు, శక్తులు. బాబా దివ్యశక్తులు కూడా తనకు తెలుసు. ఈ గురువు లిద్దరినీ కలుసుకోవటం - అదే ఇద్దరినీ ఒకచోట కలుసుకోవటం ఊహించుకుంటుంటేనే అతనికి ముత్పులకలు

కలుగుతున్నాయి. మహీంద్రాజీప్ వారందర్నీ పూరీ దాటించి ఒక గంటలోనే బలరాంపూర్ చేర్చింది. అక్కడ విపరీతమైన ప్రయాణపు రద్దీ. స్కూటర్లు, ఆటోరిక్షాలు, ఎడ్లబళ్లు, ఇతర వాహనాలు అన్నీ అక్కడ దారిప్రక్కన నిలిచి ఉన్నాయి. వాటిని దాటటం కష్టమని స్వామీజీ తన జీపన్ను అక్కడే ఆపి అందరితో నడిచివెళ్ళాడు. సాయంకాలం 5 గంబబలు అయింది. స్వామీజీ బాబాకోసం తెచ్చిన పండ్లు చింతామణి భద్రంగా మోసుకొని వస్తున్నాడు.

అక్కడ స్వామీజీ ఒక విచిత్ర దృశ్యం చూచాడు. ఒక పెద్ద కుటీరం ముందు నిలబడి ఉన్న మహాజనం వరుస కనిపించింది. అది సుదీర్ఘమైన క్యూ. స్వామీజీ, చింతామణితో ఆయన కుటుంబసభ్యులతో నిలబడ్డాడు. ఒరిస్సాలో స్వామీజీని ఎరుగని వారు లేరు. ఆయనను చూచి అందరూ ప్రక్కకు తొలగారు. ఒక పెద్దమనిషి వచ్చి స్వామీజీ పాదాలపైబడి ఆయనను ప్రక్కకు తీసుకొని వచ్చాడు.

సకుటుంబంగా చింతామణి కూడా ప్రక్కకు వచ్చాడు. గుండ్రంగా ఉన్న లోపలి ప్రదేశం విశాలంగా ఉంది. అక్కడ ఒక రావిచెట్టుంది. చెట్టు మొదట్లో గుండ్రని సిమెంటు అరుగు ఉన్నది. బాబా ఆ అరుగుమీద ఆసీనుడై ఉన్నాడు. ఆయనకు నెరసిన జటలు, గడ్డం. జడలు వ్రేలాడుతూ ఆయన భుజాలపై వ్రాలి ఉన్నాయి. బాబా కన్నులు ప్రకాశించే దీపకాంతులు విరజిమ్ముతున్నాయి. ఆయన సన్నగానే ఉన్నాడు. ఆయన ముఖం సానుభూతి ప్రకంపనలతో నిండి ఉన్నది. స్వామీజీకి సాక్షాత్తు రామకృష్ణ పరమహంసను చూచినట్లే ఉంది. స్వామీజీ బాబాను సమీపించాడు. బాబా స్వామీజీని చూచాడు. స్వామీజీ బాబాకు బాగా దగ్గరగా వెళ్ళాడ్క్ష్మ బాబా నిలబడ్డాడు. స్వామీజీ బాబా పాదాలు తాకాడు. బాబా ముందుకు వంగి స్వామీజీ పాదాలు స్పృశించాడు. వారు పరస్పరం కౌగిలించుకొన్నారు.

చింతామణి దృష్టికి సూర్యచంద్రులు పరస్పరం కలుసుకొన్నట్లు తోచింది. బాబా – స్వామీజీని తన ప్రక్కన కూర్చోవలసిందిగా చేతితో చేయివేసి చూపాడు. ముక్తినాధానందజీ స్వామిలో విద్యుచ్ఛక్తి ప్రసరించినట్లైంది. స్వామీజీ భావనలో “అలనాడు ఠాకూరు రామకృష్ణ పరమహంస నరేంద్రనాథ్ను స్పృశించినప్పుడు నరేంద్రనాథుని అనుభూతి ఇట్లాగే ఉందేమో” అనిపించింది. ఇప్పుడు బాబా స్పర్శ కూడా అట్లాగే ఉంది. ముక్తినాథ్కు తాను నరేంద్రనాథ్ అనే భావనే కలిగింది.

భక్తజనులు బాబా స్వామీజీల ఆశీస్సు లందుకోవటానికి రావటం మొదలు పెట్టారు. కొందరు కొన్ని ప్రశ్నలడిగారు. బాబా స్వామీజీతో "వారికి జవాబులు చెప్పవలసింది"గా సైగ చేశాడు. స్వామీజీ ఆశ్చర్యకరమైన జవాబులు, పరిష్కారాలు తెలియజేశాడు. ఇది ఆయనకు క్రొత్తకాదు. తన ఆశ్రమంలో తనకిది నిత్యం అభ్యాసంలోనే ఉంది.

రాత్రి 8 గం॥కు అంతా ముగిసింది. స్వామీజీ బాబాకు పండ్లు సమర్పించాడు. బాబా తెల్ల ధోవతి, తెల్ల కుర్తా ధరించి ఉన్నాడు. స్వామీజీకి, చింతామణికి, అతని కుటుంబానికి బాబా రొట్టె, పచ్చని కూరగాయలు ఆప్యాయంగా అందించాడు.

స్వామీజీ బాబాను అడిగాడు "బాబా! నా జీవితంలో ఈ రోజు చాలా ఆశ్చర్యకరమైన రోజు. మీ సన్నిధి ప్రకంపనలు కలిగిస్తున్నది. తమరు ముక్తసంగులు. ఇంతకు తమరు దర్శించిందేమిటో దయచేసి మాకూ తెలపండి." బాబా గంభీరమైన లోకాతీతమైన కంఠంతో నిదానంగా నిశ్చలంగా చెప్పాడు. "స్వామీజీ! నీ కది ఇప్పటికే తెలుసు. దేహమే ప్రపంచం. మనస్సు ప్రకృతి. బుద్ధి ప్రకాశం. ఆత్మ భగవంతుడు. భగవంతుడు, ప్రకాశం, ప్రకృతి, ప్రపంచం అనేవి ఆత్మ, బుద్ధి, మనస్సు, దేహము అనేవి ఒక్కటే. ప్రపంచం దేహం. భౌతికస్థాయిలో ఉండి కొంతవరకే ఇంద్రియగోచరమౌతాయి. మనస్సు ప్రకృతి అనేవి భావనా స్థాయిలో వుంది కొంతవరకు ఇంద్రియగోచరంగా వుంటాయి. బుద్ధి ప్రకాశము లనేవి చింతనా స్థాయిలో ఉండి కొంతవరకే ఇంద్రియగోచరంగా ఉంటాయి. పరమాత్మ, ఆత్మ అనేవి ఆధ్యాత్మికస్థాయిలో ఉండి పూర్తిగా ఇంద్రియాగోచరంగా ఉంటాయి. పరమాత్మ, ప్రకాశం, ప్రకృతి, ప్రపంచం అనేవి విశ్వానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. ఆవిధంగా విశ్వమే మానవుడు, మానవుడే విశ్వం. ప్రతి వ్యక్తి విశ్వమే. సర్వజీవులు విశ్వమే. విశ్వం వారిలో ఉంది. వారు విశ్వంలో ఉన్నారు. ఆ విధంగా ప్రతి మానవజీవిలో సర్వమానవ జీవులు ఉన్నారు. సర్వమానవ జీవుల్లో ప్రతి మానజీవి ఉన్నాడు. మనమంతా ఒకటే.

స్వామీజీ ఆత్మమందిర ద్వారాలు తెరచుకొన్నాయి. ఆయనపై వెలుగులు ప్రకాశిస్తున్నాయి. ఆయన అందర్నీ తనలో దర్శించాడు. తనను అందరిలో దర్శించుకొన్నాడు. అతడు బాబాను తనలో దర్శించుకొన్నాడు. తనను బాబాలో దర్శించుకొన్నాడు. హఠాత్తుగా అతని కొక అనుభూతి కలిగింది అదేమంటే 'బాబా తనలో అంతర్భాగం మాత్రమే కాద్సు తన కాయన క్రొత్త కూడా కాదు' అనేదే. తాను, బాబా శాశ్వతంగా ఒకరికొకరు తెలిసినవారే అనే అనుభూతి అతకిని కలిగింది.

అతడు మాట్లాడినప్పుడు అతని కంఠధ్వని బాబా కంఠధ్వని లాగే గంభీరంగా నిశ్చలంగా, నిదానంగా ఉంది. అది తాను బాగా గుర్తించిన కంఠధ్వని. అతడు అడిగాడు "బాబా! మీరు నా గురువులు. దివ్యజ్ఞానంతో కూడిన ఈ అద్భుత సత్యాన్ని తమరెప్పుడు గుర్తించారో దయచేసి నాకు చెప్పండి."

బాబా చిరునవ్వు నవ్వాడు వెలుగులు ప్రసరించాయి. బాబా అన్నాడు. "ఒకనాడు నా గురువు నాకు గురుమంత్రం ఉపదేశించాడు. ఆయన చెప్పిందేమంటే – "నీ ఆలోచనలు, అనుభూతులు, చర్యలు అనేవి – నీ వాంఛలు, కోరికలు, పదార్థాలు అనే వాటికి దూరంగా ఏకైకమైన పరమాత్మ మార్గంలో ఎప్పుడు కలుస్తాయో అప్పుడే నీకు ముక్తి లభిస్తుంది అనే నిత్యసత్యం. '

"స్వామీజీ! ఆశలు, కోరికలు, పదార్థాసక్తి అనేవాటిపట్ల మనస్సు ఆకర్షితం కాకుండా వాటన్నిటినీ పరిత్యజించి, ఆలోచనలను కేంద్రీకరింపజేసి, భావనాబుద్ధి ప్రకాశస్థానాలను లక్షించాను. అప్పుడు నాకు బుద్ధిప్రకాశజ్యోతులు ఒకటేనన్న జ్ఞానం కలిగింది. బుద్ధి ప్రకాశములను అధిగమించి, ఒకేసారి పరమాత్మ ఆత్మయే నన్న అనుభూతి పొందగలిగాను. ఆత్మ, దాని పవిత్ర లక్షణం – పరమాత్మ పవిత్ర లక్షణంతో అభిన్నమని స్పష్టమైంది. అప్పుడు నేను ఆత్మస్వరూపుడైన పరమాత్మలో సర్వవస్తువుల్ని, సర్వజీవుల్ని చూచాను. ఆ ఏకైక తత్త్వంలో నిన్ను నన్ను సర్వాన్ని చూచాను." ఈ మాటలు చెప్పి బాబా ఆగాడు. స్వామీజీలో స్థిరపరిణామం కలిగింది. గోమతీనదిలో ఆనాడుదయం మీరు నాకు మహామంత్రాన్ని ఉపదేశించటం వల్లనే ఇదంతా సాధ్యమైంది. మీరు నా గురువు. నేను నదీతీరంలోని ఒక ప్రాచీన దేవాలయంలో 3 నెలల 10 రోజులు ఏకాంతంగా ధ్యానం చేశాను."

"ప్రప్రథమంగా నేను నా చర్యలమీద, నా చర్యలకు, దేహానికి, ప్రపంచానికి మూలస్థానమైన దానిమీద దృష్టి కేంద్రీకరించాను. పంచేంద్రియాత్మకమైన నా దేహాన్ని, పంచభూతాత్మకమైన ప్రపంచాన్ని పరిశీలించాను. అప్పుడు నాకు. ఈ దేహము ప్రపంచము ఒకటేనని బోధపడింది. పంచభూతాలసారం పంచేంద్రియాలు అభిన్నమేనని నాకు పూర్తిగా అవగాహన కలిగింది."

"దేహాన్ని అధిగమించి, అనుభూతుల మీద, అనుభూతులకు మనస్సుకు ప్రకృతికి మూలస్థానమైనదాన్ని గూర్చి దృష్టి కేంద్రీకరించాను. మనస్సును ఇష్టానిష్టాలతోను,

ప్రకృతిని ఆనంద విషాదాలతోను అనుసంధించి పరీక్షించాను. ష్టానిష్టాలతో గూడిన మనస్సు, ఆనందవిషాదాలతో కూడిన ప్రకృతి ఒకటేనని గుర్తించాను."

"మనస్సును అధిగమించి, ఆలోచనలమీద, ఆలోచనా బుద్ధి ప్రకాశాలకు మూలమైన దానిమీద దృష్టి కేంద్రీకరించాను. బుద్ధిని న్యాయనిర్ణయ అసూయా ద్వేషాలతోను, అంగీకార అనంగీకారలతోను పరీక్షించాను. అంగీకార అనంగీకార సహితమైన బుద్ధి, వెలుగుచీకట్లతో కూడిన ప్రకాశం ఒకటేనని గుర్తించాను."

"అప్పుడు బుద్ధిని అధిగమించి ఇంద్రియాతీతమైన పరమాత్మ ఆత్మలు ఒకటేనని అనుభూతులకు, ఛాయలకు, తారతమ్యాలకు అతీతంగా ఆత్మ పరమాత్మలు ఒకటేనని అనుభవపూర్వకంగా తెలుసుకొన్నాను. లోకాతీతమైన ఆ దివ్య ప్రకాశస్థితిలో సర్వజీవులతో సమైక్యానుభవం పొందాను."

స్వామీజీ చెప్పాడు "ఈరోజు మీరే నా గురువు." గురువు గురువు ఒకటైనారు. చింతామణి ఆశ్చర్యానందాలతో అరిచాడు "బాబా, స్వామీజీ, నేను, సుమిత్ర, అరిందముడు, ఆనందిత – అందరూ ఒకటే."

అప్పుడతడన్నాడు "నేను దివ్యణ్ణి." స్వామీజీ బాబా క్రొత్త గురువుకు స్వాగతం పలికారు. పరమాత్మ, ప్రకాశం, ప్రేమ, ప్రయత్నం, ప్రాణం దివ్యప్రకాశంగా మారేందుకు కదలిపోయాయి. అదే దివ్య చైతన్యం.

***ఆధ్యాత్మిక క్రియలు***
***అనుభూతులు, ఆలోచనలు***
***ముక్తికి***
***దారి తీస్తాయి.***
***ఏకంలో అనేకం;***
***అనేకంలో ఏకం.***

# 99. భక్తుడు, భగవంతుడు - భక్తి విశ్వాస శక్తి

(ఈ కథలోని ప్రథమ భాగానికి భావబీజం ప్రియమైన మా శ్యామ్పృథక్ నుంచి ప్రభవించిందే)

సేతు నిర్మాణం మంచి ఊపులో చురుకుగా సాగుతున్నది. ఆ సేతువు భారతదేశాన్ని శ్రీలంకను అనుసంధించే సేతువు. సమస్యను పరిష్కారాన్ని సమీకరించే సేతువు వర్తమాన భవిష్యత్తులకు నడుమనున్న సేతువు. శ్రీరామునకు సీతకు నడుమనున్న సేతువు.

నాయకులందరు, కపులందరు సేతు నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించి నిర్విరామంగా పనిచేస్తున్నారు. నలుడు, నీలుడు, హనుమంతుడు, అంగదుడు, ఇంకా సుగ్రీవుడు, కపులందరు నలమహాశిల్పి ఆదేశానుసారం పెద్దరాళ్ళను, ఒకమాదిరి రాళ్లను, చిన్న రాళ్లను తెచ్చి సముద్రంలో వేస్తున్నారు. నిర్మాణ కార్యక్రమం ఎట్లా ముందుకు సాగుతున్నదో జాంబవంతుడు పర్యవేక్షిస్తున్నాడు.

ప్రతి కపి ఒక రాయి, ఒక గుండ్రాయి, ఒక రాతిమిట్ట తెచ్చి సముద్రపు ఒడ్డుకు దగ్గరగా వచ్చి 'జై శ్రీరామ్' అంటూ అందులో పడవేస్తున్నాడు. జాంబవంతుడు మాత్రం ఎడతెగకుండా "రామ్ రామ్ ! రామ్, రామ్" అంటూ రామగానం చేస్తున్నాడు. హనుమంతుడి పెదవులు నిశ్శబ్దంగా రామరామ స్మరణతో కదలాడుతున్నాయి. లక్ష్మణుడు నలుని దగ్గరగా నిలిచి అందర్నీ ప్రోత్సాహపరుస్తూ అభినందిస్తూ ఉన్నాడు.

ఒక ఉడుత సముద్రపు ఒడ్డుకు వంతెనకు మధ్య – తన ఒంటిపై పట్టినంత ఇసుక నింపుకొని తెచ్చి, వంతెనలోని చిన్ని చిన్న కాళీ స్థలాల్లో దాన్ని పోస్తూ ఉన్నది.

సేతు నిర్మాణ శిల్పి నలుణ్ణి, కపివర్గాన్ని చూస్తూ వారిపట్ల పరమ ప్రేమభావంతో ఉన్న రాముడు చాలా సంతోషంగా ఉన్నాడు. కపి నోటి నుండి "రామ రామ" శబ్దం వినిపించినప్పుడెల్లా రామహృదయం ద్రవిస్తున్నది. రామునకు ఆశ్చర్యం కలిగింది. కపులు సముద్రంలో పడవేసిన ప్రతి శిల నీళ్ల అడుగునకు పోకుండా పైన అలలపై తేలియాడుతున్నది. ఇది భారాకర్షణ సిద్ధాంతానికి ప్రతికూలంగా ఉన్నది. రాళ్లు నీటికంటె బరువుకదా! రాతిని నీళ్లలో వేసినప్పుడు అది అడుగునకు పోవాలి. పోకుండా పైన తేలడమన్నది భారాకర్షణ సిద్ధాంత విరుద్ధం. ఈ సేతు నిర్మాణమనేది చాలా ఉదాత్తమైన ప్రయోజనంతో కూడి ఉన్నది. సీతను దుష్టరావణునిచెఱనుండి విడిపించటంకోసం




'భక్తి కలిగి దివ్యుడవు కా'

ఉద్దేశించబడింది. చెడును తొలగించి మంచిని స్థాపించటంకోసం ఉద్దిష్టమైంది. క్రూరరావణుని పరిపాలనను అంతమొందించి దయాపూర్ణమైన విభీషణ పాలనను ప్రారంభించటం కోసం ఉద్దిష్టమైంది. పని ఉదాత్తమైందైతే విశ్వమంతా దాన్ని సమర్థిస్తుంది. ప్రకృతి సహజమైన భారాకర్షణ నియమాలు కూడా మారవచ్చు ననుకొన్నాడు రాముడు. రాముడు తాను భావించిన సిద్ధాంత సూత్రాన్ని పరీక్షించుకోవాలనుకొన్నాడు. కపులు వంతెన కట్టుబడికి రాళ్లను సముద్రంలోకి వేస్తుంటే సేతు నిర్మాణానికి సహకరిస్తున్నట్లుగా ఆ రాళ్లు తేలియాడుతున్నవి. నా వంతుగా నేనుకూడా ఒక తాయి ఎందుకు వెయ్యకూడదు?"

తాను వేసే తాయి తప్పక తేలియాడుతుందని రాముడు నిశ్చితాభిప్రాయంతో ఉన్నాడు. "సేతు నిర్మాణం అసలు తనకోసమే కదా!"

చూడటానికి కొంచెం చిన్నదిగానే ఉన్న ఒక తాయి తీసుకొని, వంతెన అవతలి ప్రక్కకు వెళ్ళి, తనను ఎవరు చూడటం లేదని నిశ్చయించుకొని నిర్మాణంలో ఉన్న వంతెన నుండి నీళ్లలోకి విసిరివేశాడు. అది మునిగి అడుగుకుపోయింది. రాముడు దిగ్భ్రాంతి చెందాడు. ముందు ముఖ్యంగా తనను ఎవరు చూడలేదు కదా అని చుట్టూ చూచాడు. తనను ఎవరు చూస్తున్నట్లుగా అనిపించలేదు. ఎవరిపని తొందరలో వారు పూర్తిగా నిమగ్నులై ఉన్నారు. రాము డనుకొన్నాడు. "ఎంత ఆశ్చర్యం! ఈ కపులందరు పెద్ద పెద్ద గుండ్రాళ్లు దొర్లిస్తుంటే అవన్నీ నీళ్లపై తేలియాడుతుంటే నేను వేసిన అయిమాత్రం మునిగింది ఎందువల్ల? కపులందరి విశ్వాసం నేను భగవదవతారమనే. అటువంటప్పుడు నా యీ దివ్య హస్తాలతో వేసిన అయి ఎందుకు తేలియాడలేదు?"

రాముడు కలవరపడి, క్రుంగిపోయాడు, దీర్ఘాలోచనలో పడ్డాడు. ఎవరో అతన్ని తాకి, వీపుపై తట్టారు. రాముడు గిరుక్కున వెనక్కు తిరిగి, తడబడుతూ చూచాడు. అతని వెనుక జాంబవంతుడు నిలబడి చిరునవ్వు నవ్వుతున్నాడు. రాముడు కొంచెం సిగ్గుతో వెనుదీస్తూ "జాంబవంతా అది నీవు చూచావా?" అని అడిగాడు. జాంబవంతుడు ప్రశ్నార్థక దరహాసంతో "ఔనండి చూచాను" అన్నాడు. రాముడు జాంబవతుణ్ణి మరికొంచెం దగ్గరకు తీసుకొని "జాంబవంతా! ఎంత ఆశ్చర్యం? ఎంత అవమానం? పిల్లకోతులతో సహా అందరు సముద్రంలో పడవేసిన అన్నీ తేలిపోతుంటే నేను పడవేసిన అయి మునిగిపోయింది."

జాంబవంతు డన్నాడు "ప్రభూ! అందులో ఏమీ ఆశ్చర్యం లేదు. కోతులు ఏం చేస్తున్నాయో చూడండి. అవి రాళ్ళను భక్తితో మోసుకుపోతున్నాయి. అవి మోసుకువెళుతున్నవి రాళ్లుకావు. శ్రీరామ ప్రభువునకు భక్తితో సమర్పిస్తున్నవవి. నలమహాశిల్పి ఆదేశానుసారం "జై శ్రీరాం శ్రీరామునకు జయం" అంటూ సమర్పణ చేస్తున్నవి. అవి చేస్తున్న పనులలో ప్రతిది భక్తితో సమర్పణభావంతో, సంపూర్ణ కైంకర్యభావంతో చేస్తున్నదే. ఆ కారణం వల్లనే శిలలు తేలియాడుతున్నాయి" రాముడు వింటున్నాడు.

జాంబవంతుడు తిరిగి చెపుతున్నాడు "రామయ్యగారూ, మీరేం చేశారు? మీరెవర్ని స్మరించారు?" మీరు "జై శ్రీరామ్ అన్నారా? అది అంకితభావంతో చేశారా? ఇచ్ఛాపూర్వకంగా చేశారా?" రాముడు కలవరపడ్డాడు. ఏమీ చెప్పలేక పోయాడు. జాంబవంతుడు వెళ్ళిపోతుంటే రాముడతనికి అభివందనం చేశాడు. కథ పూర్తికాలేదు.

రాముడు దీర్ఘాలోచనలో ఉన్నాడు. "భక్తి గొప్పది. భక్తులకు రామునిపట్ల గల భక్తితో వారి ఆత్మశక్తి, సంకల్పాలు, చర్యలు నిండిపోయాయి. ఆ భక్తియే శిలలను బరువుతో నిమిత్తం లేకుండా తేల్చివేసింది. రామునిపట్ల గల భక్తి సాక్షాత్తు రామునికంటె గొప్పది. నేను నిజానికి ఏమంత గొప్పవాణ్ణి? వాళ్ళ భక్తి కారణంగానే నేను గొప్పవాణ్ణయ్యాను. భక్తుడు, భక్తి లేకుండా పరమాత్మ లేడు. పరమాత్మ భక్తుణ్ణి ప్రేమిస్తాడు. ఆ ప్రేమే భక్తుణ్ణి ఆవేశపరిచి శక్తిమంతుణ్ణి చేస్తుంది.

అప్పుడతడు మఱింత భక్తిపరవశుడౌతాడు. భక్తుడు భగవంతుడు పరస్పరం శక్తిమంతుల్ని చేసుకొంటారు. అసలు రహస్యం నాలో లేదు. నాపట్ల వారికి గల భక్తిలోనే ఉంది." రామునకు కపులపట్ల గల గౌరవం అధికంగా పెరిగింది. శ్రీరాముడు స్పష్టభావనతో ఉన్నాడు. స్పష్టమైన ఆయన ఆలోచనలవల్ల ఆయన సందేహాలన్నీ చెల్లాచెదరైనాయి. ఆయన ముఖం వెన్నెలతో ప్రకాశవంతమైంది. రాము డిప్పుడు రామచంద్రుడు.

శ్రీరాముడు గుండ్రగా ఉన్న ఒక శిలపై కూర్చున్నాడు. నేత్రాలు మూసుకొన్నాడు. పరమాత్మ జ్ఞానంతో ధ్యానం చేశాడు. చేతులు జోడించాడు. తనకు ఇష్టదైవమైన శివుణ్ణి – తన ఫాలతలం మీదికి తెచ్చుకొన్నాడు. ప్రశాంతంగా 'ఓం నమశ్శివాయ' మంత్రం జపించాడు. ప్రతి మంత్రోచ్చారణతో అతనికి మఱింత స్పష్టమౌతున్నది – పరమశివుని ప్రసన్న దరహాసపు ముఖం అతనికి దృశ్యమాన మౌతున్నది. అతని దేహమంతా

ప్రకంపితమై అతడు భక్తిభావంతో అంకితభావంతో పరిపూర్ణుడైనాడు. అతని ఆధ్యాత్మిక క్షేత్రం అన్ని దిక్కులకు వ్యాపిస్తున్నద్మి పరిసర ప్రదేశాలు నిండిపోయాయి. రాముని ముఖం మఱింత ఇబ్బడిముబ్బడిగా ప్రకాశవంతమౌతున్నది. సూర్యతేజంతో నిండిపోతున్నది. రామచంద్రు డిప్పుడు రామసూర్యుడు.

రాముడు కన్నులు తెరిచాడు. గుండ్రని ఒక శిలను చేతిలోకి తీసుకొన్నాడు. సేతువు సమీపానికి వెళ్ళి ఆవేశంతో, అంకితభావంతో, మనస్సును పూర్తిగా కేంద్రీకరించి “ఓం నమశ్శివాయ” అంటూ శిలను సముద్రంలోకి విసిరాడు. శిల తేలియాడుతూ వంతెనకు దగ్గరగా వచ్చి అందులో అంతర్భవించింది.

ఉచ్ఛైస్స్వనంతో కరతాళధ్వనులు. “జై జై, జైజై రామ్! జై శ్రీరామ్” అనే జయజయ ధ్వనులు. రాముడు వెనుదిరిగి చూచాడు. కపులందరు జాంబవంతునితో సుగ్రీవునితో లక్ష్మణునితో హనుమానునితో, నల నీలాదులతో తమ తమ పనులను ఆపి రామునివంక చూస్తున్నారు. అందరు ఆనందపూర్ణులై ఉన్నారు. రామకార్యానికి రాముడు తనవంతు విధిని నిర్వహించాడు.

సుగ్రీవుడు రామునకు సన్నిహితంగా వచ్చి శిరసు వంచి అన్నాడు “జై శ్రీరామ్, జై శ్రీరామ్” అని. రాము డతనిని కౌగిలించుకొన్నాడు. అందరు ఆకాశం నిండేట్లు జయజయధ్వనులు చేశారు. రాముడు జాంబవంతునితో “మీకు అనేక వందనాలు” అన్నాడు.

జాంబవంతుడు “జై శ్రీరామ్” అన్నాడు.

రాముడు చిరునవ్వు నవ్వి “ఓం నమశ్శివాయ” అన్నాడు. కైలాసశిఖరాన ఉన్న పరమశివుడు “జై శ్రీరామ్” అన్నాడు.

***భక్తి భగవంతునికంటె గొప్పది.***
***భక్తుడు, భక్తి, భగవంతుడు ఈ ముగ్గురి సమైక్యమే దివ్యత్వం.***
***భక్తి కలిగి దివ్యుడవు కా!***


# 100. ద్వంద్వము నుంచి మహోన్నత స్థితి
# ధమ్మపద కథ

అశోకమౌర్యుడు ఆపదలో ఉన్నాడు. నిశ్శబ్ద విచారం, అగాథమైన అంతరవలోకనం – మూణ్ణాళ్లుగా అత డిదే స్థితిలో ఉన్నాడు.

అశోకుని మౌర్య పరిశ్రమల కంపెనీ తీవ్రమైన ధరల పోటిలో నెగ్గి కళింగ లోహాల కంపెనీని గట్టి బలప్రయోగంతో స్వాధీనం చేసుకోవటం జరిగింది. మౌర్య పరిశ్రమల కంపెనీ లాభసాటి బేరాలతో స్తిమితంగా ఉన్న కంపెనీ. అది చేసే వ్యాపారం ప్రధానంగా వివిధ లోహాలకు సంబంధించింది. లోహాలంటే ఇనుము, ఉక్కు, అల్యూమినియం, జింక్, రాగి, ఇత్తడి, కంచువంటి మిశ్రలోహాలు. మౌర్య పరిశ్రమల కంపెనీని అశోకుని తాతగారైన చంద్రజిత్ మౌర్యుడు స్థాపించాడు. అశోకుడు మూడవ తరానికి చెందిన పారిశ్రామిక వ్యాపారి. క్రొత్త ఉత్పత్తులతో, క్రొత్త వ్యాపార సరళితో అతడు తన వ్యాపారాన్ని సాహసోపేతంగా విస్తరింపజేశాడు. మౌర్య పరిశ్రమల కంపెనీ అంటే – ఇప్పుడు నూతన యంత్ర సాధన సామాగ్రితో జాతీయ విస్తృతితో ప్రపంచవ్యాప్తమైన వ్యాపార విధానంతో ఒక అంతర్జాతీయ సంస్థగా రూపొందింది.

ఇంత ప్రశస్తి గడించిన మౌర్య పరిశ్రమల కంపెనీ అనుకోకుండా ఒక పెద్ద చికాకును, సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సమస్య – ఆ ప్రాంతంలోనే ఉన్న భువనేశ్వర్ లోని కళింగ లోహాల కంపెనీ వల్ల వచ్చింది. నిజానికి కళింగ లోహాల కంపెనీ మౌర్య పరిశ్రమల కంపెనీ కంటె పరిమాణంలో చిన్నది. కాని ఎంతో నేర్పుతో అఖండమైన లాభాలు గడించటంలో అందెవేసిన చేయిగా పేరు పొందింది. ఈ కళింగ లోహాల కంపెనీయే మౌర్య పరిశ్రమల కంపెనీని ఉత్తమ వస్తు నిర్మాణంలో, వేగ వేగంగా నిర్మించటంలో, నమ్మకంగా తయారుచేయటంలో, కొనుగోలుదారులకు ఆర్థికంగా అనుకూలంగా ఉండటంలో – దెబ్బగొట్టి గట్టిపోటీదారుగా నిలబడ్డది.

కళింగ లోహపు కంపెనీ వల్ల మౌర్య పరిశ్రమల కంపెనీ త్వరత్వరగా దెబ్బతినసాగింది. మౌర్య పరిశ్రమల కంపెనీ నిర్వహణాధ్యక్షుడైన (Executive Chairman) అశోక మౌర్యుడికి ఒళ్లు మండిపోతున్నది. కళింగ లోహాల కంపెనీని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టటానికి పథకం ఆలోచించాడు. ధరల పోటీ పోరాటం ద్వారా ఆ కంపెనీని స్వాధీనం చేసుకోవటం జరిగింది.


పూదిగె ఎండిన పూలను
రాల్చివేసినట్లు, నీవుకూడా
నీ ఆశలను కోరికలను
విడనాడుకోగలిగితే మహర్షి వౌతావు.

కళింగ లోహాల కంపెనీ నిర్వహణ సంచాలకాధ్యక్షుడు (Chairman & Managing Director) కూడా సామాన్యుడు కాడు. బలదేవ పాణిగ్రాహి అనే పేరుకు తగిన శక్తివానుడు. నిజానికి వ్యాపార సమరంలో రెండు కంపెనీలకు నష్టం వాటిల్లింది. మౌర్య పరిశ్రమల కంపెనీ బృహత్ సంస్థ కావటం వల్ల తట్టుకొని, వ్యాప్తిచెందుతూ పోరాటంలో నిలిచి గెలిచింది. కళింగ లోహాలు మౌర్య సామ్రాజ్యంలో అంతర్భవించక తప్పలేదు.

ఈ ఆక్రమణ జరిగిన తరువాత అశోక మౌర్యుడు హుషారుగా ఉన్నాడు. కళింగ లోహాల కంపెనీ నూతన కార్యవర్గ సమావేశానికి హాజరయ్యేందుకు ఆ కంపెనీ కేంద్ర కార్యాలయానికి అశోక మౌర్యుడు వెళ్ళాడు. సమావేశం జరగటానికి ముందే అతడు ఆ కంపెనీలో అనుభవం పండిన కార్యనిర్వాహకుల్ని, అధ్యక్షుల్ని, ఉపాధ్యక్షుల్ని, ముఖ్య అధికారులను (General Managers) మొత్తం 50 మందిని కలిసి మాట్లాటాడు.

బలదేవపాణి గ్రాహి ప్రజానాయకుడు. కార్యనిర్వాహకుల్ని మాత్రమేకాక, అందరినీ సమాదరించేవాడు. వారి బాగోగులు చూచేవాడు. ప్రేమాదరాలు, అంకితభావం, పనివిలువలు, జ్ఞాన విజ్ఞానాలు, విశ్వాస బాధ్యతలు మొదలైన వాటితో కూడిన ఒక విశిష్ట సంస్కృతిని నెలకొల్పినవాడు బలదేవపాణి గ్రాహి. అందుకే కళింగ లోహాల కంపెనీ సిబ్బందికి అతని మాటంటే వేదవాక్కు. తాత్కాలికంగా వారు విజితులైనా అవసరమైతే పోరాటానికి వెనుదీయరు. అశోక మౌర్యుని అహంకారపు దాడిని ఎదిరించి తమ అసంతృప్తిని, అసమ్మతిని కుండబద్దలు కొట్టినట్లు చెప్పటానికే సిద్ధంగా ఉన్నారు.

ఇద్దరు కలిస్తే జంట; ఇద్దరు కలిసిపాడితే ద్వంద్వ గీతం. ఇద్దరు పరస్పర విరోధులైతే ద్వంద్వ యుద్ధం.

సమావేశంలో 5 మంది అనుభవంగల ఉద్యోగులు తమ రాజీనామా సమర్పించారు. ఎవ్వరూ మాట్లాడలేదు. అశోక్ దిగ్భ్రాతి చెందాడు. అందరూ ఎందుకు రాజీనామా చేస్తున్నారో అశోక్ అడిగాడు. వాళ్ళు కేవలం ఉద్యోగులు. నిర్వహణాధికారులు ఎవరనే దానితో నిమిత్తం లేకుండా కంపెనీ బాధ్యతలను నిర్వర్తించాలి.

ఎవరూ జవాబివ్వలేదు. అనుభవంకల ఉపాధ్యక్షుడు హెచ్.ఆర్.డి. హిమాంశు భాటియా చెప్పాడు "సర్! వ్యాపారం ప్రజలతో కూడింది. ఉద్యోగులం కాకముందు

మనమంతా మానవులమే. బలదేవ్ ముందు మాకు మానవులుగా ఉండటం నేర్పారు. తరువాతనే వ్యాపార జీవులం కావటం నేర్పారు. మేమంతా విలువలకే విలువనిస్తాం. మీరు, మౌర్య పారిశ్రామికులు అధికారానికి డబ్బుకి విలువ ఇస్తారు. ఈ కారణంవల్లనే మనం కలసి ఉండలేం. మీ ఆక్రమణ యుద్ధంలో కళింగమౌర్య సంస్థల్ని, సంబంధ బాంధవ్యాల్ని చిన్నాభిన్నం చేశారు. కడచిన నాలుగు నెలలుగా మాకు మా జీతాలు కూడా అందటం లేదనే సంగతి మీకు తెలుసా? వేలకొలది సిబ్బంది, పదివేల కుటుంబ సభ్యులు, అనేక అనుబంధ పరిశ్రమలు, పంపిణీదారులు కొనుగోలుదార్లు పూర్తిగా బాధలపాలైనారని మీకు తెలుసా? కళింగ లోహాల భాగస్వాములుగా సుఖంగా ఉన్నవారు ఎంతో నష్టపడ్డారే! అశోక్ గారూ! తమరు చేసిన ఘనకార్యం ఏమిటంటే ఒక సంస్థ ప్రాణాలు తీయటం. సంస్థ చరిత్రలో తమరు చండాశోకునిగా గుర్తుంటారు. నమస్కారం సర్!!"

కార్యనిర్వాహక ఉద్యోగులందరు బయటకు వెళ్ళారు. కళింగ కంపెనీలో పనిచేసే ఉద్యోగులందరు రాజీనామా చేశారు. అశోకుని బుర్ర తిరిగిపోవటం మొదలుపెట్టింది. అతడు దిగ్భ్రాంతిలో ఉన్నాడు.

ఆ విధంగా జరిగిన కార్యవర్గ సమావేశం ఒక విషాద సంఘటన. అభినందన లనేవి లేకపోగా అది ఒక సంతాప సభవలె జరిగింది. అశోక్ తన సన్నిహితులైన విక్రమ్ సేథి, వివేక రామచంద్రన్ అనే ఇద్దరు సంచాలకులతో మాట్లాడాడు. ఆ యిద్దరు తిరిగి అశోక్ విజయవేతనాన్ని ఎగురవేయాలనే వ్యర్థ ప్రయత్నం చేశారు. అసలే గాయపడి ఉన్న అశోక్ నిశ్శబ్దంగా ఉన్నాడు. విక్రమ వివేకులు విషయాన్ని చర్చించి, సంస్థ గురువు, మంచి సలహాదారు అయిన ఉపేంద్రగుప్తను జ్ఞప్తిచేశారు.

మరునాటి సాయంకాలం ఉపేంద్రజీ – అతిథి గృహంలో అశోక్, విక్రమ్, వివేకులతో సమావేశమైనాడు. అశోక్ ఉపేంద్రజీ గూర్చి విన్నాడు కాని ప్రత్యక్షంగా కలవటం ఇదే మొదటిసారి. వివేక్ కళింగ యుద్ధ కథ గూర్చి విపులంగా చెప్పాడు. గుప్తగారు శాంతంగా విన్నారు. అంతా విని ఆయన అశోక్ వంక ఒకసారి చూచారు అశోక్ చెప్పాడు "గుప్తాజీ! తమరు పాట్నా నుంచి శ్రమ తీసుకొని వచ్చినందుకు కృతజ్ఞతలు. నా గుండె మండిపోతున్నది. జరిగిన విధ్వంసం పెద్దది. అది ఒక గాయంలా నన్ను బాధిస్తున్నది. ఈ గాయాలు కేవలం ఆర్థికమైనవే కావు. మానసికమైన అనుభూతి స్థాయిలో ప్రజలు

గాయపడ్డారు. నా ఈ విజయం విజయం కానేకాదు. ఇది ఉభయవర్గాలకూ ఘోరనష్టం. నేను చేసింది పెద్ద తప్పు. పెద్ద నేరం కూడా. నే నేం చేయాలి? మీరే ఇప్పుడు మార్గదర్శకులు. విక్రమ్ వివేకులు మీ ప్రజ్ఞను గూర్చి చెపుతున్నారు. ప్రధాన నిర్వహణోద్యోగులు (CEO) ఎందరికో తమరు నీతిశాస్త్రపు విలువల ద్వారా నిర్వహణ (Managmenet) దక్షతను ప్రబోధించారట. నైతికంగా, విలువలు ప్రాతిపదికగా, సిద్ధాంత పద్ధతిలో, హాయిగా, సంలీన మార్గంలో నాయకత్వం వహిస్తూ కృతార్థులయ్యే రీతిలో మీ ప్రబోధం సాగిందట. మీ వల్ల ప్రయోజనం పొందిన ఉద్యోగులు కూడా చెప్పారు. నిర్వహణాధికారి దుస్తుల్లో ఉన్న బోధగురువుగా మిమ్మల్ని గూర్చి చెప్పారు. దయ యుంచి నాకు సాయపడండి. అశోక్ ప్రాధేయపడుతూ అడిగాడు.

ఉపేంద్రగుప్తుడు నిలబడి, అశోక్ భుజంమీద చేయివేసి చిరునవ్వు నవ్వుతూ అన్నాడు "నాయనా, అశోక్! నీవు దుఃఖంలో ఉన్నావు. అది సహజమే. ప్రారంభమైన యుద్ధం రెండు కంపెనీలకు, ఇద్దరు నాయకులకు మధ్య మాత్రమేకాదుస్మ రెండు భావగతులకు రెండు సిద్ధాంతాలకు మధ్య మొదలైన యుద్ధం. నిజమైన యుద్ధం అసహ్య భావంతో కసితీర్చుకోవాలనుకోవటంతో మొదలైంది. "ప్రేమ – అసహ్య భావముల ద్వంద్వయుద్ధం నీవు తెలుసుకోవాలి.

ద్వంద్వభావాలు అంటే – ప్రేమాసహ్యాలు, సహకార పీడనలు, సంలీన అసంలీన మనస్సులు, అనుకూల ప్రతికూల భావనలు, స్పష్టతా స్పష్టతలు, సంభ్రమ సమైక్యాలు, సమరసామరస్యాలు, అభిప్రాయ భేదానుకూల్యములు, మైత్రీ శత్రుత్వములు అని చెప్పవచ్చు. ద్వంద్వభావా లంటే వీటిని అర్థం చేసుకో! అశోక్! అసహ్య భావానికి అసహ్యభావం జవాబుకాదు. అసహ్యత అసహ్యతను జయించలేదు. అసహ్య భావాల్ని ప్రేమతోనే జయించగలవు. అసహ్య భావాల్ని తొలగించుకొని, అందర్నీ ప్రేమించడం ప్రాచీన వివేకతా లక్షణం. అసహ్యానికి అసహ్యం తోడైతే యుద్ధమే. అసహ్యానికి ప్రేమ తోడైతేనే దారి కనిపిస్తుంది. ప్రేమకు ప్రేమ సంక్షేమాన్ని కలిగిస్తుంది. ప్రేమే దారి. ప్రేమే పథం. కళింగయుద్ధం ద్వారా నీ అసహ్య భావాల్ని ప్రత్యక్షంగా బృహత్పద్ధతిలో ప్రదర్శించావు. ఇప్పుడు కళింగ ప్రజలు తమ హృదయాల్లోని అసహ్య భావాన్ని నిశ్శబ్దంగా ప్రదర్శిస్తున్నారు. అశోక్! ప్రతికూలత నుంచి అనుకూలతకు, బాధించటం నుంచి సహాయపడటానికి, అసహ్యించుకోవటం నుంచి ప్రేమించటానికి ప్రయత్నపూర్వకంగా కదలు. ఇదంతా ద్వంద్వయుద్ధం గురించే నే చెప్పింది."

అశోక్ చల్లబడ్డాడు. అతని ముఖంలో ప్రశాంతత కనిపించింది. అతడు వివేక విక్రములను చూచాడు. వారు గుప్తాజీ భావాలతో తమ అనుకూల్యాన్ని తెలియజేశారు. గుప్తాజీ చెపుతూనే ఉన్నాడు "అశోక్! చురుకుగా ఉండు. ప్రస్తుత క్షణంలో ఏం జరుగుతున్నదో తెలుసుకుంటూ చురుకుగా ఉండు. పనిచేసేటప్పుడు పనికి ముందు, పనికి తరువాత, పనిపద్ధతిలో, పని తరువాతి పద్ధతిలో చురుకుగా ఉండాలి. కార్యసంకల్పం, ప్రారంభ కార్యాచరణం, కార్యనిర్వహణ, కార్యానంతర క్రియ వీటి ద్వారా మన జాగరూకత అభివ్యక్తం చేయాలి. ప్రపంచం నిద్రాముద్రలో ఉన్నపుడు నీవు జాగరూకుడవై ప్రపంచాన్ని క్షేమకరంగా ఉండేందుకు మార్గాన్వేషణ చేయాలి. ముందుచూపుతో ఇతరులకు సాయపడాలి. ఇతరులు స్తబ్ధత నుండి చైతన్యంలోకి వచ్చేట్లు సాయపడాలి. ఎరుగు, పెరుగు, మెలుగు, వెలుగు, వెలుగు జీవివి కా. చురుకుదనం గూర్చి, చైతన్యం గూర్చి తెలుసుకోవలసిం దిదే."

అశోక్ విక్రమ్ వివేక్లల ముఖాలు వెలిగిపోతున్నాయి. విక్రమ్ అన్నాడు "సర్, మనస్సు గురించి ఏమిటి? చురుకుదనాన్ని మనస్సు స్థిరత్వం లేకుండా చెదరగొడుతుంది కదా!" గురువుగారు చెప్పారు. "నీవు చెప్పింది నిజమే. మనస్సు అస్థిరంగా అటు ఇటు ఆలోచిస్తుంది. దాన్ని అదుపు చేయటం కష్టమే. వివేకశాలి మనస్సును సరిచేసి దిటవుగా ఉండేట్లు చేస్తాడు. విలుకాడు స్థిరంగా బాణాన్ని గురిపెట్టినట్లే.'

"మనస్సు పంక సంకలితమైనా ఉదాత్త గంభీరం. అస్థిరమైన మనస్సు వల్ల అపకారమ్మ్ స్థిరమైన మనస్సు వల్ల ఉపకారం. అస్థిరం అశక్తమ్మ్ సుస్థిరం సమర్థం. ఆలోచనాసరళితో మనస్సును స్థిరపరుచుకో. ఆవేశానికి తర్కసహమైన ఆలోచన విరుగుడు. ఆవేశపూరితమైన దూకుడే ఈ యుద్ధానికి హేతువు. ప్రతి వ్యక్తికి ఏది ఉత్తమం అని తర్కించుకోగల శక్తి, తర్కసహమైన ఆవేశమే ఆధ్యాత్మ జ్ఞానం. ఇదంతా మనస్సును గూర్చిన అంశమే.

వివేక్ అడిగాడు "అయితే వ్యాపారపు బేరసారాలు పోటీని, ఇతరమైన కంపెనీలతోను ప్రజలతోను వ్యవహారాన్ని కొనసాగించే మార్గమేమిటి?"

గురువు చెప్పాడు "ప్రపంచాన్ని ఒక పువ్వులా సంభావించు. ఏ ప్రదేశాన్నైనా నీవు చూచి అంతఃపరిశీలన చెయ్యవలసివస్తే ఒక తేనెటీగలా ప్రవర్తించు. తేనెటీగ తోటలో వివిధ పుష్పాల దగ్గరకు వెళుతుంది. తేనెను సేకరించుకొంటుంది. ఏ ఒక్క పువ్వుకూ హాని కలుగకుండా కనీసం దాని రంగు, వాసన చెదరిపోకుండా చూస్తుంది. అంతేకాదు,

తనకు కావలసిన తేనెను తాను ఆస్వాదిస్తూనే ఆ పువ్వులలోను మొక్కలలోను జన్యుసంబంధమైన నూతన సృష్టికి తోడ్పడి సత్ఫలితాలు వచ్చేట్లు చూస్తుంది. వ్యాపార సంబంధమైన పోటీదార్లతోగాని, సంబంధికులతోగాని వ్యవహరించవలసి వచ్చినప్పుడు ఆ తేనెటీగవలె నీవుకూడా ఎవరికీ ఏ అపకారం జరగకుండా నీకు కావలసింది నీవు స్వీకరించు. అదే సందర్భంలో వారికి కావలసిన సాహాయ్యాన్ని అందించి వారి అభ్యుదయాభివృద్ధులకు సహకరించు. ఏ అపకారం ఎవరికీ జరగకుండా అందంగా ఆప్యాయంగా అంగీకరించటమే ఉదాత్తమార్గం. ఇది పుష్పవికాస లక్షణం. ఇది ప్రసూనం."

వివేకశాలి అయిన గురూజీ చెపుతూనే ఉన్నాడు "బుద్ధిలేని పనులు మానెయ్. నీకు ఏం తెలుసో అది తెలుసుకో. ఏం తెలియదో అది తెలుసుకో. ఏ ఒక్కడు సర్వజ్ఞుడు కాదని తెలుసుకో. విజ్ఞాన మనేది అగాథ సముద్రం. అవధులు లేని ఆకాశం. బుద్ధిలేనివాడు తన కన్నీ తెలుసు ననుకొంటూ ఉంటాడు. బుద్ధిగలవాడు ఇంకా నేర్చుకోవలసింది చాలా ఉందనుకొంటాడు. అజ్ఞానం నుంచి విజ్ఞానానికి అధ్యయనం ద్వారా పయనించటమే జ్యోతి స్వరూపుడయ్యే మార్గం. ఎదుటివాడికి ఏం తెలియదో తెలుసుకోకపోవటం మరొక మతలబు. ఇది బుద్ధిమాలిన తనం."

అశోక్ అన్నాడు "వందనాలు. అవివేకుడి లక్షణాల్ని చక్కగా అభివర్ణించారు. ఒక విధంగా నేను అవివేకుణ్ణి. ఇప్పుడు దయతో వివేకుణ్ణి కూర్చి, వివేకాన్ని గూర్చి మరికొంత బోధించండి."

గురు వివేకి చెప్పాడు "వివేకశాలి సత్యవాణ్నిరతుడు. లోతుగా పరిశీలిస్తాడు. లోపాలు గుర్తిస్తాడు. బలవిశేషాలు తెలుసుకొంటాడు. బలవిశేషాలు అంతర్నిధుల వంటివి. లోపాలను పూరించగల శక్తి వాటికే ఉంటుంది. వివేకవంతుడి అజమాయిషీలో ఉన్న కంపెనీ సత్యాన్వేషణతో పరమ సహాయకారిగా ఉంటుంది. అటువంటి వివేకశాలి శిక్షణలో ముందు నీ ఆత్మవిశ్వాసం నీవు పొందాలి. తరువాత పరుల వికాసానికి ప్రయత్నించాలి. అట్లా మార్గదర్శి కాగల మహర్షిని అనుసరించు. జీవిత విజయం సాధించు. వివేకవంతంగా ఉండటమంటే ఇదే."

అశోక్, వివేక్, విక్రమ్ వివేకశాలి అయిన ఆ గురువును ప్రశంసించారు. అప్పుడు అశోక్ అన్నాడు " 'మార్గదర్శీ మహర్షీ' అని మీరు చెప్పిన మహర్షి మా దృష్టిలో మీరే. మీరు దయచేసి మా కంపెనీలో ఉండండి."

గురుమహర్షి మందస్మితంతో అన్నాడు "మహర్షి పెద్దమనిష్మి సమర్థుడు, అర్హుడు మనోవాక్కాయ కర్మల్లో అతడు పరిశుద్ధుడు. మనస్సు నిర్మలంగా ఉంటే అతని సంకల్పాలు శుద్ధంగా ఉంటాయి. సంకల్పాలనేవి బీజాలవంటివి. బీజం నుంచే కదా వృక్షజీవితం పెరిగేది? కాండం శీలర్మ్మ శాఖలు సంబంధాలు. పువ్వులు తేనె పలుకులు. పండ్లు కర్మఫలాలు. మహర్షి గౌరవాస్పదుడు. మార్గదర్శన ప్రబోధానికి ఆయన సాయం కావాలి. మహర్షి విజయశీలి. ఇదే మహర్షి లక్షణం."

"విజయమంటే ఏమిటి? అది ఎలా సాధ్యం? విజయం ధరల పోటీ పోరాటంలోనా? భాగస్వామ్య సమరంలోనా? ఎందులో విజయం?" విక్రమ్ అడిగాడు.

విజయశీలి అయిన ఉపేంద్ర మహర్షి చెప్పాడు "విక్రమ్! ధరల పోరాటాలు భాగస్వామ్య యుద్ధాలు, సరిహద్దు సమరాలు - బాహ్యసమరాలే. ఇటువంటి వేల సమరాల్లో గెలవవచ్చు. అన్నిటికంటే ముఖ్యమైన విజయం ఆత్మవిజయం. అది మనస్సును, ఇంద్రియాలను, వాంఛలను, కోరికలను జయిస్తుంది. ప్రతివ్యక్తిలో ఒక అంతర్యుద్ధం నడుస్తూ ఉంటుంది. అది అవసరాలకు కోరికలకు మధ్య జరిగే యుద్ధం. ఆనందాలకు ఆనందించ తగినవాటికీ మధ్య జరిగే యుద్ధం. మనిషి తనకు కావాలని ఎగబడేవాటికి ధర్మబద్ధమైన వాటికి మధ్య సతమతమై పోతుంటాడు. అశోక్! నీవు ఈ అంతర్యుద్ధంలోనే ఛిన్నాభిన్నమైనావు. నీవు కళింగయుద్ధం గెలిచావు. కాని అంతశ్చైతన్యంతో కూడిన ఆత్మజ్ఞాన యుద్ధంలో దాదాపు ఓడిపోయావు. ఈ యుద్ధంలో కూడా విజయం సాధించగలవా? ఒక అంతర్యుద్ధ విజయం వెయ్యి బహిర్యుద్ధాల విజయం కంటే గొప్పది. అంతరహంభావాన్ని అధిగమించు. బలదేవీ పట్లగల విద్వేషాన్ని అధిగమించు. బలదేవ్పట్ల కళింగసంస్కృతిపట్ల విరోధభావం లేకుండా ఆ ఉభయప్రశంస చేయగలవా? ఇది సాధించిననాడు నీవు సహస్రవిజయాలు సాధించినట్లు, 'సహస్ర'మంటే ఇదే."

అశోకుని ముఖారవిందం ప్రకాశవంతమైంది. మానసికంగా క్రుంగిపోయే స్థితి అన్వేషణ రూపాన్ని అవధరిస్తుంది. పశ్చాత్తాపం నుంచి ప్రాయశ్చిత్తానికి నడుస్తున్నది. అత దన్నాడు. "నేను చేసిన పెను తప్పిదానికి విరుగుడు ఏమిటి? దయమాలిన నా ఈ పొగరుబోతు పనికి నిందాశిక్షలు ఏమిటి?"

గుప్తాజీ చిరునవ్వు నవ్వి అన్నాడు "నాయనా! అశోకా! కాలమే సముచిత నిందాశిక్షలు నిర్ణయిస్తుంది. పసులకాపరి ఆవులమందను తోలుతూ ఒకటి రెండు గోవుల్ని ఊరికే

అదలిస్తాడు – ఇక్కడ మనల్ని అదలించే కాపరి ఉన్నాడు రా అని గోవులన్నీ తెలుసుకొనేందుకు నిజానికి కాలము మృత్యువు ఒకటే. మృత్యువు ఏ నిమిషంలోనైనా మీద పడవచ్చు. కనుకనే మృత్యువును చిరునవ్వుతో కలుసుకునేందుకు ప్రతి వ్యక్తి సిద్ధపడి ఉండాలి. ఏ పనినీ అసంపూర్ణంగా ఉంచకూడదు. అనుక్షణం చురుకుగా పనిచేస్తూ జీవితపు ఖాతాలో దేనినీ అసంపూర్ణంగా నిలవ ఉంచకూడదు. అనుకూలంగా అధిగమించాలి అప్పుడు నిందకు గురి కావలసిన సందర్భం ఉండదు. నిందను గూర్చి చెప్పదలచింది ఇదే.”

అశోక్, వివేక్, విక్రమ్ – గుప్తాజీ చేసిన స్పష్టీకరణకు అవాక్కయినారు.

గుప్తాజీ ఇంకా చెపుతూనే ఉన్నాడు “సర్వజీవుల జీవితంలో విధ్వంస మృత్యువులు అంతర్నిహితంగా ఉంటాయి. మన మనుకుంటాం మనశక్తి, ఆరోగ్యం, అందమైన దేహం, అభ్యుదయం, అధికారం అన్నీ శాశ్వతమని. కాద్సు్మ అవి అశాశ్వతాలు – రాజరథం మెర్సిడస్ బెంజ్కారు కాలక్రమంగా పనికిరాకుండా పోతాయి. మొదట్లో ఇవి అద్భుతంగా కన్ను చెదరే కాంతితో వెలిగిపోతుంటాయి. అన్ని వస్తువులు, అన్ని విలాసపత్రాలు (Labels) అన్ని అధికార శక్తులు, వెలుగులు చిమ్మే సొంత సామాగ్రి పనికిమాలిన మౌతాయి. అశోక్! పైపై మెరుపులన్నీ అశాశ్వతాలే. జీవిత సిద్ధాంతాలు, విలువలు మాత్రమే శాశ్వతమైనవి. వాటికి నాశం లేదు. సంఘానికి చేసే సేవా సాహాయ్యాల విలువకూడా నశించదు. నశించే విలువలేని అహంభావం భౌతిక సంపదలకంటే నశించని విలువగల సిద్ధాంతాల సాధన కావాలి. ఇదంతా అశాశ్వతమైన నశించేదాని విషయం. నాశనమంటే ఇదే.”

అశోక్ ఆసక్తితో అడిగాడు “ఈ మార్గంలో సహకరించటానికి నేనేం చేయాలి?”. ఉపేంద్రజీ చెప్పాడు “నీవెంతో చెయ్యగలవు సమస్తం చెయ్యగలవు. నీ అంతట నీవు ఒక సామాన్యుడవు కావు. నిజానికి లోకంలో ఎవ్వడూ సామాన్యుడుకాడు. ప్రతి వ్యక్తి స్వయం సమగ్రత, స్వయం సమర్ధత, స్వయం ప్రకాశం కలవాడే. ఆత్మకు తానే అధిపతి. అంతకంటే నిజమైన అధిపతి ఎవరు లేరు. అహం అణగితే ఆత్మ ప్రకాశిస్తుంది. పరులపట్ల గౌరవంగా వినమ్రుడవై వారి ఉత్తమ సద్భావములపట్ల గౌరవం కలిగి ఉండు. అహంత లేని ఉత్తమ గురువు వౌతావు. అహం లేని గురువును మనం అరుదుగా చూస్తాం. ‘అహం’ సమాచార మిదే.”

అశోక్ చిన్నగా నవ్వి అన్నాడు “మేము అటువంటి వ్యక్తిని కనుగొన్నాము. మీరు మాకు అండగా ఉండటం మా అదృష్టం. వివేక్, విక్రమ్ అశోక్ మాటలను ఆనందంతో అంగీకరించారు. అశోక్ వివేక విక్రములు ముగ్గురు సుప్రకాశితులైనారు.

ఉపేంద్రజీ అన్నాడు “మీ అనుమానాలు తొలగిపోతున్నట్లు నేను గుర్తించాను. సందేహాలు అజ్ఞానానికి సూచనలు. మబ్బులు క్రమ్మిన చంద్రుడు కాంతి నివ్వలేడు. మబ్బులు తొలగిన చంద్రుడు భూమిని ప్రకాశవంతం చేస్తాడు. అజ్ఞానాచ్ఛాదిత వ్యక్తికి వెలుగుండదు. అజ్ఞానం తొలగిన వ్యక్తి ప్రపంచానికి వెలుగునిస్తాడు. అందుకే చికాకు తొలగించుకో. సందేహాల నుండి బయటపడి స్పష్టత సాధించు. అజ్ఞానం నుంచి విజ్ఞతకు రా. ఈ ప్రపంచాన్ని సమాజాన్ని నీ వెలుగుతో నింపే అవకాశం వచ్చిందని భావించు. జ్ఞానాన్ని పొందు, ఆచరించు, అభివృద్ధి చెయ్ తిరిగి దాన్ని ప్రపంచానికి అందించు. అశోక్! ప్రపంచాన్ని ప్రేమించటం ద్వారా నీవే ప్రపంచ ప్రకాశంగా వెలుగు. ప్రపంచానికి నీవే సూర్యుడవు, నీవే చంద్రుడవు. ప్రంపంచం, ప్రయత్నం, ప్రేమ, ప్రకాశం, పరమాత్మ – అనేవే అందుకు సాధనాలు. ఏకాగ్రత, దయ, స్పష్టత, విశ్వం – అనే వాటికి పరస్పర సమన్వయం లేకపోవటమే జీవుని యాత్ర. ఇదే ప్రపంచం.

గురూజీ ముందున్న ముగ్గురు పూర్ణచంద్రుడిలా ప్రకాశిస్తున్నారు.

ఉపేంద్రజీ ప్రశాంతుడై దయాపూర్ణుడై పరిపూర్ణుడై ఉన్నాడు. ఆయన అన్నాడు “ఇప్పుడు – మీకు నేను ఒక ప్రబోధసారాన్ని అందజేయాలనుకొంటున్నాను. ఈ ప్రబోధం సర్వబుద్ధ ప్రబోధసారం. గురువుల ప్రబోధమేమంటే – ప్రతికూలము ప్రమాదకరము అయిన పనులన్నీ మానివేయటం, ప్రయోజనకరమైన సత్కార్యాలు మాత్రమే ఆచరించటం, బుద్ధిశక్తిని అవిరళంగా అభివృద్ధి చేసుకొనటం. అసలు బుద్ధలక్షణమేమంటే – బాహ్య ప్రయోజనం అంతరంగ పవిత్రత అనేవి జాగరూకంగా కాపాడుకోవటం. అశోక్! ప్రతికూలతత్వం వదలిపెట్టు. అనుకూలంగా ఉండు. పరులను బాధించవచ్చు. సహకారమే చెయ్. ఉత్తమ సంకల్పాలతో, ఉదాత్తచర్యలతో నీ మనస్సును నిరంతరం పవిత్రంగా ఉంచుకో. ఇదే గురుదేవుడైన బుద్ధుని విషయం.

అశోక్ అన్నాడు ‘‘ప్రపంచానికి విలువైన వ్యక్తిగా రూపొందటానికి ఇదే మార్గమన్నమాట.” గుప్తాజీ అందుకొని అన్నాడు “అందరికీ ఇష్టుడు, ప్రియతముడు కావటానికి ఇదీ ఒక మార్గమన్నమాట. అందరికీ ఇష్టుడు కావటానికి మార్గం నిర్దుష్టమైన

నడవడి, సత్యవర్తనము, ఋజుమార్గము, స్వయం కృషిని లోకానికి ఉత్తమ పద్ధతిలో సమర్పణ చేయటం. ప్రియతముడు కావటమంటే ఇదే.”

వివేక్ అడిగాడు “అందరికీ ఇష్టుడు కావాలనే ఈ ఉదాత్తపథంలో క్రోధలక్షణం ఏమౌతుంది? ఎవరి మనస్సులో వాడికి క్రోధం, పరులకు క్రోధం వచ్చినప్పుడు ఏం చేయాలి?” గురూజి చెప్పాడు “వివేక్! ప్రియమైన వివేక్! కోపం లేకపోతే నీవు క్రోధాన్ని జయించినట్లే. సాత్విక లక్షణంలో అహంభావాన్ని జయిస్తున్నావుకదా! దానంగుణంతో పిసినారితనాన్ని జయించుతున్నావుకదా! సత్యంతో అసత్యాన్ని, అనుకూలతతో ప్రతికూలతను జయిస్తున్నావు కదా! పరుల ప్రతికూలతను నీ ప్రతికూలతతో అణచాలనుకోవద్దు. నీ అనుకూలత ద్వారానే పరుల ప్రతికూలతను తొలగించు. చెట్టుగా మారు. కర్బనద్వ్యామ్లజని ($CO_2$) నీలో నింపుకొని ప్రపంచానికి నీ ప్రాణవాయువును (Oxygen) అందించు. నదిగా మారు. ప్రపంచ మాలిన్యాన్ని నీలో నింపుకొని శుభ్రం చేసి నీవు శుభ్రంగా ఉండు. క్రోధం సంగతి కూడా ఇంతే.”

విక్రమ్ అడిగాడు “తన్నుతాను శుభ్రం చేసుకోవటమంటే అశుభ్రమైన వాటిని తొలగించుకోవటమనేగా! ఈ విధంగా అశుభ్రతను తొలగించుకొనే పద్ధతేమిటో దాన్ని గూర్చి కూడా కాస్త దయతో చెప్పండి.” ప్రశాంత ప్రణయానుకూలుడైన గురుదేవుడు చెప్పాడు. “వివేక్! నిరంతరాభ్యాసం లేకపోతే ఒక మహామంత్రం కూడా మలినమౌతుంది. మలినం కావటమంటే ఉచ్చారణ భ్రష్టత, అవధానలోపం కావటమన్నమాట. రోజూ శుభ్రం చేసుకోకపోతే నివాసగృహం కూడా అపవిత్ర మౌతుంది. యథావిధిగా స్నానం చెయ్యకపోతే శరీరం మురికిదై పోవటం లేదా? కనువిప్పు కలిగి జాగరూకుడుగా ఉండకపోతే కాపలాదారుడు కూడా కలుషితుడైనట్లే. నిరంతరాభ్యాస సాధనలే పవిత్రతకు పరమసాధనాలు. అవిరళ ప్రయత్నమే సుస్థిర పవిత్రతా గుణాన్ని సాధిస్తుంది. ఇది అపవిత్రతా లక్షణాన్ని తొలగించుకొనే మార్గం.”

అశోక్ అన్నాడు “సర్ నమస్కారం, నమస్కారం సర్మ్మ బహునమస్కారాలు! చెప్పండి సర్, ఏ పని ఎట్లా చేయాలో, ఏ చర్యలు జరిపితే ఇది సాధ్యమో చెప్పండి.

గురూజీ చెప్పాడు “మంచిదే ఎడతెగకుండా ఆలోచించి, చర్చించి, వాదప్రతివాదాలు సాగించి, ఏది సబబో ఏది కాదో తేల్చుకొండి. ఆ విధంగా చేసిన పనులే సవ్యంగా ఉంటాయి. బుద్ధిని కేంద్రీకరించి, పరామర్శించి, స్పష్టంచేసుకొని చర్యకు దిగాలి ఇదే

మార్గం. ఏది అందరికీ సహాయకారి అవుతుందో, ఏది ఎవ్వరికీ ప్రమాదకారి కాదో అదే సరైన మార్గం. బాధించకుండా ఏది సహాయపడుతుందో అదే సరైంది. ఇదే సన్మార్గ లక్షణం.

అందరు హాయిగా ఉన్నారు.

అశోక్ అన్నాడు "ఇప్పుడు మాకు చెప్పండి. సమగ్రమైన వివరాలతో చెప్పండి. సన్మార్గం, సత్ దర్శనం, సద్గమనం, సౌజన్యం – అంటే ఏమిటి?" అనుభవశాలి అయిన గురూజీ నిలిచి, గొంతెత్తి, ప్రకంపితమైన మధురస్వరంతో చెప్పాడు. "అశోక్! ఇప్పుడు మనం కీలకమైన, సారభూతమైన అంశం దగ్గరకు వచ్చాం. అద్భుతం! ఇది సరైన దృష్టి, సరైన ఆవేశం కీలకాంశం ఇదే." "మార్గాలలో అష్టాంగమార్గం శ్రేష్ఠమైంది. దర్శనాలలో చతురార్య సత్యాలు శ్రేష్ఠమైనవి. మార్గాన్వేషణలో నిస్సంగమార్గమైన మధ్యేమార్గం శ్రేష్ఠమైంది. వ్యక్తుల్లో ఋషి శ్రేష్ఠుడు."

"అష్టాంగమార్గాలున్నవి – సంయగ్వాక్కు, సంయక్కర్మ, సంయగ్జీవనము, సంయగ్బుద్ధి, సంయక్సత్వము, సంయర్ధ్యానమ్ము, సంయగ్దృష్టి, సంయక్సంకల్పము. ఈ మార్గాలు సమగ్రమై సప్రయోజనమై జీవితాభ్యుదయాభివృద్ధుల్ని సాధిస్తాయి." "ప్రతి పరిస్థితికీ చతురార్య సత్యము లున్నాయి. పరిస్థితి దుఃఖ కారణం కావచ్చు. కనుక దుఃఖము, దుఃఖ కారణము, దుఃఖ కారణ నిరోధమూ, దుఃఖ కారణ నిరోధమార్గము. నిస్సంగత స్వరూపమైన మధ్యేమార్గము అధికమూ కాదు, అల్పమూ కాదు. ఆధిక్యమూ శ్రేష్ఠంకాదు. అల్పత్వమూ శ్రేష్ఠముకాదు. ఏది సవ్యమో అదే శ్రేష్ఠము. విపరీత రాగద్వేషాలు కూడా శ్రేష్ఠమైనవి కావు. ఆకర్షణ వికర్షణలు కూడా శ్రేష్ఠమైనవి కావు.

అశోక్! ఆకర్షణ వికర్షణలకు దూరంగా ఉండు.

సముచితత్వం సర్వశ్రేష్ఠం. సముచితత్వమంటే సంగత్వమూకాదు. బలవంతపు నిస్సంగత్వమూ కాదు. సముచితత్వం సత్కర్మ. వ్యక్తుల్లో ఋషి శ్రేష్ఠుడు. కేవలం కనిపించేది చూడటం చాలదు. కనిపించేది, అనుభూతికి, ఆలోచనకు అందేది, ఋజుమార్గమైనది అయినటువంటి దానిని చూడటమే దార్శనికత్వ మనిపించుకొంటుంది. కనుక అశోక్! అష్టాంగమార్గంలో పయనించు, చతురార్య సత్యాలను సందర్శించు. నిస్సంగత్వ పద్ధతిలో మధ్యేమార్గాన్ని అనుసరించు. ఋషివై ద్రష్టవు కా. సాక్షిభూతుడవు కా. పరిశీలకుడవు కా. దివ్యదృష్టితో ఉపరిద్రష్టవు కా. మార్గము – అంటే ఇదే."

నాయకులు ముగ్గురు విన్నారు; చూచారు; అనుభవించారు; అర్థం చేసుకొన్నారు. దేనిని? సారభూతమైన అంశాన్ని.

ఉపేంద్రజీ అందుకొన్నాడు "ప్రియమైన నాయకులారా! సన్నిహిత క్రమాన్ని, సుదూర క్రమాన్ని అవగతం చేసుకోండి. అనిత్యమైనదాన్ని నిత్యమైనదాన్ని కూడా తెలుసుకోండి. అవశ్యం చేయవలసిన దాన్ని అతి ముఖ్యమైనదాన్ని అర్థం చేసుకోండి. అల్ప సంతోషాల కోసం, సత్వర నిర్ణయాలకోసం దగ్గరదారులకోసం, క్షణికావేశాల కోసం, క్షణిక లాభాలకోసం పిచ్చిగా పరుగెత్తకండి. శాశ్వత స్వరమాధుర్యంతో కూడిన సమైక్యంకోసం, గట్టి పరిష్కారాలకోసం, శాశ్వత సంబంధాలకోసం, నిత్యానందంకోసం, చిరకాల నిధులకోసం ప్రయత్నించండి. ఈ క్షణానికి, ఈ దినానికి, ఈ వారానికి, ఈ మాసానికి, ఈ సంవత్సరానికి, ఈ దశాబ్దానికి, ఈ జీవితానికి అవతల ఏముందో అది చూడండి. మీ కృషి ప్రస్తుత కాలానికి, ప్రస్తుత స్థలానికి, ప్రస్తుత స్థితికి, ప్రస్తుతమున్న కంపెనీకి, ప్రజలకు మాత్రమే కాక, ఈ అవధులు దాటి ముందుకు పోయేట్లు చూడండి. సర్వోత్కృష్టంగా ఉండండి. ఇది వైవిధ్యానికి సంబంధించినది."

అశోక్ అన్నాడు "దృష్టి హీనత ఘోర నరక ప్రాయమైన వైవిధ్యాన్ని కలిగిస్తుంది." ఉపేంద్రజీ అన్నాడు "అశోక్ జీ! దూరదృష్టి స్వర్గతుల్యమైన దివ్య వైవిధ్యాన్ని కలిగిస్తుంది." నరక స్వర్గాలు ఇక్కడే ఉన్నాయి. ఉన్నదాని నున్నట్లుగా సత్యావగాహన చేస్తే అదే నరకం నుండి స్వర్గానికి వేసే తొలి అడుగు. తొలి అడుగు. ఉన్న విషయాలను అతిగా గ్రహించినా సత్యస్థితికి తక్కువ గ్రహించినా అది తబ్బిబ్బుకు తడబాటుకు దారితీసి సమస్యలతో నరకాన్ని సృష్టిస్తుంది. అట్లా కాకుండా ఏది సరైందికాదో ఏది సరైందో గుర్తించి సమ్యగ్దృష్టితో సరైనదాన్ని బలపరిచేందుకు కావలసిన ప్రయత్నాలు చేస్తే స్పష్టమైన స్వర్గధామం సిద్ధిస్తుంది. ఇదే నరకం నుంచి దూరంగా వెళ్ళటం."

గుప్తాజీ ఇంకా ఇలా అన్నారు "అశోక్! ప్రస్తుత పరిస్థితి నీకు పంకసంకలితంగా ఉంది. ఇదొక పెద్ద బురదనీటిగుంట. ఒక బురదగుంటలో నుంచి ఏనుగు తన బలమంతా చేదుకొని ఒక్క ఉదుటున ఎట్లా బయటపడుతుందో నీవు కూడా అట్లాగే క్లిష్టమైన ఈ భౌతిక జడస్థితి నుండి బయటకు దూకాలి. దీనికి పట్టుదల, చురుకుదనం, ఆత్మసంయమం కావాలి. రా! ఇదంతా ఏనుగును గురించి."

"అశోక్! సత్ప్రవర్తన గురించి ఒక ఉదాహరణ ఇవ్వు. అదే సారభూతమైంది. పరమసంతోషదాకమైంది. పరమసంతోషదాకమైంది. ఉదారమైంది. ఉదారమైంది.

దేనికోసము ఎగబడవద్దు. కోరికలు అదుపులో ఉంటే బాధలన్నీ జయిస్తావు. నిర్విచారంగా స్వేచ్ఛాజీవి వౌతావు. ఇదంతా అతిశయించిన కోరికల గురించి."

అశోక్ నిలబడ్డాడు. వివేక్ విక్రమ్ కూడ నిలబడ్డారు. అశోక్ వినమ్రుడై గురూజీకి సాష్టాంగ ప్రణామం చేశాడు. వివేక్ విక్రమ్ కూడా సాష్టాంగ ప్రణామం చేశారు. వివేక్ అన్నాడు "తమరు పరమ పవిత్ర పురుషులు. ఋషి, గురువు. మేము మీకు వినమ్రులమై ఉంటాం."

ఉపేంద్రజీ నిలబడ్డాడు. అత దన్నాడు "మీరు కూడా ఋషులు కాగలరు. మీ కోరికలను వాంఛలను పూదీగ వాడిన పూలను రాల్చివేసినట్లు వదిలిపెట్టుకో గలిగితే పరిపూర్ణ పవిత్ర విస్పష్ట సమైక్య సిద్ధులౌతారు. ఇది సిద్ధ సమాచారం.'

అశోక్ అంజలిబద్ధుడై అన్నాడు "గురూజీ, తమరు మహోన్నతులు. పరమ వివేక సంపన్నులు, ఉన్నతులలో మహోన్నతులు. భయరహితులు, ధైర్యశాలులు, సాహసోపేతులు. మీరు జ్ఞానులు, పరమపురుషులు, ఋషులు. మీరు విజేతలు, విజయశీలురు, ప్రశస్తులు, మీరు నిజమైన బ్రాహ్మణులు. జాగరూకులు. మహోన్నతులు."

నాయకులు ముగ్గురు పరమద్రష్ట అయిన గురూజీ దగ్గరకు వెళ్ళారు. గురూజీ ఆ ముగ్గురు నూతన ద్రష్టలను కౌగిలించుకొన్నాడు. పరిపూర్ణానందంలో వారు ముగ్గురు ఒకటైనారు. అశోక్ ఉజ్జ్వలంగా ఉన్నాడు. అతడన్నాడు "ప్రియ గురూజీ! మనం బలదేవీ పాణిగ్రాహిగారి కార్యాలయానికి వెళదాం. అతని విలువలకు కళింగ సంస్కృతికి గౌరవ సూచకంగా ఆయన సమస్తం ఆయనకు సమర్పిద్దాం. ఆయన మనకు స్వాగతం చెప్పి తన అంగీకారం తెలియజేస్తాడు. మౌర్యబలం, కళింగగుణం కలిసి ఉత్తమమైన సంఘీభూత ప్రపంచంగా రూపొంది నూతన సమాజసృష్టి జరగాలి.

వివేక్ విక్రమ్ అన్నారు "సర్! తమరు కూడా మాతో కళింగకు రండి." సమైక్యసిద్ధుడైన గురూజీ అన్నాడు "అట్లాగే పదండి" అని. ఉజ్జ్వల భవిష్యత్తుకోసం చతురార్య సత్యాలు కదలిపోతున్నట్లు ఆ నలుగురు వెళుతున్నారు.

***ఏకాగ్రతకు, బుద్ధిపాటవానికి, కుసుమించటానికి, వివేకం కలిగించటానికి, అర్హత సాధించటానికి, విజయం పొందటానికి, పాపపరిహారానికి, మృత్యుంజయత్వానికి, విధ్వంస రాహిత్యానికి, ఆత్మీయతకు, ప్రపంచానికి, విజ్ఞానానికి, సౌఖ్యానికి, ఆప్యాయతకు, క్రోధరాహిత్యానికి, పవిత్రతకు, సన్మార్గానికి, సత్పథానికి, అల్ప పరిధి దాటిపోవటానికి, సహజ సత్యానికి, బురదగుంట నుండి బైటపడటానికి, జ్ఞాని కావటానికి, బ్రహ్మత్వం పొందటానికి, ద్వంద్వం నుంచి ఏకత్వానికి, వైవిధ్యం నుంచి సమైక్యానికి చేసే ప్రయాణం వలె ఉన్నది వారి ప్రయాణం.***

# 101. జీవిత రుచి - గురువుల సందేశాలు

వసిష్ఠుడు, జొరాస్టర్, కన్ఫూషియస్, లావో–సే, వ్యాసుడు, బుద్ధుడు, మహావీరుడు, మోసెస్, జీసస్, మహమ్మద్, శంకరాచార్యుడు, గురునానక్, గురియన్, కౌండిన్యుడు స్వర్గంలో ఇంద్రధనుర్వర్ణాలతో వెలిగిపోతున్న ఒక జాడీ చుట్టు నిలబడి ఉన్నారు. ఆ జాడీకి ఒక చీటి అతికించి ఉన్నది. దివ్యభాషలో "జీవితసారం" అని వ్రాసి ఉన్నది.

శ్యాపాథక్ వారందరి ముందు వినమ్రుడై మరాఠీ భాషలో చెప్పాడు "ఓహోహో గురుదేవులారా! ఆ జాడీలో ఉన్న జీవితసారాన్ని రుచి చూచి అది ఎట్లా ఉందో చెప్పగలరా?"

వసిష్ఠుడు ముందుకు వచ్చి, చక్కగా ప్రకాశించే పొడవైన చెంచా తీసుకొని దానిని జాడీలో ముంచి పసుపు పచ్చని ద్రవాన్ని తీసుకొని రుచి చూచాడు. అతని ముఖం చైతన్యపూరితమైంది. దివ్యభాషలో చెప్పాడు "చైతన్యాన్నిచ్చే ద్రవము. జీవిత సారం చైతన్యమే."

జొరాస్టర్ ముందుకు వచ్చి ప్రకాశించే పొడవైన చెంచా తీసి దాన్ని జీవితపు జాడీలో ముంచి అగ్నివర్ణపు ద్రవం తీసుకొని రుచి చూచాడు. అతని ముఖం శక్తిమంతమైంది. అతడు అవెస్తాభాషలో చెప్పాడు "మంచి మనస్సనే హర్బ్ వేడి సూప్. సత్ప్రసంగమనే హుక్టా వేడి సూప్. సత్కార్యములనే హ్వార్స్టా వేడిసూప్. జీవితసారం. మంచి మనస్సు, మంచి ప్రసంగం, మంచి పనులు.

కన్ఫూషియస్ ముందుకు వచ్చాడు. కాంతులు చిమ్మే చెంచా తీసి, జీవితపు జాడీలో ముంచి, ఊదారంగు ద్రవం బైటకు తీసి, రుచి చూచాడు. అతని ముఖం ముడతలు పడింది. అతడు చైనా భాషలో చెప్పాడు "ద్రవం చాలా కటువుగా ఉంది. జీవితసారం కటుత్వం.

లావోసే ముందుకు వచ్చి వెలుగులు చిమ్మే పొడవైన చెంచాతో జాడీలో ద్రవాన్ని బయటకు తీసి రుచి చూచాడు. ఈ ద్రవం వర్ణరహితం. అతని ముఖం శాంతమైంది. అతడు టావోటిక్ భాషలో చెప్పాడు. "సాధారణమైన నీరు. జీవితసారం సాధారణత్వమే."

వ్యాసుడు ముందుకు వచ్చి చెంచాను జీవితపు జాడీలో ముంచి స్వర్ణవర్ణపు ద్రవం తీసి రుచి చూచాడు. అతని ముఖం ప్రకాశవంతమైది. వైదిక సంస్కృత భాషలో చెప్పాడు "జీవితసారం ధర్మామృతం."

బుద్ధుడు ముందుకు వచ్చి చెంచా జీవితపు జాడీలో ముంచి గోధుమరంగు ద్రవం తీసుకొని రుచి చూచాడు. అతని ముఖం విషాదపూర్ణమైంది. పాళీ భాషలో చెప్పాడు "దుఃఖాశ్రువులు – బాధాజన్యములు. జీవితసారం దుఃఖం."

మహావీరుడు ముందుకు వచ్చి జీవితపు జాడీలో చెంచాను ముంచి స్వచ్ఛమైన వేడి నీరు తీసి రుచి చూచాడు అతని ముఖం ప్రశాంతమైంది. ప్రాకృత భాషలో చెప్పాడు "తపో హింసారూపమైన స్వచ్ఛ ఉష్ణజలం. ఏకాగ్రమైన తపస్సు, ఎవరినీ హింసించని అహింస – ఇవే జీవితసారం."

మోసెస్ ముందుకు వచ్చి జీవితపు జాడీలో చెంచాను ముంచి సీమచెట్టు నూనె (Olive Oil) రంగు ద్రావకం తీసి రుచి చూచాడు; అతని ముఖం స్నేహపూర్ణమైంది. హిబ్రూ భాషలో చెప్పాడు "మానవత్వపు సీమచెట్టునూనె! జీవితసారం మానవత్వమే."

జీసస్ ముందుకు వచ్చి జీవితపు జాడీలో చెంచా ముంచి గులాబిరంగు ద్రవం తీసి రుచి చూచాడు. అతని ముఖం సానుభూతి ప్రకంపనం చేసింది. అతడు హిబ్రూ భాషలో చెప్పాడు "దయామధువు. జీవితసారం దయయే."

మహమ్మద్ ముందుకు వచ్చి జీవితపు జాడీలో చెంచా ముంచి ఆకుపచ్చని ద్రవం తీసి రుచి చూచాడు. అతని ముఖం సునిశ్చిత భావం సూచించింది. అరేబిక్ భాషలో చెప్పాడు "ఇమాన్ విశ్వాసం వంటి ఆకురసం. జీవితసారం విశ్వాసమే."

శంకరాచార్యుడు ముందుకు వచ్చి చెంచా తీసి జీవితపు జాడీలో ముంచి మామిడివన్నె ద్రవం తీసి రుచి చూచాడు. అతని ముఖం ఆనందపూర్ణమైంది. సంస్కృతంలో చెప్పాడు "ఆనందపు చూత క్షీర రసం. జీవితసారం ఆనందమే."

గురునానక్ ముందుకు వచ్చి చెంచా తీసి జీవితపు జాడీలో ముంచి చిక్కని శ్వేతరసం తీసి రుచి చూచాడు. అతని ముఖం గౌరవసూచకమైంది. పంజాబీ భాషలో అతడు చెప్పాడు "దైవ భక్తి, గురుభక్తి రూపమైన లస్సీ – (మజ్జిగ). జీవితసారం హరిభక్తి గురుభక్తి."

గురియన్ ముందు వచ్చి చెంచా తీసి జీవితపు జాడీలో ముంచి తెల్లని ద్రవం తీసి రుచి చూచాడు. అతని ముఖం సమాధానపూర్వకమైంది. అతడు మళయాళ భాషలో చెప్పాడు "సహకార క్షీరం! జీవితసారం సహకారభావమే." కౌండిన్యుడు ముందుకు

వచ్చి చెంచా తీసి జీవితపు జాడీలో ముంచి తేలికపాటి తెల్లటి రంగు ద్రవం తీసి రుచి చూచాడు. అతని ముఖం సుఖభావసూచకమైంది. అత డన్నాడు తెలుగులో "మాతృమూర్తి ప్రణయక్షీరం. జీవితసారం ప్రేమే.' శ్యాంపాథక్ పైకి చూచి మరాఠీలో అన్నాడు "భగవాన్! నీ దయ! చెప్పు స్వామీ!" భగవానుడు ప్రత్యక్షమైనాడు

జాజ్వల్యమానమైన స్వచ్ఛజ్యోతి మీద ఇంద్ర ధనుర్వర్ణాలతో ప్రకాశించే భవ్యకాంతియే భగవంతుడు.


అక్కడ ఉన్న గురుదేవులందరి ముఖాల కాంతులు ఆ పరమాత్మ దివ్యజ్యోతిలో ప్రతిబింబితమైనాయి. గురుదేవులంటే – వసిష్ఠుడు, జొరాస్టర్, కన్ఫూషియస్, లావోసే, వ్యాసుడు, బుద్ధుడు, మహావీరుడు, మోసెస్, జీసస్, మహమ్మద్, శంకరాచార్యుడు, గురునానక్, గురియన్, కౌండిన్యుడు – అన్నమాట.

గురుదేవులందరి ముఖాల్లో భగవద్దివ్యజ్యోతి విధిగా ప్రతిబింబితమైంది అందరూ ఒక్కనిలో. ఒక్కడూ అందరిలో!!

భగవంతుడు మార్మిక ధ్వనితో దివ్యభాషలో చెప్పాడు. భగవంతుని కంఠధ్వని శ్రావ్యమై దివ్యమై సర్వభాషల్లో ప్రకంపించింది. అవెస్తా, చైనా భాష, టావోటిక్ భాష, వైదిక సంస్కృతం, పాళి, ప్రాకృతం, జూయిష్, హిబ్రూ, అరేబిక్, సంస్కృతం, పంజాబీ, మళయాళం, తెలుగు – సర్వభాషా సమ్మేళనం భగవంతుని దివ్య వాక్కుల్లో వినిపించింది.

భగవంతుడు ప్రవచించాడు. "జీవితం బహుభావావేశ సమ్మేళనం – ఆ భావా లేవంటే మంచి మనస్సు, మంచి భాష, మంచి పనులు, కటుత్వం, సామాన్యత్వం, ధర్మవర్తనం, బాధానుభూతి, అహింస, మానవత్వం, దయ, విశ్వాసం, ఆనందం, భక్తి సహకార భావం, ప్రేమ."

భగవంతునిలో అంతర్భవించి ఉన్న గురువులు కూడా అవే భావాలు తమతమ భాషల్లో చెప్పారు అప్పటికప్పుడే. అదొక సమాహార ధ్వనిలా వినిపించింది. భగవంతుని దివ్యజ్యోతి వివిధ భంగిమల్లో ఉన్న గురువుల ముఖవర్చస్సులతో నిండి ఉంది. జీవితరుచి ఆత్మతత్వంనుండి శక్తిరూపంలోకి, వంపులు తిరిగి ప్రశాంతతలోకి, ప్రకాశంలోకి, విషాదంలోకి, స్నేహభావంలోకి, సానుభూతి ప్రకంపనంలోకి, నిశ్చయభావంలోకి, ఆనందపూర్ణతలోకి, గౌరవభావం లోకి, సమాధానరూపంలోకి, సౌఖ్యభావంలోకి – గురు ముఖంగా అభివ్యక్తమై ఇప్పుడు భగవద్దివ్యకంఠ ధ్వనిలో మిళితమై వినిపించింది.


జీవితసారం జీవనం
సర్వవర్ణచ్ఛాయల ఉనికి

మహానందం గురువులందరిలోను గోచరించింది.

భగవద్దివ్య ప్రకాశం పాథక్ ముఖాన్ని దేహాన్ని ప్రజ్జలితం చేసింది. పాథక్ మహోజ్జ్వలుడై కనిపిస్తున్నాడు.

జీవితపు జాడీ భగవద్దివ్యకాంతిని ప్రతిఫలిస్తున్నది. అన్ని ధ్వనులు జాడీ నుండే వినవస్తున్నవి. జీవితపు జాడీ భగవద్దివ్యకాంతితో సమ్మిళితమై చిక్కని చక్కని వెలుగులు విరజిమ్ముతున్నది. అయితే క్రమంగా అది అదృశ్యం కాజొచ్చింది. పాథక్ త్వరపడి కాంతిమంతమైన పెద్ద చెంచా అందిపుచ్చుకొని కనిపించీ కనిపించకుండా ఉన్న జీవితపు జాడీలో ముంచి మహావేగంతో పైకెత్తాడు. చెంచాలోని ద్రవం ఇంద్రధనుఃకాంతిలో ఉంది. వెంటనే పాథక్ ఆ ద్రవాన్ని

రుచి చూచాడు. అతని ముఖం దివ్యకాంతితో ప్రజ్వలించింది. అన్ని నీడలు అతని ముఖంమీద, దేహం మీద ప్రసరించి అభివ్యక్తం కాజొచ్చాయి. అతడు మరాఠీ భాషలో చెప్పాడు. అది దివ్య సంగీతాత్మకంగా ఉన్నది. “ఓహో ఓహో భగవాన్! ఓహో ఓహో గురుదేవులారా! దివ్యప్రకాశమా! ప్రకాశమార్గ నిర్దేశకులారా! నమస్సులు, నమస్సుల్సు అనేక నమస్సులు. జీవితసారములు భిన్నభిన్నములు. జీవిత స్వభావం మాత్రం సౌభాగ్యదాయకం.”

“ఈ గురువులందరు చూడటానికి వేర్వేరుగా కనిపిస్తారు. కాని వీరందరు భగవచ్ఛాయలే. ఇంద్రధనుర్వర్ణాలు ఉజ్జ్వలకాంతిచ్ఛాయలైనట్లే. సర్వభాషలు దివ్యత్వచ్ఛాయలైనట్లే.

ఓ దేవా! ఓ గురుదేవులారా!<br>
సర్వభాషలు దివ్యములే.<br>
సర్వవ్యక్తీకరణలు సుందరములే<br>
సర్వవర్ణములు ఉజ్జ్వలములే<br>
సర్వరుచులు అద్భుతములే<br>
సర్వసారములు శ్రేష్ఠములే<br>
అంతేకాదు –<br>
అందరు గురువులు ఆ భగవత్స్వరూపులే” ..

పాథక్ సంచలించిపోతున్నాడు.

ఆ పరమ గురుదేవుడు, ఇతర గురువులు దివ్యసంగీతాత్మకమైన మరాఠీ ఏకకంఠంతో ప్రవచించారు.

“పాథక్! నీవు కూడా”

సర్వభాషలు సంగీతంలో సమ్మిళితమైనాయి.
సర్వవ్యక్తీకరణలు సౌందర్యంలో సంలీనమైనాయి.
సర్వవర్ణాలు ఘనీభూతకాంతితో వెలుగులో కలిసిపోయాయి.
సర్వరుచులు ఆశ్చర్యంలో అంతర్భవించాయి.
సర్వసారాలు శ్రేష్ఠత్వంలో సంగమించాయి.
సర్వప్రకంపనలు, జీవితపాత్రలోని జీవితసారంతోసహా జీవితంలో కలసిపోయాయి.

అందరు గురువులు భగవంతునితో సహా పాథక్ లో కలసిపోయారు.
అందరూ ఒక్కనిలో. ఒక్కడే అందరూ.

***జీవితసారం – జీవనము,***
***సర్వ వర్ణచ్ఛాయల ఉనికి.***



# 'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు

## జీవిత - సాహిత్య విశేషాలు

| | | |
|---|---|---|
| పూర్తి పేరు | : | వాసిలి వేంకట లక్ష్మీనరసింహారావు |
| జననం | : | 1930 జూలై, 10వ తేది |
| జన్మస్థలం | : | చేబ్రోలు, గుంటూరు జిల్లా |
| జననీ జనకులు | : | వాసిలి వేంకట సుబ్బమ్మ-కోటిలింగం గార్లు |
| విద్యావిశేషాలు | : | ఎం.ఏ. (తెలుగు భాషాసాహిత్యాలు) 1954 మద్రాసు విశ్వ విద్యాలయం, మద్రాసు<br>పి.హెచ్.డి. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి, 1974<br>విషయం : 'నన్నయ కవిత్వము : అక్షర రమ్యత' |
| పరిశోధనకు పురస్కారం | : | 1975 సెప్టెంబర్ 26వ తేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు జి.వో. (ఆర్.టి.) నెం. 1472 ప్రకారం - రాజమహేంద్ర వర కవిపండిత సమక్షంలో నవరత్నస్థగిత స్వర్ణకంకణ బహూకృతి. |
| ఉద్యోగ విశేషాలు | : | 1) 1954 నుండి 1979 వరకు - ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ప్రభుత్వ కళాశాలల్లో ఆంధ్రశాఖాధిపతిగా ఉపన్యాసక పదవి.<br>2) 1979 నుండి 1981 వరకు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్రేడ్-1 డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ పదవి.<br>3) 1981 నుండి 1988 వరకు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ పరిశోధన సంస్థ డైరెక్టరు పదవి.<br>4) 1988 నుండి 1992 వరకు - తెలుగు విశ్వవిద్యాలయములో ప్రచురణాధికారి, విజ్ఞాన సర్వస్వ ఆంధ్రాంగ్ల సంపుటుల రచనా సంకలనకర్త పదవి.<br>5) 1992 - 1993 బ్యాకింగ్ సర్వీసు రిక్రూట్మెంట్ బోర్డు (బి.ఎస్.ఆర్.బి.) సెలెక్షన్ ప్యానెల్ చైర్మెన్ పదవి.<br>6) 1993 నుండి 1994 వరకు<br>1) సెకండరీ విద్యా డైరెక్టరేట్ నియమానుసారం తెలుగు పాఠ్యపుస్తకాల రచనాసంపాదకత్వం.<br>2) తెలుగు అకాడమీ-నిఘంటువులు, ఇతర ప్రామాణిక గ్రంథాలకు సంపాదకత్వం. |

7) 1994 నుండి 1999 వరకు – భారతకేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ (మానవ వనరుల వికాసశాఖ)లో – ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలు పాండిచ్చేరి, లక్షద్వీప్ ప్రాంతాలకు – జాతీయ సార్వత్రిక విద్యాలయ (National Open School) రీజనల్ డైరెక్టర్ పదవి.

8) 1992 నుండి నేటి వరకు – ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయశాఖ అనుమతితో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కందిమల్లయపుర మఠాధిపతుల నియోగానుసారం మఠం అస్థానకవి పదవి.

9) 1996 జూలై మాసంలో అమెరికా తెలుగు అసోసియేషన్ ఆహ్వానంపై హూస్టన్ నగరంలో 'భారతంపై తీర్పు' అనే సాహిత్య రూపకంలో కౌరవపక్ష న్యాయవాది పాత్రలో మహాజనాన్ని రంజింపజేశారు. ఇంతేగాక అనేక ప్రామాణిక విద్యాసంస్థలు, సాహిత్యసంస్థలు, సంఘ సేవాసంస్థలు మొదలైన వాటి ద్వారా నిరంతర భాషాసాహిత్యసేవ, సంఘసేవ. రాష్ట్ర రాష్ట్రేతర దేశవిదేశ సాంస్కృతిక సంస్థల నుండి అనేక సమ్మాన పురస్కారాలు అందుకోవటం జరిగింది. 2001 సం॥ గుంటూరులో ఆం.ప్ర. ప్రభుత్వ సాంకేతిక విద్యా సహాయామాత్యుల చేతి మీదుగా సువర్ణ గండపెండేర బహూకృతి. గండపెండేర దాత శ్రీ అత్తలూరి నాగభూషణం గారు. కడప సి.పి. బ్రౌన్ సాహిత్య పరిశోధన కేంద్ర సమ్మానం 1998లో. 2000–2001 తెనాలి రుద్రకవి సాహిత్యపీఠం రజతకిరీట పురస్కారం.

భాషాసాహిత్య రచనలు :

1. సంప్రదాయ పద్యకావ్యాలు :

1) ఆనందభిక్షువు – అస్పృశ్యతానిరసనం, విశ్వప్రేమ ప్రబోధిస్తుంది. కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు మొదలైన మహాకవి పండితుల ప్రశంసలందుకొన్న కావ్యం. భాషా ప్రవీణాది పరీక్షలకు పాఠ్య గ్రంథం. 1963 ప్రథమ ముద్రణం, 1973 ద్వితీయ ముద్రణం 2004లో తృతీయ ముద్రణం

2) అంతర్వాణి (Voice of Silence) 1964

3) అనేక కవిపండితులను ప్రశంసిస్తూ వ్రాసిన పద్య ఖండికలు. 1954 నుంచి నేటి వరకు

4) ఆకాశవాణి, దూరదర్శన్లలో ప్రసారమైన అనేక పద్యరచనలు. 1956 నుండి నేటి వరకు

5) సత్యశాయి – పద్యకృతి 1981

2) విమర్శ రచనలు : 6) నన్నయకవిత్వము : అక్షరరమ్యత, సిద్ధాంతవ్యాసం శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు మొదలైన కవిపండిత విమర్శకుల ప్రశంసలందుకొన్న బృహద్గ్రంథం. 1977

7) వసుచరిత్రతత్త్వం : రామరాజభూషణ కవితా వివరణ. అనేక పండిత పరిషత్తుల సమ్మానాలు అందుకొన్న గ్రంథం. 1970

8) 'వినరాసుమతీ' – బద్దెన విరచితమైన సుప్రసిద్ధ సుమతి శతకానికి సుజనరంజనీవ్యాఖ్య. 1976

9) వివిధ సంస్కృతాంధ్రకవుల రచనలపై విమర్శవ్యాసాలు (భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి మొదలైన వాటిలో ప్రచురితాలు) 1953 నుండి

కథలు : 10) పిల్లల రేడియోకథలు, వ్యాసాలు – (ఆకాశవాణిలో ప్రసారితం) 1970.

11) మమత, తమసోమా, భర్త మార్కండేయ, కొడిగట్టిన దీపం, విషాద కోణార్క మొదలైన కథలు (భారతి మొదలైన మాసపత్రికల్లో ఆంధ్రప్రభ, స్వాతి మొ? వారపత్రికల్లో ప్రచురితం. 1957 నుండి

నవలలు : 12) 'రాగబంధాలు' మొదలైన నవలలు. 1974

నాటకాలు : 13) ప్రతిమ : భాసుని సంస్కృత రచనకు తెలుగుసేత

14) దూతవాక్యం: భాసుని సంస్కృత రచనకు తెలుగు సేత. ఆకాశవాణిలో ప్రసారితం. 1976

15) నిషాపురం : (ఉమర్ ఖయ్యాం జీవితం) ఆకాశవాణిలో ప్రసారితం. రంగస్థలనాటకంగా రచయితే ఉమర్ ఖయ్యాం పాత్ర ధరించారు. 1956

16) నాగబసివి : (బసివి సంప్రదాయాన్ని నిరసించే చారిత్రక నాటకం) 1973 17) ధర్మఖడ్గం : (విశ్వనాథనాయకుని ధర్మవీర చరిత్ర – నాటకం) ఆకాశవాణిలో ప్రసారితం. 1974

18) గమ్యం : (సాంఘిక నాటకం) ఆకాశవాణిలో ప్రసారితం. 1980

19) శుక్రశాపం : (మద్యనిషేధం ప్రబోధించే సాంఘిక నాటకం)

20) ధర్మవీరులు : 1990

బహుమతులందుకొన్ని నాటకాలు : 21) విద్యారణ్య వీక్షణం : (1992 – ఉత్తమ నాటక రచనకు తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారమందుకొన్ని నాటకం) (విద్యారణ్యుల కాలంనాటి చారిత్రక వస్తువు)

22) కుతుబ్షా దర్బార్ : 400 ఏళ్ల హైద్రాబాద్ చరిత్ర

ఆం.ప్ర. సాంస్కృతిక శాఖ సమ్మానించిన ద్విభాషా నాటకం. ఆకాశవాణిలో దూరదర్శన్లో ప్రసారితం, ప్రదర్శితం. 1992

23) కృష్ణాపుష్కర సందర్భంలో ఆం.ప్ర. సాంస్కృతికశాఖ ప్రచురించిన 'కృష్ణాతీరంలో వర్ధిల్లిన తెలుగు సంస్కృతి' (చరిత్ర గ్రంథం) 1992

24) గోదావరి పుష్కారాలు – 2003

25) కాళీమకుటకందములు : స్వామి శ్రీవీరబ్రహ్మేంద్ర పద్య రచనకు యోగరంజనీ వ్యాఖ్య.

26) వీరకాళికాంబా శతకం : స్వామిశ్రీ వీరబ్రహ్మేంద్ర పద్య రచనకు వ్యాఖ్యారూప పరిష్కారం. 2003

ఆంగ్లరచనలు : 27) Chilakamarti Laxminarsimham (Monograph in English and Telugu Published by Central Academy, New Delhi) 1990, 2003

28) Swami Sri Veerabrahmendra (Monograph on Brahmamgaru) 1889

29) Prefatory Forewords to the publications of A.P. Govt. Oriental Manuscript Librarary & Research Institution (about 25 works in English, Telugu, Sanskrit, Persian & Arabic Languages)

సంపాదిత రచనలు : 30) ఉదయనోదయము

31) తారకబ్రహ్మారాజీయము

32) కవిచింతామణి – లాక్షణిక గ్రంథం

33) ఆర్ష కుటుంబము

34) నహుష్ – హిందీ నాటకం

35) యోగసక్తాపరిణయము – పద్యకావ్యం

36) భార్గవపురాణము – పద్యకావ్యం

37) అకారాది అమర నిఘంటువు – నిఘంటువు

ఇంకా అనేక సాహిత్యగ్రంథాలకు ప్రామాణిక పీఠికలు (1981 నుండి నేటి వరకు)

38) నరనారాయణీయం
39) బాధ్యతగల నాయకత్వం
40) కథాంజలి–IV

(శ్రీ గట్టు నారాయణ గురూజీ ఆంగ్ల రచనలకు తెలుగుసేత)

# BIO DATA OF
# GURUJI SHRI G. NARAYANA

**As Perceived with complete Humbleness and Devotion**
**By**
**H. R. Upadhyaya**
**Original Written on 16.02.1991 - Updated on 03.03.2005 BHAVNAGAR**

| | | |
|---|---|---|
| ***NAME*** | : | GURUJI<br>George Newman<br>I,U,V.W. (Eye, You, We, Double You)<br>Younivarsal Human<br>Guiding, Understanding, Renewing and Uplifting. |
| ***ADDRESS*** | : | World, Nature, Light and Lord Tree, Traveller, Human and Divinity Dedication, Sincerity Honesty and Nobility. |
| ***DATE OF BIRTH*** | : | Each and Every Moment, Day, Season, and Age by Age. |
| ***WEIGHT*** | : | Elemental, External, Internal and Universal Consciousness. |
| ***HEIGHT*** | : | Satyam, Shivam, Sundaram and Anandam.. |
| ***MARITAL STATUS*** | : | Married to the Graceful, Joy sharer, Kind and Harmonious better half. |
| ***NATIONALITY*** | : | Local, National, Global, Cosmic. |
| ***RELIGIOUS PRACTICE*** | : | Positive, Helpful, Truthful and Responsible. |
| ***QUALIFICATIONS*** | : | I) Quality, Quantity, Cost and Time.<br>II) Positive, Active, Timely, Effective.<br>III) Devotion, Action, Mission, Vision<br>IV) Mother, Father, Teacher and Grand Father. |
| ***SPECIALIZATION*** | : | I) Starting, Involving, Achieving and Evaluating.<br>II) Introspection, Inspection, Integration and Insight. |

| | | |
|---|---|---|
| ***HOBBIES*** | : | Indian Ethos in Management<br>Living Life Positive<br>AMAYANA Singing Song Supreme D<br>Give-Give-Give and Give |
| ***SPORTS*** | : | Team work, Co-ordination,<br>Co-operation and Contribution. |
| ***GAMES*** | : | Stairway to Excellence<br>Dependence to Freedom<br>Humanity to Divinity.<br>Win-Win-Win and Win. |
| ***PLAY GROUNDS*** | : | i) (Domestic) AMA, BMA, RK Mission, IIM<br>ii) (International)<br>● Human Dimensions of Tomorrow's Business. World Conference for Human Resource Management - Madrid - (1992)<br>● Vision 2000 Conference at Washington and Chicago (1993)<br>● Religion: Conflict or Peace. University for Peace - Bangkok (2003).<br>● Spirit at Work Award- Good Leaders Great Leaders International Spirit in Business-Zurich (2004) |
| ***LEADERSHIP STYLE*** | : | 1. Responsible Leadership<br>2. Noble Leadership<br>3. Strategic Leadership<br>4. Servant Leadership |
| ***READINGS*** | : | Fire in the 'Belly', Warmth in the Heart, Smile on the Face and Spark in the Head. |
| ***RECREATIONS*** | : | Teams, Books, Masters, Self. |
| ***SOURCES OF INSPIRATION*** | : | AUM(.), Rishis, Prophets and Teachings of All Religions |
| ***ACHARYAS*** | : | ● Vallabhaacharya ● Madhvaacharya<br>● Ramanujaacharya ● Shankaraacharya |

| | | |
|---|---|---|
| ***GURUS*** | : | • Laxmikantam<br>• Dr. D.M. Munshi<br>• Shri Vidya Prakashanandagiri Swamiji Veda Vyasa<br>• Maharshi Patanjali |
| ***ROLE MODELS*** | : | • Bhagavan Buddha<br>• Arya Chanakya<br>• Lord Krishna<br>• Maharshi Ashtaavakra |
| ***OCCUPATION*** | : | • Parahita Chinta (Noble Thoughts)<br>• Paropakar (Noble Contributions)<br>• Pramodabhav (Noble Relations)<br>• Pratigna (Noble Determinations)<br>• Prashant (Noble Peace) |
| ***ACHIEVEMENTS*** | : | • Break through Ideas for Leadership in the New Millennium.<br>• Eightway Wealth<br>• Harmony in Family & Life Partnership<br>• Spirituality in Management |
| ***DISCIPLES*** | : | Elders, Adults, Youth and Children |

***TEN COMMANDMENTS TO THE DISCIPLINES:***

1. Be Positive, Active, Timely, Effective.
2. Earn Self-respect and Others' Respect through Self Discipline.
3. Be in Time, Extend Love, See Truth and be Responsible.
4. Rise from Transporting to Translating to Transforming to Transcendence.
5. Let your Prayer include D.O.G. (Dis-Organised-Group) to G.O.D (Group- Organisation-Direction).
6. Change yourself first and endeavour to change the World next.
7. Move from confrontation to collaboration Animosity to Alliance, Conflict to Cooperation and achieve excellence in your professional.
8. Serve Horizontally and Deserve Vertically.
9. Be Excellent with Quality, Purity, Clarity and Unity.
10. TEN TYAKTENA BHUNJITHAHA.

**THIS IS THAT - THIS (NAR) IS THAT (NARAYANA)**